RNI No. APTEL/2003/12253

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

Vol : 18 Issue No. 3 Monthly March 2021 ISSN No. : 2456-4702 Rs. : 15/-



మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

Vol. 18 - Issue. 3 - March 2021 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-

EDITORIAL BOARD

Chief Editor

PITTA SANTHI

M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,

C/o. Dr. Busi Venkataswamy

Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Puttur, Chittor Dist.

ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

LEGALADVISER

Dr. A. GURAVAIAH, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

DTP & PRINTING

TENALI PRAKASH, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి

మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి తెలుగు సాహిత్యంలో సుప్రసిద్ధ కవి. శాస్త్రి చిన్ననాటి నుండే పద్యాలు రాయడం మొదలుపెట్టారు. తెలుగు సాహిత్యం మీద ఉన్న అభిమానంతో శాస్త్రి రచించి ప్రచురించిన ఖండ కావ్యాలు 1. తోరణములు, 2. శ్రీ ఖండములు, 3. చైత్రరథం, 4. కేళికుశి సదాశివ, పంచాశిక మొదలగునవి. 1938 సంవత్సరంలో శాస్త్రి రచించిన ఖండకావ్యం 'తోరణము' వెలువడింది. ఈ రచనకు పీఠిక విశ్వనాథ సత్యనారాయణ రాస్తూ శాస్త్రి మహాకవి అయ్యే సూచనలున్నాయని ప్రశంసించారు.

'నాడువ జాలని యిడుమల గుడిచి బడలి
చిక్కి జీర్ణించి నిజదేశ సేవచేసి
తుదకు స్మరణీయులైన యాంధ్రుల దలంప
గాజు కన్నైన నొక యశ్రు కణము దాల్చు' అని విశ్వనాథుడు ప్రశంసించాడు.

ఆంధ్ర భాష మీద ఉన్న అపారమైన అభిమానంతో 'ఆంధ్రి' అనే మాసపత్రికను ప్రారంభించాడు. ఈ పత్రిక ఆనాటి పండిత, పరిశోధకుల అభిమానాలు చూరగొంది. శాస్త్రి 'సూర్యరాయాంధ్ర నిఘంటువు' నిర్మాణ క్రమంలో పాల్గొంచుకున్నాడు. 'ఆంధ్ర పురాణం' శాస్త్రి రచనల్లో మణి తుల్యమైనది. ఈ చారిత్రక మహాకావ్యం వలన 'ఆంధ్ర కల్హణ' అనే బిరుదు పొందారు.

1920 సంవత్సరం మార్చి 5న పోలవరంలో జన్మించిన శాస్త్రి భాషాభిమానంతో 'ఆంధ్ర మహాపురాణం' తొమ్మిది పర్వాలుగా రచించి పాఠక హృదయాల్ని రంజింపజేశారు. శాస్త్రి ఆంధ్రుల చరిత్రను తొమ్మిది పర్వాలూ ఉదయపర్వం నుండి నాయక రాజుల చరిత్ర వరకు రాశారు. ఇది 20వ శతాబ్దంలో ఉద్భవించిన చారిత్రక పంచకావ్యాలలో ఒకటి. శాస్త్రి రచించిన 'ఆంధ్ర పురాణం' చారిత్రక కావ్యమైనా సాహితీ విలువలు కలిగిన కావ్యం. ఇక్ష్వాకుల నుండి చరిత్ర ప్రారంభించారు. శాస్త్రి సద్విమర్శకులు.

"పలుకు పలుకున క్రొత్త యజ్వ్వలత లొలయ బాసబాసను నూత్న సంపత్తి వెలయు" వంటి ఆధునిక భావాలు శాస్త్రి రచనలో కనబడుతున్నాయి. శాస్త్రి రచనల ధారాశుద్ధి మృదువైన పద్యాలకు ఆనందాన్ని కలిగిస్తాయి.

ఆంధ్ర పురాణం రచనలో 'కావ్యహోమం' రసవంతమైన సన్నివేశం. చాళుక్యపర్వంలో భారతావతరణ ఘట్టం, రాజరాజు నిర్వేద ఘట్టం, కాకతీయ పర్వం, రాయల పర్వం అధిక రసస్ఫూర్తిని కలిగించే ఘట్టాలు.

భోగమయమైన రాజుల పరిపాలనల్లో తెలుగు జాతి వర్ధిల్లిన విధానాన్ని తెలుగు కళలు వసించిన రీతికీ కన్నులకు కట్టించి, పురాణాల్లో కన్పించే దైవభక్తికి మారుగా దేశభక్తిని ప్రబోధించిన కావ్యం ఆంధ్ర పురాణం అని వ్యాఖ్యానించిన రామమోహన్‌రాయ్‌తో మనము ఏకీభవించాలి.

- సంపాదకవర్గం

Contents (విషయ సూచిక)

1. శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి ఆధ్యాత్మిక విశేషాలు	- బి. చంద్రశేఖర్	5
2. మాతృభాషతోనే మానవాళి వికాసం	- డా॥. సురేష్ ఎనుగంటి	10
3. మాకినీడి కవిత్వం - సత్య మార్గ ప్రభోధం	- బాణావతు సత్యనారాయణ	17
4. రంధి నవల ''సివంగి - సువ్వి''	- డా॥. బి. లక్ష్మిప్రియ	20
5. రంగనాయకమ్మ కథలలో - స్త్రీల సమస్యల చిత్రీకరణ	- శ్రీమతి గజ్జెల ప్రమీల	25
6. జోగిని వ్యవస్థ - నిర్మూలన	- ఏర్పుల నర్సింహ	27
7. మాడభూషి కవిత్వం - మానవతావాదం	- డా॥. కె. లక్ష్మణ	32
8. కడప కథలు - రైతుల సమస్యలు	- యం. రాణి	38
9. నరసింహ శతకం - మానవతా విలువలు	- డా॥. ఎం. మునిరత్నం	43
10. శ్రీరంగరాజ చరిత్రలోని గిరిజన అంశాలు	- యం. మహేంద్ర నాయక్	49
11. జానపదుల ఆటలు - ప్రాధాన్యత	- మొత్కూరి అనిల్ కుమార్	51
12. గరిపల్లి అశోక్ గారి సాధికారిక పరిశోధన	- పప్పుల శైలజ	54
13. క్షేత్రయ్య పదములు - నవరసములు	- పసుమర్తి వేంకట రమణ	58
14. ఆదివాసీల జీవనం - కళలు - క్షేత్రపర్యటన పరిశీలన	- నాగజాను సూరేపల్లి	65
15. బంజారాల సంస్కృతిలో - 'హచారా పచారా' ప్రత్యేకత	- భూక్యా రాజారాం	69
16. జానపద విజ్ఞానం-నాగరికుల్లో మారుతున్న ఆహార పద్ధతులు	- డా॥. వి. గోపాల్	77
17. మరణానంతర జీవితం నవల - దోపిడీ స్వభావం	- డా॥. పి. విశ్వ ప్రసాదు	83
18. తెలుగులో 'నానీ'ల రచయితలు	- డా॥. కె. మమత	89
19. స్వాతంత్రోద్యమ స్ఫూర్తి - స్వరాజ్యభావనా దీప్తి	- డా॥. పి. విజయకుమార్	92
20. వివిధ సాహిత్య ప్రక్రియల్లో బ్లాగులు - వైవిధ్యం	- జి. స్వామి	96
21. సినిమా గీతాలు - సాంస్కృతిక పరిశీలన	- రాజుబాబు బెందుకుర్తి	102
22. రామాయణ, భారతాల్లో పాత్రలు - వ్యక్తిత్వ వికాసం	- కె. వసంతరాజు	106
23. కాలుతున్నపూలతోట - ఎయిడ్స్ వ్యాధి అవగాహన	- యం. పృథ్వీరాజు	117
24. తెలంగాణలో సాహిత్య, వార్తాపత్రికల వికాసం	- పి. సిద్ధయ్య	121
25. పాలకుల మాటలు నీటిమీద రాతలని చాటిన 'పిరదౌసి'	- డా॥. పెరుగుపల్లి బలరామ్	126
26. ప్రవహించే ప్రతిఘటనే ''నల్ల రక్త కణాలు''	- డా॥. ఎ. రవీందబ్రాబు	130
27. జానపద సామెతలు - సామాజిక జీవన చిత్రణ	- డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. పి. శాంతి	135
28. Technology and Academic Engagement	- Dr. A. SrinivasaMurthy	139
29. Decline of Parliamentary Ideas in Indian legislature	- Dr. Sandeep	143
30. E-Learning and Higher Education	- Dr. Y. Lalitha Kumari	146
31. "The long awaited transformation of Kuchipudi	- Bijina k k	151
32. Power Thrust of Kapu Caste : The Political Journey	- S Swaroop Sirapangi	155

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి ఆధ్యాత్మిక విశేషాలు

– ఐ. చంద్రశేఖర్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు.

బ్రహ్మతత్త్వం :

"బ్రహ్మమనగ వేఱె పరదేశమున లేడు
బ్రహ్మమనగ జూడు బట్టబయలు
తనకు దానె బ్రహ్మతారక మౌనురా!"

-కాళికాంబ సప్తశతి ప : 390

మానవుడు సహజస్థితి యందు యోగయుక్తుడై స్వయం ప్రకాశకమైన ఆత్మతత్త్వం చేత బ్రహ్మతత్త్వాన్ని అది నేనేనని ఎపుడు తెలిసికొంటారో అప్పుడు జీవుడే బ్రహ్మమగునని బ్రహ్మంగారు పై పద్యంలో బ్రహ్మతత్త్వాన్ని సాక్షాత్కరింపజేశారు. బ్రహ్మైక్య జ్ఞానం పొందిన జ్ఞానికి జనన మరణాలుండవని, సమస్తమైన భౌతిక తత్త్వములకు దూరమైన పరతత్త్వాన్ని తనను గూర్చి తెలుసుకొని నేను నాది అను ఎల్ల బంధముల నుండి విముక్తి పొందు తున్నాడని బ్రహ్మంగారు స్పష్టపరిచారు. దృశ్యమాన జగత్తు కంతటికి ఏదో ఒక బలమైన మహోత్తర శక్తి కారణమై ఉంటుందని అందరూ అంగీకరించక తప్పదు. కారణం లేని కార్యం జరుగదు. ప్రపంచానికి ఉపాదాన కారణ ముండవలెను. కుండలు చేయు కుమ్మరికి మట్టియనే ద్రవ్యమొకటి కారణమున్నట్టే ఈ జగత్తుకు ఉపాదాన కారణమేది యున్నదియని మనస్సులో కలుగుతుంది. ఏదో ఒక మహాశక్తి ఈ జగన్నిర్మాణానికి కారణమని మనం తెలుపుతున్నామో అది తనకంటే వేరగు ఉపాదాన పదార్థాన్ని తీసుకున్నట్లు లేదు. సర్వశక్తి సమన్వితమైన వస్తువుకు మరొక ఉపాదాన పదార్థమక్కర లేదు. ఏది ఈ జగత్తుకు కారణమో అదే ఉపాదాన నిమిత్తము లనెడి రెండు కారణాలు తానే అయి యున్నది. ఈ జగత్తును సృష్టించిన గొప్ప శిల్పి తనకంటే వేరైన పదార్థంతో ఈ లోకాలను సృష్టించిన యెడల ఆ శక్తి పదార్థం తన కంటే భిన్నమైన విపరీత లక్షణాలను కల్గియుంటుంది. ఆ విధంగా ఆలోచిస్తే తనకంటే వేరైన మరొక పదార్థం తాను అవుటకు అవకాశం లేదు. అందువలన అది ద్వైత భావమే అవుతుంది. కనుక ఉపాదాన నిమిత్తములనెడి రెండునూ అదే!

ఉపాదాన కారణం నుండి పుట్టిన వస్తువు దానియందే లయించుట జరుగుతున్నది. ఉదాహరణకు మట్టి ఉపాదాన కారణమై పుట్టిన కుండ చివరకు మట్టిలోనే కలస్తున్నది. కుండ అనే రూపాన్ని దాల్చిన సమయంలో తప్ప ఆదిలోను, అంతంలోను మట్టిగానే మనం భావి స్తున్నాం. కుండ అనే రూపం ఈ మధ్యకాలంలో మాత్రమే మనకు కనపడుచున్నది. అప్పుడు కూడా కుండయనే నామాన్ని రూపాన్ని వదలిన చివరకు మిగులునది మట్టి మాత్రమే! ఆలోచిస్తే కుండ యందున్నది మృత్తికయే! అందువల్ల "తైత్తరీయ భృగువల్లి"లో, "యతో వా ఇమాని భూతాని జాయన్తే యేన జాతాని జీవన్తి యత్ప్ర యన్త్యభి సంవిశన్తి తద్విజిజ్ఞాసస్య తద్బ్రహ్మేతి" అన్నారు. దేని నుండి భూతకాలం పుడుతూ, దేనిచే జీవిస్తూ, దేని యందు అణగారుతున్నదో అదే మానవుడు తెలుసుకోదగిన జగత్కారణ మగు బ్రహ్మం. అందువల్ల ఈ జగత్తు పుట్టుక పూర్వం, గిట్టిన తర్వాత బ్రహ్మమే! ఈ మధ్య కాలమందే నామరూపాత్మక జగత్తు యొక్క వ్యవహారం. నామ రూపాలను తొలగించి వస్తు యధార్థ స్థితిని గాంచిన వారికి కుండ మట్టి కంటే వేరు కాదని తోచినట్లు జగ మంతా బ్రహ్మమయమే అవుతుంది.

అందుకే బ్రహ్మం గారు,

"విజ్ఞుడైన వాడు వేదాంతి యగువాడు
ఎఱుకవాడు, శక్తి నెఱుగువాడు
నీవెవండనిన నేను బ్రహ్మంబను"

- కాళికాంబా సప్తశతి - ప : 332

మరొక సందర్భంలో,

"బ్రహ్మమనగ నేమి ? బ్రహ్మ శబ్దార్థమ్ము
దేని గుణము వలన దెలియవచ్చు
నన్న ప్రశ్న ముదయ మంద నివొదువు"

- కాళికాంబా సప్తశతి - ప : 686

- అని సూచించారు. ఈ హృదయ మందెవ్వడు బ్రహ్మము నెఱుగు చున్నాడో అట్టి వాడు సాక్షాత్ బ్రహ్మమే యవుతున్నాడని బ్రహ్మంగారు ప్రస్తావించారు.

ముండకోపనిషత్తులో,

"యథా నద్య స్యంద మానాసముద్రే
అస్తం గచ్ఛన్తి నామరూపే విహాయ
తథా విద్యాన్నామరూపాద్విముక్తం
పరాత్పరం పురుష ముపైతి దివ్యమ్"

- అని చెప్పబడింది. గంగ, యమున, గోదావరి మొదలైన నదులు ప్రవహించి, ప్రవహించి చివరకు తమ నామ రూపాలను వదలి సముద్రంలో కలుస్తున్నట్లు తత్త్వజ్ఞుడగు పురుషుడు నామరూప భేదాలతో కనిపించే ఈ జగత్తు నుండి విడివడి బ్రహ్మ తత్త్వాన్ని పొందు తున్నాడు. ఈ బ్రహ్మం ఆత్మ కంటే వేఱు కాదు. ఆత్మ యందు ఏ లక్షణాలు గలవో బ్రహ్మ మందు అదే లక్షణా లున్నాయి. "సత్యం జ్ఞాన మనస్తం బ్రహ్మ" అని తైత్తరీ యోపనిషత్తు తెలుపుతున్నది. ఏ లక్షణాలు ఆత్మ విషయకంగా ముఖ్యమైనవో అన్నీ బ్రహ్మమందున్నవి. ఏ జనన మరణ రూప సంసార విముక్తి ఆత్మ జ్ఞానం వల్ల కలుగుతున్నదో అవన్నీ బ్రహ్మ జ్ఞానం చేత కలుగుతున్నది. "బ్రహ్మ"న్ని తెలుసుకొన్న వానికి ఏ కోరికలుండవు. పరమోత్తమమైన కోరిక ఫలించిన తర్వాత కోరదగింది మరొకటుండదు. మానవునకు కావలసినది అదే!

ఎవడు నిరంతం పలు విధాలైన కోరికలను కోరు తుంటాడో వాటిననుభవించుట కొరకై అతడు పుట్టు చుండుట జరుగుతున్నది. కామ పరిసమాప్తి పొందిన కృతార్థ జీవునికి తన ఆత్మయందే అన్ని కోరికలు లీన మగుతున్నవి. దీనిని పొందిన తర్వాత జీవునకు మరొకటి పొందవలసిందుండదు.

బ్రహ్మవేత్త ఉత్కృష్టమైన పదవి పొంది బ్రహ్మానందాన్ని అనుభవిస్తున్నాడు.

"బ్రహ్మానంద సుఖమ్మును బ్రహ్మమ్మును గూడు నాడె పడయెతెనె జదెమ..." అంటూ బ్రహ్మంగారు కాళీమకుట కందాలు 64వ పద్యంలో బ్రహ్మానందాన్ని గూర్చి వివ రించియున్నారు. మానవులు బ్రహ్మైక్యమందినపుడే బ్రహ్మానందమనుభవిస్తారు. తైత్తరీయోపనిషత్తులో మనుష్యానందం, మనుష్య గంధర్వానందం, దేవ గంధర్వానందం, చిరలోకపిత్రానందం, అజానజ దేవా నందం, కర్మ దేవానందం, దేవానందం, ఇంద్రానందం, బృహస్పత్యానందం, ప్రజాపత్యానందం, హిరణ్యగర్భా నందం అను పదునొకండు ఆనందాలకంటే అత్యధిక మగు ఆనందం బ్రహ్మానందమని చెప్పబడింది. బ్రహ్మ తత్త్వ మెఱిగిన జీవుడు అమృతుడవుతున్నాడు. భయంకర మృత్యువనే కూపాన్ని దాటడానికి ఆ బ్రహ్మ నెఱుగు దారితప్ప మరొకటి లేదు. సర్వాకాల, సర్వదేశ, సర్వ వస్తువులందు వెలుగుతున్న పరమాత్మ మాయా కల్పి తములైనట్టి శరీరాలందు "సాక్షి"గా వెలుగొందుతూ "నేను, నేను" యని వ్యవహరింపబడుతున్నది. ఇట్టి నేనే అనంతమగు బ్రహ్మమవుతున్నది.

"సర్వం ఖల్విదం బ్రహ్మ" ఇంద్రియ గోచరమగు ఈ జగత్తు సర్వం బ్రహ్మమే. "యశ్వరం బ్రహ్మ సర్వాత్రా విశ్వస్యాయతనం మహత్ సూక్ష్మాత్సూక్ష్మతరం నిత్యం తత్వమేవ త్వమేవతత్" సర్వానికి ఆత్మభూతమై ఈ జగం యొక్క పుట్టుటకు కారణమై సూక్ష్మాతి సూక్ష్మమై నిత్యమై వెలుగొందుతూ, ఏ పరబ్రహ్మ తత్వం ప్రకాశిస్తున్నదో ఆ బ్రహ్మం నీవే! ఆ బ్రహ్మ తత్వాన్ని తెలుసుకొనేటందుకు గొప్ప ప్రజ్ఞ కావాలంటున్నారు బ్రహ్మంగారు. "కలడొకండు వాని తెలియుట కష్టంబు వాని నరయ గొప్ప ప్రజ్ఞ వలయు అరసి నేని బ్రహ్మమానందమై తోచు" వీర కాళికాంబా శతకం - ప : 465 పై పద్యంలో బ్రహ్మంగారు "కలడొకండు" అన్నాడు. అతడు సాక్షాత్తు బ్రహ్మమే! ఆ "బ్రహ్మం" గురించి తెలుసుకోవాలంటే విశేషమైన ప్రజ్ఞ

కావాలి. ఆ ప్రజ్ఞను సంపాదించి నపుడే సాధకునకు బ్రహ్మను దర్శించే అర్హత కలుగుతుంది. ఆనంద రూపంలో బ్రహ్మం కనిపిస్తాడు. అపుడు బ్రహ్మానందమే సాధకునకు లభిస్తుంది. ఇదే అద్వైత సిద్ధి. సాధకుని లక్ష్యం ఇదే కావాలని బ్రహ్మంగారు ప్రబోధించారు.

జీవన్ముక్తి :

సాధకుడైనవాడు పూర్వ సంస్కార గుణాలను మార్చు కొని బ్రహ్మ భావనకు అనుకూలంగా ఉండి, ఆత్మ జ్ఞానంతో నిరంతరం సాధన కొనసాగిస్తుంటే లోకమంతా బ్రహ్మమే అనే భావన ఉంటే అతడే జీవన్ముక్తుడని బ్రహ్మంగారు తన శిష్యులకు తెలియజేసినట్లు కాలజ్ఞానం లోని జీవైక్యబోధ ఆధారంగా మనకు తెలుస్తుంది. భగవంతుని మనం బాహ్య ప్రపంచంలో దర్శించలేము. మానవుడు తనలో ఉన్న అంతర్ శక్తిని బహిర్గతం చేయ డానికి ప్రయత్నించాలి. సాధన లేకుండా తన శక్తిని తెలుసు కోలేడు. బాహ్యంలో లభ్యమయ్యే అల్ప సుఖాల కాసించే వాడు ముక్తికి దూరమవుతూనే యుంటాడు. "స్వీయ సౌఖ్యములకు వెంపరలాడుచు క్రూరముగను పరుల కొల్లకొట్టు....." కాళికాంబా సప్తశతి - ప : 19 అశాశ్వతమైన సుఖాలకు అర్రులుచాచి వాటికోసం ఇతరులకు కీడు కల్గించు వాడెవ్వడు పరమాత్మ దర్శనం పొందలేడు. సాధకుడు అంతర్ముఖుడై ఆత్మానందాన్ని పొందిన తర్వాత బయట ప్రపంచ సుఖాల పట్ల విరక్తి భావంతోనే యుంటాడు. శాశ్వతసుఖం ముందు అశాశ్వత సుఖం వెలవెల బోతుంది. ఆత్మజ్ఞాని ఆత్మయందే నిలిచి దేదీప్యమానంగా ప్రకాశిస్తాడు. అటువంటి వారి యందు ఏ కోరికలూ ఉండవు. అతని మనస్సులో బ్రహ్మభావం తప్ప మరే భావముండదు. ఎల్లప్పుడూ తనలోని బ్రహ్మమందే నిలుస్తాడు.

"జీవన్ముక్తస్తు తద్వి ద్వా న్పూ ర్వోపాధి గుణాన్ త్యజేత్। సచ్చినంద రూపత్వాత్ భవేద్భ్రమర కీటవత్ ॥" భ్రమరం కీటకంగా మారినట్లు జీవన్ముఖుడు ఆత్మజ్ఞానం గల్గి బ్రహ్మ చింతనతో బ్రహ్మంగానే మారుతున్నాడు.

కనుక సాధకుడు మొదట ఇంద్రియ నిగ్రహాన్ని అల వర్చుకోవాలి. ఆత్మ సాక్షాత్కారానికి ప్రథమ సోపానమే ఇంద్రియ నిగ్రహం. అంతర్ముఖుడైన సాధకునికి ఇంద్రి యాలు వాటంతటవే వశమవుతాయి. సమస్త దుఃఖాలను తొలగించు కోవడానికి ఆత్మజ్ఞానాని కంటే దివ్యమైన ఔషధం మరొకటి లేదు. ఈర్ష్యా, ద్వేష, అసూయాది గుణాలు రూపుమాపాలంటే ఆత్మమార్గ మొకటే సరియై నది. ఆత్మ జ్ఞానం వల్ల నిత్య సత్యం అవగతమవుతుంది. మానవుడు నిత్యానందంతో ఉండేటట్లు చేస్తుంది. ఆత్మ జ్ఞానం కల్గినవాడు శరీరంతో యున్నప్పటికీ శరీరానికి సహజ గుణాలేవి అంట కుండానే జీవిస్తాడు. లౌకిక భోగైశ్వర్యాలు, సుఖదుఃఖాలు, కీర్తి ప్రతిష్ఠలు అనేవి జీవితాన్ని పతనావస్థకు తీసుకు వెళతాయని అతనికి తెలుసు. ఆత్మానుభవం పొందినవాడు మళ్లీ బహిర్ముఖుడై విషయ సుఖాల వైపు వెళ్లడు. చివరకు దేహం ధరించడమే ఒక బంధమని తెలుసుకొని దేహ సౌఖ్యాలకు దూరంగానే ఉంటాడు. లోకజ్ఞానం సంపూర్ణంగా కల్గి ఉన్నప్పటికీ లోకంలో ఏదీ అంటకుండానే జీవిస్తాడు. లోక జీవనం కోసం కార్యాలు చేయవలసి వచ్చినప్పటికీ అవేవి తనకు అంటకుండానే చరిస్తాడు. సమస్త బంధాల నుండి విడుదలై నిరంతరం బ్రహ్మ జ్ఞానపరుడై ఉంటాడు. అతనిని ఏ వస్తువులు ప్రేరేపించ లేవు. అనేక కష్టాలు చుట్టుముట్టినప్పటికి ధైర్యం, ఓర్పు, సహనం అనే గుణాలను విడనాడడు. సుఖ దుఃఖాలకు సాక్షీ భూతుడుగా మాత్రమే ఉంటాడు. ఈ ఉపనిషద్విజ్ఞానాన్నే బ్రహ్మంగారు మనకందించారు. "సర్వత్ర విగతస్నేహో యస్సాక్షివదవస్థిత్ణ ।నిర్చ్చే వర్తతే కార్యే స జీవన్ముక్త ఉచ్చతే ॥ " మహోపనిషత్తు ద్వితీయాధ్యాయం - శ్లో : 51 స్నానం వల్ల, జప తప హోమాదుల వల్ల దంతధావన శౌచాదులవల్ల ప్రయోజనం లేదు. ఏకాంత స్థలమందు ప్రశాంతంగా కూర్చొని, మనస్సును పరమాత్మ స్వరూప మందు ఐక్యం చేసినవాడే జీవన్ముక్తుడు.

బ్రహ్మం గారు, "స్నానమందు లేదు పానమందును లేదు మంత్ర తంత్రములను మహిమ లేదు గుణము కుదిరె నేని ఘనయోగి తానేను" కాళికాంబ సప్తశతి - ప : 139 అంటూ బాహ్యాచారాలకు స్వస్తి చెబుతూ, పరమాత్మానుభవానికి గుణమే ప్రధానమని నొక్కి వక్కాణించారు. "యేన ధర్మ మధర్మం చ మనో మనన మీహితం । సర్వ మంత్ణ పరిత్యక్తం సజీవన్ముక్త ఉచ్చతే ॥" మహోపనిషత్తు ద్వితీయాధ్యాయం - శ్లో : 52 వేదాల వల్ల, స్మృతులవల్ల, శాస్త్రాల వల్ల, ధర్మాధర్మాల వల్ల ప్రయోజనం లేదని అవన్నీ మరచి తదేకనిష్ఠతో బ్రహ్మానందంలో లీనమైనవాడే జీవన్ముక్తుడు. "వేద మంత్రములను వాదించి విడిచిన విధి నిషేధ శాస్త్రవేత్తలైన గుణము కుదురుకున్న నిను గాంచగాలేరు" కాళికాంబా సప్తశతి - ప : 371 "చదివి చదివి ధర్మశాస్త్రంబులన్నియు బ్రహ్మ మెఱుగనట్టి పామరుండు కూరలోని తెడ్డు తీరైన వాడౌను" కాళికాంబా సప్తశతి - ప : 670

పై పద్యాలలో బ్రహ్మం గారు సర్వశాస్త్రముల యొక్క మర్మాన్ని చేజిక్కించుకొన్నను గుణం కుదురకున్న అవన్నీ నిష్ప్రయోజనాలే అనే అర్థాన్ని చెప్పారు.

కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరాలనే అరిషడ్వర్గాలకు లొంగక దేనియందు ఇచ్ఛలేక సకలమైన కార్యాలు చేస్తూ జాగ్రదవస్థ యందు సుషుప్తావస్థను బొందియుండు వాడే జీవన్ముక్తుడు.ఈ అరిషడ్వార్గాన్ని జయించుట మానవునికి బహు కష్ట సాధ్యమైన పని. అదే ప్రస్తావిస్తూ బ్రహ్మం గారు,

"ఆత్మ సీమనేల నార్గురు రాజులు
మదము, క్రోధ, లోభ, మత్సరములు
కామమోహములను ఘనులు దుర్జములయా"

- కాళికాంబా సప్తశతి - ప : 551

1. కామం : అశాశ్వతమైన కోరికలను కల్గి యుండుట.
2. క్రోధం : ఇతరులకు నిరంతరం చెడుపు చేయ వలయుననే స్వభావం.
3. లోభం : తాను సంపాదించిన ధనం ఇతరులెవ్వరికి ఇవ్వక తాను కూడా అనుభవించకుండా ఉండుట.
4. మోహం : తాను ఆర్జించిన ధనం తనవాళ్ళు మాత్రమే అనుభవించవలెనని కోరుట.
5. మదం : ధన, విద్యా, దేహ బలాలతో అలక్ష్యంగా సంచరించుట.
6. మత్సరం : ఇతరుల సుఖ సంతోషాలను జూచి ఓర్వలేని తనం.

పరమాత్మానుభూతిపై గురి నిలిపి మాయకు లోబడకుండా నిరంతరం సాధన ద్వారానే ఈ అరిషడ్వర్గాలను జయించాలని బ్రహ్మంగారు సందేశమిచ్చారు. విగ్రహారాధనాది పూజలను విడచి అహంకార రూపమైన సకల వాసనలను వదలి పరమాత్మ ధ్యానంతో ఉండువాడు జీవన్ముక్తుడని చెప్పవచ్చు. తామరాకు నందలి నీటి బిందువు తామరాకు నంటక నిలిచి యున్నట్లు ఆయా కాలాలందు ఏది తటస్థించునో ఆ పనుల చేస్తూ వాటి యందు కలుగు సుఖ దుఃఖాలు శరీరానికేగాని తనకు గాదని జీవన్ముక్తుడు అటు నిటు కదలక యుండు దీపం లాగా నిశ్చలంగా ఉంటాడు. తనకు కల్గిన అన్ని కార్యాలకు పూర్వ జన్మననుసరించి జరుగుతున్నవని తలచి ఆత్మ స్వరూపుడైన నేనేమి చేయలేదనే తలుస్తాడు.

జ్ఞానుల యొక్క ప్రారబ్ధ కర్మలు నశించునంతవరకూ దేహం ధరించుట తప్పదు. ప్రారబ్ధం నశించగనే జన్మ, జరా, మృత్యువులకు దూరమౌతాడు. జ్ఞానమనే అగ్నివల్ల పూర్వ కర్మలన్నీ దగ్ధమవుతాయి. శరీరం నశించిన పిదప దేహం లేనట్టి విదేహముక్తిని పొందుతున్నాడు జీవన్ముక్తుడు అంటూ బ్రహ్మం గారు వివిధ ఆధ్యాత్మిక భావాలను సమాజానికి అందించి ఆత్మ తత్వాన్ని ప్రబోధించారు.

ఆధార గ్రంధాలు :

1. గీతా మకరందం, విద్యా ప్రకాశనందగిరి స్వామి. పుట : 259.
2. వివేక చూడామణి, నోరి శ్రీనాథ వేంకటసోమయాజలు. పుట : 213.
3. విప్లవయోగి విశ్వకవి వేమన వేదశాస్త్రం, గుర్రం వెంకటరెడ్డి, పోచన రామిరెడ్డి. పుట :519.
4. సర్వభ్రాంతిరహిత బృహద్ విశిష్ఠ అచలబోధ గ్రంథము, పూర్ణానంద రాజయోగి. పుట : 1.
5. అచలరత్నావళి, దొండ్లవాగు వెంకటాచలం. పుట : 62
6. తైత్తిరీయ పంచోపనిషత్తులలో చేర్చిన భృగువల్లీ. లక్ష్మీనరసింహశాస్త్రి. పుట : 2
7. మండకోపనిషత్తు శంకరానందస్వామి. పుట : 73.
8. ఛాందోగ్యోపనిషత్తు. పండిత గోపదేవ్. పుట : 146.
9. కైవల్యోపనిషత్తు. స్వామి చిన్మయానంద. పుట : 59.
10. ఆత్మబోధ. ఎల్. చంద్రమోహన్. పుట : 212.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మాతృభాషతోనే మానవాళి వికాసం

– డా॥. సురేష్ ఎనుగంటి, లెక్చరర్, మోడరన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

భాష కేవలం భావాలను వ్యక్తికరించు లేదా సమాచార ప్రసారానికి ఉపయోగపడే మాధ్యమం మాత్రమే కాదు. ఒక ప్రత్యేక భాష మాట్లాడే ప్రజలందరి సమూహ చరిత్ర, సంస్కృతి, వారసత్వం, ఆచారాలు, కట్టుబాట్లు అన్నింటి యొక్క సమాహారం ఆ భాషకు ఒక ప్రత్యేకమైన అస్థిత్వంను కలుగజేస్తాయి. వందల సంవత్సరాల మానవ సాముహిక ప్రయత్నాల ద్వారా సంపాదించిన విజ్ఞానం అందులో ఇమిడి ఉంటుంది. కవులు, రచయితలు, తాత్వికులు, శాస్రజ్ఞులు తమ అనుభవాల ద్వారా గడించిన వైజ్ఞానిక, తాత్విక, సాహిత్య సంపదను ఆ భాష సాహిత్యపు ప్రక్రియలలో - కథలు, కావ్యాలు, పాటలు, నాటికలు మొదలగు రూపాలలో ప్రకటించబడి ఉంటారు. భాషను కేవలం భావప్రసార మాధ్యమంగా మాత్రమే చూడడం సంకుచిత ఆలోచనకు ప్రతిరూపం. భారత ప్రాచీన కవి ఆచార్య దండి "భాష యొక్క కాంతి లేకపోతే మనం ఒక చీకటి ప్రపంచంలో శూన్యాన్ని వెదుకుతూ ఉంటాం" అని భాష యొక్క ప్రాధాన్యాన్ని వివరించారు.

భాషలు ఎప్పుడు స్థిరంగా ఉండవు. అవి సామాజిక-ఆర్థిక పరిసరాలకు అనుగుణ్యం చెంది మార్పు చెందుతుంటాయి. పెరగటం, కుచించుకపోవడం, రూపాంతరం చెందడం, కొన్ని సందర్భాలలో విలీనం అవడం మరియు వాడకం తగ్గినపుడు కనుమరుగైపోవడం భాష పరిణామంలోని వివిధ దశలుగా మనం అర్థం చేసుకోవాలి. ఒక భాష అంతరించిపోవడానికి అనుమతించడమంటే వేల సంవత్సరాల మానవ మేధోపరమైన ప్రయత్నాన్ని శాశ్వతంగా ఈ ప్రపంచం కోల్పోవడంగా మనం గుర్తించాలి. 1999 నుంచి 2009 వరకూ యునెస్కో డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరించిన కోయిచిరో మత్సుర... "ఒక భాష మరణం ఆ జాతి సాంస్కృతిక వారసత్వానికి చెందిన అనేక రూపాలను అదృశ్యం చేస్తుంది. ముఖ్యంగా వెలకట్టలేని ఆచార వ్యవహారాలు, పద్యాలు, సామెతలు, చమత్కారాల రూపంలో ఉండే ఆ జాతి మౌఖిక భావ వ్యక్తీకరణలను, ఆ జాతి నివాసిత ప్రాంతాలకు సంబంధించిన పర్యావరణ సమాచారం ఆ భాషలోనే నిక్షిప్తమై ఉంటుంది. ఏ భాష అంతరించినా మానవ మేధలో కొంత భాగం అంతర్ధానమైనట్లే"నని అంటారు.

భారతదేశం దాదాపు అనేకమైన భాషలు మరియు యాసలకు పుట్టినిల్లు. వైవిధ్యత, సాంస్కృతిక విభిన్నత్వం, భావ వైరుధ్యాల శాంతియుత సహజీవనం మేళవించిన మహోన్నతమైన భారతీయ నాగరికతగా అవతరించినది. ఏ దేశానికి లేనటువంటి ఇంతటి గొప్పనైన వైవిధ్యతే మన దేశానికి ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకవచ్చింది.

ఆధునిక కాలంలో ప్రాపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటికరణ ధోరణుల మూలంగా ప్రపంచమే ఒక కుగ్రామంగా రూపుదాల్చింది. సాంకేతిక విజ్ఞానంలో కాంతిని మించిన వేగంతో నూతన ఆవిష్కరణలు చోటు చేసుకుంటున్నవి. సమాచారప్రసార సాంకేతికతలోని మార్పులు మారుమూల ప్రాంతాలకు కూడా చోచ్చుకోనివేల్లె సామర్థ్యాన్ని సముపార్జించుకున్నవి. పారిశ్రామిక మరియు సేవల రంగం అభివృద్ధి చెంది బహుళ జాతీయ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా తమ కార్యాలయాలను, కర్మాగారాలను నెలకొల్పాయి. నిర్వహణ, పాలన మరియు కంప్యూటర్ సాంకేతిక నిపుణులకు విఫరీతమైన డిమాండ్ పెరిగిపోయింది. సమాచార ప్రసారంనకు, శాస్రసాంకేతిక అంశాల నివేదనకు మరియు వ్యాపార నిర్వహణకు ఆంగ్లమే పరస్పర సంధానభాషగా (Lingua franca) అంగీకరించాల్సిన పరిస్థితి సృష్టించబడింది. ఆంగ్లం

తెలిసినవారికి సానూకూలమైన సంస్థాగత మార్పులు విద్య-ఉద్యోగవకాశాలలో చోటుచేసుకోవడం వల్ల ఆంగ్ల మాధ్యమాన్ని తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రభుత్వాలు ప్రాచుర్యంలోకి తీసుకవస్తున్నవి. అయితే, ఈ పరిణామం దేశంలోని ప్రాంతీయ భాషల మరియు ముఖ్యంగా గిరిజన భాషల అస్తిత్వానికి సవాలు విసురుతుంది.

ఇటీవలి కాలంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ప్రభుత్వ పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు ఉపక్రమించాయి. దీనికి ముఖ్యంగా రెండు కారణాలని చెప్పవచ్చు. ఒకటి, ప్రస్తుత సరళీకృత ఆర్థికవ్యవస్థలో ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్న వారు ఉద్యోగ పరంగా మంచి అవకాశాలు అందిపుచ్చుకుంటున్న దాఖాలాలు కనబడడం. రెండు, ఆర్థికంగా పరిపుష్టి సాధించిన కొన్ని మధ్యతరగతి కుటుంబాలు పిల్లవాడికి మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న ఆలోచన మరియు అది సామాజికంగా తమ కుటుంబ ప్రతిష్టను ఇనుమడిస్తుందనే తల్లిదండ్రుల భావన. వెరసి, మాతృ భాషలలో విద్య అమలులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుండి పిల్లలను ఆంగ్లమాధ్యమం అమలులో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు పంపించడానికి ఇది పురి కొల్పుతుంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ విధమైన ధోరణికి అడ్డుకట్ట వేయడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంను బోధన భాషగా ప్రవేశపెట్టాయి.

ఆంగ్ల భాష సమాజంలోని వివిధ వర్గాల మధ్య అసమానతలకు కారణమై సామాజిక సమతుల్యతను విచలితం చేసే శక్తి వున్నదని గ్రహించిన మహాత్మాగాంధీ అనాడే హరిజన్ పత్రికలో 'Essays on Education Reconstruction' అను వ్యాసంలో "English, having been made a medium of instruction in all branches of learning, has created a permanent bar between highly educated few and the uneducated many. It has prevented knowledge from percolating to the masses. The excessive importance given to English has cast upon the educated class, a burden which has maimed them mentally for life and made them strangers in their own land" అని హెచ్చరించాడు. నేటి సమాజంలో ఆ విధమైన ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నవి. ఆంగ్ల మాధ్యమం ద్వారా ఆర్జించినదే జ్ఞానం అనే భ్రమలో విహరిస్తున్న తల్లి దండ్రులు తమ జీవితకాలపు కష్టార్జితాన్ని లాభార్జనే ధ్యేయంగా నడపబడుతున్న ప్రైవేటు విద్యాలయాలకు ధారాపోస్తున్నారు. ఈ విద్యాసంస్థల బోధనాభ్యసన ప్రక్రియలలోని నాణ్యత ప్రశ్నార్థకమే. పరాయి భాషలో బోధించిన కారణంగా చివరికి అటు విషయ పరిజ్ఞానం లోనూ , ఇటు భాషా పరిజ్ఞానంలోనూ సరైన పట్టు సాధించలేని విద్యార్థుల మానసిక, సృజనాత్మక శక్తులలో పరిపూర్ణమైన వికాసంనకు ఇది పరిమితులు విధించడం శోచనీయం.

'మాతృభాషల జన్మస్థలం' నేడు 'మృతభాషలదిబ్బ'గా మారే ప్రమాదంలో ఉందా?

భారతదేశం అనేక మైనటువంటి భాషలకు పుట్టినిల్లు. విభిన్నమైన సంస్కృతులు, సాంప్రదాయాలు, భౌగోళిక పరిస్థితులు సానుకూలతలుగా ఇందుకు దోహదపడ్డాయి. కానీ కాలక్రమంలో చాలా భాషలు వాడుకలో లేకుండా కనుమరుగైపోతున్నవి. 2011 జనాభా లెక్కలలో సేకరించిన భాష సంబంధిత సమాచారాన్ని క్రోడీకరించి భారత జనాభా లెక్కల కార్యాలయం 2018 లో భాషల నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం మన దేశం మొత్తం 19,569 భాషలు, మాండలికాలకు నిలయంగా ఉంది. హేతుబద్ధికరణ అనంతరం ఈ సంఖ్యను 1369 వర్గీకరించబడిన, 1474 వర్గీకరించబడలేని మాతృభాషలుగా తేల్చడం జరిగింది. అయితే 10 వేలకు మించి ప్రజలు మాట్లాడే భాషలు కేవలం 121 మాత్రమే ఉన్నాయని తేలింది. భారతదేశ మొత్తం జనాభాలో, 96.71 శాతం మంది 22 షెడ్యూల్డ్ భాషలలోని ఎదో ఒక దానిని మాతృభాషగా కలిగి వుండడం, కేవలం 3.29 శాతం మంది మాత్రమే మిగిలిన భాషలను మాట్లాడుతుండటం

ఆయా భాషల క్షీణతను ఈ గణాంకాలు కళ్ళకు కడుతున్నవి. ఇటీవలి కాలంలో ప్రముఖ భాషాశాస్త్రవేత్త గణేష్ దివే ఆధ్వర్యంలో 'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' నిర్వహించిన మరో అధ్యయనం మాత్రం భారతదేశంలో ప్రస్తుతం మొత్తం 780 భాషలు ఉండగా అందులో 600 భాషలు అంతరించిపోతున్న దశలో ఉన్నాయని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా యునెస్కో గుర్తించిన అంతరించి పోతున్న భాషల సంఖ్యలో ఇది 10 శాతమునకు సమానం. గత 60 సంవత్సరాల కాలంలో మన దేశంలో దాదాపు 250 భాషలు కనుమరుగై పోయాయని ఇతని అభి ప్రాయం.

దేశంలో 22 షెడ్యూల్డ్ భాషలు, 31 భాషలు రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల అధికారిక భాషలుగా గుర్తింప బడగా, చాలావరకు గిరిజన భాషలు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నవి. ఒక భాషను మాట్లాడే ప్రజలు పదివేల మంది కంటే తక్కువ ఉన్నట్లయితే దానిని అంతరించిపోయే దశలో ఉన్న భాషల జాబితాలో చేరుస్తారు. వీటిని పరిరక్షించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున అనేకమైనటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మైసూరులోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ వీటిని పరీక్షించుటకుచుటకు ఏర్పాటు చేయబడిన సంస్థ.

భారత భాషా శాస్త్రవేత్త గణేష్ దివే ప్రకారం సహజ వనరులైన గాలి, నీరు వలే కాకుండా భాష అనునది మానవ ప్రయత్నం ద్వారా నిర్మితమైనది. ఒక భాష జనించవలేనంటే వేల సంవత్సరాల మానవ ప్రయత్నం అవసరం. భాషలు అంతరించిపోవడాన్ని అనుమతించడం అంటే మన పూర్వీకులకు, మన ముందు తరాల వారి కృషికి మనం తీరని అన్యాయం చేస్తున్నట్లే లెక్క. అంతరించిపోతున్న భాష తనతో పాటు తనకే ప్రత్యేకమైన విజ్ఞాన సంపద, సాంప్రదాయిక జీవన విధానాలు, నైపుణ్యాలు, కలలు, హస్త కళలు మరియు వ్యాపార రీతులను కూడా అది తనతోపాటు అంతర్ధానం చేసుకొని వెళ్తుంది.

మాతృభాషలో విద్య :

ఒక పిల్లవాడికి ఏ భాష మాతృభాష అవుతుంది? శిశువు జన్మించిన పిదప తన ఇంటిలో తల్లిదండ్రులు మరియు ఇతర కుటుంబసభ్యుల ద్వారా నేర్చుకున్న భాష ఆ శిశువుకు మాతృభాష అవుతుంది. కొన్ని సందర్భాల్లో స్థానిక భాష ఆ శిశువు మాతృభాష వేర్వేరుగా ఉండవచ్చు. ఉద్యోగరీత్యా వేరే రాష్ట్రము లేదా వేరే దేశం వలస వెళ్ళిన కుటుంబాలకు ఈ సమస్య ఎదురవుతుంది. మాతృ భాషలో విద్య అంటే పాఠశాల లేదా విద్యాసంస్థ పిల్లలకు బాగా తెలిసిన భాషను తరగతి గది బోధనభాస్యన కార్యక్రమ భాషగా అనుసంధానించడంగా చెప్పవచ్చు. మాతృభాష ప్రతి మనిషికి సంజ్ఞానాత్మక, సాంఘిక, ఉద్వేగ పరిణతికి ఆధారభూతమై ఉండడమే కాకుండా అతని ప్రాపంచిక జ్ఞానాన్ని విస్తృతం చేసి తాను నివసించే సమాజపు సంస్కృతి, సంప్రదాయాలు ఒక తరం నుండి మరో తరంనకు వ్యాప్తి చేసి ఆ సమాజపు జ్ఞానాన్ని సుసంపన్నం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అందుకే యునేస్కో "భాష అనునది కేవలం పరస్పర సమాచార ప్రసారానికి ఉపయోగపడే సహాయకారి మాత్రమే కాదు, అది మన మానవత్వంతో నిబంధితం అయి ఉంటుంది. మన నమ్మకాలు, విలువలు మరియు గుర్తింపు అందులో నిభిడీకృతమై ఉంటాయి" అని మాతృభాష ప్రాముఖ్యాన్ని వర్ణించినది.

మాతృభాషలో విద్య యొక్క ప్రాముఖ్యత :

పిల్లలలో మాతృభాషను అభివృద్ధి చేసినప్పుడు, వారు ఏకకాలంలో విమర్శనాత్మక ఆలోచన, వివేచనం, సృజనాత్మక శక్తులు, అక్షరాస్యత నైపుణ్యాలు మరియు ఇతర ముఖ్యమైన నైపుణ్యాల యొక్క మొత్తం కూడా గణనీయంగా అభివృద్ధి చెందుతాయి. ఈ నైపుణ్యాలను పిల్లవాడు విద్యాసంస్థలో జరిపే నియత విద్య పరిస్థితుల లోకి తీసుకొని వెళ్ళడమే కాకుండా, ఆ అభ్యాసకుడి మాతృభాషలో పొందిన నైపుణ్యాలు మరియు భావనలు రెండవ భాషకు బదిలీ అయినప్పుడు వాటిని తిరిగి బోధించాల్సిన అవసరం లేదని పరిశోధనలు ఋజువు

చేస్తున్నాయి. ఉదాహరణకు, ఒక అభ్యాసకుడిలో ఒక పదం యొక్క అర్థాన్ని దాని సందర్భం ద్వారా గ్రహించే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసినట్లయితే లేదా పంక్తుల మధ్య చదవడం ద్వారా అర్థాన్ని గ్రహించుకుంటే , ఈ నైపుణ్యాలు రెండవ భాషలో అధ్యయనం ప్రారంభించినప్పుడు సులభంగా బదిలీ చేయబడతాయి. అయితే, ఈ మూర్తపు నైపుణ్యాలను రెండవ భాష ద్వారా నేరుగా నేర్పించడం చాలా కష్టం.

ప్రసిద్ధ మనోవైజ్ఞానిక శాస్రవేత్త వైగోట్ స్కి ప్రకారం శిశువు పుట్టుకతోనే సావధానం, ఇంద్రియజ్ఞానం, గ్రాహ్యత, స్మృతి వంటి సామర్థ్యంలు కలిగి ఉంటాడు. తల్లి గర్భంలో ఉన్నప్పటినుండే అతనికి వినిపించే మాతృ భాష యొక్క శబ్దములు వ్యక్తిగా అతని తదుపరి జీవితమును అమితంగా ప్రభావితం చేయగలవు. వ్యక్తి వ్యక్తిత్వాన్ని రూపుదిద్దడంలో, ఆలోచనలను ఆక్రుతీకరించడంలో, ప్రపంచం మరియు జీవితపు అవగాహనను వృద్ధి చేయడంలో మాతృభాష పాత్ర ఎనలేనిది. దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షులు నెల్సన్ మండేలా చెప్పిన ''ఒక వ్యక్తితో ఒక భాషలో మాట్లాడితే అది అతని మస్తిస్కాన్ని మాత్రమే చేరుతుంది. అదే అతని మాతృభాషలో మాట్లాడితే అది అతని హృదయాన్ని హత్తుకుంటుంది'' అనే మాటల ద్వారా విద్యాసంస్థలలో మాతృభాష ఎంతటి ప్రాముఖ్యతను కలిగివుందో అర్థం చేసుకోవచ్చు.

మాతృభాషల పరిరక్షణ కేవలం నమ్మకాలు మరియు భావోద్వేగాలతో మిళితమైనటువంటి అంశం కాదు. ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధనలలో అది కలుగజేయు సంజ్ఞానాత్మక, మానసిక మరియు వ్యక్తిత్వవికాస రంగాలలో దాని ప్రతిఫలాలు నిరూపితమైనవి. కెనడాలోని టొరంటో విశ్వవిద్యాలయంకు చెందిన ప్రొఫెసర్ జిమ్ కమ్మిన్స్ మాతృభాష యొక్క ప్రాముఖ్యతను అధ్యయనం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో మాతృభాష మాట్లాడటం ఎందుకు అంత ప్రాముఖ్యమో ఆయన అన్వేషించారు. బలమైన మాతృభాష ఉన్న పిల్లలు రెండవ భాషను నేర్చుకోవడం మరియు వారి అక్షరాస్యత నైపుణ్యాలను పెంపొందించుకోవడం చాల సులభం అని, పిల్లల జ్ఞానం మరియు నైపుణ్యాలు ఒక భాష నుండి మరో భాషకు బదిలీ అవుతాయని ఆయన తేల్చిచెప్పారు. మాతృభాషలో నేర్చుకున్న నైపుణ్యాలను భాషా అభ్యాస విధానంలోకి కూడా బదిలీ చేయవచ్చు. అందువల్ల ఒక పిల్లవాడు వాక్యాన్ని ఎలా నిర్మించాలి మరియు సందర్భానుసారం ఎప్పుడు ఉపయోగించాలో కూడా దీని ద్వారా నేర్చుకుంటాడు. ఈ విధంగా వారి సాంస్కృతిక పరిసరం నుండి కూడా అవసరమైన అంశాలను సులభంగా స్వీకరించి రెండవ భాషలోనికి సులువుగా ప్రవేశం పొందగలిగే అవకాశం మాతృభాష కలుగజేస్తుంది.

ఆలిస్ మాడో ప్రోవేర్బియో అనే కాగ్నేటివ్ ఎలక్ట్రోఫిజియాలజి ఆచార్యులు నిర్వహించిన ప్రయోగంలో వ్యక్తి చిన్నతనంలో నేర్చుకున్న భాషకు, తదానంతర జీవితంలో నేర్చుకున్న భాషలకు మెదడు వేర్వేరుగా ప్రతిస్పందించడాన్ని గుర్తించాడు. వ్యక్తి యొక్క మాతృభాష మెదడులో అధికమైన ఎలక్ట్రానిక్ సంకేతాలను ఉత్పత్తి చేయడాన్ని అతను ప్రయోగపూర్వకంగా నిరూపించాడు. వ్యక్తి ఆలోచనలకు, అతని కలలకు మరియు భావోద్వేగాలకు మాతృభాషే ఆధారం అవుతుందనేది అతడి వాదన.

మనోవైజ్ఞానిక, సామాజిక మరియు విద్యా పరిశోధనలు మాతృభాషలో జరిగే అభ్యసనం వేగవంతంగాను, లోతైనదిగాను మరియు ప్రభావవంతంగాను ఉంటుంది అని ఋజువుచేసాయి. ''మాతృభాషలో చదువుకోని చిన్నారుల విద్యా ప్రమాణాలు తక్కువస్థాయిలో ఉంటాయి. అలాంటి వారు దేశ ఆర్థిక, మేధో సంపదల అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించలేరు'' అని ప్రపంచ బ్యాంకు చెప్పింది. పిల్లల భవిష్యత్ సామాజిక మరియు మేధోవికాసం చాలావరకు మాతృభాషలో అతను అందుకున్న మైలురాయిపైన ఆధారపడి ఉంటుంది. మాతృభాష నైపుణ్యాలు అసంపూర్తిగా నేర్చుకున్నచో అది ఇతర భాషలను నేర్చుకోవడానికి అడ్డంకిగా పరిణమిస్తుందని ప్రొఫెసర్ జిమ్ కమ్మిన్స్ నిరూపించారు.

శిశువు యొక్క ప్రాథమిక విద్యాభ్యాసం మాతృభాషలో

జరగకపోతే "సంజ్ఞానాత్మక సంఘర్షణ" ఏర్పడుతుంది. ఇది ఆ విద్యార్థి బాహ్యప్రపంచపు అనుభవాలకు మరియు అతని అంతర్గత ఆలోచనలకూ మధ్య పరస్పర వైరుధ్యం మూలంగా జనిస్తుంది. అతడి మాతృభాషలో కాకుండా మరో భాషలో బలవంతంగా నేర్పించడం దీనికి ప్రధాన కారణం. ఈ పరిస్థితిని కనీసం ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్యాభ్యాసం జరపించడం ద్వారా అధిగమించవచ్చు. జీన్ పియాజే ప్రకారం చెప్పినట్లు మేధో వికాసం జరగాలంటే పిల్లల మనస్సులను సమతుల్యత, సృజనాత్మకత మరియు జ్ఞానవిస్తరణ వైపు నడిపించడం ముఖ్యం. విద్యావ్యవస్థలో వ్యవస్థీకృత పాఠ్యాంశాలను అది కోరుతుంది. దీనిని సాధించాలంటే సంజ్ఞానాత్మక సంఘర్షణల నివారణ ఆత్యావశ్యకం.

వ్యక్తిగత, సామాజిక మరియు సాంస్కృతిక గుర్తింపు అభివృద్ధిలో మాతృభాష అతి ముఖ్యపాత్ర పోషిస్తుంది. వారి మొదటి భాషలో బలమైన పునాది ఉన్న పిల్లలు తరచుగా తమ గురించి మరియు సమాజంలో తమ స్థానం గురించి లోతైన అవగాహనను ప్రదర్శిస్తారు, అలాగే ధనాత్మక వైఖరి మరియు విశ్వాసం పెరుగుతాయి. సహజంగానే ఇది వారి విద్యావిషయక సాధనతో సహా వారి జీవితంలోని ప్రతి అంశాలలో ప్రస్ఫుటమవుతుంది.

మాతృభాషలో విద్యను అందించడం ద్వారా కలిగే ప్రయోజనాలు - క్లుప్తంగా :

1. మాతృభాష పిల్లలు ఇతర భాషలను నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది.
2. మాతృభాష పిల్లల వ్యక్తిగత, సామాజిక మరియు సాంస్కృతిక గుర్తింపును అభివృద్ధి చేస్తుంది.
3. మాతృభాషను ఉపయోగించడం పిల్లల విమర్శనాత్మక తార్కిక, సృజనాత్మక ఆలోచన మరియు అక్షరాస్యత నైపుణ్యాలను పెంపొందించడానికి సహాయపడుతుంది.
4. ఆలోచనలను, భావాలను శక్తివంతంగా వ్యక్తికరించుటకు తోడ్పడువాటిలో మాతృభాషను మించినది లేదు.
5. మాతృభాషలో నేర్చుకునే పిల్లలు పాఠ్యాంశాలపై మంచి అవగాహనను కలిగి ఉన్నారని పరిశోధనలు చెబుతున్నాయి.
6. పిల్లవాడు రెండవ భాషకు బదిలీ అయినప్పుడు మాతృభాషలో నేర్చుకున్న నైపుణ్యాలను తిరిగి బోధించాల్సిన అవసరం రాదు.
7. మాతృభాషలో నేర్చుకునే పిల్లలకు తరగతి గది కార్యక్రమాలు ఆహ్లాదకరంగా తోచడం వల్ల పాఠశాలను ఎక్కువగా ఆనందిస్తారు మరియు వేగంగా నేర్చుకుంటారు.
8. మాతృభాషలో నేర్చుకునే పిల్లలకు ఆత్మగౌరవం ఎక్కువ.
9. మాతృభాషను ఉపయోగించడం వల్ల తల్లిదండ్రులు కూడా పిల్లవాడి విద్యాభివృద్ధిలో సహాయపడే అవకాశం పెరుగుతుంది.
10. బహుళభాషలు మాట్లాడగలిగే సామర్థ్యం ఉన్న పిల్లలు మెరుగైన సామాజిక ఆర్థిక స్థితిని పొందుతారని అధ్యయనాలు చెబుతున్నాయి.

నూతన జాతీయ విద్యా విధానంలో మాతృభాష అమలుకు సూచనలు :

ఈ సందిగ్ధ కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ విద్యా విధానం -2020, నాణ్యమైన విద్యకు మరియు మాతృభాషలో విద్యాబోధనకు ఉన్న లంకెను గ్రహించి కొన్ని కీలకమైన ప్రతిపాదనలు చేసింది. ఈ ప్రతిపాదనలు క్షేత్రస్థాయిలో విద్యారంగం అంతటా అమలు జరిగితే పిల్లలకు అవగాహనతో కూడిన విద్య అందడమే కాకుండా భారతదేశంలో అంతరించిపోయే దశలో ఉన్నా భాషలకు ఇవి జవసత్వాలు జోడిస్తాయనడంలో సందేహం లేదు.

విద్యార్థులకు కనీసం 5వ తరగతి వరకూ, సాధ్యమైనంత వరకూ ఎనిమిదవ తరగతి తదనంతరం కూడా, మాతృభాషలోనే విద్యాబోధన జరపాలనే విధానం

నూతనంగా ఆ భాషలో మాట్లాడే వారిని తయారుచేస్తుంది. త్రిభాషా సూత్రం అమలు మరియు నాణ్యమైన పుస్తకాలు, బోధనోపకరణాలు ద్విభాషలలో (Bilingual) సమకూర్చి ఇవ్వడం వలన ఆ విద్యార్థికి మాతృభాషతో పాటు ఇతర భాషలలో ప్రవేశానికి మార్గం సుగమం అవుతుంది.

ఆయా భాషలలో డిక్షనరీలు, వీడియోలు, పద్యాలు, నవలలు, నాటికలు, పత్రికలు రూపొందించడం వలన భాషలు కాలానుగుణమైన మార్పులు చేసుకొని శక్తి వంతంగా పరిణామం చెందుతాయి. ప్రపంచంలో ప్రాచుర్యంలో ఉన్న ఆంగ్లము, ఫ్రెంచి, జర్మనీ, హిబ్రూ, కొరియన్ మరియు జపనీస్ వంటి భాషలలో త్వరితంగా సాంకేతిక వైజ్ఞానిక భావనలకు సరిపోవు పదాలను తయారు చేయు ప్రక్రియ నిరంతరం జరుగుతూ ఉంటుంది. ఆ విధమైన ప్రయత్నాలు చేయడానికి మన దేశంలో కూడా జాతీయ విద్యా విధానం సంకల్పించడం హర్షించదగ్గ విషయం.

మాతృభాషలో బోధనకు భాషా బోధకులు చాలా కీలకం. విశ్వవిద్యాలయాలలో, బహుళ విభాగాలతో కూడిన కళాశాలలలో సమీకృత ఉపాధ్యాయ కార్య క్రమాలను అమలుపరుస్తూ భారతీయ భాషలు, తుల నాత్మక సాహిత్యం, సృజనాత్మక రచన, కళలు, సంగీతం, తత్వం వంటి అంశాలపై కఠోరమైన శిక్షణ భాషా బోధన తో పాటు ఇతర విద్యా సంబంధిత అంశాలలో విద్యార్థు లను నిష్ణాతులుగా మార్చగలదు. సాహిత్యం, పదాలు, వ్యాకరణం వంటి విషయాలను మాత్రమే స్రూపించేదిగా కాకుండా పిల్లలకు అనుభవ పూర్వకమైన జ్ఞానమును ప్రసరింపజేయునదిగా భాషా బోధనను మెరుగుపర్చాలని అవసరం ఉంది. పరస్పర ప్రతిచర్యలలో బోధనా భ్యసనలలో భాషలను విరివిగా ఉపయోగించాలని జాతీయ విద్యావిధానం నిర్దేశించినది.

గిరిజన భాషలు ఇతర ప్రాముఖ్యత కోల్పోతున్న భాషలను బోధించు శిక్షణ పొందిన నిష్ణాతులు దొర కడంలో ఉన్న ఇబ్బందిని గమనించి జాతీయ విద్యా విధానం తాత్కాలికంగా స్థానిక సమాజంలో ఉన్నటువంటి మానవ వనరులను స్వీకరించుటకు అవకాశం ఇవ్వడంతో పాటు దీర్ఘకాలంలో ఉపాధ్యాయ శిక్షణ వైపు ప్రోత్స హించుటకు విద్యార్థులకు ఉపకార వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించి ఆయా భాషలలో శిక్షణ పొందిన మానవ వనరులను తయారు చేయుటకు ఇది ప్రాధాన్యత ఇచ్చింది.

భారతీయ భాషలలో నాణ్యమైన అభ్యసన వనరులను తయారు చేయుటకు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్ లేషన్ అండ్ ఇంటర్ప్రిటేషన్ (ఐఐటిఐ) ఏర్పాటు చేయబడుతుంది. దీని యొక్క ముఖ్యలక్ష్యం భారతీయ భాషలను అభివృద్ధి పరచడం. ఈ అనువాద ప్రయత్నా లను వికేంద్రీకరించాలని నొక్కి చెబుతూ ప్రతి విశ్వ విద్యా లయం మరియు ఉన్నత విద్యా సంస్థ సంస్కృతంతో పాటు ఇతర భారతీయ భాషల అధ్యయనంను నూతన ఉత్తేజంతో ప్రోత్సహించడం కీలకమని జాతీయ విద్యా విధానం వివరించింది. సంస్కృత విశ్వవిద్యాలయాలు, కళాశాలలు కూడా 'బహుళ విభాగాల' (Multi-disciplinary) విద్యా సంస్థలుగా మారబోతున్నాయి.

భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రతి భాషకు అకాడమీలు ఏర్పాటు చేయ బడతాయి. భారతీయ భాషల పరిరక్షణలో సాంకేతికతను విరివిగా వాడాలని కూడా జాతీయ విద్యా విధానం సూచించింది. భాషలు వాటి అనుబంధ కళలు మరియు సంస్కృతులను వెబ్ ఆధారిత వనరులు లేదా వికీపీడియా వంటి పోర్టల్ ద్వారా డాక్యుమెంట్ చేయబడాలని, నిష్ణాతులకు తమ నైపుణ్యాలను వీడియోలు, నిఘంటువులు, రికార్డింగ్‌లు , కథలు, కవితలు, నాట కాలు, జానపద పాటలు ప్రదర్శించటానికి ఇవి ఉప యోగపడాలని సూచించింది. సంబంధిత అంశాలలో జరిగే పరిశోధనలకు "నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ - ఎన్ ఆర్ ఎఫ్" ద్వారా నిధులు అందజేయబడతాయి.

ముగింపు :

మాతృభాషల పరిరక్షణ "బహుళ భాషా వాదము"

(Multilingualism)ను పెంపొందించడంలో అతి ముఖ్య సహాయకారిగా కూడా తోడ్పడుతుంది. కొలంబియా విశ్వవిద్యాలయ ఆచార్యురాలు కరోల్ బెన్సన్ ప్రతిపాదించినట్లు వ్యక్తి మొదటగా నేర్చుకున్న భాష నైపుణ్యాలు ఎంత సమర్ధవంతగా ఉంటే తరువాతి దశలలో నేర్చుకోబోయే భాష మరియు గ్రాహ్యత అంత బలంగా ఉంటాయి. ఒక సమాజంలోని ఆధిపత్యపు భాషను బోధనభాషగా అమలు పరుస్తే విద్యార్థులు ఆ భాషను అభ్యసించుటలో మరియు స్థూలంగా పాఠ్యప్రణాళికకు సంబంధించిన అంశాలు అర్థం చేసుకోనడంలో అడ్డంకిగా మారుతుందని దశాబ్దాల తరబడి జరుగుతున్న పరిశోధనలను ఆమె ఊటంకించినది.

అయితే, ప్రస్తుతం కేవలం విద్యాసంస్థల వరకే భాష పరిరక్షణ చర్యలు పరిమితం కావడం వలన ఆశించిన ఫలితాలు రావడం లేదు. యునెస్కో నిర్ధారణ ప్రకారం... విద్య, పని ప్రదేశాలు, మాస్‌మీడియా, ప్రభుత్వ వ్యవహారాల్లో వాడుకలో ఉండే భాష మాత్రమే ఎల్లకాలం నిలుస్తుంది. వ్యక్తి జీవితంనకు సంబంధించిన అన్ని రంగాలలోకి ఈ చర్యలు వ్యాపించాల్సిన అవసరం ఉంది. సమాచార ప్రసారం, వ్యాపార వ్యవహారాలు, ప్రభుత్వ కార్యాలయాల వ్యవహారాలు ఉత్తర్వులు, న్యాయస్థానాల తీర్పులు, సామాజిక మాధ్యమాలు, మొబైల్ కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో కూడా మాతృభాషను వినియోగించే అవకాశాలు పౌరులకు రావాలి. మాతృ భాషలో చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యం, తగిన ప్రోత్సాహకాలు, మాతృ భాషలలో రచనలు చేసే వారికి అవార్డులు రివార్డులు ఇవ్వడం ద్వారా వారికి తగిన గుర్తింపు లభించి ఒక గుణాత్మకమైన మార్పుకు ఇవి దోహదపడగలవు . ఇందుకోసం వ్యక్తి గతంగా, వ్యవస్థాగతంగా అంకితభావంతో కూడిన ప్రయత్నాలు జరగాల్సివుంది. ఆ దిశగా నూతనంగా ప్రకటించిన జాతీయ విద్యా విధానం స్ఫూర్తిని అందరూ అందిపుచ్చుకొని అకుంటితదీక్షతో మాతృభాషల పరిరక్షణకు కంకణబద్ధులవుతారని ఆశిద్దాం.

ఉపయుక్త గ్రంథాలు:

1. Government of India , Paper 1 of 2018- Languages, Office of the Registrar General, New Delhi, 2018.
2. Piaget, J., The Language and Thought of the Child, Psychology Press, 2002.
3. Mastura,K., Preface in UNESCO, Cultural Diversity: Common Heritage, Plural Identities, UNESCO World Heritage Center, Paris, 2002.
4. Gandhi,M., Essays on Educational Reconstruction, Hindhusthanni Talimi Sangh, Wardha, 1939.
5. వెంకయ్యనాయుడు, ఎం., అమ్మభాషతోనే స్వావలంబన, ఈనాడు దినపత్రిక, 21 ఫిబ్రవరి 2021.
6. చంద్రయ్య, ఎస్. సాంకేతికరణతోనే మాతృభాషల పరిరక్షణ, ఆంధ్రజ్యోతి దినపత్రిక, 21 ఫిబ్రవరి 2021.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మాకినీడి కవిత్వం – సత్య మార్గ ప్రభోధం

– బొజ్జపాత్రుని సత్యనారాయణ, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, రాజమండ్రి.

కవి ఎప్పుడూ అవకాశ వాది. తనకందివచ్చిన ఏ అవకాశాన్ని ఒదులుకోడు. కవి ఎప్పుడూ ఆశా వాది. తన కవిత్వం ద్వారా ఎంతో కొంత మార్చుతుందని ఆశిస్తాడు. కవి ఎప్పుడూ క్రియాశీలి. ఎందుకంటే తన కవిత్వం ద్వారా ఎప్పుడూ ప్రవహిస్తూ ప్రసరిస్తూ ఉంటాడు. అందుకే నేను కవిని కారణజన్మునిగా భావిస్తా. కవి గురించి నేనిస్తున్న ఈ నిర్వచనాలు ఇంతకు మునుపు ఎవరైనా ఇచ్చారో లేదో తెలీదు అలా ఇవ్వకుంటే నేను ఇచ్చిన నిర్వచనం కూడా, కవిని, కవి వ్యక్తిత్వాన్ని తూచదగినదే.

లోకంలో ఎంతోమంది కవితా సేద్యం చేస్తున్నారు. అందరూ కవులుగా ఆ స్థాయిని చేరుకుంటారా అంటే చెప్పలేం. ఏ కవి అయితే సమాజంలోని సమస్యలను వెలికి తీసి కుళ్ళును కడిగి సమస్యను పరిష్కారం వైపు మళ్ళిస్తాడో అలాంటి వారు ఎప్పుడూ కవితా జగత్తులో చిరంజీవులుగా మిగిలిపోతారు. అలాంటి కోవలోని వారే మాకినీడు సూర్య భాస్కర్ గారు.

ఇవాళ వస్తున్న కవిత్వాన్ని చదవడానికీ, అర్థం చేసు కోవడానికీ అట్టే శ్రమ అక్కర్లేదు. ఎందుకంటే అవి తెరిచిన పుస్తకాలు. కానీ కవిత్వం దాని తాలూకు తత్వం ఎప్పుడూ అజ్ఞాతంగా ఉండాలి. పాఠకుడి మనసును ఆకర్షించి వెంటపడేలా చేయాలి. సాహితీ తృష్ణను కలుగజేయాలి. ఇలా చేయగలిగిన కవిత్వాన్ని వెలువరిన్తున్న కవి పుంగవులు మాకినీడు గారు. అయన కలం నుంచి జాలు వారిన కవితల్లోంచి కొన్నిటిని తీసి మీముందుంచే ప్రయత్నం యే ఈ వ్యాసంలో వీరి కవితల్లో ఎలాంటి భావుకత దాగి ఉందో ఎలాంటి జీవిత తత్వాలు పేర్చ బడ్డాయో, ఏ పరిష్కార మార్గాలు వేయ బడ్డాయో మీరే చూడండి.

ఈ అనుభవాలను మనిషి ఎలా స్వీకరించాలి వాటిని ఎలా ఉపయోగించుకోవాలి అనుభవం నుండి వ్యక్తి ఎలా పరిణామం చెందాలో విషయాన్ని కల-కళ అనే కవితలో కవి గారు ఇలా అన్నారు.

కలల్లో కలబోత పడి
రంగుల్ని పులుముకుని
అసాధారణమైన అనుభూతులుగానూ
ప్రసరణమయ్యే పద చిత్రాలుగా
కలవరిస్తూ
కలత చెందుతూ
కలగానే మిగిలిపోద్ది
కలనుండి విడివడి
కలం పట్టుకుంటే
కలగా వెలిగి పోద్ది

వ్యక్తి అచేతనంలో ఉన్నప్పుడు నిద్రలో మనం అనేక కలలను కంటూంటాం. అయితే అలాంటి కలలతో వ్యక్తి మమేకమై ఆ కలలకు కొత్త హంగుల్ని చేర్చుకుని వాటిని నీ అనుభూతులలో పదచిత్రాలుగా ముద్రించుకోవాలి. అలా వాటిని నీ మనో ఫలకలపై ఎంత బలంగా ముద్రించుకుంటే మనిషిగా నువ్వు అంత ఎదుగుతావు. అంతేగానీ ఆ కలలకు భయపడి నిర్జీవంగా మారి సుప్తావస్థలోకి జారుకుంటే ఆ కల కలగానే మిగులుతుంది. జీవితం ఎప్పుడు దిగులుగానే సాగుతూందంటూ ఆ కల నుండి వచ్చిన ప్రేరణతో నీ కలాన్ని కదిలిస్తే ఒక అద్భుతమైన రంగుల జీవన చిత్రాన్ని గీయగలిగితే నువ్వు నీ కల కళయై కొత్త పుంతలు తొక్కుతుందంటారాయన. అలాగే శ్రమలో సౌందర్యాన్ని గురించి వివరించేందుకు చీమల జీవితాన్ని ఉదహరిస్తూ రాసిన ఈ కవితలోని రెండు పాదాలు చూడండి ఎంత నిగూడార్థాన్ని తెలుపుతున్నాయి.

ఎండకాలం వేడినంతనీ
ఆహారపు దినుసుగా కూర్చుకుని

కోతపెట్టే శీతాకాలం చలిని
పుట్ట కోదలో వెచ్చదనంగా కూర్చుకుని
చీకూ చింతా లేకుండా
చిన్మయానందంతో చిందులేసే
చిన్న చీమల చిద్విలాసం

ఈ కవితా శీర్షిక శ్రమైక సౌందర్యం అయితే ఈ కవితలో చీమలు మిగతా కాలాలలో ఆహారాన్ని సేకరించడంలో నిమగ్నమై శీతాకాలం వచ్చేసరికి వాటి వాటి పుట్టలలో ఆహారాన్ని భద్రంగా దాచుకుని ఆనందంగా కాలాన్ని వెళ్ళబుచ్చుతాయుంటారు కవి. ఇక్కడ మనం రెండు అంశాలు గుర్తించాలి 1) శ్రమ 2) నిర్భరత. అనువుగా ఉన్న సమయంలో చక్కగా కష్టపడి ఆహారాన్ని సంపాదించుకున్నాయి అంటే శ్రమకు వెనకాడకుండా, ప్రతికూల పరిస్థితులు వచ్చేసరికి వాటికి పనిచేయక పోయినా పర్వాలేదు. ఎందుకంటే వాటికి కావలసినంత ఆహారాన్ని అవి వెనకేసుకున్నాయి. ఇది ఒక్క చీమలకే అనుకుంటే పొరపాటే. కవి అన్యాపదేశంగా మానవ జాతికి చీమల నుంచి సందేశాన్ని పంపారు. వయసు ఉన్నప్పుడు కాళ్ళు, చేతులు బాగా పనిచేస్తున్నప్పుడే మనం నాలుగు రాళ్ళు వెనకేసుకోవాలి. అవే తదనంతర కాలంలో శరీరం సహకరించనప్పుడు ఉపయోగపడతాయని కవి మానవాళికి ఒక సందేశాన్నిచ్చారు. అలానే శ్రమయే నిజంగా వ్యక్తికి సౌందర్యం అది భాహ్యమైంది కాదు అంతర్గతమైంది. అదే వ్యక్తిని నిష్కలంకునిగా మలుస్తుంది అనడానికి ఈ శ్రమైకసౌందర్యం కవితయే నిదర్శనం.

''జీవన తత్వం'' అనే కవితలో వెలుగునీడలు జీవితంలో ఎలా వచ్చి వెళతాయి. వాటి వలన మన జీవితం ఎలా ఉంటుంది అనే విషయాన్ని వివరించారు.

తనను వెన్నంటే వెలుగందనీ
నలుపూ తెలుపుల
చదరంగపు జీవనతత్వం
తెలుసుకోమనీ

ఉదయాన్నే నీడ అంతటా విస్తరిస్తుంది. ఎలాగయితే జీవితంలో కష్టాలు కమ్మేస్తాయో అలాగ అంతే వేగంగా వెలుగును మించి వ్యాపిస్తుంది. ఆ సమయంలో మనిషి సమస్యల చట్రంలో చితికిపోతుంటాడు. అయితే అదే నీడ మనిషిలో ఇలా నా వెనుకే వెలుగుందని జీవితంలో రెండు సగభాగాలమేనని జీవితం ఒక చదరంగం అని అంటుంది. ఇక్కడ రెండు తాత్కాలికాలే. ఒక దాని వెంట ఒకటి వచ్చి ఏకీభవించి మనిషి మాత్రం ఎప్పుడూ స్థిత ప్రజ్ఞుడుగా ఉంటూ వాటిని ఎదుర్కోవాలి. చివరగా జీవితం చదరంగం అన్నాడు కవి. నిజమే చదరంగంలో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. నిచ్చెన్నలు ఎక్కుతూ ఇక పైకి ఎక్కాములే అనే లోపు పాము కాటుతో మళ్ళీ మొదటికొస్తుంది. అలాగే జీవితం కూడా. ఇవాళ ఏదో సాగింది మన ది ఏముందిలేనని విర్రవీగితే దాని పర్యావసానం కూడా నీవే భరించాల్సివస్తుందని తెలుసుకుంటావు అలాగే ''మరణానికే జీవితం'' కవితలో కవి ఇలా అంటారు.

వికసించిన పువ్వు రంగులద్దుకుని
రంగుల్ని ఆకర్షించి భ్రమరాన్ని రంగులుగా
వాసల్ని అందుకుని వాసనల్ని తృప్తిపరచి
మరిన్ని వాననల్ని ప్రోది చేస్తూ భౌతికమైన అందంలో
అలౌకికమైన ఆనందాన్ని పూయిస్తూనే
వాడి వత్తియై రేకులు జారిపోయి
చివరికి పనికిరాకపోయినా
తనదైన ఒక చరిత్రను సృష్టించుకుంటుంది
వికసించిన పువ్వు కథ వికసించడంవరకే
ఆ తర్వాతదే కదా జీవితం
జననానిదేముంది
మరణానికే ఒక జీవితం

పువ్వు వికసిస్తుంది. దానితో పాటు రంగులు వస్తాయి. అవి పూర్తిస్థాయి వికసించాక ఆ రంగులు ఎంతో ఆకర్షణను కలిగిస్తాయి. అలాగే పువ్వు పుట్టగానే పరిమళాన్ని

వెదజల్లుతుంది. ఆ వాసనను భౌతికమైన వాని కంటే అలౌకికమైన ఆనందంకోసమే అని చివరకు వాడి ఎండి పోయినా వాటికంటూ ఒక చరిత్రను సృష్టించుకుంటాయి. అసలు పుట్టడం కాదు జీవితం అంటే. చావడమే అంటా రాయన. ఇందులో ఎంత జీవన పరమార్థం దాగుందో చూడండి. ప్రకృతిలో భాగంగా పూచే ప్రతి పువ్వు భగ వంతుని పాదాలను చేరాలనుకుంటుంది. వాటి వాటి కర్మలననుసరించి వాటి స్థానాలను పొందుతాయి. తుదకు కొన్ని కళ కోల్పోయి ఎటూ చెందక రాలిపోతాయి. అయినా అవి రాలిపోయినా దాని ఉనికి విత్తనంగా మారినందుకు అది గర్విస్తుంది. పూవు దేవుణ్ణి చేరినా, మనిషిని చేరినా అది భౌతికం కానీ అది రాలిపోతే ఆ పువ్వు దాని సంతతికి చెందిన బీజాన్ని సృష్టించిన గౌరవ ఖ్యాతి దానికే దక్కాయి. అందుకే జీవితం అంటే పుట్టడం కాదు. చచ్చేలోపు ఏం సాధించావు అంటారు పెద్దవారు. ఇలా పువ్వునే చూస్తే అది దాని కర్తవ్యానికై ఏ మార్గంలో ... వెళ్ళినా విడచిపెట్టకుండా నిర్వహించిన దాని బ్రతుకే అమరం. అందుకే దాని జీవితం మరణానికే అది మొగ్గ చూపు తుంది అనటంలో అంతరార్థం అదే. ఇది ప్రతి వ్యక్తి జీవితానికి అన్వయించుకుంటే కర్తవ్యం బోధపడుతుంది.

ముగింపు :

ఇలా ఒక్కో కవితను వివరించుకుంటూ వెళ్ళుతుంటే జీవన పరమార్థాన్ని తెలియజేసే, మనిషి మనసును మెలివేసే కవితలు ఎన్నో ఉన్నాయి. వాటన్నింటినీ ఉద హరించడానికి ఈ పత్ర సమర్పణ ఉనికిని దెబ్బతీస్తుంది. కనుక మచ్చుకు కొన్నింటిని తీసుకుని వివరణాత్మకంగా ఉదహరించాను. ఇన్ని మాటలు చెప్పే పనిలేదు. మాకినీడు గారి ఒక్కో కవిత ఒక్కో పత్ర సమర్పణకు సరితూగుతుంది. కావున సమయాభావం, పత్ర నిడివిని అనుసరించి వారి కవిత్వాన్ని నిర్వచించాను.

ఆధార గ్రంథాలు :

1. చెట్టు కవితలు
2. నీడ కవితలు
3. విశాలాంధ్ర సాహిత్యానుబంధం

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రంధి నవల "సివంగి – సువ్వి"

– డా॥. ఖి. లక్ష్మిప్రియ, అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్), తెలుగు అధ్యయనశాఖ,
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

ఇంకా సూర్యోదయం కాలేదు. కానీ తూర్పు లేత తెలుపు రంగు ముఖానికి పులుముకొంది. మిగతా దిక్కులన్నీ నల్లగానే వున్నాయి. పెళ్లి పందిట్లో మనుషులు కనిపించేంత తెలుపు. ముఖాలు గుర్తుపట్టరానంత నలురు కలగలసి వున్నాయి. తెల్లారితే 10 గంటలకు పెళ్లి చుట్ట పక్కాలు రాత్రే వచ్చారు. పందిరికి రంగు కాగితాలు అంటించారు. పందిట్లో చాపలు పరిచారు. పందిరి సిద్ధంగా వుంది. వివాహం జరిపించడానికి కోటయ్యకి సువ్వి కనిపించలేదు. భార్య బూదెమ్మని అమ్మ లింగమ్మని లేపి అడిగాడు "చెంబెట్టుకు పోయింది" రా అని చెప్పారు. అయినా ఇంతసేపా మీరు ఎవరైనా తోడు వెళ్లి వుండ వచ్చు కదా! ఎందుకు ఒక్కదాన్నే పంపారు అని అరిచాడు కోటయ్య సువ్విని వెతకడం ప్రారంభించాడు. అందరికి పెళ్లి కూతురు లేదు అని తెలిస్తే అవమానంగా వుంటుంది అని, లేచిపోయిందా అని, ఏదైనా అఘాయిత్యం జరుగుంటుందా అని పలు పలు రకాలుగా కోటయ్య ఆలోచనలు గింగిరాలు కొడుతున్నాయి.

లింగమ్మ, కోటయ్య తిట్లే తిట్లు, నిందలుమోస్తూ కాలుకాలిన పిల్లిది లాగా తిరుగుతుంది. కాలు కాలి తిరిగే పిల్లి మ్యావ్...మ్యావ్... అనవచ్చు కాని లింగిని కదిపితే "బేర్" మనేట్టు వుంది, పైట చెంగు నోట్లో కుక్కుకొని అటూ ఇటూ తిరుగుతూ ఆ పని ఈ పనీ చేస్తూ ఏ పని చేయటం లేదు. పెళ్ళి కూతురు ఇంట్లో లేదంటే అందరికీ భయమే! అందరికీ ఆందోళనే!

వేజెండ్ల ఊరి వాళ్ళకు పల్లె వాళ్ళకు ఉమ్మడిదొడ్డి అతి పెద్ద పదెకరాల తాటితోపు, అక్కడ వందలుగా, మందలుగా కనిపించేవి పందులు. "వందే వరాహ సుందరం వసుదైక మందిరం అని వరాహు మందల్ని మనసారా స్తుతించాల్సిందే అన్నట్లు వుంటాయి.

కోటి, పెళ్లికి వచ్చిన బంధువులు సువ్విని వెతకడానికి తోటితోపుకు వెళ్ళారు మార్గం మధ్యలో గరిమట్టకు తగులుకొని చిరిగిన ఓణిగుడ్డ ముక్కను చూశాడు కోటి గుర్తు పట్టాడు అది సువ్వి ఓణి బట్టే! కీడు శంకించాడు. మరికొంచెం దూరంలో తాటి మట్టకు తగిలి చిరిగిన లంగా ముక్క కనిపించింది ప్రమాదం భయపెట్టింది కోటిని.

వలయాకారంలో ఉన్న పందుల గుంపు మధ్యలో ఓణీ చిరిగి, లంగా తునిగి, రవిక చీరుకుపోయి పడివున్న సువ్విని చూడగానే బావురుమన్నాడు కోటి కూతురు బ్రతికేవుందని గ్రహించి కొంత ఓదార్పు చెంది, స్పృహ తప్పి వున్న సువ్విని పైకి లేపి భూజాన వేసుకొని తాటితోపు దాటాడు.

సువ్వికి తలరేగి, బుగ్గలు కమిలి, బట్టలూడి, ఒళ్ళంతా గాయాలై, కాళ్ళూ చేతులు పుళ్ళై నేల మీద బురదలో, రొచ్చులోపడివున్న సువ్విని ఎత్తుకున్న కోటి, తన పంచె బిడ్డకిచ్చిన నెత్తురు తన బట్టలకు అంటుంటే ఆవురుమని ఏడ్చాడు. సువ్వి నోరు చూస్తే గుండె చెరువయింది. సువ్వి అరవకుండా నాటికి గుడ్డ కట్టి ఉంటే ఏడుస్తూ విప్పి పారేశాడు.

నల్లటి సువ్వి చెంపలు, ఎర్రటి దద్దర్లు తేలాయి, చేతుల గాజులు పగిలాయి, అరచేతులు పుళ్ళయ్యాయి. నెత్తురు గూళ్ళు కట్టాయి. సువ్వి వాలకం చూసి అందరూ మానభంగం జరిగిందని అనుకున్నారు కానీ...

గుంటూరు జిల్లాలోని వేజండ్ల మాదిగ పల్లెలో కోటయ్యను పల్లెలో అందరూ కోటి అని పిలుస్తారు.

ఒక్కగానొక్కకూతురు సువ్వి రంగు నలుపు అయినా చాలా అందగత్తె రోషం, పౌరుషం, పట్టుదల వున్న బిడ్డ చదువుకుని టీచరు కావాలనేది సువ్వి ఆశయం. ఆ ఊరిలో డబ్బు, అహంకారం, కోపం, కులపిచ్చి నిండుగా వున్న నాంచారయ్య లచ్చిందేవిల కొడుకు రాముడు. ఒక్కగానొక్కకోడుకు గారాభంగా పెరిగాడు. నాంచారయ్యకు ఊరిజనం అందరూ భయపడుతారు. అప్పులు ఇస్తాడు, వడ్డీలు తీసుకుంటాడు అవసరం అయితే ప్రాణాలు తీయిస్తాడు. ఎవరూ ధైర్యం చేసి మాట్లాడరు నాంచారయ్యను ఎవరూ ముట్టుకోరు, దూరంగానే వుండి మాట్లాడాలి. వాళ్ల ఇంటికి వెళ్లి నీళ్లు, మజ్జిగ తాగినా వాళ్ళే గ్లాసు శుభ్రం చేసి విధిగా ఆ గ్లాసుకు కేటాయించిన స్థానంలోనే పెట్టాలి. అది రూలు ఎవరు వచ్చినా అప్పుకైనా శుభకార్యానికైనా గుమ్మంబైటనే తిండి, తీర్థం, అప్పు, జమ ఏ విషయం చెప్పదలచిన గుమ్మం బయట నుంచే చెప్పాలి, 'జీతగాళ్లు తప్ప' ఎవరూ ధైర్యం చేసి లోపలికి రారు. వస్తే చచ్చినట్లే.

రాముడికి నాంచారయ్య మంచి బుద్దులు, నడవడిక నేర్పలేదు అలాగని చెడుచేస్తుంటే అడ్డుకోలేదు. తల్లి ఎన్నో సందర్భాల్లో చెడును తప్పు అని చెప్పడానికి ప్రయత్నం చేసినా నాంచారయ్య ఊరుకోడు. లచ్చిందేవిని తిట్టి ఒక్కగానొక్క కొడుకని గారాంభం చేశాడు. రాముడిని స్కూల్లో టీచర్ మందలిచ్చాడని టీచర్‌ని తిట్టడం, కొట్టడం, చెయ్యి విరకొట్టడం వరకు వచ్చింది. ఊర్లో ఎవరూ ఏమి మాట్లాడరు. భయం నాంచరయ్య చంపుతాడని. తెనాలిలో బడి వుంది. గుంటూరు మీదుగా వెళ్ళే రైలు బండికి రాముడు, సువ్వి ఇద్దరు వెళ్ళి చదువుకొని రావాలి. సువ్విని మూగవాడు అయిన చందిరి రైలు బండి వరకు తోడుగా వచ్చి దిగబెట్టి వెళ్ళేవాడు. మళ్లీ రైలు వచ్చే సరికి సిద్ధంగా స్టేషన్‌కి చేరుకుని సువ్విని ఇంటి దగ్గర దిగబెట్టేవాడు. చిన్నప్పటి నుంచి ప్రక్క ప్రక్క ఇళ్లవాళ్ళు కావడం వల్ల అలవాటు అయింది. రాముడికి జీతగాడు తోడు వస్తాడు. రైలు బండి లేటుగా వస్తే కుర్చోడానికి దిమ్మె కట్టించాడు నాంచారయ్య. అందులో రాముడు మాత్రమే కుర్చోవాలి లేకపోతే ఖాళీగా వుండాలి. రైలులో మాత్రం అందరూ కలిసే వెళ్ళాలి.

రాముడు ఎక్కిన రైలు పెట్టెలో ఒక రోజు సువ్వి ఎక్కిందని సువ్విని కారు నలుపు, రాక్షస బొగ్గు నలుపు దీనికి చదువెందుకురా అని ఈసడించుకున్నాడు. సువ్వి ఏడ్చింది. రాముడు గురించి ఇంట్లో అమ్మా నాన్నకు చెప్పి ఎడతెరపి లేకుండా ఏడ్చింది. తరువాత రోజు నుండి రాముడు ఎక్కిన రైలు పెట్టి తప్పించి మరొక దానిలో ఎక్కసాగింది ఫస్ట్‌ఫారం పాసయింది హుషారుగా ధైర్యవంతురాలుగా పెరగసాగింది.

ఒకరోజు సువ్వి ఎక్కిన రైలు పెట్టెలోకి రాముడు కావాలనే ఏడిపించాలనే ఎక్కాడు సువ్వికి వణుకు పుట్టింది. అయినా ధైర్యంగా కుర్చొంది. రాముడికి కోపం వచ్చింది రైలు వేగం పుంజుకుంది మగరాయుడిలా సువ్వి కుర్చుంది అని కోపం వచ్చింది. నేను ఎక్కిన పెట్టెలో నువ్వు ఎందుకు ఎక్కావు అన్నాడు. నేను ఎక్కలేదు "నువ్వే" ఎక్కావు అంది. ఇక్కడ మొదలైంది సమస్య రాముడుకి 'నువ్వే' అనేటప్పటికి ఎక్కడలేని కోపం వచ్చింది. నువ్వేందే నువ్వు అంటున్నావు ఏమండీ సారూ... దొరగారూ అనకుండా ఏకవచనంలో అగౌరవంగా పిలస్తావా అని కోపం రెట్టింపు అయింది. సువ్వికి ఏడుపుతో కూడిన కోపం కళ్ళ నీళ్ళై మెరుస్తూవుంది.

మాదిగ పిల్ల తన ఎదుటలేవకుండా, దండం పెట్టకుండా, కుర్చోండి అంటూ పక్కకు తప్పుకోకుండా, కుర్చోవటం చూస్తూ ఉంటే రాముడికి రేగుతూ వుంది కోపం, ఒకరినొకరు తిట్టుకున్నారు. నాతోనే ఎదురు మాట్లాడతావా అని రాముడికి కోపం వచ్చి లేచి ఎదురు రొమ్ములపై కొట్టాడు. సువ్వి ఏడ్చింది పుస్తకాలు అడ్డు పెట్టుకుంది, రైలు పెట్టెలో వున్న అందరూ గమనిస్తూనే వున్నారు. ఎవరు ఏమి మాట్లాడలేకపోయారు నాంచారయ్యకు భయపడి, ఒక ముసలాయన మాట్లాడితే ఆయన్ను తిట్టాడు.

అంతలో రైలు గుంటూరులో ఆగింది. ఎవరి దారిన వారు వెళ్ళిపోయారు.

ఒక రోజు చందిరికి గుంటూరులో పనివుందని సువ్వితోపాటు రైలు ఎక్కాడు, రాముడికి కోపం వచ్చింది. మాదిగది దీనికి వీడు కాపలావాడా అని చందిరిని కుక్క అన్నాడు సువ్వికి కోపం వచ్చింది నువ్వే కుక్క అంది. రాముడిని, వెంటనే కొట్టడానికి లేచాడు చందిరి రాము చేతిని అడ్డగించి గట్టిగా చేయి పట్టుకున్నాడు, రాముడు చేయి విడిపించుకోలేకపోయాడు. గిలగిలలాడిపోయాడు. అప్పుడు సువ్వి నవ్వుతూ చప్పట్లుకొడుతూ "అయిందా పెళ్లి అణిగిందా రంధి?" అనింది, రాముడికి సువ్విపై కోపం పెట్రేగి పోయింది. అలాగే సువ్విపై కోరిక పెరిగింది.

ఒకరోజు రైలుదిగుతుంటే వెనుక నుంచి వాటేసు కున్నాడు రాముడు కింద పడిపోకుండా సువ్విని చందిరి పట్టుకున్నాడు. సువ్విని 'లంజ' అని తిట్టాడు, రాముడిని చెంప చాచి కొట్టింది, అతి పెద్ద సాహసమే మాదిగ మగవాడే ఆపనిచేయలేదు. సంపన్నుడి కుమారుడు హత్యలు చేసే చేయించే నాంచారయ్య కొడుకును కొట్టడం, సామాన్యమైన విషయం కాదు. తండ్రి కొడుకులు బాగా ఆలోచించి సువ్వికి బుద్ధి చెప్పాలను కున్నారు. మళ్ళీ ఇద్దరూ రైలు బండి ఎక్కారు రాముడు అందరిని తోసుకుని సువ్వి దగ్గరకు వచ్చాడు. మళ్ళీ గొడవ పెట్టుకున్నాడు. ఎదురురొమ్ములపై గుద్దాడు. ఈసారి సువ్వి తాచుపామయింది. రాముడు మీద మీదకి వస్తుంటే ముక్కుపై గుద్దింది రక్తం వచ్చి చొక్కా తడిచిపోయింది. రాముడికోపం పెరిగి బూతులు తిట్ట సాగాడు. రక్తం చూసేసరికి సువ్వికి భయం పుట్టుకొచ్చింది. రాముడుకి కోపం వచ్చి లంజా! నిన్ను నెత్తురు కారెట్టు చెరచకపోతే నాపేరు రాముడే కాదు అని శపథం చేశాడు. సువ్వి తండ్రి కొటి, ఊరిలోని మాదిగ పెద్దలు, చందిరి అందరూ శతవిధాలుగా నాంచారయ్యకు క్షమాపణ చెప్పి మొత్తుకున్నారు. అది చిన్న పిల్ల ఏదో కోపంలో రాముడు తిట్టాడు, కొట్టాడు అని అలా చేసింది నీ బిడ్డకు చెప్పండి క్షమించమని చేసిన శపథం మానుకోమని నాంచారయ్యను ప్రాధేయపడ్డారు అయినా ప్రయోజనం లేదు. నాంచా రయ్య ఏమాత్రం జాలి, దయ అడబిడ్డ అనే కరుణ లేకుండా నా బిడ్డ సెరుస్తాడు ఇది సత్తెం అని ఊరి పెద్దలు అందరి ముందు తెలియజేశాడు.

మరుసటి రోజు నుంచి సువ్వి చదువుకు వెళ్ళడానికి రైలుబండి దగ్గరకు రావడమే మానేసింది. సువ్వి అమ్మా నాన్న రాముడికి భయపడి పెళ్లి కుదిర్చారు చందిరితో ఒకరోజు రాముడు సమయం చూసి సువ్విని ఎత్తుకెళ్ళి వళ్ళంతాహనం చేశాడు. కొట్టాడు రక్కాడు, రక్తం కళ్ళచూశాడు, కానీ చెరచలేదు. ఊరంతా తెలిసిపోయింది రాముడు సువ్విని చెరిచాడని, నాంచారయ్య తన బిడ్డ రాముడిని తప్పు చేశావు అని అనలేదు. ఊరి పెద్ద లందరూ మొరపెట్టుకున్నా రాముడిది తప్పు అనలేదు సమర్థించాడు. మాదిగ పెద్దలు పంచాయితీ పెట్టించాలని తీర్మానించి మునసబు, ప్రెసిడెంటు, కరణం గ్రామంలో న్యాయం చెప్పేవారు, దండన నిర్ణయించారు నష్ట పరిహారం చెల్లించాలి అని పెద్దల తీర్మానం నాంచా రయ్యకు డబ్బులు చెల్లించడం కష్టం కాదు సులభం అనిపించింది. అంగీకరించాడు, నష్టపరిహారం డబ్బులు తప్పు చేసిన రాముడే సువ్వి చేతికి అందించాలని అనుకున్నారు, రాముడు ఊరి పెద్దలతో సువ్వి ఇంటికి వచ్చాడు సువ్విని చూడగానే రాముడి కళ్ళు ఉబకసాగింది. సువ్వి చేతులు పట్టుకుని డబ్బు ఇవ్వబోయాడు. వద్దు అంది డబ్బులు గాలికి ఎగిరి రాముడి ముఖాన పడింది. ఊహించని పరిణామం. కొట్టడానికి చేయి ఎత్తాడు రాముడు చందిరి మళ్ళీ చేయి పట్టి ఆపాడు సువ్వి ఒంటిపై చేయి పడనీయలేదు. రాముడితరం కాదు చందిరి చేతిలో నుంచి చేయి విడిపించుకోవటం చందిరంతట చందిరే వదిలితేనే సాధ్యం. కోపంతో రాముడు మళ్ళీ సువ్విని "నువ్వు బతకవు అన్నాడు అన్నాడు. "నిన్ను చెరిసి పీక పిసికి చంపి రైలు కింద పెట్టకపోతే విను, నేను రామున్నే కాదు" అన్నాడు,

వణికిపోయింది సువ్వి బైరాగి గట్టిగా అరిచాడు సువ్వి సావదు అని రాముడు మాత్రం సువ్విని చంపాలనే ప్రయత్నంలో చాలా తీవ్రమైన కృషే చేస్తున్నాడు, అందరూ అదమరచినప్పుడు సువ్వి ఇంటికి వెళ్లి అఘాయిత్యం చేయడం, మళ్లీ మళ్లీ ప్రయత్నించడం ప్రయత్నం విఫలం కావడం ఓర్చుకోలేక ఒక నర్సుని కలిసి మత్తుమందు ఇంజక్షన్ తెచ్చుకున్నాడు. దానిని ప్రయోగించి అనుభవించి చంపాలనుకున్నాడు కుదరలేదు, సువ్వి ఇంటికి వచ్చిన రాముడు చందిరి చేతుల్లో పట్టుబడ్డాడు. రాముడిని కట్టేసి బట్టలూడదీశాడు అవమానం భరించలేక పోయాడు. కోపజ్వాలలతో రగిలిపోయాడు. తనమీద తనకే అసహ్యం వేసింది. బట్టలు లేకుండా పోవడం పరాభవంగా భావించాడు కోపం పోయింది. కళ్ళలో నీళ్ళు తిరిగాయి. కోపం బయటకి రావటం లేదు. గుండెను కాలుస్తూ వుంది. దయాబిక్ష అర్థించలేడు నేను సువ్విని చెరచలేదు చేరిచే శక్తి నాకు లేదు అన్నాడు. నెమ్మదిగా చందిరి వింటున్నాడు కళ్ళలో నీళ్ళు వచ్చాయి, రాముడి కాళ్లకి కట్లు విప్పినాడు బట్టలు తొడిగినాడు భుజాన రాముడిని ఎత్తుకుని రైలుకట్ట పక్కగా నడుస్తున్నాడు నన్ను చింతచెట్టు కింద దించు అంటే దించాడు. రాము చందిరితో నా వల్ల నీకు గానీ, సువ్వికి గానీ ఇంక ఏ ప్రమాదం వుండదు నిజం! చచ్చెమనిషి అబద్ధం చెప్పడు అన్నాడు. చందిరి వంగి రాముడు గడ్డం పట్టుకున్నాడు చందిరిని తన్ని పొమ్మన్నాడు చందిరి వెళ్లిపోయాడు. రాముడు లేచి నిలబడి సువ్వి కోసం తెచ్చుకున్న మత్తు మందు సిరంజు నిండా నింపుకుని తన శరీరానికి ఎక్కించుకున్నాడు. బ్రతకటం ఇష్టం లేదు రైలు పట్టాలపై తలపెట్టిపడుకున్నాడు. రైలు వేజండ్లలలో ఆగింది. అంతాగోల! రద్దీ! చేబ్రోలు రైలు గేటు వద్ద జనం పోగయ్యారు...

కొడుకు చనిపోయిన తరువాత నాంచార్యకు ఎదురైన ఎవరూ ఊహించని అనుకోని పరిణామం నవలకు మలుపు ఈ అంశం. ఊర్లోకి వస్తానని జీతగాడితో కబురు చేశాడు నాంచారయ్య.ఎవరూ వచ్చి నన్ను తీసుకోపోవద్దు తనే వస్తానని కబురు చేయటం వింత. ఈ వింతకు కారణం రాముడు చనిపోయాక కొన్ని సంఘటనలు, ఆస్తి పెరిగాక ఎవరికి ఇవ్వాలి? శవయాత్రలో లేని చావు కూటికి రాని బంధు బలగానికి తన కష్టార్జితం ఎందుకు చెందాలి? అని అనిపించింది. తను చనిపోతే నలుగురు వుంటారు? ఆస్తి పంచుకోవటానికి వుంటారు పాడే మోయడానికి వుండరు. రాముడి మరణం పెద్ద ఆలోచన తెచ్చింది.

నాంచారయ్య ప్రయత్నం అంతా నలుగురితో బాగుందామన్న ఆరాటమే ఇంతకాలం సంపాదన 'రంధి'లో సంసారం దూరం చేసుకొన్న దౌష్ట్యం తన నెత్తిన మొట్టికాయ కొట్టినట్లు ఉలిక్కి పడ్డాడు. పల్లెలోని నాంచారయ్యను ఆహ్వానించటానికి మాదిగ పెద్దలని రావద్దన్నా అనవాయితీ ప్రకారం వచ్చారు. సిద్ధంగా ఉన్న నాంచారయ్య వాళ్ళతోపాటు ఊరినుంచి పల్లెలోకి ప్రయాణం చేయలేదు. వచ్చిన మాదిగ పెద్దల యోగక్షేమాలు అడిగాడు. గ్లాసుల్లో మజ్జిగ ఇప్పించాడు. కడగబోతే జీతగాడు తీసుకుని శుభ్రం చేసి వంటగదిలో గ్లాసుల్లో పెట్టాడు. మిగతా గ్లాసుల్లో కలిసిపోవడం మాదిగలకు అనూహ్య గౌరవం కలిగినట్లు తృప్తిగా ఉంది. కోటయ్య ఇంటికి పోదాం అన్నాడు, నాంచారయ్య కోటిగాడు అననందుకు మాదిగ పెద్దలు ఉబ్బితబ్బిబయ్యారు. కోటి కుటుంబం నాంచారయ్యను చూసి భయంతో వణికి చచ్చారు. ఏం కోటయ్య మంచం వేయవా అన్నాడు అదరాబదరా మంచం వేసి దుప్పటి పరిచాడు కోటి, నాంచారయ్య కుర్చున్నాడు ఊరిజనం అందరికి ఆశ్చర్యం, కళ్లుతాటికాయల్లా చేసి చూస్తున్నారు ఈవింతని.

ఈరోజు ఆదివారం స్కూలుకు సెలవు, సువ్వి ఇంట్లోనే వుంది. సువ్విని పిలిచి విచారించాడు, రాముడు సెరిచాడా అన్నాడు సువ్విలేదు ప్రయత్నం చేశాడు కుదరలేదని కొట్టిరక్కి నారక్తం కళ్ళచూశాడు. మరి రాముడు చేసిన తప్పుకు జరిమానా కట్టాలని తీర్మా

నించారు కదా ఆ డబ్బు నా దగ్గర ఉంటే భారంగా వుంది తీసుకో అన్నాడు. వెనక్కుపోయింది, సువ్వి తండ్రి, భర్తకు చెప్పాడు మీరైనా తీసుకోమనండి అని, అటునుంచి చందిరి ఇటునుంచి కోటయ్య వచ్చి రెండు చేతులు జతచేసి దోసిలి పట్టారు. డబ్బు పెట్టగానే దోసిలి మూసేశారు. మళ్లీ గాలికి డబ్బు ఎగురుతుందేమో అని వారి భయం, నాంచారయ్య సువ్వితో నీ ప్రేమ వల్ల రాముడు పట్టరాని బాటపట్టాడు. నువ్వు మాదిగ పిల్లవు కాకుంటే నేను మీ ఇద్దరికి వివాహం చేసేవాడిని అన్నాడు, ఈ రోజు నుంచి నువ్వు నా కోడలివి. నీకు భర్త అయినవాడు నా కొడుకే అని అన్నాడు. అందరి కళ్ళు చెమ్మ గిల్లాయి గతం, ప్రస్తుతం గుర్తుకు వచ్చి వలవల ఏడ్చాడు నాంచారయ్య, నువ్వి చందిరి సంతానంని నేను పెంచుకుంటాను దత్తతతీసుకుంటా, నా యావదాస్తికి వారసుణ్ణి చేస్తా! అని సువ్వికి ధైర్యం చెప్పి కన్నీరు తుడుచుకున్నాడు నాంచారయ్య.

చందిరిని పిలిచి ఒక కోరిక కోరాడు నాకు తల కొరివి నువ్వే పెట్టాలిరా అని చందరి ఏడ్చాడు. చివరగా నాంచారయ్య "నాకాష్టానికి తలకొరివికి నాకుమారుడు చందిరే వారసుడు" నాకు వయస్సుంది. నా భార్యకు వయస్సుంది మాకు పిల్లలు కలిగితే వాళ్ళ అన్న చందిరి ఆ కలగబోయే పిల్లలకు నా పిత్రార్జితమైన ఆస్తి చెందుతుంది. ఇది స్పష్టం నిస్సందేహంగా వీలునామా రాసి ఉంచా అని నాంచారయ్య నవ్వాడు.

ఊరిజనం అందరూ నోర్లు యల్లబెట్టి చూస్తున్నారు మాదిగ మనుషుల్ని ముట్టని నాంచారయ్యకు గ్లాసులో నీళ్లు సువ్వి ఇచ్చింది, ముంతలో మజ్జిగ చందిరి ఇచ్చాడు రెండు తాగి గ్లాసు చేతికిచ్చాడు. ఇద్దరు కాళ్ళు మొక్కారు, కళ్లలో నీళ్లు వాళ్లతలలపై పడ్డాయి. ఇద్దరు భుజాలు పట్టిలేపి దగ్గరచేర్చుకున్నాడు.

ఇంటికి వెనుదిరిగాడు నాంచారయ్య, వెంట వస్తున్న మాదిగ పెద్దల్ని ఆగండి ఎవరూ రావద్దు నేను వెళతాను అన్నాడు. మాదిగ పల్లెలో ఆ రాత్రి అద్భుతమైన రాత్రి నాంచారయ్య ప్రేమను పల్లె పొందిన మొదటి రాత్రి.

ఇలా సువ్వి తన ఆత్మాభిమాన్ని నిలబెట్టుకుంది. ఊరి ప్రజలందరి ముందు నాంచారయ్య సమక్షంలో సువ్వి మానభంగానికి గురికాలేదని తెలియజేసింది.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రంగనాయకమ్మ కథలలో – స్త్రీల సమస్యల చిత్రీకరణ

– శ్రీమతి గజ్జెల ప్రమీల, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బనగానపల్లె, కర్నూలు జిల్లా.

'Feminism' అనే ఆంగ్ల పదానికి "స్త్రీవాదం" అనే పదాన్ని సమానార్థకంగా జయప్రభగారు ఉపయోగించారు. ఇప్పుడు ఈ పదమే అధిక ప్రచారంలో వుంది.

స్త్రీవాద నేపథ్యాలను పరిశీలించినట్లైతే 1789లో ప్రెంచి విప్లవం ద్వారా మహిళలు తమ హక్కులకోసం పోరాడారు. 1792లో మేరిఓల్డ్ ష్టాక్ క్రాస్ట్ రాసిన 'ది విండికేషన్ దిరైట్స్ ఆస్ది ఉమెన్" అనే గ్రంథంలో చర్చించబడ్డది. 1870లో రష్యన్‌విప్లవంలో వ్యక్తి స్వాతంత్ర్యానికి, స్త్రీ విముక్తికి ప్రాధాన్యతనిచ్చారు. ఐ.రా.స 1975 ని అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా ప్రకటించింది. ఆ తర్వాత 1975-85 కాలాన్ని అంతర్జాతీయ మహిళా దశాబ్దంగా పేర్కొన్నది. తెలుగులో 1980 స్త్రీవాద కవిత్వం ప్రారంభమైంది.

తెలుగులో స్త్రీ జనోద్ధరణకు కంకణం కట్టుకున్న మొట్టమొదటి మహానీయుడు కందుకూరి. ఈయన స్త్రీల కొరకు, వివేకవర్ధిని పత్రిక స్థాపించి, సత్యవతి చరిత్ర అనే నవల రాశాడు. గురజాడ అప్పారావు స్త్రీల దైన్యాన్ని, పూర్ణమ్మ, కన్యక మొదలగు గేయాలలో చూపాడు. భగవంతుని సృష్టిలోకల్లా ఉత్కృష్టమైన వస్తువు విద్య నేర్చిన స్త్రీ రత్నమే అని దిద్దుబాటులో పేర్కొన్నాడు.

స్త్రీవాదం అనేది స్త్రీ, పురుషుల సమానత్వాన్ని కాంక్షిస్తుంది కాని, స్త్రీలను, పురుషులను విడదీయదు. స్త్రీవాద దృక్పథం అంటే స్త్రీల జీవితాల్లోని ఆర్థిక, సాంఘిక, రాజకీయ అంశాల్ని పురోగామి దిశగా మలుపు తిప్పగల దృక్పథం.

స్త్రీ వాద సాహిత్యంలో లైంగిక వివక్ష, వివాహవ్యవస్థ, గృహహింసం, మాతృత్వంపై స్వేచ్ఛా, తిరుగుబాటు చైతన్యం, ప్రపంచీకరణ మొదలైన అంశాలు ప్రధానంగా కన్పిస్తాయి.

ఇకపోతే రంగనాయకమ్మగారు రాసిన కథలలో చాలా వరకు స్త్రీవాద దృక్పథం కన్పిస్తుంది. వీరు పూర్తిగా పురుష వ్యతిరేకి అనే ముద్ర ఉంది. ఇది వీరి వ్యక్తిగత జీవిత ప్రభావం కూడా అయి వుండవచ్చు. వీరు రాసిన 'అమ్మకు ఆదివారం సెలవు లేదా?' సంస్కరణ, తలలు పుచ్చిన మనుషులు, పెళ్ళి చేసాం, అమ్మ, వానరాత్రి, తృప్తి, అన్నలు, ప్రేమరొడ్డెక్కింది, పెళ్ళానికి ప్రేమలేఖ, డబ్బు మొదలైనవి.

అమ్మకు ఆదివారం సెలవు లేదా? కథలో అన్న పూర్ణమ్మ జగన్నాథంగారి కుటుంబకథ. వీరి అరుణ, ప్రసాద్, కమల, వాసు, రేణు, లేఖలు మీది కుటుంబ సభ్యులు. అయితే యిక్కడ పనివిషయంలో ఉద్యోగం చేసే కోడలు ఆదివారం ఆడవారికి సెలవు కావాలని కోరుకుంటుంది. ఆ విషయం కుటుంబ సభ్యులతో చర్చిస్తే అత్తగారు దాన్ని కొట్టిపారేస్తారు. అయినా ఏదోలాగా ఒప్పిస్తుంది. వారంలో ఆరు రోజులు అడవాళ్ళు యింట్లో పని, బయట పని చేసి అలసిపోతారు. వారికి ఆదివారం సెలవు యిచ్చి, మగవారు ఆ పని చేసినట్లైతే వారికి విశ్రాంతి దొరుకుతుందని ఆదివారం ఏ పని చేయరు. దీంతో గొడవ మొదలై పోలీస్‌స్టేషన్ దాకా వెళుతుంది. చివరకు పురుషులు ఆదివారం పనిచేయడానికి ఒప్పుకుంటారు.

ఈ కథలో రంగనాయకమ్మగారి ఉద్దేశ్యం ఆడవాళ్లూ పని చేయకూడదు అని కాదు. యింటి పనిలో, బయటి పనిలో స్త్రీ, పురుషులిద్దరూ పాలు పంచుకున్నట్లయితే ఎక్కువ తక్కువ అనే గొడవలు రావు అని జీతం లేని పనితో స్త్రీ నిరంతరం కష్టపడడం చూస్తూంటాము. ఈ కథద్వారా ఒక పరిష్కారం దొరికిందని చెప్పవచ్చు.

ఇక మరోకథ 'సంస్కరణ'. ఇది సంస్కరణ వాదంతో రాసింది. స్త్రీకి ఎదురయ్యే బాల్యవివాహాలను జరగకుండ

చేయాలనుకుని భంగపడిన దారణ పరిస్థితి. ఇందులో ఇందిర, సుశీల ప్రాణ స్నేహితులు. ఒక రోజు సుశీల ఇందిరకు ఉత్తరం రాస్తుంది. అందులో తన ఊరిలో జరిగే ఒక బాల్య వివాహ సంఘటన గురించి. అది తెలుసుకుని ఇందిర మరియు తన భర్త శ్రీహరి సుశీల ఊరికి వస్తారు. అక్కడ సీత అనే బాలికకు అరవైయేండ్ల వయస్సున్న వృద్ధుని యిచ్చి పెళ్ళి చేయడానికి సిద్ధపడ తాడు తండ్రి. అందుకు వీరు సీతతో మాట్లాడి, తనకు యిష్టం లేదని తెలుసుకొని సీతను తీసుకొని వెళ్ళిపోతారు. దీనితో సమస్య అయిపోయింది అనుకుంటారు. కాని సమస్య మరోలా వచ్చి పడుతుంది. సీత స్థానంలో సీత చెల్లెలు లలితను యిచ్చి పెళ్ళి చేస్తారు. అంటే ఈ కథలో సీతను మార్చినంత మాత్రాన సమస్య తీరదు. వ్యవస్థను సంస్కరిస్తే సమాజంలో మార్పు వస్తుందని రంగ నాయకమ్మగారు చెప్తారు.

"పెళ్ళి చేశాం" కథలో పిచ్చి వున్న కళ్యాణ్ ని తల్లి దండ్రులు వదిలించుకునే ప్రయత్నం. డబ్బు వస్తుందన్న ఆశతో పెళ్ళిచేసుకొని విడచిపెట్టవచ్చు అని ఆశతో పెళ్ళికొడుకు. యిలాంటి సంఘటనలు సమకాలీన సమాజంలో చాలా చోటు చేసుకుంటున్నాయి. కళ్యాణి స్థానంలో మగవారు అయితే అక్కడ ఒక మంచిపిల్లను యిచ్చి బలిచేసేవారు. ఏ విధంగా చూసినా అన్యాయానికి గురైయ్యేది స్త్రీనే.

ఇక 'స్త్రీ' కథను తీసుకున్నట్లైతే డబ్బు లేని పేద ఆడ వారికి నీతిలేదు అనే విధంగా గొప్పయింటి ఆడవారు భావిస్తారు. ధనికుల యిళ్ళల్లో తమ భర్తలు పరాయి పేద ఆడవారిని యింటికి తీసుకొని వస్తే, పక్కింటి అక్కో, అన్నో ఎవరిని అడిగితే నవ్వులతో సరిపెట్టేవారు. ఈ కథలో మగవారు ఏం చేసినా, ఏం తప్పుచేసినా తప్పులేదు. పేద ఆడవాళ్ళు ఈ మొగవాళ్ళకు దొరికితే వారిని వదులుకోరు. ఈ విధమైన విధానం ఎంతవరకు కరెక్ట్ అనేది ఆలోచించే విధానం యిందులో కనిపిస్తుంది.

'అమ్మ' అనే కథలో నలభైఐదు సంవత్సారాల వయస్సున్నంత తల్లి నెల తప్పిందని కొడుకు తల్లిని చూడ డానికి కూడా యిష్టపడడు. ఇక్కడ రంగనాయకమ్మగారు ప్రకృతి ధర్మాన్ని పరిహాసించటం ఎంత వివేకం. ఇంత కాలం ఎందుకు తన అమ్మని తన మనసుతో ఆక్షేపించు కున్నాడో, ఈ వయస్సులో అమ్మ ఎంత బాధ్యత వహిం చాలో అని బాధపడతాడు. కొడుకు తల్లిని మాత్రమే దోషిగా చూడడం దేనికి? తండ్రికి లేదా అనే కోణం యిక్కడ కనిపిస్తుంది.

"వానరాత్రి" కథలో ఎంతో అన్యోన్యంగా ప్రేమగా వుండే దంపతులు అయితే ఒక రోజు ఒక వ్యక్తి వర్షం పడుతుందని షెల్టర్‌కోసం వస్తాడు. ఆ వచ్చిన వ్యక్తి కారణంగా భర్త ఆమెను అనుమానిస్తాడు. ఏ మాత్రం అవమానించడానికి వీలులేని భార్యను అనుమానించి కొట్టి పుట్టింటికి పంపిస్తాడు. ఈ కథను బట్టి స్త్రీల మానసిక ప్రవర్తనను భర్తయొక్క విధానాన్ని, ప్రతి పురుషుడు తెలుసుకోవాలి అనే విధం కన్పిస్తుంది.

'డబ్బు' కథలో కట్నం యిచ్చే డబ్బున్న ఆడవాళ్ళకే పెళ్ళిళ్ళు అవుతాయి. ఆస్థికోసం ఎంతోమంది యువకులు ముందుకు వస్తారు. కట్నం యిచ్చి చేసుకునే ఆడపిల్ల ఎంత సుఖంగా వుందో వివరించే కథ డబ్బు.

ఈ విధంగా రంగనాయకమ్మగారు 72 కథలు రచిం చారు. వానిలో 50 కథలను అమ్మకు ఆదివారం సెలవు లేదా? అనే పేరుతో సంపుటిగా తెచ్చారు. స్త్రీ పురుష లిద్దరూ సమానమే. స్త్రీలు కూడా పురుషునితో సమానంగా విద్యను అభ్యసించినప్పుడే స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యము అని అన్నారు.

పేదతనంతో, దిక్కులేనితనంతో స్త్రీలు పలికలుగా మారుతున్నాయని గుర్తించారు. స్త్రీ సమానత్వాన్ని ప్రచారం చేస్తూ ఎన్నో రచనలు చేశారు. విప్లవధోరణి, తిరుగుబాటు ధోరణితో కూడిన రచనలు కొంతమంది వ్యతిరేకించినా ఆమె ఆ రచనలు మానలేదు. వీరు రాసిన అన్ని రచనల్లో దాదాపుగా స్త్రీవాదం బలంగా కన్పిస్తుంది.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జోగిని వ్యవస్థ – నిర్మూలన

– కర్పుల నర్సింలు, పరిశోధక విద్యార్థి, జానపద కళల శాఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాద్.

నిర్వచనం :

గ్రామంలో అంటువ్యాధుల, ప్రకృతి వైపరిత్యాలు సంబవించినప్పుడు భవిష్యత్‌లో ఏదో ప్రమాదం పొంచి ఉందని భావించి దీన్ని ఎదుర్కొవడానికి గ్రామంలో నిమ్న కులానికి చెందిన కన్యను దేవుళ్లకు వివాహం జరిపిస్తారు. వీరినే జోగినులుగా పిలుస్తారు.

చారిత్రక నేపథ్యం :

మత సంబంధిత వ్యబిచారం భారత దేశంతోపాటు ప్రపంచంలో అనేక దేశాల్లో కనిపిస్తోంది. దక్షిణ ఐరోపా, ఏషియా మైనర్, ఈజిప్టు, మెసపటోమియాలో ఈ దురాచారం కనబడుతుంది.

గ్రీకు చరిత్రకారుడు హెరిడోటస్ బాబిలోనియాలోని మైలిట్ట దేవాలయంలో స్త్రీల శీలాన్ని అర్పించారని తన రచనల్లో తెలిపాడు. లూసియన్ అనే రోమన్ రచయిత ఫోనియాలో ఇటువంటి ఆచారం ఉన్నట్లు రాశాడు. ఫోనియా, కానన్, పేఫస్ మొదలైన దేశాల్లో మాత్రుదేవతా రధన, ప్రధానంగా అమల్లో ఉంది. ఈ దేవతలను ఎస్టార్ట్, అఫొరెత్, ఎస్ట్రేట్ వంటి పేర్లతో పిలుచుకుంటారు. అరేబియాలో అలాట్, ఆల్- ఉజ్జ వంటి సామాజిక దూరా చారాలు మత సంబంధిత వ్యవహారాలతో ముడిపడి ఉన్నాయని టానీపెంజర్ పేర్కొన్నారు. పశ్చిమాఫ్రికాలోని అనేక దేశాల్లో మత పరమైన వ్యభిచారం ఉన్నట్లు హెరి డోటస్ తన రచనల్లో పేర్కొన్నారు.

భారతదేశంలో : భారతదేశ చరిత్రలో జోగిని, దేవదాసి వ్యవస్థల నేపథ్యం విభిన్న కోణాల్లో, దశల్లో కనబడు తుంది. జోగిని, దేవదాసీ వ్యవస్థలు వైష్ణవ సాంప్ర దాయంలో కనపడతాయి. కాళి దాసు కీర్తనలో మాతంగి అంటే దళిత స్త్రీ అని అర్థం. మాతంగి రూపాన్ని మహా దివ్య సరస్వతిగా అభివర్ణించారు. క్రీ.శ 3వ శతాబ్దానికి చెందిన జోగి మరణ శాసనం జోగిని వ్యవస్థ గురించి వివరిస్తుంది. వాత్సాయనుడి కామసూత్రాల్లో వీరు వివిధ కళల్లో నైపుణ్యం గలవారని, గణిక, విలాసవతి పేర్లతో ఈ సాంప్రదాయాన్ని కొనసాగించేవారని పేర్కొన్నారు.

తెలంగాణలో : సామాజిక దురాచారలైన జోగిని, దేవ దాసీ వ్యవస్థలు తెలంగాణ సమాజంలో నేటికీ అక్కడ క్కడా కనబడడం బాధాకరమైన విషయం. తెలంగాణను చారిత్రకంగా పరిశీలిస్తే భౌగోళికంగా తూర్పున బంగాళా ఖాతం నుంచి పశ్చిమాన అరేబియా మహా సముద్రం వరకూ విస్తరించి ఉండేది. దీంతో ఈ దురాచారాలు ఆ కాలంలో చోళ రాజ్యంలో సర్వ సాధారణంగా కనబడేవి. జోగిని, దేవదాసీలను దేవర్ అడిగళర్ అని పిలిచేవారు. ఈ పేరుకు అర్థం దేవతలకు బానిస. దీనికి అర్థం మోహన నారి అంటే సమ్మోహనానికి మన్మథ క్రీడలకు ఇష్టపడిన, ప్రేరేపించే స్త్రీ దేవదాసిగా మారుతుంది. మత గురువు అబుదుభేయ్ (1792..1823) రచించిన హిందూ మానర్స్, కష్టమ్స్ అండ్ సెర్మనీస్ గ్రంథంలో శైవ మతాన్ని ఆచరిం చిన కాకతీయ, రెడ్డిరాజులు, వెలమరాజుల కాలంలో జోగిని వ్యవస్థ ఉన్నట్లు పేర్కొన్నారు.

పర్యాయ పదాలు :

జోగిని వ్యవస్థ దక్షిన భారతదేశంలో విస్తరించి ఉన్నది. ఒక్కొక్క ప్రాంతంలో ఒకొక్క పేరుతో పిలుస్తారు. కేరళ-మహరి, అస్సాం (నాటా మహారాష్ట్ర)లో- మురళి, తమిళనాడు-తేవర్ డియర్, కర్నాటక, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్-బసవి, జోగినిగా పిలుస్తారు. మత గురువు అబు దుభేయ్ (1792..1823) రచించిన హిందూ మానర్స్, కష్టమ్స్ అండ్ సెర్మనీస్ గ్రంథంలో శైవ మతాన్ని ఆచ రించిన కాకతీయ, రెడ్డిరాజులు, వెలమరాజుల కాలంలో జోగిని వ్యవస్థ ఉన్నట్లు పేర్కొన్నారు.

జోగిని వ్యవస్థకు సమాంతర వ్యవస్థలు :

హైదవ సమాజంలో దళితులను ఒక దారుణమైన, చట్టవిరుద్ధ మైన ఆచారంలోకి నెట్టివేడమే మాతంగి ఆచారం. దక్షిణ భారత దేశంలో జోగిని, మాతంగి, బసవి, ఆచారాలేగాక మహారాష్రలో మురళీలని, కర్నాటకలో దేవదాసీలని, తమిళనాడులో మరియమ్మలని, గోవాలో భావినులని ఇదే రకమైన జోగిని అనుమతిత వ్యవస్థలు ఎన్నో ఉన్నాయి.

జోగిని వ్యవస్థ :

జోగిని వ్యవస్థ భూస్వామ్య విధాన అవశేశంగా, మతం, ఆచారం పేరుతో నిమ్న వర్గాలకు చెందిన స్త్రీలను సామాజిక వ్యభిచారం పేరుతో ఈ రొంపిలోకి దింపేవారిని సామాజిక శాస్రవేత్తలు పేర్కొన్నారు.

75శాతం జోగినిలు షెడ్యూల్డ్ కులాలకు చెందినవారే ఉండేవారు. పేదరికి, నిరక్షరాస్యత అమాయకత్వం వారిని భూస్వాములకు దాసీలుగా చేస్తుంది. ఇదే వ్యవస్థ వారిని జోగినులగా మారుస్తుంది. సాంప్రదాయం, మతం పేరుతో సామాజిక అనుమతితో జోగినిలను వ్యభిచార వృత్తిలోకి దింపేవారు. అమ్మాయిని, ఎల్లమ్మ, పోచమ్మ దేవా లయానికి తీసుకెళ్తారు. బ్రాహ్మణేతర పూజారి అయిన పోతురాజు (గ్రామ దేవతల తమ్ముడిగా భావిస్తారు) మంగళ సూత్ర ధారణే కాకుండా గావుపట్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పోతురాజు మేక, గొర్రె, కోడిని పంటితో కొరికి మొండెం నుంచి తలను వేరు చేస్తారు. ఈ తంతు ముగిసినప్పటి నుంచి జోగిని సుమంగళిగా మారుతుంది. వీరికి వైదవ్యం ఉండదు.

ఈ వ్యవస్థను రెండు ఘట్టాల ద్వారా జోగినిగా మారుస్తారు. 1. జోగుపట్టం, 2. మైల పట్టం

జోగుపట్టం :

గ్రామానికి అరిష్టం వచ్చినప్పుడు గ్రామ దేవతకు మొక్కుబడి చెల్లించడానికి వివాహం కాని దళిత ఆడపిల్లను గ్రామానికి దత్తత ఇవ్వడం, అనే సాంప్ర దాయం నుంచి జోగిని వ్యవస్థ ప్రారంభమైంది. సాధా రణంగా ఒకే కుటుంబానికి చెందిన స్త్రీలను జోగినులుగా మారుస్తారు.

అమ్మాయిని జోగినిగా మార్చే కార్యక్రమానే జోగుపట్టం అంటారు. జోగుపట్టంలో అమ్మాయిని పసుపు నీళ్లలో ముంచి, పసుపు చీర కట్టి తలనిండా పూలు, ఎర్రటి బొట్టు పెట్టి నూతన వధువుగా తయారు చేస్తారు. ఆ గ్రామ పెద్ద, భూస్వాములుగానీ మొదటగా ఆమెతో సంసార ప్రక్రియలో పాల్గొంటారు. దీనినే కన్నెరికం అని వ్యవహరిస్తారు. దీనికిగాను ఆమెకు కానుకలు లభిస్తాయి. ఈ తంతు జరిగిన తర్వాత వారి కులస్తులందరికీ మత్తు పానీయాలు అందిస్తారు.

మైలపట్టం : రజస్వల అనంతరం జోగినికి మొదటి ఘట్టంలో ఖర్చును భరించిన భూస్వామితో సమాగమం జరుగుతుంది. మొదటి ఘట్టంలో ఆడుతూ పాడుతూ వివాహానికి సిద్ధపడ్డ అమ్మాయి ఆ మె బతుకు బయట పడుతుంది. గ్రామ పెద్ద, భూస్వామికి తాత్కాలికంగా గానీ శాశ్వతంగా గానీ ఆ అమ్మాయి పాదాక్రాంతం అవు తుంది.

ఆ అమ్మాయి భౌతిక ఆకర్షణను బట్టి ఆ భూస్వామి ఒకరాత్రి ఉంచుకోవచ్చు, ఒక రోజు ఉంచుకోవచ్చు లేదా ఉంపుడు గత్తెగా వాడుకోవచ్చు. ఆ తర్వాత ఆమె జీవితం కుక్కలు చింపిన విస్తరిగా తయారవుతుంది. ఫలితంగా ఆమె యవ్వనాన్ని ఆరోగ్యాన్ని కోల్పోయి శరీరంలో శక్తి ఉడిగి శేషజీవితం నిసత్తువుగా జీవశ్చవంలా జీవిస్తుంది.

జోగిని వ్యవస్థ ఓ సామాజిక రుగ్మత :

మనిషి చంద్రమండలంలో ఉండేలా నాగరికత పెరిగినా ఇంకా కొన్ని ప్రాంతాలను అనాచారాలు వీడడం లేదు. సాంప్రదాయాల పేరుతో మహిళల జీవితాన్ని ఇప్పటికీ కాలరాస్తోంది. ఈ జోగిని వ్యవస్థ దేవుని పేరుతో అట్టడుగు వర్గాల మహిళలను ఉన్నత వర్గాల ఉంపుడు గత్తెలుగా మార్చే అనాగరిక సంస్కృతి ఇది. 2000 ఏళ్లనాటి

ఆ దురాచారం ఇప్పటికీ అక్కడక్కడ మనుగడ సాగిస్తూనే ఉంది.

జోగిని వ్యవస్థ ఓ సామాజిక రుగ్మత అనాదిగా సాగుతున్న మూఢాచారం. గ్రామ దేవతల పేరుతో అట్టడుగు వర్గాల మహిళలను బానిసలుగా మార్చి పెత్తందారులు, దొరలు, భూస్వాములు తమ శారీరక వాంఛలను తీర్చుకునేందుకు అట్టడుగు వర్గాలకు చెందిన అందమైన యువతులను బలవంతంగా జోగినులుగా మార్చేవారు.

యుక్త వయస్సుకూడా రాని బాలికలను గ్రామ దేవతకు పూజలు చేసే నెపంతో పెళ్లి చేసుకుని వారిని అనుభవించేవారు. వారి జీవితాలతో ఆడుకుని అవసరం తీరాక ఊరు ఉమ్మడి సొత్తుగా వదిలేసేవారు. కాల క్రమంలో ఇదో సాంప్రదాయంగా మారింది. కుటుంబంలో ఎవరో ఒకరిని జోగినిగా మార్చకపోతే వంశమే నాశన మవుతుందనే నెపంతో మూఢ విశ్వాసాన్ని పురికొల్పారు.

ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో ఈ వ్యవస్థ కొనసాగుతోంది. ఈ ఆటవిక ఆచారం తెలంగాణలో జోగిని బస్వినులైతే, రాయలసీయ ప్రాంతంలో మాతంగులుగా వీరు చలామనీ అవుతున్నారు. రాష్ట్రంలో మొత్తం సుమారుగా 4,500 మంది జోగినులు ఉన్నట్లు సర్వేలు తెలుపుతున్నాయి.

జీవనశైలి :

వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోయిన జోగినుల జీవన శైలి విభిన్నంగా ఉంటుంది. వారు ఎల్లమ్మకు పూజలు చేస్తారు. శుక్ర, మంగళవారాలు ఉపవాసం ఉంటూ ఊరిలో భిక్షాటన చేస్తారు. పంట పొలాల చుట్టూ తిరుగుతూ వడ్లను యాచిస్తారు. ఇలా ఊరి సొత్తుగా ఉంటూ గర్భం దాల్చి పిల్లలను కంటారు. కానీ పేగు తెంచుకున్న పిల్లలకు తండ్రి ఎవరో తెలియని దుస్థితి. వీరిని శారీరక వాంచలు తీర్చే యంత్రాలుగా చూసే బడా బాబులు చిల్లర తప్ప వీరి పోషణ భారాన్ని చూసేవారు కాదు. దీంతో వీరు శారీకంగా, మానసికంగా పడే బాధ వర్ణనాతీతం. సామాజిక దురాచారమైన జోగిని వ్యవస్థ నిర్మూలనకు 1988లో ఓ చట్టం చేసినా అది క్రమంగా అమలు జరగలేదు. అనేక గ్రామ పెత్తందారులు చిన్నారులను రెండో పెళ్లి చేసుకుని జోగినులుగా మారుస్తున్నారు.

నిర్మూలన దిశగా చర్యలు :

- 1929వ సంవత్సరంలో బ్రిటీష్ ప్రభుత్వం నాయికా బాలికల రక్షణ చట్టాన్ని రూపొందించింది.
- 1946వ సంవత్సరంలో నాటి ట్రెయినీ కలెక్టర్ ఆనంద్‌కుమార్ తెలంగాణ జోగినిలపై పరిశోధన చేసి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.
- 1882వ సంవత్సరంలో దేశంలో మొదటిసారిగా బాలికలను దేవునికి సమర్పించే విధానానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభమైనది.
- 1922వ సంవత్సరంలో హైదరాబాద్‌లో జరిగిని అఖిల భారత ఆది హిందూ సాంఘిక సదస్సులో జగన్ మిత్రామండలి (భాగ్యరెడ్డి వర్మ) దళిత బాలికలను దేవతలకు సమర్పించే జోగిని నిషేధానికి తీర్మాణం చేసింది. - 1956వ సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి సాధారణ మండలి అధికరణ 1డి ప్రకారం బానిసత్వం ఏ రూపంలోనైనా (లైంగిక, సేవ, వెట్టి) నేరం.
- విజయవాడ కేంద్రంగా 1974లో స్థాపించిన సర్కార్ అనే స్వచ్ఛంద సంస్థను జోగిని వ్యవస్థపై పోరాడాలని నాటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కుముద్‌బెన్ జోషి గారు కోరారు.
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ యాక్షన్ (ఎన్ఐఎస్ఏ) పేరుతో ఉముద్‌బెన్ జోషి జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు.
- హేమలతా లవణం కృషి ఫలితంగా 1988 సంవత్సరంలో నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జోగిని వ్యవస్థ నిర్మూలన చట్టాన్ని ప్రవేశపెట్టింది.

ఏపీలో జోగిని వ్యవస్థ వ్యతిరేక సంఘటన్, ఆశ్రయ్ సంస్థలు

జోగినీల ఉద్ధరణకు చేపట్టిన కార్యక్రమాలు :

- జోగినీలకు విద్యను నేర్పడం.
- జోగినీలకు మిగతా స్త్రీలలా వివాహం జరిపించడం.
- జోగినీలకు పింఛన్ ఇప్పించడం.
- జోగినీలకు పుట్టిన సంతానానికి సామాజిక గుర్తింపు ఇవ్వడం.
- జోగిని దురాచారానికి గ్రామ పెద్దలను బాధ్యులుగా చేస్తూ చట్టాలను సవరించడం.
- జోగిని సమర్పణను, సీడీని (గ్రేస్ నిర్మల అధ్యక్షతన మహబూబ్‌నగర్‌లో, ఏపీలో జోగిని వ్యవస్థ వ్యవస్థ సంఘటన్ ఏర్పరిచి) ఈ సంస్థ వ్యతిరేకించింది.
- జోగినీల హక్కుల కోసం చైతన్య కార్యక్రమాలు నిర్వహించింది.
- రంగారెడ్డి జిల్లా దోమ జాతరలో సిడిని మాన్పించి నందుకుగాను ఈ సంస్థకు స్వశక్తి పురస్కారం లభించింది.
- ఈసంస్థ నారాయణపేట మండల కన్వీనర్ హాజమ్మ దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు హాజరై తెలంగాణలోని జోగినిల దుర్భర జీవితాల గురించి ప్రపంచానికి తెలిపింది.

దేవుడి భార్యకు దెయ్యాలతో సంసారం : 15 సంవత్సరాల దళిత అమ్మాయి, అక్షరజ్ఞానం లేని తల్లిదండ్రులు తనను చదివించలేరు. అమాయకత్వం, అల్లరితనం తప్పా తనకు ఏమి జరుగుతుందో కూడా తెలియదు. అలాంటి సమయంలో దేవుడితో పెళ్లి చేస్తామన్నారు. దేవుడితో పెళ్లి అంటే తను దేవతతో సమానమని భావించింది. దేవుడి గుడికి వెళ్లి చూసింది. ఆదేవుడు తనకు భర్త అవుతాడు అని నవ్వుకొని దేవుడితో పాటు తనకు కూడా పూజలు చేస్తారు. తనను పెండ్లికూతురుగా అలంకరించి దేవుడి గుడికి తీసుకెళ్లారు. ఏవేవో పూజలు చేయించారు. వేరే వ్యక్తితో తాళి కట్టించారు. ఈయన కూడా దేవుడేనా అనుకుంది. పెళ్లితంతు ముగిసింది. కానీ ఊరిలో తనని గౌరవంగా చూడలేదు సరికదా కొత్తగా జోగినీ, బసవి అని పిలవడం మొదలుపెట్టారు. ఏంటి నన్ను కొందరు జోగిని అంటున్నారు అని తల్లిదండ్రులను అడడగా వాళ్లు సమాధానం సరిగా చెప్పలేదు. తన 12వ ఏట పుష్పవతి అయ్యింది. 16 రోజుల వరకు ఆచారాలు, సాంప్రదాయాలు అంటూ ఏవేవో చేశారు. కొన్ని రోజుల తర్వాత తల్లిదండ్రులే తనని ఓ పెద్దాయన ఉన్న గుడిసెలోకి తీసుకెళ్లి వదిలారు. నా భర్త కానప్పుడు ఎందుకు వదిలారా అని ఆలోచిస్తుండగానే కామంతో కళ్లు మూసుకుపోయిన ఆగంభీరపు ఆకారం చేతిలో తను బలయిపోయింది. అప్పుడు తెలిసింది తను దేవుడి భార్యను కాదు తన తల్లిదండ్రులే వ్యభిచార రొంపిలోకి దించారని, తనను అంగడి బొమ్మగా మార్చారని, ఇక ఆనాటి నుంచి రోజూ నరకప్రాయమే. ఎవరు పడితే వారు తనను పిలిచేవారు. తల్లిదండ్రులకు చెబితే వెళ్లాలమ్మా అని చెప్పేవారు. తన బతుకుపై తనకే అసహ్యం వేసింది. గ్రామంలో తనని వ్యభిచార ముద్ర వేశారు. దారిన పోయే ప్రతి కామపిశాచి కామవాంఛ తీర్చుకున్నారు. ఇలా తన జీవితం దుర్భరంగా మారింది.

ముగింపు :

మనది నువిశాల భారతదేశం, భిన్న సంస్కృతుల కలయిక. మన దేశంలో స్త్రీలను గౌరవిస్తాం. ఈ రోజు అన్ని రంగాల్లో మగవాళ్లకు సమానంగా మహిళలు అభివృద్ధి చెందుతున్నారు. చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్నారు, దేశాన్ని పాలిస్తున్నారు కూడా. కానీ ఇదంతా నాణేనికి ఒక వైపు మాత్రమే.

జోగిని వ్యవస్థ ఒక సాలీడు గూడు వంటింది. స్త్రీలను పట్టిపీడిస్తున్న సాంఘీక దురాచారాల్లో ఇది ఒకటి. వెనకబడ్డ కులాల్లో అమ్మాయిలకు ఇది ఒక శాపం వంటిది. జోగిని, మాతంగి, బసవి దురాచారానికి బలైన చెల్లెళ్లు

వేల సంఖ్యలో ఉన్నారు. ఒకవైపు సర్వేజన సుఖినో భవంతు అంటూనే సాంప్రదాయాల పేరుతో ఈ ఆచారాన్ని ప్రారంభించిన విద్యావాసన లేని అయాయకులైన గ్రామీణులు మతమౌఢ్యానికి మూఢనమ్మకాలకు బలవుతున్నారు.

ఒకడు మూడు ముళ్లు వేశాడు.. ఊరంతా అనుభవిస్తున్నారు.. దేవుడు సతినంటారు.. దెయ్యాల్లా వెంటపడుతారు.. పగలంతా వెట్టి కష్టం.. రాత్రయితే నరకం.. పిలిస్తే వెళ్లాంటారు.. కడుపొస్తే కనాలంటారు.. బిడ్డలకు తండ్రిగా ఏ ఒక్కడూ ముందుకు రాడు.. అడుక్కోవడం.. అవమాన పడడం.. కాదు బానిసలవడం. అందరిలా మేము ఆడవాళ్లం కాదా.. మాకు హక్కులు వర్తించవా.. మా నెత్తి నెక్కిన ఆ భగవంతునికి దయ రాదా.. గొంతెత్తి ఘోషిస్తున్న ఈ పాలకులకు వినపడదా.. మేమింతేనా.. మా బతుకింతేనా.. మాతంగి, జోగిని, దేవదాసి, బసవి పేరేదైనా అనగారిక సమాజంలో బలైపోయిన అబలల ఆక్రందన ఇది. అక్షరజ్ఞానం లేక ఎందరో పడుతున్న ఆవేదన ఇది. ఇకనైనా గుర్తింపు ఇవ్వాలని తమకు హక్కులను కల్పించి ఆదరించాలంటున్న ఎన్నో గొంతుకల ఆక్రోశమిది.

విషయ దాతలు :

చిందు కాశమ్మ (మాతంగి-జోగిని)
చిందు మురళి
చిందు స్వామి
శంకరయ్య

ఉపయుక్త గ్రంథాలు :

1. తెలుగువారి జానపద కళారూపాలు - మిక్కిలినేని రాధాకృష్ణ
2. జోగిని వ్యవస్థ మరియు మతం ముసుగులో వ్యభిచారం - వకుళాభరణం లలిత
2. జగడం - బోయ జంగయ్య
3. చిందు ఎల్లమ్మ యాది - డాక్టర్ ముత్యం, ఎల్లమ్మ

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మాడభూషి కవిత్వం – మానవతావాదం

– డా॥. కె. లక్ష్మణ, మద్రాసు.

ప్రస్తావన :

మాడభూషి సంపత్ కుమార్ అభ్యుదయ కవి, విమర్శకుడు, అనువాదకుడు, బహుభాషాకోవిదుడు. తమిళనాట తెలుగు భాషను నలుదిశలా వ్యాపింపచేయడానికి తన వంతు కృషిచేస్తున్న మరో కృషీవలుడు. ఈయన 15 నవంబర్ 2000 నుంచి 30 జూన్ 2020 వరకు తెలుగుశాఖ, మద్రాసు విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడి స్థాయి నుండి శాఖాధ్యక్షులు స్థాయి వరకు పదవీ బాధ్యతలను చేపట్టారు. తెలుగు శాఖకే కాకుండా "ప్రాచ్య భాషా పరిశోధన సంస్థ"కు సంచాలకులుగా మూడు సంవత్సరాలు తన కర్తవ్యాన్ని నిర్వహర్తించారు. ఈ విధంగా మాడభూషి గారు వివిధ పదవుల్లో రాణించారు. మాడభూషి గారికి చిన్న తనం నుండి తెలుగు సాహిత్యం మీద మక్కువ ఎక్కువ. ఆ మక్కువే ఆయనను తెలుగు సాహిత్యాన్ని చదివించింది. అలా తెలుగు సాహిత్యాన్ని చదువుకోవడమే కాకుండా ఎంతో మందికి తెలుగు భాషా, సాహిత్యాల్లో ఉండే పలు అంశాలను గురించి తెలియజేశారు. అంతేకాకుండా రచయితలకు, రచయిత్రులకు, విమర్శకులకు, అనువాదకులకు మార్గదర్శకంగా కూడా ఉన్నారు. ఈ విధంగా మాడభూషి సంపత్ కుమార్ తెలుగు భాషకు సేవలను అందిస్తున్నారు. మాడభూషి గారి మానవతావాదం ఏ విధంగా ఉండేదనడానికి చిన్న ఉదాహరణ: తెలుగు శాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం 17,18,19 జూన్ 2020లో "ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ సాహిత్య సమాలోచన" అనే అంశం మీద అంతర్జాలంలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ అంతర్జాలం అంతర్జాతీయ సదస్సులో ఏడువందల ఇరవైకు పైగా పరిశోధకులు, ఆచార్యులు, అధ్యాపకులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు. అంటే ఒకే ఒక రచయిత రచనలు మీద ఇంతమంది పాల్గొనడం గొప్ప విషయం. ఆ విధంగా అంతర్జాలంలో అంతర్జాతీయ సదస్సు విజయవంతంకావడమే కాకుండా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సులో ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ గారి పేరు నమోదు అయ్యిందంటే వీరిలో ఉండే మానవతావాదం ఎంతటిదో మనకందరికీ అవగతమవుతుంది. నేను మాడభూషి కలం నుండి జాలువారిన కవితా సంపుటాల్లోని మానవతావాదాన్ని గురించి పరిశీలించడమే ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశ్యం. దీనికంటే ముందుగా అసలు మానవతావాదం అంటే ఏమిటనే విషయాన్ని చూద్దాం.

మానవతావాదం :

ఆచార్య గంధం అప్పారావు "ప్రాచీన తెలుగు సాహిత్యంలో మానవతా రీతులు" అన్న వ్యాసంలో మానవతావాదం గురించి- మానవత అనండి, మానవతావాదం అనండి - భావం ఒక్కటే! అన్నారు. గంధం అప్పారావు గారే మరొక చోట చెప్పినట్లుగా "ఆదర్శ వాదం కానివ్వండి, భౌతిక వాదం కానివ్వండి, ఆస్తికత్వ నాస్తికత్వాలలో ఏ తాత్త్విక సిద్ధాంతానికి చెందిన వారైనా మనకభ్యంతరం లేదు. అది మానవుని మానసికాభివృద్ధికీ, అతని పురోగమనానికి తోడ్పడాలి. మానవ లోకానికి సుఖ శాంతులు ప్రసాదించే వాదం, నాదం, సిద్ధాంతం, తత్త్వం." అన్నారు.

"మానవుడే అన్ని విషయాలకూ ప్రమాణం అని చెప్పిన గ్రీకు దార్శనికుడు ప్రోటాగోరస్. మానవతా వాదాన్ని ఒక తత్త్వంగా ఆలోచన చేసిన ప్రసిద్ధాచార్యుడు. ఈతడు క్రీ.పూ.485-415 ప్రాంతంలో ఉన్నట్లు చరిత్ర చెబుతున్నది. ఈతని మొట్టమొదటి గ్రంథం ట్రూత్. ఈ పుస్తకంలోని మొదటి వాక్యమే ఉల్లేఖనం."(ప్రాచీన తెలుగు సాహిత్యంలో మానవతా రీతులు, ఆచార్య గంధం అప్పారావు, పుట.99)

"ఈనాటి ఆధునిక విజ్ఞాన శాస్త్ర ఫలితాల ప్రభావంతో సమస్త మానవాళి సౌఖ్యానికి, ఆనందానికీ తోడ్పడేదే నిజమైన మానవతావాదం".(ప్రాచీన తెలుగు సాహిత్యంలో మానవతా రీతులు, ఆచార్య గంధం అప్పారావు, పుట.99)

"ప్రోటాగోరస్‌కు ముందు వెనుకా గొప్ప గొప్ప మానవతా వాదులు ఎంతమంది ఉన్నా మానవతా వాదం అనేసరికి ప్రోటాగోరసే ముందుగా మనకి జ్ఞప్తికి వస్తాడు. ఎందుకంటే, ఈతడొక్కడే మానవతా వాదాన్ని ఒక తత్వంగా ఆలోచించాడు. తక్కినవారు అలా ఆలోచించ లేదు. గౌతమ బుద్ధుడు ఎప్పుడో 6,5 శతాబ్దాలలోనే మానవతా వాదాన్ని విశ్వమానవ లోకానికి అందించాడు. అహింసా ధర్మానికి, సహేతుక దృష్టికి, కరుణ ప్రేమలకు సమ సమాజ నిర్మాణానికి, శీల సంపదకు బుద్ధుని మానవతా వాదం పట్టాభిషేకం చేసింది. "బహుజన సుఖాయ బహుజన హితాయ" అన్నదే బౌద్ధ సిద్ధాంతం, ధర్మం. తరువాత క్రీ.పూ.469-399 మధ్య జీవించిన మహోన్నత తత్వవేత్త సోక్రటీస్ మన హృదయ నేత్రాలకు కనిపిస్తాడు. ఈ మహా పురుషుడు మానవతా విలువలను ప్రదర్శించి సత్య ధర్మాలకై అనువులర్పించిన ధీరోదాత్తుడు.(ప్రాచీన తెలుగు సాహిత్యంలో మానవతా రీతులు, ఆచార్య గంధం అప్పారావు, పుట.99)

"సోక్రటిస్ తాత్విక సిద్ధాంతాలను ఆయన శిష్యరత్నాలైన ప్లేటో మొదలైన వారు విశ్వవ్యాప్తి గావించారు. బుద్ధుని తరువాత సరిగ్గా 563వ సంవత్సరం ఏసుక్రీస్తు అవతరించాడు. ఈతడు పుడమి కవతరించిన దేవదూత అని క్రైస్తవుల పరిపూర్ణ విశ్వాసం. ఈ మహోన్నత మానవతా మూర్తి మానవాళికి బోధించిన సూత్రాలివి. నీ పొరుగు వారిని ప్రేమించు! దయా దాక్షిణ్యాలతో క్షమా గుణ సంపన్నులైన ప్రశాంత జీవితాన్ని గడపండి. ఎంత పాపులైనా పశ్చాత్తాపం పొందిన వారిని ప్రేమతో ఆదరించండి. ప్రేమ సూత్రాన్ని ఆరాధించండి అని ఎన్నో మానవతా ధర్మాలను బోధించాడీ కరుణా సముద్రుడు, పతిత పావనుడు. మహమ్మదు కూడా ఈ ధర్మాలనే బోధించాడు. ఈ మహాపురుషుడు బోధించిన ధర్మాలలో ఏకేశ్వరోపాసన, సాంఘిక సమభావన అత్యంత ముఖ్యమయినవి. ఇంకా ఎందరో మతప్రవక్తలు రూసో, టాల్‌స్టాయ్, విక్టర్ హ్యూగో లాంటి సాహిత్య సుధాకరులు మానవతా రీతుల్ని ప్రపంచం నలుమూలలా వెదజల్లారు. మార్క్సు, ఏంగిల్స్, లెనిన్ మొదలైన మహాపురుషుల గతి తార్కిక భౌతిక వాదం, యమ్.ఎన్.రాయ్ నవ్య మానవతా వాదం మానవాభివృద్ధికి తోడ్పడేదే. అబ్రహమ్ లింకన్ మానవత్వానికి అంకితమైనాడు. తెలుగు సాహిత్య ప్రపంచంలో సాటిలేని మానవతా మూర్తి వేమన్న" అని తెలియజేశారు. (ప్రాచీన తెలుగు సాహిత్యంలో మానవతా రీతులు, ఆచార్య గంధం అప్పారావు, పుటలు.100,102) ఇకపోతే అసలు విషయానికి వద్దాం.

కవిత్వం - మానవతావాదం :

మానవతావాదానికి సంబంధించిన ప్రోటాగోరస్ ప్రభావం మాడభూషి సంపత్ కుమార్ గారి మీద ఉన్నదనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే మాడభూషి కవిత్వంలోని ప్రతి అక్షరంలో మానవత్వం ఉట్టిపడుతుంది. అలా మానవతా వాదానికి పెద్ద పీఠం వేసిన వారిలో ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ కూడా ఉన్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈ విధంగా ఆయన వెలువరించిన కవితా సంపుటాలే కాకుండా ఆయన మనస్సులో ఉండే నిలువెత్తిన ప్రతిరూపం మానవత్వమే. ఆ మానవత్వమే ఆయన సాహితీ వ్యాసాంగానికి ప్రతిరూపంగా నిలిచిందని చెప్పుకోవాలి.

"శత్రువుతో ప్రయాణం" కవితా సంకలనంలోని 'అతడు మనిషిని జయించాడు!' కవితలో-

"అతడు కూడా మనిషే-/ అందరికి లాగా
అతని తనువు కనిపించదు/ మనసే అతనికి గుర్తింపు తెచ్చింది
మనిషికోసం వెతుక్కొంటూ / తిరుగుతున్నాడు!"

(శత్రువుతో ప్రయాణం, పుట.9)

రచయిత ఓ మనిషి గురించి ప్రస్తావిస్తున్నారు. అతడు కూడా మనిషే అంటున్నారు. అందరికి లాగానే అతనికి తనువు (దేహము, తోలు) కనిపించదన్నారు. అతని మనసే అతనికి గుర్తింపును తెచ్చిందని వ్యక్తం చేశారు. కానీ చివరకు అతను కూడా మరో మనిషి కోసం వెతుకు తున్నాడని వెలిబుచ్చారు.

"అతని తనువును మాత్రమే చూసినవాళ్ళు
పిచ్చివాడన్నారు / అనామకుడనుకొన్నారు
మనసును కనిపెట్టి రాళ్ళు విసిరారు
తమ నేర్పుకు తామే సంతోషించారు
మనసును విరగ్గొట్టిన విజయగర్వం
వాళ్ళ తనువుల్లో వికటాట్టహాసం చేసింది!"

(శత్రువుతో ప్రయాణం, పుట.9)

అతని దేహాన్ని మాత్రం చూసినవాళ్ళు పిచ్చివాడని సంబోధించారు. చదువురానివాడనుకొని అతని మీద రాళ్ళు విసిరి, తమ నేర్పుకు తామే సంతోషించారన్నారు. అతను కూడా ఓ మనిషే అనే ఆప్యాయత లేకుండా విజయగర్వంతో తమ దేహాల్లో వికటాట్టహాసం చేస్తున్నా రన్నారు మాడభూషి సంపత్ కుమార్.

"ఇప్పుడు అతను కూడా / తనువుల్లో కలిసి పోయాడు
అతడు మనిషిని జయించాడు
మనిషి కోసం వెతకడం మానేశాడు!"

(శత్రువుతో ప్రయాణం, పుట.9)

చివరకు అతను కూడా దేహంలో కలిసిపోయా డన్నారు. అతను కూడా మనిషిని జయించాడని ప్రస్తావిం చారు. చిట్ట చివరకు నన్ను అవమానించి నటువంటి మనిషి కోసం వెతకడం మానేశాడని వాపోయారు.

మరో కవిత 'విలువ' లో-

"మనిషి విలువ / రూపాయిలాగా
పడిపోతూనే ఉంది! / నేను మనిషిని
డాలర్‌తో కొలుస్తాను-/ అతను ఎన్ని ఎంబీలో
తెలుసుకొని మర్యాదిస్తాను!"

(శత్రువుతో ప్రయాణం, పుట.57)

నేటి కరోనా కాలంలో అంతర్జాలంలో జరుగుతున్న కార్యక్రమాలన్నీ కూడా డాలర్‌తో ముడిపడి ఉంది. కవి మనిషి విలువ రూపాయిలాగా పడిపోతూనే ఉందన్నారు. ఇక్కడ రచయిత మానవత్వాన్ని చాటుకున్నారు. ఒక రూపాయి చాలా ఖరీదైంది. ఒక రూపాయి ఉంటేనే మరొక రూపాయిని చేర్చడానికి. అలాంటిది మాడభూషి మనిషి విలువను రూపాయితో పోల్చారు. ఈ రూపాయి విలువ పడిపోతుందనే నేపంతో నేను మనిషిని డాలర్‌తో కొలుస్తా నని వెలిబుచ్చారు. డాలర్‌తో కొలవడమే కాకుండా అతను ఎన్ని ఎంబీలో తెలుసుకొని అతనిని మర్యాదిస్తానని కవిత్వీకరించారు. రచయిత పై కవితా పాదాల్లో ఒక పక్క మనిషి గురించి, మరొక పక్క రూపాయి గురించి, వేరొక పక్క డాలర్లు గురించి, చివరకు ఎంబీల గురించి ప్రస్తా వించారు. ఇన్ని విషయాలను ప్రస్తావించడానికి గల కారణం కూడా మానవతావాదమే అని చెప్పుకోవాలి. ఎందుకంటే మనిషి మానవతావాదైతేనే పలు విషయా లను ప్రస్తావించడానికి వీలుంటుంది.

'రూపాంతరం' అనే కవితలో పుస్తకాన్ని గురించి, వేదాన్ని గురించి, మడిగుడ్డ గురించి, మనిషి గురించే కాకుండా రాయి గురించి, చెట్టు గురించి, నీళ్ళు గురించి, మొక్క గురించి పలు విషయాలను ప్రస్తావించారు. కవిత ప్రారంభంలో-

"నేను పుస్తకమై పుడతా / నీ చేతిలో ఉంటా!
నేను వేదమై పుడతా / నే నోట్లో ఉంటా!
నేను మడిగుడ్డనవుతా / నీ నడుముకు చుట్టు కుంటా!
మనిషిగా ఉంటేనే కదా / నువ్వు అంటకుండా ఉండేది!"

(శత్రువుతో ప్రయాణం, పుట.56)

మానవత్వంతో నడుచుకోవాలి. మానవతావాదాన్ని చాటుకోవాలి. మనిషి మరొక మనిషిని అంటకుండా ఉండకూడదనే విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ నేను ఒక గ్రంథంగా ఆవిర్భవించి నీ చేతిలో ఉంటానన్నారు.

నేను ఒక వ్యాసుని నోటి నుండి వచ్చే వేదమై పుడతా నన్నారు. అలాగే నేను స్నానం చేసుకొన్న తరువాత నడుముకు చుట్టుకొనే మడిగుడ్డనవుతానన్నారు. పలు విషయాలను ప్రస్తావించడానికి కారణం కూడా మనిషి రూపంలో ఉన్న మనిషిని తాకకూడదనే కవి భావన.

"రాయిగా మారుతా / పూజలందుకొంటా!
చెట్టుగా మొలుస్తా / నీళ్ళు పోయించుకొంటా!
మనిషిగా ఉంటేనే కదా / నువ్వు అంటకుండా ఉండేది!"

(శత్రువుతో ప్రయాణం, పుట.56)

కుల, మత, భేదాలు పట్టింపు లేకుండా నడుచు కోవడమే మానవత్వం, మానవతావాదం అని కూడా చెప్పుకోవాలి. వివిధ వర్గాలకు చెందిన వారు విభిన్న అభి ప్రాయాలతో సంప్రదాయాలతో జీవన యానం సాగిస్తుం టారు. అలాంటిది రచయిత ఇక్కడ రాయిగా ఉంటే నీచేత పూజలు అందుకొవచ్చనే అభిప్రాయంతో రాయిగా మారుతానన్నారు. ఒక విత్తనమై చెట్టుగా మొలిచి నీచేత నీళ్ళు పోయించుకుంటానని చెప్పడమే కాకుండా మనిషిగా ఉంటేనే కదా నువ్వు అంటకుండా ఉండేదనే విషయాన్ని ప్రస్తావించారు. అందువల్లే రచయిత తమ కవితల్లో మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రతి ఒక్కరూ మానవతావాదంతోనే రచనలను వెలువరించారనే విష యాన్ని మరోసారి గుర్తు చేశారు మాడభూషి.

"రాతిలో మొక్క మొలకెత్తినట్టు / మనిషిలో మనసు మొలకెత్తినప్పుడు
నేనూ మనిషిగా నిలబడతా! / మనిషి మారకపోతే మనిషిపైనే తిరగబడతా!"

(శత్రువుతో ప్రయాణం, పుట.56)

పై కవితా పాదాల్లో ఎంతటి లోతైన మానవతా వాదాన్ని తెలియజేశారంటే, రాయిలో మొక్క మొలకెత్తిన విధంగా మనిషిలోని మనసు మొలకెత్తినప్పుడు నేను మనిషిగా నిలబడతానన్నారు. అంటే రచయిత ఆలోచన ధోరణి ఎంతటిదో మనకు అవగతమవుతుంది. అదే మనిషి మారకపోతే మనిషిపైన కూడా తిరగబడతానని తనకు తానే ప్రశ్నించుకొని కవిత్వీకరించారంటే ఆయనలో కవితా పటిమ కావచ్చు, మానవతా వాదం కావచ్చు. ఈ రెండు విషయాలు మాత్రం మానవత్వానికి గట్టి పునాది గానే భావించాలి.

మాడభూషి సంపత్ కుమార్ 'ఆలోచనలు' అనే కవితా సంకలనంలో-

"మనుషులకే కాదు / మానవత్వానికీ మరణమా?
విశ్వమాత మదర్!"

(ఆలోచనలు, పుట. 21)

మదర్ థెరిసా చేసినటువంటి ప్రజా సేవ ప్రశంసనీయ మైనది. ఆమె చేసినటువంటి సేవ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా కూడా ఉన్నదనడంలో అతిశయోక్తి కాదు. ఇక్కడ రచయిత మానవత్వాన్ని చాటుకొన్న మదర్ థెరిసాకు మరణమా? అని ఆవేదనను వ్యక్త పరిచారు. మదర్ థెరిసా లాంటి మంచి మనస్సును వ్యక్తి, సమాజ సేవకుడు, ఎందరికో తనవంతు సహాయ సహకారా లందిస్తున్న మాడభూషి నిజమైన మానవతావాది అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.

"మూడో మనిషి" కవితా సంకలనంలోని 'ఇద్దరు' అనే కవితలో అలతి అలతి పదాల్లో అనల్పార్థాన్ని ఇచ్చే విధంగా కవిత్వీకరించడంలో మాడభూషి వారికి మాత్రమే సాధ్యమని చెప్పుకోవాలి. ఎందుకంటే ఆయన కలం నుండి జాలువారిన కవితలన్నీ కూడా చిన్నవిగానే ఉ ంటాయి. వాటిలో ఉండే భావాన్ని మనం అర్థం చేసుకోంటే చాలా లోతైన దృక్పథంతో, ఆవేశంగా, ఆలోచనాత్మకంగా, పరిశోధనాత్మకంగా, ఉత్సాహంగా, ఇతర రచయితలను ప్రోత్సహించే విధంగా కూడా వీరి కవితలు ఉంటాయి. 'ఇద్దరు' అనే కవిత ప్రారంభంలో-

"మేమిద్దరం / మా కిద్దరు
వారిద్దరిద్దరు / చివరకు

మేమిద్దరమే''

(మూడోమనిషి, పుట.39)

మానవుడు ఒంటరి వాడే అనేది నా అభిప్రాయం. తల్లిదండ్రులు, భార్యాభర్తలు, అక్కాచెల్లెలు, అన్న దమ్ములు ఇలా ఎన్ని రకాల బంధువాచకాలను గురించి ప్రస్తావించినా గానీ చివరకు మానవుడు ఒంటరివాడే. పై కవితా పాదాల్లో రచయిత మేమిద్దరం అన్నారు. అంటే తల్లిదండ్రులు, భార్యాభర్తలు వేరెవరైనా కావచ్చు. ఉదాహరణకి భార్యాభర్తలను తీసుకొంటాం. భార్యాభర్తలు ఇద్దరు అనే విషయం తెలిసిందే. వాళ్ళకి పుట్టినటువంటి పిల్లలు ఇద్దరు. ఆ పిల్లలకు పెళ్ళైన తరువాత వాళ్ళకు పుట్టినటువంటి పిల్లలు ఇద్దరు. ఒక భార్యాభర్తలకు జన్మించినటువంటి పిల్లలు ఇద్దరు, వాళ్ళ పిల్లలకు పెళ్ళై, వాళ్ళకు జన్మించినటువంటి పిల్లలు ఇద్దరు, ఇంత మంది ఉన్నా గానీ చివరకు మేమిద్దరమనే భార్యాభర్తల గురించి మనకు చాలా చక్కగా మాడభూషి కవిత్వీకరించారు. అంటే మానవత్వం నానాటికీ దిగజారి పోతుందనే ఆవేదనను రచయిత వెలిబుచ్చారు.

''వికారి'' కవితా సంకలనంలోని 'భిక్షగాడు' అనే కవితలో మానవత్వం కలిగిన మనిషి గురించి ప్రస్తావించారు.

''నాకు / దేవుడి మీద కన్నా
మనిషి మీదే / ఎక్కువ నమ్మకం-
అందుకే / గుడి బయటే
అడుక్కుంటాను!''

(వికారి, పుట.17)

మాడభూషి సంపత్ కుమార్ మానవతావాది కాబట్టే ఆయన రచనల్లో కూడా మానవత్వం పదిలంగా, పటిష్ఠంగా ఉన్నాయి. నాకు దేవుడి మీద కంటే మనిషి మీదే ఎక్కువ నమ్మకం అని చెప్పారు. అందువల్లే గుడి బయటే కూర్చొని అడుక్కుంటానని వెలిబుచ్చారు. ఇక్కడ రచయిత దేవుడి మీద కన్నా అంటే మానవత్వం ఉన్నటువంటి మనుషులు మరో మనిషికి సహాయ సహకారాలందించడానికి ముందుకు వస్తారు. అందుకే మనిషి దేవుడి మీద నమ్మకం లేదన్నారు. కాబట్టి మనిషి మీద ఉన్న నమ్మకంతో జీవనాన్ని సాగిస్తున్నానన్నారు.

''చివరకు నువ్వే గెలుస్తావు'' కవితా సంకలనంలోని 'తడి ఆరిపోయిన హృదయం' అనే కవితలో-

''భూమిలో / నీరు ఇంకిపోయినట్టే
గుండెలో కూడా తడి ఆరిపోయింది!
కవచం తొడుక్కొని / గుండె దిటవుగా ఉంది
ఇక ఏ ప్రమాదం రాదు! / శస్త్రచికిత్సచేసి
శాస్త్రీయంగా అమర్చిన గుండె
మానవీయంగా ఆలోచించలేదు!''

(చివరకు నువ్వే గెలుస్తావు, పుట.90)

మానవతావాదిగా ఆలోచించాలి. అప్పుడే భూమి గురించి, భూమ్మీద ఉన్నటువంటి మనుషుల గురించి ఆలోచించే విధానంలో కూడా మార్పు ఉంటుంది. ఆ ఆలోచన సమాజానికి మేలు చేకూర్చే విధంగా ఉంటుందన్నదే కవి భావన. పై కవితా పాదాల్లో రచయిత భూమిలో నీరు ఇంకిపోయినట్టే, గుండెలో కూడా తడి ఆరిపోయిందని ఆవేదన చెందారు. భూమి మీద ఎంత నీరు ఉన్నా గానీ ఇంకిపోతుంది. అది సహజమే. కానీ గుండెలో తడి ఆరిపోయిందంటే మనిషి స్వర్గస్తులైయ్యారనుకోవాలి. మనిషికి శస్త్రచికిత్సచేసి శాస్త్రీయంగా అమర్చిన గుండె దిటవుగా ఉందని, ఇక మీదట ఆ మనిషికి ఏ ప్రమాదం రాదని మానవతావాదిగా ఆలోచించలేకపోతున్నాడు మరో మనిషి.

''ప్రాణం నిలబెట్టడానికి / గుండె కొట్టుకుంటుంది తప్ప
మానవీయతను నిలపడానికి కాదు!''

(చివరకు నువ్వే గెలుస్తావు, పుట.90)

మనిషి ప్రాణాన్ని నిలబెట్టడం కోసం గుండె కొట్టుకుంటుంది తప్ప మానవత్వాన్ని నిలపడానికి కాదనే విషయాన్ని ప్రస్తావించారు. ఇక్కడ మానవత్వంతో మనిషి ఆలోచించ లేకపోతున్నారని కవి భావన. అందువల్ల ప్రతి

మనిషి మానవత్వంతో ఆలోచించి మానవతావాదిగా నిలబడ్డాలని కవి మరోసారి హితబోధ చేశారు. మానవతా వాదిగా ఉంటేనే మనిషి పలువురికి సహాయ సహ కారాలను అందించడమే కాకుండా తాను ప్రశాంతంగా జీవించగలడని తెలియజేశారు.

మాడభూషి సంపత్ కుమార్ ''వికారి'' కవితా సంకలనంలోని 'గొప్ప' అనే కవితలో-

''మరణంలేని / సమాజంకన్నా
మానవత్వంలేని / సమాజం గొప్పదికాదు!''
(వికారి, పుట.40)

మానవత్వమే మిన్నగా జీవిస్తున్నవారు మాడభూషి. పై కవితా పాదాల్లో సమాజంలో పుట్టుక, చావు సహజమే. ఎంతోమంది జన్మిస్తుంటారు, చనిపోతుంటారు. సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ మానవత్వం ఉండాలని, మానవత్వంతో తన జీవితాన్ని సాగించాలి. రచయిత మానవత్వం ఉన్న సమాజమే గొప్పదిగా భావించారు. మానవత్వం లేని సమాజం గొప్పదికాదని తన కవిత్వంలో కవిత్వీకరించారు. ప్రజాకవి వేమన ప్రభావం కూడా మాడభూషి సంపత్ కుమార్ మీద ఉన్నదని చెప్పుకోవడంలో అతిశయోక్తి లేదు.

ముగింపు :

మాడభూషి మానవతావాది అనడంలో నిస్సందేహం లేదు. అలాంటిది ఆయన కవిత్వంలో మానవత్వం లేదంటే అతిశయోక్తి కాదు. రచయిత ప్రత్యక్షంగా, పరోక్షంగా తెలియజేసినా విషయాలన్నీ కూడా మానవతా వాదం గురించే అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ అవలోకనం చేసుకోవాలి. ఎందుకంటే నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ మానవత్వంతో నడుచుకోవాలన్నది రచయిత ఉద్దేశ్యం. అందువల్లే రచయిత కలం నుండి జాలువారిన కవితల్లో మానవత్వం నిండుగా ఉన్నదనడంలో సందేహం లేదు. కాబట్టి వీరి కవిత్వం నేటి తరానికే కాకుండా రాబోయే తరానికి కూడా మార్గదర్శకంగా ఉంటుంది. మాడభూషి అంటే మానవత్వం. మానవత్వం అంటే మాడభూషి అనే చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఆ సందేహం కూడా ఎవరికీ ఉండనవసరంలేదని ఈ వ్యాసం ద్వారా మీకందరికీ తెలియజేస్తున్నాను.

ఆధార గ్రంథాలు :

1. బహుజనపల్లి సీతారామాచార్యులు 1827-1892 - శ్రీ: శబ్దరత్నాకరము సంపూర్ణనిఘంటువు మరియు అనుబంధం, విక్టోరియా పబ్లిషర్స్, సింగరాజువారి వీధి, కొత్తపేట, విజయవాడ-01, మూడవ ముద్రణ : సెప్టెంబర్ 2007
2. బి.ఎ.,బి.ఎస్సీ.,బి.బి.ఏ, ఇతర డిగ్రీ తరగతులకు, సెమిస్టర్, నాన్-సెమిస్టర్ విధానాలు, తెలుగు పాఠ్యగ్రంథం, గద్యభాగం, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై-600 005, 2003-2004
3. మాడభూషి సంపత్ కుమార్ : 1.''శత్రువుతో ప్రయాణం'' శ్రీ మన్మథనామ సంవత్సర ఉగాది, మార్చి 2015, 2.''ఆలోచనలు'' డిసెంబర్, 2015, 3.''మూడోమనిషి'' హేవిళంబి ఉగాది, మార్చి 2017, 4.''వికారి'' వికారి ఉగాది, ఏప్రిల్ 2019, పాలపిట్టబుక్స్, 16-11-20/6/1/1, 403, విజయసాయి రెసిడెన్సీ, సలీంనగర్, మలక్‌పేట, హైదరాబాదు-500 036.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కడపి కథలు – రైతుల సమస్యలు

– యం. రోజి, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

మనిషి జీవించడానికి ముఖ్యంగా కావలసినవి తిన డానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, నివసించడానికి ఇల్లు ఈ మూడు అవసరాలు తీరాలంటే ప్రకృతిలోని మొక్కలు, చెట్లే, ఆధారం. అవి ఎక్కడెక్కడో చెల్లా చెదు రుగా ఉంటే వాటి నుంచి మానవుడు తన అవసరాలు తీర్చుకునేవాడు. కాలక్రమేణా మానవ అవసరాలు ఎక్కువ కావడంతో, ఆయా మొక్కలను, చెట్లను ప్రత్యేకంగా పెంచడం మొదలు పెట్టాడు. దానికే వ్యవసాయం అని పేరు పెట్టాడు. రాను రాను ఆ వ్యవసాయం ప్రధాన వృత్తిగా మారింది దాని ఆధారంగా మానవుడి నాగరికత కూడా పెరిగింది

వ్యవసాయం వృత్తులలో కెల్లా ఉత్తమమైనది. ప్రపంచానికి మేలు చేయడం కోసం, కర్షకులు వ్యవ సాయం చేస్తున్నారు. కర్షకులకు ఎవరూ సాటిరారు. హాలి కుడు భారతదేశం అత్మగౌరవాన్ని తెలిపే పవిత్రుడు. రాజ దండం కన్నా రైతు నాగలి గొప్పది. రైతు ఎక్కువగా ఆశించడు. రోజూ ఖర్చులు వెళ్ళిపోతే చాలు అను కుంటాడు. కర్షకుడు ప్రక్కవారి సంపదలకు అసూయపడడు. రైతు మనస్సు స్వచ్ఛమైనది.

రైతు గొప్పదనం :

'రైతే దేశానికి వెన్నెముక', 'పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు' అన్న మాటలు అందరూ అనే మాటలు వినే మాటలు. రైతు పల్లెలోని గొప్పదనాన్ని మాటాల్లో చెప్పడం తప్ప ఎవరూ వారికి సాయం చేతలలో చూపించరు. పల్లె సౌందర్యాన్ని ఆస్వాదిస్తేమేగాని, అక్కడి ప్రజల బాగోగులు చూడము. పల్లె ప్రజల్లో ఇచ్చి పుచ్చుకొనే తత్వం ఉం టుంది. ఒకరి కొకరు పనులలో సాయం అంది పుచ్చు కుంటారు. రైతును ఆదర్శంగా తీసుకోవడం అంటే భేషజం లేని జీవితం గడవటమే. ఉన్నా లేకపోయినా ఒకేలా ఉండడం రైతు జీవితం. నలుగురి క్షేమం కోరేవాడు. ఈ లోకంలో రైతు తప్ప ఇంకెవరూ ఉండరు.

రైతు తాను పండించిన పంటను గిట్టుబాటు ధర రాకపోయినా తృప్తిపడి, మరుసటి సంవత్సరం పంట ఇంకా బాగా మొదలుకొని, చివరకు పంట చేతికి వచ్చే దాకా పండించాలని తాపత్రయ పడతాడు. పంట వేయడానికి ముందు పొలం దున్నటంలో రైతు గుండె ఎంతగా అల్లాడుతుందో అందరికీ తెలిసిందే పంట పదును మీదున్నప్పుడు వానో వరదో వస్తుందనే ఊహే ప్రాణాన్ని విలవిలలాడిస్తుంది. అయినా వీటన్నింటినీ భరించి, తోటివాళ్ళమైన మనందరి ఆకలి తీర్చే రైతు మనందరికి భగవంతుడు ఇచ్చిన సోదరుడు.

కర్షకుడు తాను తిన్నా తినకపోయినా, అతిథులకు తప్పక పెడతాడు. వ్యవసాయం వల్లనే, సంపదలు లభి స్తాయి. సమాజ సంతోషాలకు హాలికుడే కారణం. హాలికుని కష్ట ఫలితాన్ని ఇతరులు అనుభవిస్తున్నారు. రైతుకు మాత్రం తిండికి, బట్టకూ ఎప్పుడూ కొరతే.

భారతదేశంలో వ్యవసాయం ఒక పురాతనమైన ఆర్థిక కలాపం. అనేక సంవత్సరాలుగా సాగుతున్న వ్యవసాయం భౌతిక పరిసరాల వలన, సాంకేతిక ఆవిష్కరణల వలన, సామాజిక, సాంస్కృతిక కారకాల వలన మార్పుకు గురవు తున్నది. వాణిజ్య వ్యవసాయం, జీవనాధార వ్యవసాయం అని వ్యవసాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించవచ్చు. జీవనాధార వ్యవసాయం అని వ్యవసాయాన్ని రెండు విధాలుగా వర్గీకరించవచ్చు. వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థ పెరగడంతో అనేక కళలు, చేతి పనులు ప్రారంభ మయ్యాయి. వీటి గురించి వైదిక సంస్కృతంలో ప్రస్తావన ఉంది. ఆర్యుల జీవనంలో వ్యవసాయానికి కాలక్రమేణ ప్రాధాన్యం వచ్చింది.

వ్యవసాయక ఆర్థిక వ్యవస్థ పెరగడంతో అనేక కళలు, చేతి పనులు ప్రారంభమయ్యాయి. వీటి గురించి వైదిక సంస్కృతంలో ప్రస్తావన ఉంది. ఆర్యుల జీవనంలో వ్యవసాయానికి కాలక్రమేణా ప్రాధాన్యం పెరగడం, వివిధ హస్తకళలు, పెరగడంతో రుగ్వేద కాలం కంటే తుది వేద కాలానికి చెందిన ప్రజలు తమ సంచార జీవనానికి స్వస్తి చెప్పారనవచ్చు. వారికి ఒక స్థిరమైన జీవనం ఏర్పడి తమకే గాక, క్షత్రియ-బ్రాహ్మణ విభాగాల వారికి సరిపడా ఆహారాన్ని పండించగలిగినారు. వ్యవసాయం కాకుండా ఇతర చేతిపనులు చేసే వారికి సరిపడేంత ఆహారాన్ని వారు పండించలేక పోయారు".

కడప జిల్లా రైతులు- వ్యవసాయం :

వ్యవసాయ రంగానికి సంబంధించి ఆర్యుల జీవన విధానమే కడప జిల్లాలో నేటికీ కనబడుతున్న దనవచ్చు. ఆ రోజుల్లో వ్యవసాయదారులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నారో తెలియదు గానీ, నేడు మాత్రం కడప జిల్లా రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాటిని ఇలా పేర్కొనవచ్చు.

1) రైతులు-పాలం అమ్ముకోవడం :

1) కూతురి పెళ్ళి కోసం పాలం అమ్మడం
2) అప్పులు తీర్చడానికి పాలం అమ్మడం
3) కొడుకు అమెరికా ప్రయాణానికి పాలం అమ్మడం

2) రైతులు-'పశువు' లను అమ్ముకోవడం :

1) కొడుకు చదువు కోసం రైతు తన ఎద్దులు అమ్మడం
2) కరువు కారణంగా ఎద్దుల్ని అమ్ముకోవడం
3) అప్పులు తీర్చడానికి ఎద్దులమ్ము కొన్న రైతు
4) పశుగ్రాసం కొరతతో ఎద్దుల్ని అమ్ముకొన్న రైతు
5) కరెంటు కనెక్షన్ కోసం ఎనుమును అమ్ముకొన్నరైతు.

3) రైతులు-క్రిమి కీటకాలు :

1. పంటను నాశనం చేస్తున్న వైరస్
2. పంటను దెబ్బ తీస్తున్న పురుగులు

4) రైతులు-కరువులు-వలసలు :

1. కరువు-రైతు పట్టణానికి వలస వెళ్ళడం
2. కరువు-ఎండిన చెరువు
3. నీటి కొరత-పాలం బీడు పెట్టిన రైతు
4. రైతుకు వ్యవసాయం మీద విరక్తి కలగడం

5. రైతుల-కరెంటు సమస్యలు :

1. కరెంటు కోతలు-రైతుల కష్టాలు
2. విద్యుత్ లోవోల్టేజి సమస్య
3. కరెంటు వాళ్ళు దోపిడీ చేయడం

6. రైతులు- ఇతర సమస్యలు :

1. చిన్న రైతుల కష్టాలు
2. సెజ్‌ల ఏర్పాటు-రైతుల ఆవేదన
3. అతివృష్టి-రైతు పంటకు నష్టం
4. అప్పులు చేసి బోరు వేసిన రైతు
5. రైతుల పంతాలు-కోర్టు కెక్కడం
6. కె.సి. కాల్వ నీటి కోసం ధర్నా
7. రైతుల ఆత్మహత్యలు

రైతులు - పాలం అమ్ముకోవడం :

రైతు జీవితం నానాటికీ దుర్భరంగా సాగుతోంది కొందరి రైతుల జీవిత సుడిగుండంలో చిక్కుకున్న నావలాగా తయారువుతోంది. ప్రభుత్వాలు, మారినా, పాలకులు మారినా, కొత్త విధానాలు అమలుచేస్తున్నా, రైతుల జీవితంలో ఏ మాత్రం పురోగతి కనిపించడం లేదు. ఈ అంశాలన్నింటినీ కడప జిల్లా కథకులు తమ కథల్లో చిత్రించారు. వాటిని ఇక్కడ పేర్కొని, విశ్లేషించడం జరిగింది.

4. కడప కథలు - రైతుల సమస్యలు :

కూతురి పెళ్ళి కోసం పాలం అమ్మిన తండ్రి :

కూతురికి పెళ్ళి చేయడానికి ఒకరైతు పాలం అమ్ముతాడు. పాలాన్ని ప్రాణానికి ప్రాణంగా చూసుకునే

రైతు, విధిలేని పరిస్థితుల్లో అమ్ముతాడు. ఇది ఒక రైతు సంగతికాదు. వేలాది మంది రైతులు పడుతున్న తిప్పలు, బాధలే ఈ విషయాన్ని కథకుడు వేంపల్లి గంగాధర్ (మొలకల పున్నమి) ఇలా తెలిపాడు.

సుమలత ఎదిగి ఇప్పటికే ఏడేండ్లు దాటిపాయ. ఒకరి సేతిలో పెడితే మనకూ బాగుంటుంది.ఆ పెట్టెదేదో మనోడికే అయితే ఇంకా నిమ్మలంగా వుంటుంది. ఎవునికో ఇస్తే వాడు తిడతా, కొడతా వుంటే అది మన దగ్గర కొచ్చి ఏడుస్తూ వుంటే లేనిపోని కథ. నీకెట్లా అనిపిస్తే అట్లే జెయి. నులక మంచానికి అనుకొని కూర్చుంటూ చెప్పింది సుబ్బమ్మ.

మాటల్లో సాంత్వన ఉంది. నెమ్మది ఉంది. ఎత్తుగడ ఉంది. లెక్క ఎట్లా చేద్దామంటావ్ అన్నాడు. అంకిరెడ్డి నులక మంచంపై కూర్చుంటూ.

"ఏముంది... ఏటి సాలువు ఎనిమిదెకరాల్లో మూడె కరాలు అమ్మితే సరి పోతాది"చెప్పింది లో గొంతుతో.

కడుపుకు పట్టెడు మెతుకులు పెట్టే భూమి అమ్మాల్నా! అంటూ ఒక కుటుంబంలో భార్య, భర్త తన కూతురి పెళ్ళి కోసం చేసే చర్చల గురించి వివరించాడు.

ఈ ఘటనలో ఈ కింది అంశాలు బోధపడతాయి.

1. రైతులు తమ కూతురు పుష్పవతి కాగానే వివాహ ప్రయత్నాలు మొదలు పెడతారు. ఈ క్రమంలోనే మంచి సంబంధం ఎప్పుడు కుదిరితే అప్పుడు చేస్తారు.
2. బంధువులతో బాంధవ్యం కలుపుకోవడానికే ఇష్ట పడతారు.
3. కట్నకానుకలు ఇవ్వాలని అనుకుంటారు.
4. ఇతరులకు బిడ్డను ఇస్తే వాడు కొడతా తిడతా వుంటే భరించలేమని భావిస్తారు.
5. తమ బిడ్డ తమ ఇంటికి వచ్చి కన్నీరు పెట్టుకుంటే భరించలేమని భావిస్తారు.
6. మంచి సంబంధం కోసం, తమ కూతురి సుఖ సంతోషాల సౌఖ్యాల కోసం పొలాన్ని అమ్మడానికి కూడా వెనుకంజ వేయరు.

పైన పేర్కొన్న అంశాల మూలంగా రైతు దంపతులకు తమ కూతురి జీవితంపై ఎంత ఇష్టం ప్రేమ ఉంటాయో తెలుస్తోంది.

ఒక రైతు వ్యవసాయం కొన్నేళ్ళపాటు చేసినా, దాచిపెట్టడం సంగతి పక్కన బెడితే, కనీసం తన కూతురికి అప్పుచేయకుండా పెళ్ళి కూడా చేయలేకున్నాడు. దీనిని బట్టి అతని దుస్థితి ఏస్థాయిలో ఉందో తేలికగా ఊహించ వచ్చు.

భారతీయ కుటుంబ వ్యవస్థలో కీలకమైంది పెళ్ళి యుక్త వయసు కొచ్చిన యువతీ యువకులకు, పెద్దలు సంప్రదాయబద్ధంగా సంస్కృతీ సాంప్రదాయాలతో ఆబాల గోపాలం సమక్షంలో వివాహం జరిపిస్తారు. అందరూ ఆ దంపతులు సుఖసంతోషాలతో వందేళ్ళు వర్ధిల్లాలని ఆశీర్వదిస్తారు. అమ్మాయి తల్లిదండ్రులు తన శక్తి మీద బంగారు, వెండి, ఆభరణాలు చేయించి ఇస్తారు. వరునికి కట్నకానుకలు ఇస్తారు. తమ ఆర్థిక పరిపుష్టి మేరకు భోజనాదులు ఏర్పాటు చేస్తారు. రైతులైన తల్లిదండ్రులు ఈ మాత్రం ఖర్చుపెట్టి చేయలేక పోతుంటారు. అదే ఇతర వృత్తుల్లో ఉన్నవారు ఎలాంటి అప్పు చేయకుండానే తమ పిల్లల పెళ్ళిళ్ళు అంగరంగ వైభవంగా చేస్తుంటారు. భారీస్థాయిలో కట్నకానుకలు ఇస్తుంటారు. వారిని చూసిన రైతులైన తల్లిదండ్రులు తమ దుస్థితికి ఆవేదన చెందుతుంటారు.అమ్మాయి మాత్రం తన దౌర్భాగ్యానికి లోలోపల కుమిలి పోతుంటుంది. ఈ విధంగా రైతు కుటుంబం ఆర్థిక అసమానతల మూలంగా నలిగిపోతూ ఉంది. ఇలాంటి రైతు కుటుంబాలు అసంఖ్యాకంగా ఉండాయని చెప్పవచ్చు.

అప్పులు తీర్చడానికి పొలం అమ్మడం :

రైతులు తమ పిల్లలకు పెళ్ళి చేయడానికి, చదివించ డానికి అప్పులు చేస్తారు. ఆ అప్పులు తీర్చటానికి

సంవత్సరాలు తరబడి వ్యవసాయం చేసారు. ఆ వ్యవసాయంలో గిట్టుబాటు లేకపోవడంతో అప్పులు పేరుకు పోతాయి. చివరికి ఆ అప్పులు తీర్చటానికి పొలం అమ్ముతారు. ఈ విషయాన్ని కథకుడు వైసివి రెడ్డి 'ఆస్తి విలువ' గట్టిగింజలు కథలో వైసివిరెడ్డి ఇలా తెలిపాడు.

"నారాయణకు కొంతమంది ఆరితేరిన వారితో సహవాసం ఏర్పడింది. సేద్యపు పనులు అలక్ష్యం చేసి తిరగడం మొదలు పెట్టినాడు. రెండేళ్ళలో వెయ్యి రూపాయలు అప్పు అయ్యింది. అత్త మామలు భయపడినారు. నేరుగానే మందలించినారు. దిక్కు తెలియక 'నా యిష్టం' అన్నాడు నారాయణ.

వొడ్డీలు పెరిగిపోతాయి తీర్చలేమని, నారాయణ పొలంలో ఒక ఎకరా అమ్మి బాకీకి కట్టమని కరాఖండిగా చెప్పినారు"

అంటాడు. రైతు అంటేనే అప్పుల పుట్ట అనే భావన సమాజంలో దృఢంగా నాటుకు పోయింది. ఇందులో నూరు శాతం వాస్తవం ఉంది. దీనికి సమకాలిన వర్తమాన చరిత్రే సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నది.

రైతు దురలవాట్లకు గురైతే అతను జీవితంలో కోలుకోడనేది నగ్నసత్యం. ముందుగానే వ్యవసాయంలో ఎటువంటి గిట్టుబాటు ఉండదు. దానికి తోడు దురలవాట్లు తోడైతే అతని ఆర్థికస్థితి రోజు రోజుకూ దిగజారి పోతుందని ధృడంగా చెప్పవచ్చు. కథకుడు నారాయణ లాంటి వాళ్ళు ఎందరో ఉన్నారు. అప్పు ఇచ్చిన వాళ్ళు వడ్డీకి వడ్డీ లెక్కగట్టి అసలుకు పదింతలు చేసి ముక్కు పిండి వసూలు చేస్తారు. తమ అప్పుతీర్చడం కోసం పొలం అమ్మమని ఒత్తిడి తెస్తారు. వీలైతే ఆ పొలాన్ని కొంటారు. భార్య, అత్త చెప్పినా నారాయణ వినలేదు.

ఇక విధిలేని పరిస్థితుల్లో పొలం అమ్ముతారు. అప్పు తీరుస్తారు ఇలాంటి రైతుల సమస్యలు పట్టించుకునే వారే లేకుండా పోతున్నారు.

కూతురి పెళ్ళికి చేసిన అప్పులు తీర్చటానికి రైతు తాను ఆయకం పెట్టి అప్పు తెచ్చిన రైతులకే తమ భూమిని అమ్ముకుంటాడు. ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానంతో బతుకుతాడు. అంతేగానీ అప్పులు ఎగ్గొట్టడు. అలా అప్పులు చేసిన రైతు మానసిక స్థితిని కథకుడు వైసివి రెడ్డి ఇలా తెలిపాడు.

పెళ్ళి అయిపోయింది. బాకీ మండే కుంపటిలాగా ఉంది. తనకున్న సంవత్సరాంతంలో వడ్డీ చెల్లించలేక పోయినాడు. ఎంతో వినయంగా రంగారెడ్డికి చెప్పుకోవాల్సి వచ్చింది ఏఏటి-కాయేడు పంటలు సరిగా తీయలేక పోతున్నాడు. అప్పుల్లో సంసారమెక్కి రాదన్నట్లు అని పించింది. రామయ్యకు సమయానికి వ్యవసాయం పెట్టుబడికే తక్కువ వస్తుంది. పైగా ఎక్కువ వడ్డీలు రామయ్యకు దిక్కు తెలియలేదు. మూడేళ్ళు జరిగింది. భూములు అమ్మి బాకీ తీర్చే పరిస్థితి వచ్చింది. సీతమ్మకు రాములమ్మకు రామయ్య మీద జాలి ఏం చేస్తారు, పెళ్ళి అయిందని సంతోషం ఒక పక్కన, బాకీ తీర్చలేము. భూములు పోతాయి అని దిగులు. ఎంత ఆలోచించినా భూములమ్మక తప్పలేదు. వడ్డీ మొదలు కలిపి పదింతలయ్యింది, మూడున్నర ఎకరాలు వెలి పొలం అమ్మి బాకీలకు యిచ్చినాడు. రంగారెడ్డికి, వీరారెడ్డికి పూర్తి బాకీ తీర్చినాడు. గంగిరెడ్డికి మాత్రం వొడ్డీ యిచ్చినాడు. అసలు వెయ్యి మిగిలింది. గంగిరెడ్డి సాధింపు మొద లైంది. అందరికీ బాకీ తెంచి, నాకు మాత్రం నిలిపినావని అంటూ వుంటాడు.

రామయ్యకు మిగిలిన భూమి, ఒక ఎకరా తోట, నాలుగున్నర ఎకరాల చేను ఉంది. ఒక వెయ్యి రూపాయల అప్పు మిగిలింది. రామయ్య వ్యవసాయం దాదాపు కుంటు పడింది. ఇతరులపై ఆధారపడి పైర్లు పెట్టుకుంటున్నాడు. ఆ వెయ్యి అప్పు తీరే దారి కనబడలేదు. ఎక్కువ వడ్డీ కావడంవల్ల భూమి పోయింది. ఇంకా కొంత పోతుందని అని అనుకుంటా వుంటాడు రామయ్య".

రైతులను అప్పులు బారినుంచి కాపాడడానికి కావలసింది కొత్త చట్టాలు కాదు, రాజకీయ ధృడ సంకల్పం,

చిత్తశుద్ధి, పరిపాలనా నైపుణ్యం, ఆలోచనా పూర్వకంగా అమలు చేయడం జరగాలి. ఇవే పాలకుల ప్రథమ ప్రాధాన్యాలు కావాలి. రుణమాఫీలు, ఉచితాలు, తాత్కాలిక మైనవిగా పరిగణించాలి. దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే మౌలిక అంశాలపై దృష్టి సారించాలి. పంటకు గిట్టుబాటు ధర, దేశవ్యాప్తంగా రవాణా ఆంక్షల తొలగింపు, సమగ్ర పంటల భీమా, ఈ-మార్కెటింగ్, సాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, కల్తీలేని పురుగు మందుల సరఫరా, గిడ్డంగులు, సకాలంలో సరసమైన రుణాల పంపిణీ, శీతల గిడ్డంగులు ఇవన్నీ ప్రభుత్వాలు అమలు చేయగలిగితే రైతులు ఎన్నటికీ రుణగ్రస్తులు కారు.

ముగింపు :

రైతు కష్టంతో భోగాలు అనుభవించేవారు రైతును కన్నెత్తైనాచూడరు. కర్షకుడు అటువంటి కృతఘ్నులను పట్టించుకోడు. వ్యవసాయం చేయడంలో తన శరీరం ఎముకల గూడుగా మారినా, వర్షాలు వచ్చినా, కరువు వచ్చినా పట్టించుకోడు. రైతు తన కాయకష్టాన్నే నమ్ముకొని, తన శరీరశ్రమతో లభించిన పట్టెడున్నాన్నే తింటాడు.

అందుకే ఓకవి "ఓ కర్షకా! నీ గూర్చి నీవు తెలుసుకోవాలి. శ్రమను నమ్ముకొన్నాడు, ఎన్ని ఆటంకాలనైనా దాటుతాడు. జీవిత యుద్ధంలో విజయానికి శక్తి, తెలివి, చదువు, సత్యం, ఆత్మవిశ్వాసము అనే ఆయుధాలు ధరించి నీవు ముందుకు నడు" అని బోధిస్తున్నాడు.

ఆధార గ్రంథాలు :

1) ప్రాచీన భారతదేశం - పుట 36, ప్రచురణ : ప్రజాశక్తి బుక్ హౌస్, హైదరాబాదు, ఏప్రిల్ 2005.

2) మూడు పదున్ల వాన - మొలకల పున్నమి, పుట : 25, ప్రచురణ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ, అక్టోబరు, 2015.

3) ఆస్తి విలువ - గట్టి గింజలు - వైసివిరెడ్డి సమగ్ర సాహిత్యం-373, ప్రచురణ: శివసాయి ప్రచురణలు, కడప, మార్చి 2018)

4) దొంగబర్రె గొడ్లు - గట్టి గింజలు - (వైసివి రెడ్డి సమగ్ర సాహిత్యం - పుట: 393)

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

నరసింహ శతకం – మానవతా విలువలు

– డా॥. ఎం. మునిరత్నం, తెలుగుశాఖాధ్యక్షులు, సర్ త్యాగరాయ కళాశాల, చెన్నై, తమిళనాడు.

నరసింహ శతకాన్ని గురించి తెలుసుకునే మునుపు శతక వాఙ్మయాన్ని పరిశీలించవలసిన అవసరం ఎంతైన ఉంది. భాషలో అసలీ ''శత'' శబ్ద వైశిష్ట్యమే చిత్రమైంది. నూరు లేక వంద అనేది శత పదానికి వాచ్చార్థమైతే అనేకమనే అర్థంలో లౌకికంగా ఈ శబ్దాన్ని ప్రయోగిస్తుంటారు. అబద్ధాలాడవద్దని వంద సార్లు చెప్పేను వంటి ప్రయోగాలు అందరికి తెలిసినవే లౌకికంగానే కాక దైవీకంగా కూడా ఇంద్రాది దేవతలకు పర్యాయ వాచకంగా 'శత' 'శబ్ధం' వ్రాయుక్తమైనట్లు 'శతక్రతు', 'శతధృతి', 'శతమన్యు', శతానందా, శతావర్తి, శతబంధు వంటివి శతాధికంగా చెప్పవచ్చు. తెలుగు వాణి పుట: 88. ''శతేన శతకం ప్రోక్తం'' అని సంస్కృతంలో నియమం కలదు. తెలుగులో నూరు, నూట ఎనిమిది, నూట పద హారు శ్లోకాలు, పద్యాలతో కూడినవి కూడా శతకాలే శతకం సర్వజన రంజకమైన, శక్తివంతమైన ప్రక్రియ ఇది సంస్కృత, ప్రాకృత భాషలలోని కొన్ని విశిష్ట లక్షణాలతో తెలుగులో అవతరించిచంది. సంస్కృత శతక సాహిత్యంలో మిక్కిలి ప్రసిద్ధికెక్కిన వారు భర్తృహరి. తెలుగు నాట 12వ శతాబ్దంలో శతక ప్రక్రియ జనించింది. తెలుగులో శతక ప్రక్రియకు ఆద్యుడు మల్లికార్జున పండితుడు. 489 కంద పద్యాలతో 'శివతత్వసారం' రచించాడు. ఈ శివతత్వసారంలో శతక లక్షణాలలో ఒక ఛందో నియమం తప్ప తక్కినవి కనబడవు. శతక లక్షణాల్లో సంఖ్యానియమం, మకుఠనియమం, ఛందోనియమం, రసనియమం, ఆత్మాశ్రయ కవితాధర్మము, ముక్తక లక్షణం మొదలైనవి ఉంటాయి. అయితే సమగ్రశతక వాఙ్మయానికి శ్రీకారం చుట్టినవాడు మాత్రం పాల్కురికి సోమనాథుడు. ఎక్కువ మంది పరిశోధకులు తెలుగులో, సంఖ్యానియమం, మకుఠ నియమాలతో వెలసిన మొట్టమొదటి శతకం వృషాధిపశతకం ప్రసిద్ధికెక్కింది. తెలుగులో శతక వాఙ్మయంపై పరిశోధన చేసిన తొలి పరిశోధకుడు వంగూరి సుబ్బారావు 'శతక కవుల చరిత్ర' సిద్ధాంత గ్రంథాన్ని రచించాడు.

తెలుగులో వెలసిన శతకాలను కాలక్రమమునను సరించే కాక వస్తువును అనుసరించి సాహిత్య పరిశోధకులు కింది విధంగా వర్గీకరించారు. అవి 1. భక్తి శతకాలు 2. వ్యాజస్తుతి శతకాలు 3. వేదాంత శతకాలు 4. నీతి శతకాలు 5. అధిక్షేప శతకాలు 6. శృంగార శతకాలు 7. హాస్యశతకాలు 8. ప్రకీర్ణ శతకాలు 9. కథాత్మక శతకాలు. తెలుగులో శతక సాహిత్యం భక్తి శతకంతోనే ప్రారంభమైంది. భక్తిని బోధించే విధంగా రాసిన శతకాలను భక్తి శతకం అనవచ్చు. లోకంలో మోక్షం పొందడానికి ప్రతి మనిషికి సులభతరమైన మార్గం భక్తి మార్గం. తెలుగు భక్తిశతకాలలో శైవ, వైష్ణవ, దేవీభక్తి, వెంకటేశ్వర, సాయి, క్రీస్తు, రఘురామ మొదలగు భక్తి శతకాలు ఎక్కువుగా కనిపిస్తాయి.

ఈ శతక రచనా విధానం తెలుగులో తేటగీతి, ఆట వెలది, కందం, సీసం వంటి ఛందస్సులలో తెలుగు భాషకు మాత్రమే పరిమితమైన ప్రాసనియమం వంటి లక్షణాలను ప్రోగు చేసుకొని మరింత ప్రసాధ గుణోపేత మైంది. శతకాలు ముక్తక ప్రాయాలు మత ప్రభోదానికి, జ్ఞాన తత్వ ప్రచారానికి, నీతిబోధకు, ఆత్మాశ్రయ కవిత్వానికి అనుకూలంగా ఈ ప్రక్రియను ఎన్నుకొన్నారు. ధర్మపురి శేషప్ప ''నరసింహ శతకాన్ని'' తెలుసుకునే మునుపు రెండు మాటలు. ఎర్రన నృసింహ శతకం అలభ్యం. నృసింహ శతకం మట్టుపల్లి కవి రచించిన శతకం కూడా ఉంది. ఈయన కాలం క్రీ.శ 18 పూర్వార్ధం. తెలుగు సాహిత్య దర్శిని పుట: 248.

తరిగొండ వెంగమాంబగారు మంత్ర ప్రసిద్ధి పొందిన తరువాత రచించిన మొట్టమొదటి శతకం తరిగొండ

నృసింహ శతకం. ఈ శతకంలో నృసింహస్వామి అవతార ఘట్టాన్ని వర్ణించారు. 'నరసింహ శతకాన్ని ధర్మపురి శేషప్ప' రచించాడు. కాలం 18వ శతాబ్దం. ఈ శతకంలో మొత్తం సీసపద్యాలే ఉన్నాయి. సీసపద్యం ముగింపు కావాలంటే ఒక ఆటవెలది పద్యమో లేక తేటగీతి పద్యమో తప్పని సరిగా ఉండాలి. అయితే ఇందులో శతకం మొత్తం తేటగీతి పద్యంతోనే శేషప్ప ముగించారు. పద్యాలు మూడు రకాలు. వృత్తజాతి, ఉపజాతి, జాతి పద్యాలు. సీనవద్యం ఉపజాతివద్యాలలో చాలా పెద్దది. చెప్పదలుచుకున్న విషయాన్ని చాలా చక్కగా చెప్పవచ్చు.

భూషణ వికాస! శ్రీధర్మపుర నివాస!
దుష్టసంహార! నరసింహ! దురిత దూర!

అనేది మకుటం ఉంది. మొదటి పద్యమే భగవంతుని దివ్యరూపాన్ని తలుచుకొని కవి రచించాడు. ప్రతి పద్యం పండితులకే కాదు పామరులకు కూడా చాలా చక్కగా అర్థమవుతుందంటే అతిశయోక్తి కాదు. భాషలోను, భావం లోను శేషశైలి పామరులను ఉత్సాహపరిచింది. శేషశైలిలో రచించిన వీధినాటకాలు ప్రజాధారణ పొందాయి. నిత్యం శేషశైలి ధరువులు ప్రజల నాల్కులపై నాట్యమాడాయి. ఈ శతకంలో మనిషి పడే కష్టాలు, సుఖాలే కాకుండ భగవంతుడు తమ భక్తులను కాపాడిన విధం రామాయణం, భారతం, భాగవతం ఘట్టాలు దశావతార వర్ణన, సమాజంలో నేడు జరిగే పరిస్థితులు ఈ శతకంలో కనిపిస్తాయి.

ఈ శతకంలో ఉన్న ప్రతి పద్యం మానవతా విలువల్ని సమకాలీన సమాజాన్ని నేటి పరిస్థితిని ఎలా వివరిస్తుందో పరిశీలిద్దాం!

సీ॥ తల్లి గర్భమునుండి ధనము తే డెవ్వడు
వెళ్ళిపోయేడినాడు వెంటరాదు
లక్షధికారైన లవణమన్నమె కాని
మెఱుగు బంగారంబు మ్రింగబోడు
విత్తమార్జన జేసి విఱ్ఱవీగుటె కాని
కూడ బెట్టిన సొమ్ము కుడవబోడు
పొందుగా మఱుగైన భూమిలోపలబెట్టి
దాన ధర్మము లేక దాచి దాచి

పద్యం : 15

పై పద్యంలో కవి చెప్పిన విషయాలన్ని అక్షర సత్యాలు పుట్టినప్పుడు ధనము తేలేదు ఎవ్వరు. మరణించినప్పుడు కూడా ఆ ధనము వెంట రాదు. లక్షాధికారైన తినేది ఉప్పు అన్నమే గాని బంగారాన్ని తినడు. డబ్బు సంపాదించి పొగరు పెంచుకొనుటయే గాని దాచిన సొమ్మును అనుభవించడు. దాచి దాచి దొంగలకే ఇస్తాడో, దొరల పాలే చేస్తాడో ఏమో? కష్టించి సంపాదించి దాచిన తేనెను తేనేటీగలు బాటసారులకు ఇస్తుండవా! ఈ నిజానిజాలను మానవత్వంతో గ్రహించాలనే కవి భావన.

మాన్యంబు లీయ సమర్థ డొక్కడు లేడు
మాన్యముల్ చెఱుప సమర్థులంత

పద్యం : 14

నిజమే భూములు ఇవ్వగలవారు లేరుగాని వాటిని పోగొట్టడానికి అందరూ సమర్థులే. పండిన పంటలకు అందరూ పెద్దలే అని వెక్కిరించాడు. ఆనాటికే కాదు ఈనాటి సమాజానికి కూడా ఈ పద్యం వర్తిస్తుంది. మానవ నైజాన్ని నొక్కి చెప్పి విలువలతో బతకాలని ఎద్దేవా చేశాడు కవి.

పసరంబు పంజైన బసుల గాపరితప్పు
ప్రజలు దుర్జనులైన ప్రభుని తప్పు

పద్యం : 12

ఈ పద్యంలో తప్పుకు కారకులెవ్వరు చూపించారు. పశువు చెడ్డదైతే పశువుల కాపరిది తప్పు. జనులు దుర్మార్గులైతే రాజుది తప్పు. భార్య గయ్యాలిది అయితే భర్తది తప్పు. పుత్రుడు చెడితే తండ్రిది తప్పు. సైన్యం పారిపోతే సేనాధిపతిది తప్పు. కూతరు చెడినా తల్లిది తప్పు. గుర్రం చెడ్డదైతే రౌతుది తప్పు. ఏనుగు చెడ్డదైనా మావటిది తప్పు. అని ఈ విధమైన తప్పులు తెలియక ప్రపంచమందలి ప్రజలు తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తి

స్తారంటారు. ఇలాంటి తప్పులు నుండి బయట పడాలి అంటే విలువలతో మెలగాలి. మానవత్వంతో ఆలోచిస్తే ఎదుటి వారి పరిస్థితిని కూడా సహృదయతతో అర్థం చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

సీ॥ లోకమం దెవడైన లోభిమానవు డున్న
భిక్షమర్థికి జేత బెట్టలేడు
తాను బెట్టకయున్న దగవు పుట్టదు గాని
యొరులు పెట్టగ జూచి యోర్వలేడు
దాతదగ్గఱ జేరి తన ముల్లె చెడునట్లు
జిహ్వతో జాడీలు చెప్పు చుండు
ఫలము విఘ్నంబైన బలు సంతసమునందు
మేలు కలిగ్గన జాల మిడుకుచుండు

పద్యం : 16

ఈ పద్యంలో పిసినారి స్వభావాన్ని చాలా చక్కగా వ్యక్తపర్చాడు. నాటి సమాజానికే కాదు నేటి సమాజానికి ఈ పద్యం నిలువుటద్దం. లోకంలో పిసినారి అడిగిన వాడికి ఏమీ ఇవ్వలేడు. అయిన తగువలేదు. ఇచ్చేవాడిని చూసి సహించలేడు. వారి దగ్గరకు చేరి తన సొమ్మంతా పోతున్నట్లు నేరాలు చెబుతాడు. అప్పుడు ఆదాత దానం చెయ్యడం మానేస్తే లోభి ఆనందిస్తాడు. మానకపోతే దు:ఖ పడుతాడు. నేటి సమాజంలో కూడా ఇలాంటి వారికి బుద్ధి చెప్పవలసిన అవసరం వుంది. ఇటువంటి వారు ఉన్నట్లైతే దేశాభివృద్ధి చెందదు. ప్రజలు సుఖంగా జీవించలేరు. ఇలాంటి చీడపురుగులను అంతం చేయాలన్నదే కవి ఆకాంక్ష.

సీ॥ పాంచభౌతికముదు ధ్ఱరమైన కాయం బి
దెప్పుడో విడుచుట యెఱుక లేదు
శత వర్షముల దాక మితము జెప్పిరి గాని
నమ్మరాదా మాట నెమ్మనమున
బాల్యమందో, మంచి ప్రాయమందో లేక
ముదిమియందో లేక ముసలియందొ
యూరనో, యడవినో యుదక మధ్యముననో
యెప్పుడో విడుచుట యే క్షణంబొ

పద్యం : 20

పంచభూతములో కూడుకున్న ఈ శరీరం విడిచి పెట్టేది ఎప్పుడో తెలియదు. నూరేళ్ళ ఉండునందురేగాని నమ్మలేము. బాల్య, యౌవన, కౌమార దశలలో ఎప్పుడో ఒకప్పుడు ఊరియందో, అడవియందో నీటి మధ్యలోను ఈ శరీరాన్ని ఏ క్షణంలోనైన విడుచుట నిశ్చయం అన్న యదార్థాన్ని ఈ పద్యంలో కవి పొందుపర్చారు. ప్రాణం ఎప్పుడు ఏ విధంగా పోతుందో ఎవరికీ తెలియదు. ఉన్నన్ని రోజులు మనిషి మనిషిగా బ్రతికి విలువలతో జీవించి మనిషిగా జీవించాలన్నదే కవి ఆకాంక్ష.

సీ॥ తల్లిదండ్రులు భార్య తను లాప్తులు బావ
మరధులన్నలు మేన మామగారు
ఘనముగా బంధువుల్ గల్గినప్పటికైన
దాను దర్లగ వెంట దగిలి రారు

పద్యం : 21

బంధుప్రీతిని విడిచి ముక్తి పొందాలన్నదే ఈ పద్య సారం. నిజమే తండ్రి, భార్య, పుత్రులు, ఆప్తులు, భావ మరుదులు, అన్నలు, మేనమామలు మొదలగు చుట్టాలు ఎంతమంది ఉన్నప్పటికి చనిపోవునప్పుడు ఏ ఒక్కరును వెంటరారన్నదే అక్షర సత్యం. ఈ నిజానిజాలను తెలుసుకొని మానవత్వాన్ని పెంపొందిస్తే మానవ మనుగడ ఎంతో సాపీగా సాగుతుందన్నదే కవి ఉద్దేశ్యం.

సీ॥ అతిశయంబుగ కల్ల లాడ నేర్చితి గాని
పాటిగా సత్యముల్ పలికి యెరుగ
సత్కార్య విఘ్నముల్ సలుప నేర్చితి గాని
యిష్ట మొందగ నిర్వహింప నేర
ఒకరి సొమ్ముకు దోసి లొగ్గ నేర్చితి గాని
చెలువుగా ధర్మంబు సేయనేర
ధనము లియ్యంగ వద్దనగ నేర్చితి గాని
శీఘ్రు మిచ్చెడునట్లు చెప్పనేర

పద్యం : 24

భగవంతుని దగ్గర ఎలా తప్పును ఒప్పుకొని ప్రార్థిస్థామో మన మనసాక్షి ఎలాంటిదో మనిషి బుద్ధి ఎలాంటిదో ఈ పద్యంలో గమనించవచ్చు. గొప్పగా అబద్ధాలు

ఆడుతా, మంచి పనులు చేయలేను, మంచి పలుకులు పలకలేను, ప్రీతిగా మాట్లాడలేను, మంచి పనులను పాడుచేస్తాను, ఒకరి డబ్బుకు ఆశిస్తాను, ధానం ధర్మం తెలియదు, ధర్మం చేసే వాడిని చూసి సహించలేను నా గుణాలు అన్నీ ఇవే నేను దుర్మార్గుడను నాకు నీవే దిక్కు. నన్ను కాపాడు తండ్రీ. మనిషిగా విలువలతో జీవించలేక పోతున్నాను. మానవత్వంతో బతకలేక పోతున్నాను. మనిషిగా నా బుద్ధిని మార్చుకోలేక విలువల్ని కోల్పోతున్న మనిషి బుద్ధిని ఎంతో వివరంగా వివరించాడు కవి.

సీ॥ అధిక విద్యావంతు లప్రయోజకులైరి
పూర్ణశంఠలు సభా పూజ్యులైరి
సత్యవంతులమాట జన విరోధంబాయె
వదఱుబోతులమాట వాసికెక్కి
ధర్మ వాదనపరుల్ దారిద్ర్యమొందిరి
పరమ లోభులు ధన ప్రాప్తులైరి
పుణ్యవంతులు రోగ పీడితులైరి
దుష్టమానవులు వర్ధిష్ణులైరి

పద్యం : 26

సమాజంలో జరిగే దౌర్భాగ్యాన్ని తలుచుకొని కవి ఆవేదన చెందాడు. నిజమే విద్యాధికులు అప్రజయోజకులు కాగా మూడులు గౌరవాన్ని పొందుతున్నారు. నిజం మాట్లాడడం నిష్టూరంగా ఉంది. కారుకూతలు అడేవారు రానిస్తున్నారు. ధర్మవాదులు దరిద్రులౌతున్నారు. లోభులు సంపన్నులౌతున్నారు. పుణ్యాత్ములు రోగముల చేత పీడింపబడుతున్నారు. దుర్మార్గులు గొప్పవారు అవుతున్నారు. మాలాంటి వాల్లకు శక్తిలేదు. మాకు నీవే దిక్కు. మానవ సమాజంలో పెరిగే అక్షర సత్యాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించాడు కవి. విలువల్ని కూడా వెక్కిరించకుండా పోలేదు.

గౌతమ స్నానాన గడతేరుదామంటె
మొనసి చన్నీళ్లలో మునగలేను

పద్యం : 9

భగవంతునికి హంగులు అర్భాటాలు చేయనవసరం లేదని శక్తి కొద్ది భగవంతుని తన మనస్సులో తలుచుకుంటే చాలని ఈ పద్య భావం. కొంతమంది చన్నీళ్లలో మునగాలంటే చలి, తీర్థయాత్రలకు నడవడానికి శక్తిలేదు. దానధర్మాలు చేయాలంటే ధనము లేదు. తపం ఆచరిద్ధాం అంటే నిమిషమైనను మనస్సు నిలవదు. కష్టమునకు ఓర్చుకోలేను నిన్ను తలుచుకుంటాను స్వామి నా శక్తి కొద్ది. నన్ను కాపాడి రక్షించు.

ఆడవాళ్ల ఆస్తులను అపహరించకూడదని పరీస్త్రీలను బలత్కరించకూడదని దొంగతనం చేయకూడదని 10 వ పద్యంలో చెప్పుటమే కాకుండా అలా చేస్తే ఎలాంటి గతులు వస్తాయో చాలా వివరంగా చెప్పియున్నారు. అలాగే 11వ పద్యంలో గాడిదకు కస్తూరి బొట్టు, కోతికి సుగంధం, పులికి తీపిరొట్టే, పందికి మామిడిపండు, దున్నపోతుకు మంచి బట్ట, పిల్లికి మల్లిపూలచెండు, గుడ్లగూబకు కండ్ల ఆభరణములు, కొంగపిల్లకు పంజరం, దుర్మార్గులకు మధురమైన నీ నామ జపం ఎందులకు? ఇవన్నీ వ్యర్థం అన్నదే కవి సందేశం. విధవరాలకు పూలచెండు, గ్రుడ్డికి అద్దము, సొగసులేని దానికి ముత్యాల హారము, చప్పిడిముక్కికి నత్తు, దుర్మార్గునికి మంచి మాటలు, వ్యభిచారికి నియమాలు,చెడు నడత కలవానికి వావివరసలు, జూదరికం ఆటపట్టింపు, చెవిటివానికి మంచి కథలు వ్యర్థమన్నదే 13 వ పద్యంలో సారాంశం. 27వ పద్యంలో భూమిలో యాత్రలు చెయ్యవచ్చు. ముఖ్యమైన నదుల్లో మునగవచ్చు. వేదాలకు అర్థం చెప్పవచ్చు. ధనము లక్షల కోట్లు ధానం చేయవచ్చు. అయితే వీటన్నిటికంటే భగవంతుని మీద మనస్సు నిలపడమే కష్టం అంటాడు. 28వ పద్యంలో భుజ బలంతో పులులను, చేత్తో పామును, ఎంతోమంది బ్రహ్మరాక్షసులను, మనుషుల రోగములను నాలుకకు ఇష్టంలేని చేదును జయింపవచ్చు. అయితే దుష్టులకు జ్ఞానాన్ని ఇవ్వడం కష్టం అంటాడు కవి.

సీ॥ నరసింహ నాకు దుర్గయములే మెండాయె
సుగుణ మొక్కటిలేదు జూడ జనిన
అన్య కాంతలమీద యాశ మానగ లేను
బరుల క్షేమము జూచి యోర్వలేను
ఇటువంటి దుర్బుద్ధ లిన్ని నాకున్నవి
రురె జేసెడి వన్ని నీచకృతులు
రావంటి పాపిష్టి నరుని భూలోకాన
బుట్ట జేసితి వేమి భోగిశయన

పద్యం : 33

నరసింహ స్వామి ఇన్నీ అని చెప్పలేని చెడ్డ ఆలోచనలు ఉన్న నేను చేసే పనులన్నీ పాపపు పనులే భూలోకంలో నావంటి దుర్మార్గున్ని ఎందుకు పుట్టించావు అని భగవంతున్ని నిందించి శరణు వేడేవాళ్ళు లేకుండా పోలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పద్యాలను వివరించుకోవచ్చు. నిత్యం గానం చేయడానికి నారదుడు గాను, సేవ చేసి మెప్పించడానికి శబరిగాను, బాల్యం నుంచి నీయందు భక్తి ఉంచడానికి ప్రహ్లాదుడుగాను, గణముగా గ్రంథము రచించడానికి వ్యాసుడుగాను, ఉండటానికి నాకు శక్తి లేదు. వారిలాగ భక్తి లేదంటాడు 23 పద్యంలో. అలాగనే 71, 72 వ పద్యాల్లో ప్రహ్లాదుడు మదగజం, నారదుడు, అహల్య ఉడుతా విభీషణుడు, పంచపాండవులు, ద్రౌపది, వీరందరు నీకు ఏమి ఇచ్చారు. వారిని కాపాడినట్లే నన్ను కాపాడమని ప్రార్థిస్థాం. ఇంతే కాకుండా బలిచక్రవర్తి దగ్గర బిడియపడకుండా బిక్షమెత్తావు శబరిదగ్గర సిగ్గులేకుండా చేతులు చాచావు. పిలవని పేరింటానికి విందుకోసం వేగ వేగంగా విదురుని ఇంటికి వెళ్ళావు. కుచేలుని దగ్గర అటుకులుకోసం ఆతృత చెందావు. స్వామి నీకు పెట్టడానికి మేమెంతవాళ్ళం. నీవే సాక్షాత్తు లక్ష్మీదేవికి భర్తవు, శమంతకమణి ఉంది నీకు ఇవ్వడానికి మాకు శక్తిలేదు. మమ్ములను సోధించవద్దుద. నీ దగ్గరకు కంటికి కనిపించవు. సముద్రంలో దాగి వుంటావు. పాము పడకలో పడుండావు. గరుడవాహనం ఎక్కి ఎగిరిపోతావు. నీలాగ సాధాసీదాగ బతకడం నాకు చేతకాదు. మమ్ములను కాపాడు, మమ్ములను ఉద్ధరించు ఈ జగన్నాటకాన్ని ఆడించే జగన్నాథుడువి నీవే కదా అన్న బావాలన్నీ ఈ శతకంలో ఉన్నాయి. మాట మాటకి ప్రతి పద్యంలో నరసింహ స్వామి నరసింహ స్వామి అనే పలుకు వినబడుతుంది.

73, 74, 75, 68, 28, 45, 96, 97, 57, 58 ఈ పద్యాల్లో భగవంతుడు భక్తులకు చేసిన మేలు, భక్తుల మొరలు, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ, భగవంతుని చేరుకోవాలనే తాపత్రయం, దశవతార వర్ణన, భక్తులు భగవంతుని తలచి తలచి పొందే ఆవేదన మెండుగా కనిపిస్తాయి. ప్రతి పద్యం మానవత్వపు విలువల్ని నేర్చుకోవడానికి మనిషిగా బతకడానికి నిలువుటద్దంగా ఉంటుంది.

10, 20, 32, 37, 52, 81 ఈ పద్యాలలో మనిషి శరీర వర్ణనే ఈ పద్యాలలో మెండు.

సీ॥ పచ్చి చర్చపుతిత్తి పసలేదు దేహంబు
లోపల నంతట రోయ రోత
నరములు శల్యముల్ నవరంధ్రముల రక్త
మాంసపు కండల మైలతిత్తి
బలువైన యెండ వానల కోర్వ దింతైన
తాళలే దాకలి దాహములకు
సకల రోగములకు సంస్థానమై యుండు
నిలువ దస్థిరమైన నీటిబుగ్గ
తే॥ బొందిలోనుండు ప్రాణముల్ పోయినంత
గాటికే గాని కొఱగాదు గవ్వకైన

పద్యం : 52

నరసింహస్వామి పచ్చి చర్మముతో ఈ సారములేని దేహము లోపలకు చూడగా ఒకటే కంపు. నరములు, ఎముకలు, తొమ్మిది రంధ్రములు, మాంసము, కండలుగల మురికి సంచి, ఇవి ఎండ వానలకు ఓర్చుకోలేవు. ఆకలి దాహాలకు ఆగలేదు. సమస్త వ్యాధులకు ఇది రాజ్యము. నీటి బుడగవలె అస్థిరమైనది. ఈ శరీరంలోని ప్రాణాలు పోవడంతోటే, ఇది కాటిలోకే గాని

గవ్వపాటి కూడా విలువ చెయ్యదన్నది యదార్థం. 3వ పద్యంలో నరసింహ మంత్రానికి ఉన్న శక్తి, 4వ పద్యంలో భగవంతునికే కాదు భక్తున్ని కూడా తలంచి నమస్కరించాలంటాడు. 2వ పద్యంలో భగవంతుని మీద బారం మోపి కవి రచన ప్రారంభించాడు. అదేవిధంగా 85వ పద్యంలో కవి ఏ ప్రాంతానికి చెందినవాడని తెలుస్తుంది. 100వ పద్యంలో కవి పేరు తెలుస్తుంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కొక్క పద్యం నేటి సమాజానికి ప్రతిబింబం.

సీ॥ అతివిద్య నేర్చుట యన్న వస్త్రములకే
పశుల నార్జించుట పాలకొఱకే
సతిని బెండ్లాడుట సంసార సుఖమునకే
సుతుల బోషించుట గతులకొఱకె
సైన్యముల్ గూర్చుట శత్రుభయంబుబకే
సామునేర్చుటెల్ల చావు కొఱకె
దానమిచ్చుట ముందటి సంచితమునకె
ఘనముగా జదువుటల్ కడుపు కొఱకె

తే॥ యితర కామంబుగోరక సతతముగను
భక్తి నీయందు నిలుపుట ముక్తికొఱకె
భూషణవికాస! శ్రీధర్మ పురనివాస
దుష్టసంహార! నరసింహ! దురితదూర!

పద్యం : 31

కోటి విద్యలు కూటి కొఱకె. పశువులు పాల కొఱకె. సతిని పెండ్లాడడం సంసార సుఖానికే . సుతులు గతులు కోసమే, సైన్యము శత్రువు భయం కోసమే, ధానం ఇవ్వడం ముందు జన్మల సుఖము కోసం, సాము నేర్వడము చావు కొఱకె, ఓ నరసింహ స్వామి గొప్పగా నీయందు భక్తి నిలపడడం మోక్షం కోసమే. మనిషి ఏదో ఒక ముందు ఆలోచనతోనే నడుచుకుంటాడన్న విషయాన్ని వివరించాడు. ప్రది పద్యంలో భగవంతుని నామ స్మరణ లేకుండా పద్యమే సాగదు. అన్ని పద్యాలు వీనులకు విందుగా ఉంటాయి. మానవత్వపు విలువలు నేర్చుకోవడానికి ఈ నరసింహ శతకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనడంలో సందేహం లేదు. వైకుంఠ మందుండు ఓ స్వామి నీకు నమస్కారం. మనిషిని మానవత్వపు విలువలతో నడుచుకోనేటట్లు చేయగలవని నమస్కరించి ప్రార్థిస్తున్నాను.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

శ్రీరంగరాజ చరిత్రలోని గిరిజన అంశాలు

– యం. మహేంద్ర నాయక్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, యస్వీ యూనివర్శిటి, తిరుపతి.

ఈ నవలారచయిత 'నరహరిగోపాలకృష్ణమ శెట్టి'. శ్రీరంగరాజ చరిత్రకు మరొక పేరు 'సోనాబాయి పరిణయం' అంటారు. లార్డ్‌మేయో 'బెంగాల్ గెజిట్'లో తెలుగువారి జీవన వ్యవహారాలను రాయమని చేసిన ప్రకటనకు స్పందించి అప్పటి కర్నూలు డిప్యూటి కలెక్టర్ నరహరి గోపాలకృష్ణమశెట్టి రచించినదే శ్రీరంగరాజ చరిత్ర. ఈ నవల 1872 సం॥లో రచించాడు. నవల ఐదు భాగాలుగా సాగింది. రచయిత దీన్ని వచన ప్రబంధంగా పేర్కొన్నాడు.

విద్యానగరమనే రాజ్యాన్ని మూరురాయగండర్ అనే రాజు పరిపాలిస్తుంటారు. తమ సంస్థానంలో ఒక దేవాలయం నిర్మిస్తాడు. ఆ దేవాలయ పనులు చూసుకోవడానికి కొంతమంది వేశ్యలు వస్తుంటారు. అక్కడికి వచ్చిన వారిలో శారద చాలా అందగత్తె. ఆ అందగత్తెను రాజు చేరదీస్తాడు. ఆ రాజుకి అప్పటికే పెళ్ళి అయి వుంటుంది. అలా కొంతకాలం అయ్యాక ఒక కొడుకు పుడతాడు. అతనికి 'కృష్ణుడు' అనే పేరు పెడతారు. కొన్ని రోజులకు రాజు భార్య అయిన రాణికి ఒక కొడుకు పుడతాడు. అతడికి 'శ్రీరంగరాజు' అనే పేరు పెడతారు. వారిద్దరికీ ఐదు సంవత్సరాల వయస్సు వచ్చినప్పటి నుంచి విద్యాభ్యాసం చేయిస్తారు. 18 సంవత్సరాల వయస్సు వచ్చిన తరువాత శ్రీరంగరాజు తనకు లభించవలసిన గౌరవమర్యాదలు తనకు దక్కడం లేదని మనసులో అనుకుంటాడు. పైగా వేశ్య కుమారుడైన కృష్ణుడితో సమానంగా చూడడం తట్టుకోలేకపోతాడు. ఈ విషయంలో తన తండ్రి మౌనంగా ఉండడం వలన శ్రీరంగరాజు కోపం వచ్చి 'రామయ్య' అనే స్నేహితునితో కలిసి రాజ్యాన్ని విడిచి వెళ్ళిపోతాడు.

దారిలో అనేక రాజ్యాలు తిరుగుతారు. అలా తిరుగుతున్న సమయంలో ఒక ఊరు వస్తుంది. అక్కడ రైతు కూలీలుగా చేస్తున్న పనులను చూసి, వారి దుఃఖాలను చూసి ఆశ్చర్యపోతాడు. దాన్ని చూసిన తరువాత శ్రీరంగరాజు తన సామ్రాజ్యంనందు నివసించే ప్రజలకు, పల్లె ప్రాంతాలలో ఉండే ప్రజలకు మధ్య వ్యత్యాసాన్ని చూస్తాడు. పల్లెప్రాంతాల్లో స్త్రీలు కొంత బరువును తల మీద పెట్టుకొని పాటలు పాడుకుంటూ వస్తుంటారు. అదిచూసి శ్రీరంగరాజు అంతఃపురంలో ఉండే స్త్రీలు, చెలికత్తెలు కేవలం పాన్పుపైన జీవిస్తున్నారే తప్ప, ఇంత అందమైన జీవితం రాణులకు కూడా దక్కడం లేదని అనుకుంటాడు.

అక్కడనుండి మరొక ప్రాంతానికి వెళ్తుంటే దారిలో గుర్తు తెలియని వ్యక్తి స్పృహతప్పి పడిపోతాడు. ఎవరో ఒక బ్రాహ్మణుడు నీళ్ళు ఇవ్వడానికి పోతుంటే మరో వ్యక్తి వచ్చి అడ్డుపడ్డాడు. అదిచూసి శ్రీరంగరాజు ఈ కులాలను ఎవరు పుట్టించారో, ఇంత నీచమైన వ్యవస్థ మరొకటి లేదని అనుకుంటాడు. తనతో ఉన్న రామయ్యతో నేను చాలా గ్రామాల్లో చూశాను. ఎక్కడ చూసినా ఒకటి రెండు బ్రాహ్మణుల ఇండ్లు, కోమటి వాళ్ళు ఇండ్లు మాత్రమే ఉన్నాయి. మిగతా శూద్ర, క్షత్రియ కులాల ఇండ్లు ఎక్కువగా కనిపించటం లేదు ఎందుకని? అడుగుతాడు. అంతటితో ఆగక ఈ కులాలను దేవుడు సృష్టించలేదని, ఒకవేళ దేవుడే సృష్టించి వుంటే అన్ని కులాల జనాభా సమానంగా ఉండేదని అంటాడు.

శ్రీరంగరాజు రాజ్యం విడిచి వెళ్ళిపోయిన తరువాత రాజు, రాణి చాలా బాధపడతారు. ఎంతోమంది జ్యోతిష్యులను పిలిపించి శ్రీరంగరాజు గురించి అడుగుతుంటారు. వాళ్ళు కూడా శ్రీరంగరాజుకి ఎటువంటి హాని జరగదని చెప్తారు. కాని శ్రీరంగరాజుకి 18 సంవత్సరాల వయస్సులో శ్రీరంగరాజుకు జలగండం, పులిగండం

ఉందని చెప్పిన విషయాన్ని మళ్ళీ గుర్తుకు వస్తుంది. దాంతో రాజు, రాణి మరింత బాధతో దుఃఖిస్తుంటారు. ఒకరోజు శ్రీరంగరాజు తానుంటున్న ప్రాంతం నుండి రామయ్యతో కలిసి వేటకని వెళ్తున్నాడు. అడవిలో దారి తప్పిపోతారు. కొంతసేపటికి చీకటి పడుతుంది. పులి అరుపులు వినబడుతుంటాయి. దాంతో శ్రీరంగరాజుకు తన బాల్యంలో జ్యోతిష్యులు చెప్పిన విషయం గుర్తు కొస్తుంది. తనకు రెండు గండాలు ఉన్నాయని చెప్తాడు. అందులో పులిగండం ఒకటి, మరొకటి నీటిగండం ఉందని రామయ్యతో చెప్తాడు. నేను చనిపోయినా పర్వాలేదు గానీ, నాతో వచ్చిన నీకు ఎటువంటి హాని జరగకూడదు అని రామయ్యతో చెప్తాడు. అలా కొంత దూరం వెళ్ళిన తరువాత శ్రీశైలం సమీపం నందు 'చంద్రగుప్త' అనే పట్టణానికి చేరుకుంటారు.

ఆ ప్రాంతంలో కొన్ని రోజులు ఉంటారు. అక్కడ శ్రీరంగరాజు 'సోనాబాయి' అనే లంబాడీ (సుగాలీ) కన్యను ప్రేమిస్తాడు. శ్రీరంగరాజు ఇంత అందమైన దేవకన్య ఈ లంబాడీ కులంలో ఎలా పుట్టింది? సోనాబాయి ఈ కులంలో పుట్టలేదని రామయ్యతో చెప్తాడు. వెంటనే రామయ్య లంబాడీ కులాన్ని నీచమైన కులంగా చూస్తున్నారని చెప్తాడు. కానీ ఆ విషయాన్ని శ్రీరంగరాజు అంగీకరించడు. లంబాడీ వాళ్ళు, వాలీ, సుగ్రీవుల వాళ్ళని, రాముడి చేత ప్రశంసలు పొందిన వారని అంటారు. పైగా వాళ్ళ ఆచారాలు, సంప్రదాయాలు ప్రాచీనకాలం నుండి ఉన్నాయని చెప్తాడు. శ్రీరంగరాజు లంబాడీలు గురించి కొంత వివరణ ఇచ్చిన తరువాత రామయ్య ఆ విషయాలను అంగీకరించాడు.

కానీ సోనాబాయికి వివాహం జరిగినట్లు కొన్ని గుర్తులు ముఖంపై కనిపిస్తాయి. వెంటనే శ్రీరంగరాజు సోనాబాయి తల్లిని అడుగుతాడు. అప్పుడు ఆ ముసలి తల్లి సోనాబాయిని 'భీమనాయకుడు' అనే వ్యక్తి పెళ్ళి చేసుకోవాలని, నాకిష్టం లేక పెళ్ళి ఆగిపోయిందని చెప్తుంది. నిజంగా సోనాబాయి నీ కూతురేనా? అని అడుగుతాడు. ఆ ముసలి ఆవిడ సోనాబాయి నా కూతురు కాదు అని చెప్తుంది. అప్పుడు శ్రీరంగరాజు నేను భావించింది వాస్తవమైందను కుంటాడు. అలా కొన్ని రోజుల తరువాత భీమ నాయకుడు సోనాబాయిని అపహరించి కొండవీటి రాజుకు అప్ప గిస్తాడు. ఈ విషయం తెలుసుకొని శ్రీరంగరాజు ఆమెను తప్పించుటకై కొండవీడు చేరుకుంటాడు.

అక్కడ కొండవీటి రాజు తల్లి సోనాబాయిని పిలిపించి కోట లోపలికి పంపిస్తుంది. ఆ తరువాత అందరు కలిసి విద్యానగరం వెళ్తారు. సోనాబాయి తల్లి కూడా విద్యా నగరం కోటకు చేరుకొని ఆమె నా కూతురు కాదని చెప్తుంది. 12 సంవత్సరాల క్రితం విద్యానగరం బయట ఒక గ్రామంలో నాలుగేండ్ల పసిపాపను ఎత్తుకుపోయానని చెప్తుంది. శ్రీరంగరాజు మేనత్త ఆ మాట విని ఆత్రుతగా అప్పటి గుర్తులు ఏమైనా ఉన్నాయా? అని అడుగుతుంది. ఆమె ఒక సంచినుండి సోనాబాయి నాలుగు సంవత్సరాల వయస్సులో వేసుకున్న బట్టలను చూపిస్తుంది. వెంటనే శ్రీరంగరాజు మేనత్త సోనాబాయి గదికి వెళ్ళి పుట్టు మచ్చలను చూసి, సోనాబాయిని కౌగిలించుకుంటుంది. లంబాడీ కన్యగా పరిగణించబడుతున్న ఈ సోనాబాయి ఎవరో కాదని, నా కూతురు 'రంగనాయక' అనే రాచకన్య అని, శ్రీరంగరాజుకు మేనత్త కూతురని, కొండవీటి రాజుకు పినతండ్రి కూతురని చెబుతుంది. దాంతో అందరూ సంతోషిస్తారు. శ్రీరంగరాజు ఆమెను వివాహ మాడి సుఖంగా రాజ్యానికి రాజుగా చేయడంతో నవల ముగుస్తుంది.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానపదుల ఆటలు – ప్రాధాన్యత

– మొత్కూరి అనిల్ కుమార్, పరిశోధక విద్యార్థి, జానపద కళల శాఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాద్.

జానపదుల జీవనంలో ఆటలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ప్రత్యేక సమయంలోగాని, విరామ సమయంలోగాని మానసిక, శారీరిక ఉల్లాసం కోసం వివిధ రకాల ఆటలు ఆడుకొంటారు. మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయేంత వరకు జరిపే కార్యక్రమాలు, ఆహారపు అలవాట్లు, వేషాధారణ, కళలు, సాహిత్యం వివిధ అంశాలు అన్ని జానపద విజ్ఞానం కిందికి వస్తాయి.

జానపదుల ఆటలు: జానపదులు తమ తీరిక సమయంలో శారీరక శ్రమను మర్చిపోవడానికి ఉల్లాసంగా జీవించడానికి ఎంచుకొని కూర్చుకున్న నియమావళితో ఆడే క్రమాన్ని "ఆట" అంటారు. ఒకప్పుడు శారీరక శ్రమను మర్చిపోవడానికి, కాలయాపనకు ఆడేది కాని నేడు తీరిక సమయంలో మానసిక ఉల్లాసం కోసం ఆటలు ఆడుతున్నారు. వీటిలో చిన్న పిల్లలు ఆడేవి, పెద్దవారు ఆడేవి, స్త్రీలు, పురుషులు ఆడేవి, సముహంగ ఆడేవి ఉంటాయి. గ్రామీణ స్థాయిలో ఉండే జానపదుల క్రీడలు కొన్ని ప్రస్తుతం జాతీయ స్థాయి వరకు వెల్లడం గమనార్హం.

ఆటలు - రకాలు :

జానపద ఆటలు అనేక రకాలుగా ఉంటాయి. ఈ ఆటలలో ప్రాంతాన్ని బట్టి కూడా కొన్ని రకాల వ్యత్యాసాలు ఉంటాయి. ఆటల పేర్లతో కూడా ఒక్కో ప్రాంతంలో ఒక్క విధంగా పిలుస్తు ఉంటారు.

ఈ పరిశోధక వ్యాసంలో నేను వికారాబాద్ పలు ఆటలను సేకరించి వివరించడం జరిగింది. ఈ ఆటలలో ముఖ్యంగా 1. ఓమన గుంతలు (ఓనగంటలు) 2. అష్టాచమ్మ 3.గిట్టలు (కచ్చగాయాలు) 4. టుంగు కోట్టుడు (ముక్కుగిల్లుడు, టిక్కి కోట్టుడు) 5. చింత గింజెలాట 6. సీతఫల గింజలాట (ముడు గుంతలు) 7. చెమ్మచెక్క 8. జొన్నసేను 9. ఒత్తున పొదునా ఓరామ సిలుక 10. వీరి వీరి గుమ్మడి పండు 11. చెట్టు పందిరి (కొతికోమ్మచి) 12. బొంగరాలు (తాడు బొంగరం) 13. తొక్కుడు బిల్ల 14. పిల్లి దుంకుడు (ఓంగుడు దుంకుడు) 15. బైరు ఆట 16. లింగోచ్ (బంతితో రాళ్లను కొట్టడం) 17. మ్యారంపీట్ (రబ్బరు బంతితో ఒకరిని ఒకరు కోట్టుకోవడం) 18. డొప్పాట (దాగుడు మూతలు) 19. గిల్లిపాణ (చిర్రగోనే/ కర్రబిల్ల) 20.ముడ్డిసంచి (ఉప్పుబెత్తలు) 21. చీటీల ఆట 22. పులికట్టు (మేకపులి/ పులిమేక) 23. కరెంటుషాకు 24. కాంట పెట్టుడు 25. మూడు రాళ్ల కలపడం 26. కండ్లకు గంతలు 27. పాలు పొంగించడం 28. తాడాట 29. గోటీలు (గోలిలు) 30. కుర్చిలాట 31. చెంచాట 32. గోనెసంచి ఆట 33. పల్లరి కాయాలట 34. గెగ్యాట 35. దొంగ పోలీస్ 36. గొలుసు ఆట 37. రైలాట 38. కానిస్టేబుల్ 39. బొమ్మ(స్టాప్) 40. పావులాట 41. పడవాట 42. తాడు చక్రం 43. పంకలు 44. కైలాసం(పాము నిచ్చన)45. చిత్తు బొత్తు 46. సీకాట 47. అగ్గిపెట్టెలాట 48. మల్లె పందిరి

ఈ జానపద ఆటలు తల్లి నుండి పిల్లలు, అక్క నుండి చెల్లి, అన్న నుండి తమ్ముడు/ స్నేహితులు. వీరి నుండి ఒకరికోకరు నేర్చుకొని ఆడుతుంటారు. వీరికి ప్రత్యేకమైన శిక్షణగాని గురువుగాని ఉండడు. ఒక తరం నుండి మరోక తరంకు ఆటలు సంక్రమిస్తాయి.

ఆట వస్తువులు :

గ్రామంలోని వివిధ పరిసరాలలో దొరికే వస్తువులనే ఆట వస్తువులుగా సిద్ధం చేసుకొంటారు. సాధారణంగా రాయి, కర్ర, పెంకు, గుడ్డ పెలకలు, చింతగింజలు, పిన్నిసులు, గాజుముక్కలు మొదలైనవి ఉపయోగిస్తారు.

సీతాఫలం గింజలాట :

ఈ ఆటను ఇద్దరు వ్యక్తులు కలిసి ఆడుతారు. ముందుగ ఒక వ్యక్తి గింజలు దూరంగ వెళ్ళి మట్టిలో మూడు గుంతలు తీసి ఎదో ఒక గుంతలో గింజలు వేసి పూడుస్తారు. మరో వ్యక్తి వచ్చి ఆ గింజలు ఎ గుంతలో ఉన్నయో తీయాలి గింజలు గుర్తిస్తే తీసుకుని వెళ్లాలి లేదంటే ఆ గుంతలో ఎన్ని గింజలున్నాయో అన్నీ ఇచ్చి వెళ్లాలి. ఈ విధంగా ఆట కొనసాగుతుంది. సీతాఫలం గింజలాట ఎక్కువగా ఆడవాళ్లు ఆడుతారు.

టుంగు కొట్టుడు :

ఈ ఆటలో 8, 10 అంతకంటే ఎక్కువ సభ్యులు కూడా ఉండవచ్చు. ఆటలో నైపుణ్యం ఉన్నవారు ఇద్దరు ముందుకు వచ్చి మిగత వారిని ఎన్నుకుంటారు. (కోరుకోవడం) రెండు గ్రూపులుగా ఏర్పడి అటోక గ్రూపు ఇటోక గ్రూపు మధ్యలో 10 అడుగుల దూరం ఉండేల కూర్చుంటారు. ముందుగ ఒక గ్రూపు నుండి ఒకరు వచ్చి ఇంకో గ్రూపులో ఉన్న వారికి ఒకరికి వెనుక నుండి కండ్లు మూసి తన ఎదురుగా ఉన్న గ్రూపులో నుండి ఒకరిని వారి పేరుతో కాకుండా ఇతరుల పేర్లతో గాని, పండ్లు పేర్లతోగాని పిలుస్తారు. ఉదా: 'జామపండు రావాలి టుంగు కోట్టి పోవాలి 'అనగానే ఒకరు వచ్చి కండ్లు మూసిఉన్న వారి తలపై టుంగు కొట్టి వెమ్మదిగా వెళ్ళి కూర్చోంటారు. కండ్లు తెరిచిన తర్వాత తన తలపై ఎవరు కొట్టారో వారిని గుర్తించి తీసుకురావాలి లేదంటే ఆ గ్రూపులోనే కూర్చోవాలి. ఇలా ఒక గ్రూప్ తర్వాత ఒక గ్రూపులకు కండ్లు మూస్తు ఎదైన ఒక గ్రూపులో సభ్యులందరూ అయిపోయే వరకు ఆట ఆడుతారు.

చెట్టు పందిరి : (కొతికొమ్మచి)

ఈ ఆటను పురుషులు మాత్రమే ఆడుతారు. ఊరి చివర్లో చెట్టు ఉన్న దగ్గరకు వెళ్లి ఈ ఆటలు ఆడుతారు. ఆటలో 5 నుండి 10 మంది ఆపై కూడా సభ్యులు ఉండవచ్చు. దోంగను చెల్లప్పలు వేసి గుర్తిస్తారు. భూమికి దగ్గరగ ఉండే ఒక కొమ్మకింద గుండ్రటి డబ్బగీసి ఒక వ్యక్తి కింద ఉండి మిగత వారంత చెట్టు పైకి ఎక్కుతారు కిందున్న వ్యక్తి మూరెడు కర్ర తీసుకొని డబ్బలో నిలబడి తన కుడికాలు కిందనే ఉంచి ఎడమకాలు కొంత పైకిలేపి కాలు కింద నుండి కర్రను దూరంగా విసిరి తాను చెట్టు పైకి ఎక్కుతాడు. లేదంటే కిందనే ఉంటాడు దొంగైన వ్యక్తి దూరంగ విసిరిన కర్రను తీసుకువచ్చి డబ్బ మధ్యలో వేసి ఆ కర్రని ఎవరు ముట్టుకోక ముందు ఎవరినైన ముట్టుకుంటే వాళ్లు దొంగ ఇంతవరకు దొంగగా ఉన్న వ్యక్తి కర్రను విసిరి చెట్టు పైకి ఎక్కుతాడు. ఈ విధంగా ఆట కొనసాగుతుంది.

ప్రయోజనాలు :

జానపదుల జీవితంలో ఆటలు అధిక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ ఆటలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది. సంచాట, పిల్లిదుంకుడు లాంటి ఆటలు వల్ల శారీరక వ్యాయమం అవుతుంది. కొన్ని ఆటలు మేధస్సుకు పదును పెట్టెవిగా, కొన్ని రోగనిరోధక శక్తిని పెంచేవిగా కొన్ని సామాజిక సమైక్యతను పెంచేవిగా, కొన్ని ఆర్థిక విధానాలు, గణితం మరియు పొదుపును గూర్చి తెల్పేవిగా, కొన్ని ఆటలు రక్షణను గూర్చి తెలిపేవిగా ఉంటాయి. ఇవే కాకుండా మరెన్నో ప్రయోజానాలు కలుగుతాయి.

ముగింపు :

ఒకానొక సమయంలో జానపద ఆటలకు అధిక ప్రాధాన్యత ఉండేవి. నాడు గ్రామీణ ప్రాంతంలోని పిల్లలు ఎటు చూసిన కేరింతలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా, గంతులు వేస్తు జానపద ఆటలను ఆడుతూ ఎంతో ఆరోగ్యంగా వుండేవారు కాని నేడు సెల్‌ఫోన్, టివిలో వచ్చే ఆటలకు పరిమితమై అనేక ఆనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అసలు నేటి తరం పిల్లలకు జానపద ఆటలు అంటే ఏమిటో కూడా తెలియని పరిస్థితులలో ఉన్నారు. ఇలాంటి దుస్థితి నుండి

బయటపడాలంటే ప్రభుత్వం పాఠశాలలో జానపద ఆటలను ఒక భాగం చేసి పిల్లలను జానపద ఆటల వైపు మళ్లిస్తు పూర్వ వైభవాన్ని తీసుకురావాలి. పరిశోధకులు అంతమైపోతున్న జానపద ఆటలను డాక్యుమేంటేషన్ చేసి భద్రపరచవలసిన అవసరం ఉంది.

విషయ దాతలు :

1. పద్మమ్మ (55) - పులుమద్ది
2. కుమ్మరి లక్ష్మి (40) - పులుమద్ది
3. రాములమ్మ (71) - పులుమద్ది
4. బాలయ్య (73) - పులుమద్ది
5. రామచంద్రయ్య (46) - పులమద్ది
6. వెంకటమ్మ (52) - మదన్‌పల్లి
7. బుచ్చమ్మ (64) - ధన్నరాం
8. రత్నమ్మ (60) - మద్గుల్ చిట్టెంపల్లి

ఉపయుక్త గ్రంథాలు :

1. మన గ్రామీణ క్రీడలు డా॥ బి. దామొదర్ రావు
2. జానపదుల జీవనంలో - ఆటలు (సాహిత్య చరిత్రక పరిశోధన పత్రిక, ఏప్రిల్, జూన్ - 2011)

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

గరిపల్లి అశోక్ గారి సాధికారిక పరిశోధన

– పల్లుల శైలజ, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ & పీ.జి కళాశాల (అటానమస్), సిద్దిపేట.

'సాహిత్య పరంగా వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన నేలపై సినారె నుండి గరిపల్లి నవీన్ వరకు ఎందరో "కవులారా మానేరు ! కవిత్వం రాయడం మానేరు సుమా"! అంటూ వెన్ను తట్టిన నేలపై పద్యం, గద్యం, నాటకం, హరికథ వంటి విభిన్న ప్రక్రియలు చేపట్టి గుర్తింపు తెచ్చుకున్న దూడం నాంపల్లి' గారు రచించిన రచనలపై సాహిత్య పరంగా అనేక విషయాలపై అవగాహన, నిరంతర పఠనాశక్తి, సూక్ష్మ దృష్టి వివేచన బేరీజు వేయగల సామర్థ్యం మెండుగా ఉన్న గరిపల్లి అశోక్ గారు మధుర కవి "దూడం నాంపల్లి రచనలు-పరిశీలన" అన్న అంశంపై లఘు సిద్ధాంత వ్యాసం రాసారు.

గరిపల్లి అశోక్ గారు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు, నిరంతర సాహిత్యాభిలాషి, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తూ వారిచే అనేక రచనలు చేయిస్తున్న వీరిని బాలవికాస కార్యకర్తగా కీర్తించారు పత్తిపాక మోహన్. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి అంటారు. 'స్వస్థాన వేష భాషాభిమానం ప్రతి వ్యక్తికి అవసరమైన దినుసు. ఇవాళ గరిపల్లి అశోక్ కూడా ఆ అభిమానంతోనే నాంపల్లి రచనలను పరిశోధించాడు' అంటారు నలిమెల భాస్కర్ గారు. ఈ పరిశోధనలో ఆధ్యంతం ఆ విషయం వ్యక్తీకరించబడుతూనే ఉంది. ఈయన పరిచయం చేసిన అన్ని ప్రక్రియలలో కరీంనగర్ జిల్లాకు చెందిన ఆయా ప్రక్రియలలో కృషి చేసిన అందరి కవులను ఉటంకించారు. ఇది అశోక్ గారికి తన ప్రాంతం మీద ఉన్న మమకారంతో పాటు తమ ప్రాంత కవులు, వారి సాహిత్యంపై ఉన్న లోతైన పరిజ్ఞానాన్ని కూడా తెలియజేస్తుంది. 'అలనాడు గోలకొండ సంచికలో సిరిసిల్లా తాలూకాలో గల పద్నాలుగురు మంది కవులున్నట్లు కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్ర తెల్పుతుంది. ఈ జిల్లాలో వందలకొలది కవులు, కళాకారులున్నట్లు ఆధారాల వల్ల తెలుస్తుందనడాన్ని' బట్టి అశోక్ గారికి దూడం నాంపల్లి గారి రచనలపై పరిశోధన చేయడంతో పాటు కరీంనగర్ జిల్లాలో ఉన్న ఎక్కువగా ప్రచారానికి నోచుకోని కవులను కూడా వెలుగులోనికి తేవడం ధ్యేయంగా కనిపిస్తుంది.

మధుర కవి దూడం నాంపల్లి రచనలు - పరిశీలన అన్న ఈ లఘు సిద్ధాంత గ్రంథాన్ని అశోక్ గారు మొత్తం 15 అధ్యాయాలుగా విభజించారు. నాంపల్లి గారి రచనలు మొత్తం 17, అందులో 12 ముద్రితాలు, 3 అముద్రితాలు, 2 అలభ్యాలు. వీటిలో సాహిత్య ప్రక్రియ పరంగా ఒకటి కంటె ఎక్కువ ఉన్నందున ప్రక్రియకు ఒక రచననే స్వీకరించి వ్యాసాన్ని రూపొందించాను అంటారు అశోక్ గారు. అవి 1.దూడం నాంపల్లి జీవిత నేపథ్యం, 2.దూడం నాంపల్లి రచనలు - ప్రేరణ, 3.రచనలు ప్రక్రియాపరంగా (మూడో అధ్యాయం నుంచి పదమూడో అధ్యాయం వరకు దూడం నాంపల్లి గారు రచించిన వివిధ ప్రక్రియల పరిశోధన) జీమూత వాహనుడు (పద్యకావ్యం), 4. శిష్య ద్విశతి (శతకం), 5. శకుంతల హరికథ, 6. పాండవ అజ్ఞాతవాసం-వీధి నాటకం, 7. అభినందన చందనం - పాటల పల్లకి (గేయ సంపుటాలు), 8. ద్వయీనాదం (ఖండకావ్యం), 9. ఉత్తరాయణం (లేఖా సాహిత్యం) 10. నా కథ (స్వీయ చరిత్ర), 11. భూమిక (జీవిత చరిత్ర), 12. రైతు బజారు (ఏకాంకిక), 13. పంచామృతం (వ్యాసాలు), 14. అవధానాల్లో నాంపల్లి ఇతరములు, 15. దూడం నాంపల్లి గారి సాహితీ సేవ.

దూడం నాంపల్లి - జీవిత నేపథ్యం :

తన రచనల ద్వారా సమాజంలో మార్పును ఆశించిన నాంపల్లి గారి జననం, బాల్యం, వివాహం, విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితం, శేష జీవితం, మరణం, రచనలు,

పురస్కారాలు, బిరుదులు మొదలైన విషయములను పరిచయం చేసారు.

దూడం నాంపల్లి రచనలు - ప్రేరణ :

అశోక్ గారి అధ్యాయ విభజన చూస్తే వీరిలో మంచి పరిశోధకుడే కాదు, మంచి మనిషి కూడా మనకు కనిపిస్తాడు. అందుకు నిదర్శనమే ఈ అధ్యాయం. ఇందులో నాంపల్లి గారి రచనలు, అందుకు ప్రేరేపించిన, ప్రోత్సహించిన సంఘటనలు, వ్యక్తులను గుర్తుచేయడం.

రచనలు ప్రక్రియా పరంగా :

ప్రక్రియ :

ఈ అధ్యాయంలో నాంపల్లి గారి రచనలలో నుండి ఒక ప్రక్రియకి చెందిన రచనను మాత్రమే తీసుకుని పరిశోధించడం జరిగింది. పద్య కావ్యం, శతకం, హరికథ, వీధి నాటకం, గేయాలు, ఖండ కావ్యం, లేఖా సాహిత్యం, స్వీయ చరిత్ర, జీవిత చరిత్ర, ఏకాంకిక, వ్యాసాలు మొదలైన ప్రక్రియల గురించి పరిశోధించారు. ప్రక్రియల పుట్టు పూర్వోత్తరాలు, వాటిని తెలుగు సాహిత్యానికి పరిచయం చేసిన కవులు, వాటి వ్యాప్తికి కృషి చేసిన వారిని కరీంనగర్‌లో ఆయా ప్రక్రియలలో రచనలు చేసిన కవులను పరిచయం చేసారు.

వర్ణన, రస పోషణ :

దూడం నాంపల్లి గారు చేసిన వర్ణన, రస పోషణలలో పూర్వ కవులనే ఎక్కువగా అనుసరించినప్పటికీ గరిపల్లి అశోక్ గారు నాంపల్లి గారి ప్రతిభకు నిదర్శనమైన, వారి కావ్యాలకు వన్నెతెచ్చే అమూలకమైన అంశాలనే ఎక్కువగా పేర్కొన్నారు.

> భయమింతయును లేక బర్హిబరమ్ముల / నీడల వ్యసియించు వ్యాడములను
>
> (జీమూత వాహనుడు)

తపో నిలయంలో వైరుధ్య భావాలున్నప్పటికీ పరస్పర విరోధులైనప్పటికి అన్నింటిని మరచి పశుపక్షాదులు, క్రూర మృగాలు ఒక్కచోట వసించు ప్రదేశం చాలా ఉత్తమ మైనదని వర్ణన. ఇది మూలంలో లేని నాంపల్లి గారి వర్ణన. మలయవతీ చిత్రం చూసి విరహంతో రగిలిపోతున్న జీమూత వాహను భావనలను చిత్రమ్ము వేడ్క వీక్షించుచు జీమూత వాహనుడు... అన్న పద్యంలో నాంపల్లి గారు వర్ణించిన విధానాన్ని చిత్రకారుడి కుంచె ఎలాంటిదో, కవి కలం ఎలాంటిదో వారికి బాగా తెలుసు. చిన్న నాడు చిత్రాన్ని గీసి ప్రశంసలు పొందినవారు గనుకనే స్త్రీ సౌందర్యాన్ని చక్కగా పోల్చడం అతని వర్ణనలోని ప్రత్యేకత అంటారు. ఇది గరిపల్లి అశోక్ గారి సునిశిత పరిశోధనా పటిమకు నిదర్శనం.

శకుంతల (హరికథ)లో వేట మృగయా వినోదమే రాజులకు కాని నా వేట ప్రజా క్షేమం కోరి చేయడం జరుగుతుందన్న నాంపల్లి గారి కల్పనను ఉదహరించారు.

సందేశం :

సాహిత్య రంగంలో రచనలు సామాజిక అవసరాలను, ప్రస్తుత పరిస్థితులను మెరుగుపరిచేదిగా ఉన్నతమైన వ్యక్తిత్వం అలవర్చేదిగా ఉండాలన్నది అశోక్ గారి అభిప్రాయం. నాంపల్లి గారు రచించిన దాదాపు అన్ని కావ్యాల నుండి మంచి ఎక్కడున్న వెతికితీసి మనకందించారు అశోక్ గారు.

జీమూత వాహనుడు :

ఇందులో జీమూత వాహనుని పితృసేవా పరాయణత్వం, భూత దయ, గురుజన శుశ్రూష, అహింస మొదలైన ధీరోదాత్త త్యాగనిరతని ప్రధానంగా చెప్పారు. 'ప్రసిద్ధమైన కథ ఇది ఈ కథలో అందించే సందేశం పరమశ్రేష్టమైనది. మూలకథ నుండి ప్రధాన కథను గ్రహించి ఈనాటి సమాజానికి అవసరమైన రీతిలో సందేశాన్ని అందించునట్లుగా జీమూత వాహనుడు కావ్యం తీర్చిదిద్దారు'. అన్న కేశవ పంతుల నరసింహ శాస్త్రిగారి మాటలను ఉటంకించడం ద్వారా నాంపల్లిగారి జీమూత వాహనుడు కావ్య రచనోద్దేశం సందేశమే అని సమర్థించారు.

శిష్య ద్విశతి :

ఇందులో మాతృభాషా ప్రాధాన్యాన్ని వివరించారు. దురాచారాలను ఖండించారు.

శకుంతల :

ఇందులో ప్రతి పద్యం హృద్యమే కాదు ప్రబోధాత్మకంగా కూడా కనపడుతుందంటారు.

> తల్లిదండ్రులాత్మ తనుజను తఱితోన / పెండ్లి చేయదగును ప్రేమతోన
> ఇవ్విధంబుగాక అతివయే స్వయముగా / పతి వరింప బుదులు వలవదండు

పెద్దల అనుమతి లేకుండా వివాహం చేసుకుంటే ఎన్ని ఆగచాట్లు పడాల్సి వస్తుందో యువతకు సందేశమిస్తున్నట్లుగా ఈ కావ్యం ఉందంటారు.

పాండవ అజ్ఞాత వాసం :

విద్య యొక్క ఆవశ్యకతను పరస్త్రీ పొందు కోరడం వినాశానికి మూలము అని వివరించారు.

ద్వయీనాదం :

> చేతులారంగ శివుని పూజింపుమనుట / నోరు నొవ్వంగ హరికీర్తి నుడువమనుట
> మత విభేదాల కుళ్ళును మాపుకొరకే / సమసమాజ సంస్థాపన జరుగు కొరకె

అంటూ తన రచనల ద్వారా సమాజంలో మార్పును ఆశించిన నాంపల్లి అధిక సంతానం వల్ల సామాజికంగా ఆర్థికంగా ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతాయని, అపరిమిత ఆనందం కావాలంటే పరిమిత సంతానం పొందాలి అంటూ సందేశం అందించారంటారు.

నా కథ :

తన పట్టుదల, కృషి, తప్పు చేస్తే ఒప్పుకునే నిజాయితీ తరువాతి తరాలకు ఆదర్శం కావాలని, వారు సత్ప్రవర్తనతో నడవడానికి అవి ఉపయోగ పడతాయని నాంపల్లి గారు నా కథ రాసుకున్నట్లుగా కపిస్తుందంటారు అశోక్ గారు.

భూమిక :

జీవిత చరిత్రలు ప్రేరణ కారకాలు, ఇందులో సంబంధాలు, ప్రవర్తనారీతులు, ప్రేమ ఆదరభావం, విద్యా బోధనలో ఉపాధ్యాయులు ఎలా ఉండాలి అని హెచ్చరిస్తూనే పాఠకులకు సందేశమిచ్చినట్లుగా వారిలో కూడా మార్పును కాంక్షించినట్లు కనపడుతుందంటారు.

రైతు బజారు :

ఇందులో మద్యపానం కూడదని, పోషకాహారపు అవశ్యకతను, కుటుంబ నియంత్రణ గురించి సందేశం అందించారంటారు.

లోకోక్తులు, సామెతలు :

ఇవి కవి చెప్పాలనుకున్న భావాలను పరిపుష్టం చేసి, ఎదుటి వారి మనసులను సూటిగా చేరుకుంటాయి. నాంపల్లి గారి రచనల నుండి ఆపది పడంగ పిలిస్తే అంబాడంగ వచ్చినట్లు, మూల్గుడు మునవటోలే బుక్కుడు ఎప్పటోలే వంటి అనేక తెలుగు సామెతలు, రత్నం రత్నేన సంగచ్ఛతే, దుర్బలస్యం బలంరాజా ! వంటి అనేక సంస్కృత సామెతలు మరియు ఉర్దూ భాషతో మిళితమైన లకీర్ కా ఫకీర్, చల్తీకా నాం గాడీ వంటి నూతన సామెతలను కూడా వెలికితీసి మంకందించారు. తాను జీవించిన నేల మట్టి వాసనలను పట్టిచ్చేవే లోకోక్తులు సామెతలు. గరిపల్లి అశోక్ గారు ప్రక్రియాపరంగా వివరించిన నాంపల్లి గారి అన్ని రచనలలోని లోకోక్తులు, సామెతలను విధిగా ఉటంకించడం అశోక్ గారి లోతైన పరిశోధనకు నిదర్శనం. ఇది ఆయనకు తన భాషపై ఉన్న సాధికారితను, ప్రేమను తెలియ జేస్తుంది.

దూడం నాంపల్లి గారి సాహితీ సేవ :

ఈ అధ్యాయంలో నాంపల్లి గారి సాహిత్య సేవతో పాటు వారి వ్యక్తిత్వాన్ని కూడా పరిచయం చేసారు. ఎందరినో కవితామూర్తులుగా తీర్చిదిద్దిన నాంపల్లి గారు సిరిసిల్ల సాహితీ సమితి ఆవిర్భావానికి కారణమై ఆ సమితి

ద్వారా అనేక సాహితీ కార్యక్రమాల నిర్వహణ, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహింప చేయడం, కవులను కళాకారులను సత్కరించడం, మూఢ విశ్వాసాలను కలం బలంతో పోగొట్టే విధంగా ఇతర సభ్యులను ప్రోత్సహించడం, ప్రముఖ కవులను ఆహ్వానించి, వారిచే సందేశాలిప్పించడం, ఇతర సాహితీ సమితులతో చక్కటి సంబంధ బాంధవ్యాలు నెరపడం మొదలైన విషయాలు పేర్కొన్నారు.

చివరగా ముగింపులో విషయపరంగా, భాషా పరంగా పలు అంశాలపై నాంపల్లి గారి రచనల గురించి లోతైన పరిశోధన చేయవలసిన ఆవశ్యకత ఉందనడం మిత్రుడు అశోక్ వినయాన్ని నిజాయితీ ఎత్తిచూపుతుందన్న నలిమెల భాస్కర్ గారి మాటలు సత్యదూరాలు కావు.

అశోక్ గారు తన పరిశోధనా గ్రంధంలో నాంపల్లి గారికి వెన్నెతెచ్చే అంశాల ప్రస్తావనే కాదు ఆయన అనుకరించిన ఘట్టాలను కూడా ఇందులో ప్రస్తావించారు. పూర్వ కవుల మాదిరిగానే సంప్రదాయ రీతిలో అంగాంగ వర్ణన గావించడం, పాండవ అజ్ఞాత వాసంలో తిక్కన భారతం నుండి పద్యాలను యథాతదంగా గ్రహించడం, కప్పను గణి వరుడు గడగడ వణికెన్ వంటి పాదాలను అనుకరించడం, బురఖా పస తురకలకున్ (శిష్య ద్విశతి) లాంటి కొన్ని పద్యాలలో ఇతర కవుల యొక్క పద ప్రయోగ, రూప ప్రభావం శిల్ప ప్రభావం కూడా కనిపిస్తుందంటారు. 'పూర్వ కవి రచనా విధానం అనంతర కవిపై పడుట సహజమగు విషయము, ఎత్తుగడలు శైలీ విన్యాసాలు ఒకరి నుండి ఒకరు గ్రహించుటన్నది ప్రసిద్ధమే' అంటూ సమర్థించారు. శిష్య ద్విశతిలో వ్యాకరణ విరుద్ధ అంశాలున్నప్పటికి భక్తి, శృంగారం, నీతి వైరాగ్యం వంటి అంశాలు పండిత పామరులను ఆకట్టుకున్నాయి అంటారు. నాంపల్లిగారి మరో గేయ సంపుటి పాటల పల్లకి, ఇందులో ప్రణయ గీతాలు లేవు. 'ఇతరులను రంజింప చేయడానికి రాస్తే ప్రతిభవికసించిన ప్రశంసలు పొందిన కవి దృష్టి సమాజం వైపు ఉంటే మరింత ప్రయోజనకరంగా ఉంటుంద'ని మలయశ్రీ గారు చెప్పిన వాక్కులు అక్షర సత్యాలంటారు. ఇవి ఆయనలోని పరిశోధనా ఖచ్చితత్వానికి నిదర్శనం.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

క్షేత్రయ్య పదములు – నవరసములు

– వసుమర్తి వేంకట రమణ, పరిశోధక విద్యార్థి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

క్షేత్రయ్య పదములు - నవరసములు అను ఈ వ్యాసము నందు పద నిర్వచనము, క్షేత్రయ్య సంక్షిప్త జీవిత చరిత్రను, క్షేత్రయ్య పదరచనాశైలిని, క్షేత్రయ్య పదములు - నవరసములు పరిశీలన అను అంశము లను వివరించున్నాను.

పదము నిర్వచనము :

"పదమనగా 'క్రియా ప్రత్యయంతో కూడిన శబ్దం" అని నిఘంటువు అర్థము.

పదము పుట్టుక :

సహజముగా మనస్సు నందు కలిగిన భావములను మాటలద్వారా, అర్థవంతముగా వ్యక్తముచేయు నది పదము, కొన్ని పదములు కలిపితే గేయమగును.

ఈ గేయరచన యొక్క ప్రారంభమెట్టిదో తెలియదు. నన్నయ్యకు పూర్వం పదకవిత్వపు స్వరూపమే ఇంకా బాగా తెలియదు. ఆ పద్యములవలెనే గేయములు వెలువడి యుండును. రాగ, తాళ బద్ధ మైనచో గేయములగునని, 'శ్రీవిస్సా అప్పారావు' గారు తన 'క్షేత్రయ్య పదములు' అను గ్రంథము నందు తెలిపిరి.

తాళ్ళపాక అన్నమాచార్యులు, క్షేత్రయ్య, సారంగపాణి వంటి వాగ్గేయకారులు వారి గేయములకు రాగ, తాళము లను కూర్చి మధురమగు భక్తి, శృంగార 'పదములు'గా మనకందించిరి.

పదము లక్షణము :

సాధారణంగా పదములందు పల్లవి, అనుపల్లవి రెండు లేక మూడు చరణములను కలిగి యుండు ను. ఇవి భక్తితోకూడిన శృంగార పదములు. ఇవి నాట్యము నందు లాస్య నర్తనమునకు అనువుగా ఉండే రచనలు. పదము నడక విళంబముగ నుండి అందలి సాహిత్యార్థము వినువారికి, నర్తనము చూచువారికి పదమునందలి సాహిత్యభావముకనులకు కట్టి నట్లుండును. పదములు శృంగార రస ప్రధానమై, నాయికా, నాయికల లక్షణములకు సంబంధించి యున్నను వేదాంతార్థములుకలిగి యుండును, అందువలన కొన్ని పదములు ద్వందార్థము కలిగిఉ ండవచ్చు.

క్షేత్రయ్య సంక్షిప్త జీవిత చరిత్రను :

యోగుల జనన సమాధుల గూర్చి కథలు తప్ప, ఇది అని చెప్పుట కష్టము. అదే విధముగా శ్రీక్షేత్రయ్య యొక్క చరిత్ర కూడా ఇది ఖచ్చితముగా చెప్పలేము. క్షేత్రయ్య జన్మస్థలము కృష్ణా జిల్లాలోని మొవ్వ గ్రామము. మొవ్వ వరదయ్య అని క్షేత్రయ్య పూర్వనామము. పామరు డైతిరుగచు, గొడ్లను కాచుకొనుచూ గ్రామము నందుగల వేణుగోపాలస్వామి ఆలయములో కూర్చొ నేవాడని, ఆ సందర్భములోనే ఒక దేవదాసిని ప్రేమించినట్టున్ను, నిరక్షరాస్యుడగు నీతోపొందేమని ఆమె నిరాకరించినట్లు, మ నస్తాముతో గోపాల దేవుని వేడుకొనుచూ ఆ గుడినందే కొన్నాళ్ళుండనట్లును (ఈ సమయము నందే దే వా లయ పూజారి కుమారుడితో స్నేహము కలిగి అతనితో సమీప గ్రామ మైన కూచిపూడి గ్రామమందు (ఈ గ్రామము సంగీత సాహిత్య సంస్కృత నాట్యమలకు పుట్టినిల్లు) సంగీత, నాట్య శాస్త్రములను అభ్యశించి యుండును ఇది నా అభిప్రాయము) ఒక సమయంలో మువ్వ గోపాల దేవుని కృపచేత తటాలున కవితా ధోరణికలియుండును, అది పదరూపమైనదని తరువాత క్షేత్రయ్య భక్తా గ్రేశ్వరుడైనట్టు తన్ను వలచిన స్త్రీ యందుకల భావము మారినట్టులన్ను వారిద్దరు గోపాల దేవుని భక్తులై వీధు లలో పాడుకొనుచు, ఆలయము న పాడుచు ఉండిరని పెద్దలు చెప్పివారు.

క్షేత్రయ్య పదరచనాశైలిని :

క్షేత్రయ్య తన పదములను దేశిసంగీతములనకు, దేశికవితకును తగినట్లు దేశీ యులందరికి సులభముగా అర్థమగునట్లు మృదుమధురమగు అచ్చ తెలుగుభాషలో రచించిన నాడు. ఈ పదములు మధురభక్తితో రచించిన భరతుడు నాట్యశాస్త్రమునందు వివరించి స్వీయ, పరకీయ, సామాన్య, నాయికా నాయకుల భేధములతో వాసవ సజ్జిక, విరహోత్కంఠిత, స్వాధీనభర్తృక, కల హాంతరిత, ఖండిత, వి ప్రలబ్ధ, ప్రోషితభర్తృక, అభిసారికలను అష్టవిధఅవస్థలతో శృంగార, హాస్యము, కరుణము, రౌద్రము, వీర ము, భయానకము, భీభత్సము, అద్భు తములనే అష్టరసములతో (శాంతము అనే వరసము లతో) కూడిన వి ప్రలంభ శృంగారమునందు రచించెను.

మధుర భక్తి :

ప్రతీజీవాత్మ స్త్రీగాను,ఈ జీవాత్మలన్ని పరమాత్మను పొందుటకై యోగమార్గము నవలంబిచు వారని ఈ నాయికల కందరకు పరమ పురుషుడు ఏకైక నాయకుడు అగు భగవానుడు భర్తయని మధుర భక్తి రహస్యము. ఈ మదుర భక్తిమార్గమునందే క్షేత్రయ్య తన పదములను రచించెను.

ఉదాహరణ : పదము 119

ఏమని తెలుపుదు -నేలాగు దాళుదు?
నేమిసేతునే చలియ !
భామరో చూరికి బయలు దేరెడు వేళ
ప్రేమమీర నాసామి - పిలిచి చెప్పినమాట
అన్నమిందక అతివెత నొందకు
కన్నీరు నింపకు కలువరింపకు మని
యెన్నెన్నో విధముల హితవులు దెలుపుచు
కన్నీరు నించుచు గాంతుడు చెప్పినమాట

పూనికతోడ మా ముప్పగోపాలుడు
సూనశరుని కేళి సుఖియింత మనుమాట

భర్త ఊరికి వెళ్లేటప్పుడు భార్యకు చెప్పె విషయము లను, ముప్పగోపాల స్వామి తనతో చెప్పుచు న్నట్లు క్షేత్రయ్య వ్రాసెను. అందుచే క్షేత్రయ్య పదములు మధుర భక్తి పదములని చెప్పవచ్చు.

క్షేత్రయ్య పదములు - నవరసములు :

శృంగార రసము :

'రతి' అనెడి స్థాయిభావము నుండి జనించినది. ఉజ్జ్వలవేషము కలిగి ఉండును. 'శృంగార రసము' అను నామము ఆచారసిద్ధమైనది. ఈ శృంగార రసము నిండు యౌవనలో ఉన్న ఉత్తమ స్త్రీ-పురుష ప్రకృతులకు సంభంధించి ఉండును.

క్షేతయ్య పదము - 63. స్వీయ నాయకి

పల్లవి : ఇన్నళ్లపలెగా దమ్మా !-ముప్పగోపాలు-డెన్ని నేర్చినాడమ్మా ?
నన్ను కన్నులు మూ-నాచెంత నునడిన
సన్ను తాంగి మోవి-చాల చప్పరించెనే !
॥ఇన్నళ్ల॥

చరణం: చలువ చప్పరములో-సవతి నే నుండగ
బలిమినాదు కొంగు-బట్టుక చాటున
పలుమాఱు దొడలపై-గిలిగింత లిడగానే
తెలిసి నేనడిగితే కిలకిల నవ్వెనే !॥ఇన్నళ్ల॥

రస నిరూపణ :

పై పదములో పల్లవినందు నాయకుడు, నాయికితో ఉండగా చాటుగా వేరొక నాయికితో స రససల్లాపాలు ఆడుట, చరణము 1 నందు తను, సవతియుండగా తననువదలి సవతితో సరసములాడెన నుట వలన, ఈ పదములో నవయవ్వన వయస్సులో కల నాయక, నాయికి, ఉపనాయికల శృంగార చేష్ట లు (సరససల్లా పములను) మృదుమధురమైన 'శృంగార' రసముతో నిరూపిత మగుచున్నది.

హాస్యము :

హాస్యము 'హాస' మనెడి స్థాయిభావము నుండి

జనించును. అకార్యకరణములను వికృత వే షాదులను వర్ణించి చెప్పుట, మున్నగు విభావముల వలన 'హాస్యము 'జనించును. (అకార్యకరణము= చేయ కూడని పనిచేయుట).

క్షేత్రయ్య పదము.18.నాయకి-స్వీయ స్వాధీనపతిక .

పల్లవి : అమ్మా!యిటువంటి వాని కేమిసేయుదునే?
కొమ్మ!మువ్వగోపాలుని గుణము జెప్పెద విన వమ్మ!

॥అమ్మా!॥

చరణం: పయ్యెద జే బట్టుకొని-బాయ జాల నని వాడు
సయ్యాటలాడుచు నన్ను-చాల వలపించు నమ్మ

॥అమ్మా!॥

చరణం: దబ్బున పడకింటిలోదాగియుండుకొని నాదు
గుబ్బి గుబ్బలన బట్టి-కన్నుల నొత్తుకొను నమ్మ!

॥అమ్మా!॥

పై పదములో నాయకుడు నాయికి పయ్యెద పట్టుకొని సయ్యాట లాడుట వలన హాస్యము జనించినది. అంతేకాక పడకింటిలో దాగుకొని గుబ్బలను పట్టుకొని కనులకు అద్దుకొనట వలన అనగా 'అకార్య కరణము' వలన ఇచ్చట 'హాస్య రసము' ఉత్పన్నమైనది.

కరుణ :

ఇది 'శోక' మనెడి స్థాయిభావము నుండి జనించును. శాపము, ఇష్టజన వియోగము, విభవ నాశము, వధ, బంధము, మొదలగునవి.

క్షేత్రయ్య పదము. 23.

పల్లవి : అలిగితే భాగ్యమాయ-మరేమి వా-డలిగితే భాగ్య మాయ
తలిరుబోణిరో ! వాని-దండించ గలన ? వా

॥అలిగితే॥

చరణం: అరసొంపు మాట-లాడే వానికి నే
తరుణిరో ! మంచి-దాన నయ్యేనా ?
సరసకు రాడాయ సకియరో ! నామోము
తిరిగి చూడడేమో -దేవుడున్నాడు, వా

॥అలిగితే॥

పై పదములో నాయికి తనకు ఇష్టమైన నాయకుడు తనవద్దకు రాక పోవుటచే సఖీతో "నా ప్రియు డునా దగ్గరకు రావటం లేదు, నాతో సరిగా మాటలాడుటలేదు. వానికి నేను మంచిదానిగా కనించెదనా? మరి నా మొహము చూస్తాడో లేదో చేసేది ఏమున్నది ఇదే నాభాగ్యము ఇంతే అనుకుంటాను, భగవంతుడు ఉన్నాడు. అతడు అలిగి రాకపోవుటచే "వియోగము" వలన దుఖి:తురాలు అగుటవలన 'కరుణరసము' ఇచ్చట ఉత్పన్న మగుచున్నది.

రౌద్రం :

ఇది 'క్రోధ' మనెడి స్థాయిభావము నుండి జనించును. ఉద్ధత మనుష్యుల ప్రకృతులకు సంబంధించి యుండును. వాక్పారుష్యము = కొట్టుదును =మాటలలో కరకుకుదపం, ఇతరులు నొచ్చు కొనేట్లు మాట్లాడటం. మొదలగు విభావముల నుండి 'రౌద్ర రసము' ఉత్పన్నమగును.

క్షేత్రయ్య పదము. 311. ఖండిత నాయకి.

పల్లవి : ఇందెందు వచ్చితివిరా అలదాని ఇల్లు
ఈ వీధిగాదు పో పోర!

అనుపల్లవి: మందరగిరి ధరుడైన మా మువ్వ గోపాల !
కుందరదన మది గోది ఇందువచ్చితివా?

॥ఇందెందు॥

చరణం1 : హెచ్చైన వెన్నెలలో-ఇల్లు దెలియక నీవు
మచ్చకంటిని దగిలి మై-మరచినావో ?
మచ్చిక తోడుత నీ మనసు చల్లగ జేసి
గ్రుచ్చి కౌగలించిన-కోమలి నే గాను

॥ఇందెందు॥

చరణం2 : నడిరేయి జాములేళ-నాతి నీవును గూడి
నడచుకొన్న చిన్నెలు తెలిసెరా !జాణ!

వడిడిగా వీధిలో-వచ్చి నాడు రవిక
ముడి విడవ వచ్చేవు -మాచ్చువాని వలె నీవు
॥ఇందెందు॥

చరణం3 : మదనలాహిరి మించి-మద మెత్తి జూచెదవు
వదలకున్న విదేల ?వద్దు పో పోరా !మదన
కేళిగూడి-మమత రెట్టించెదవు
ఉదయ మాయెను లేర -యువిదలందరు
జూచెద
॥ఇందెం॥

చాలా కాలము తరువాత ఇంటికి వచ్చిన నాయకునితో నాయికి నీకు ఇల్లు ఇప్పటికి గుర్తు కువచ్చి నదా? అని కోపగించుచు పరాయి స్త్రీతో గలసినావుగా దాని ఇల్లు ఇది కాదనుచూ మొదటి చరణ మందు రెండవ చరణ ముందు నాయకుడు పరాయి స్త్రీతో గలసి వచ్చినందుకు ఈర్ష్య అసూయల వలన 'క్రో ధము 'ఉత్పన్నమై కోపముతో 'వాక్పారుష్యము'తో నాయకునితో అనుటవలన 'రౌద్రరసము' ఉత్పన్న మ గుచున్నది. అయితే.....

చివరి చరణమందు ''మదన కేళిగూడి-మమత రెట్టించెదవు ఉదయ మాయెను లేర-యువిదలం దరుజూచెద'' అన్న పదము మరల 'శృంగార రసము' ఉత్పన్న మగుచున్నది. ఇచ్చట ''శృంగార రసము'' నకు 'రౌద్ర రసము' శత్రురసమైనప్పటికి ఇచ్చట 'శృంగార రసము' నకు రౌద్రము ''పోషక రసము'' అ యినది.

వీరం :

ఉత్సహము ఉత్తముల స్వభావము. ఉత్సాహాత్మకము కాన వీరము కూడ ఉత్తమ ప్రకృతికము, అసంమోహము (కలత చెందకుండుట) అధ్యవ-సాయము (పట్టుదల). బలము (చతురంగ బలము కలిగి యుండుట) , శక్తి (యుద్ధాదు లందలి సామర్థ్యము). మొదలగు విభా వముల వలన ' వీరరసము ' ముత్ప న్నమగుచున్నది. దీనిని స్థైర్యము, ధైర్యము, శౌర్యము, త్యాగము, వైశారద్యము, మొదలగునవి.

పల్లవి : వదరక పో పోవే వాడేల వచ్చీని-వదు రా వద్దనవే!
అది యొక్క యాగము వేరే జన్మ మిపుడు
అతడెవ్వరో నే నెవ్వరో ఓ చెలియా !

చరణం: నిచ్చ నిచ్చలు నేడే వచ్చీని రేపైన-వచ్చీ ననుచు మదిలో
నిచ్చగా బలువేడి నిట్టూర్పుల చేత -నింతిరో పెదవు లెండి
హెచ్చైన వెన్నెల చిచ్చుల రాత్రులు
యెన్నెన్నో గడపితి నిక నేటి మాటలే?
॥వదరక ॥

చరణం: వలపు కాడిదే కదా వచ్చుననుచు దెరు -వులు జూచి వేసారితి
నెలలెంచి యలపితి నిలుపరాని ప్రేమ -నెమ్మది నడచుకొంటి
కలకంఠ శకుకనాదములు వించు మధు మాస
ములు గడిని తీ వట్టు ముచ్చటలికనేలే
॥వదరక ॥

చరణం: భామరో! శకునము లడిగితి మువ్వ గో-పాలుడు వచ్చు ననుచు
కామించి నాధుల గలయు చెలుల జూచి-వరిగి చింత నొందితి
రామ !రామ!యీ యేనితో నిక వాని
మోము జూడవలెనా మొదటి పొందే చాలు
॥వదరక ॥

నాయకుని కొరకు చాలా దినములు వేచిచూచి వేసారి చాలా కాలము తరువాత తన వద్దకు వచ్చిన నాయకుని, పొమ్మని చెప్పమని తనచెలితో నాయకి అనుచున్నది. తనతోగల పూర్వపరిచయము చాలు అది ఒక యుగము, ఇప్పుడు అతనెవరో నేనెవరో ఇంక అతని ఏమని చూస్తాను, మొదటి పొందేచాలు పొమ్మన వే అనుచున్నది. ఈ

పదము నందు నాయికి స్త్రీ లకు గల సహజముగా వ్యక్తిత్వంతో కూడిన వీర రసము కన పడుచున్నది. నాయకుని యందు గల ప్రేమకకూడా కనబరచుచున్నది. నాయకుడు తన వద్దకు రాక పోయిననూ నాయకి అసంమోహము (కలత చెందకుండుట) కాకుండా. నాయకుడు వచ్చిన తరువాత తన 'ప్రతాపము' (శత్రువు లకు సంతాపము కలిగించుట) మాటలతో నాయకునికి 'సంతాపము' కలిగించుట వ లన నిచ్చట 'వీర రసము' ఉత్పన్నమగుచున్నది.

భయానకం :

ఇది 'భయమ'నెడి స్థాయిభావమువలన జనించును. వికృ తరవము వినుట, పిశాచదర్శనము, శూన్య గృహమునకు వెళ్ళుట, ఇతరుల త్రాసమునను ఉద్వే గమును చూచుట, మొదలగు విభావముల వలన 'భయానక రసము' ఉత్పన్నమగును. కంపించుచున్న కర-చరణములు, చలించుచున్న కనులు మొ దలగు అనుభావములచేతను. శంక, మోహము, స్వర భేధము మొదలగు వ్యభిచారిభావములు ప్రదర్శించ వలెను.

క్షేత్రయ్య పదము. 278.

పల్లవి : రేపే వత్తువు గాని పోర ! నేటికి తాళి-
రేపువత్తువుగాని పోరా !
రేపువత్తువుగాని గోపాలనా సామి- రావు
చేయుట మేలా ?

॥రేపే ॥

చరణం: రాతిరి పగ లొక్క తీరు నిను - రమ్మంటే
మాయింటి వారు
మూతులు ద్రిప్పేరు-మొన్న వచ్చితివని
వాతెర తడవాయె-వద్దు నేటికి తాళి

॥ రేపే ॥

పై పదములో నాయికి తన ప్రియుడు తన ఇంటికి వస్తె ఇంటివారు చూస్తారేయో (త్రాసము)అనే సంద ర్భమున నాయకునితో 'నిను-రమ్మంటే మా యింటి వారు' అని తన భయమును తెలుపుచున్నది. ఇక్కడ 'రమ్మనుట' వలన 'మోహము' 'మాఇంటి వారు' (ఎవరైనాచూస్తారేమో) అనుట వలన శంక' అను 'వ్యభిచారి భావముల' వలన 'భయము' జనించుచున్నది.

భీభత్సము :

ఇది 'జుగుప్స' అనెడు స్థాయిభావము నుండి జనిం చును. అ హృద్యములు, అప్రశస్తము లు, అప్రియములు, అనిష్టములును అయిన వస్తు వులను చెప్పుట, చుచుట, వినుట మొదలగు విభావముల వలన 'భీభత్స' రసముద్భవించును. శరీరము పిండీకృతము చేయుట, ముఖసంకోచనము, ఉల్లేఖనము, ఉమ్మివేయుట, మొదలగు అనుభావములను, ఇందు అపస్మా రము ముఖమును వంచుట, మొదలగు భావ ములను అభినయించవలెను

క్షేత్రయ్య పదము. 73.

పల్లవి : ఈ లాగు సేతురా ?
బాలరో ! మగవాడు - పాలుమారిన గాని

॥ఈ లాగ ॥

చరణం: మెచ్చివాడు నిలివెడు ధనము నీ-కిచ్చెర ననగ
నేమి ఫలము?
యెచ్చట యీపాపము వినము కాన
వచ్చెను నీ చెలికత్తె తనము

॥ఈ లాగ ॥

చరణం: ఎనయ లే దని నాతో నంటివి వా-డేమి
కావలెనో మచ్చకంటి !
వినవే !యింత నేపేల యుంటివో
వెలది నీ మాయ నెల్లగంటి

॥ఈ లాగ ॥

చరణం: తోడి తెచ్చెద నని యందు జేరి వాని-గూడుదు
రటే దోనకారి !
మోడితో నీవిపుడున్న దారి తెలిసె
మువ్వగోపాలు పొందుగోరి

॥ఈ లాగ ॥

పై పదము నందు నాయికి తాను నమ్మిన సఖి తనను మోసము చేయుటచే కోపముతో ఈ విధ ముగా అను చున్నది. 'ఓ సఖీ నాకు చెందిన మగవాడిని నే ఏమరు పాటుగా ఉండగా నీ వైపు త్రిప్పుకుందు వా ? మొదటి చరణమందు "యెచ్చటి యీపాపము వినము కాన వచ్చెను నీ చెలికత్తె తనము" (నమ్మిన దా నిని మోసం చేయుట. ఇటువంటి పాపపుపని ఎక్కడా వినలేదు) రెండవ చరణమందు వాడితో గూడలేదని (సంగమిచ లేదని) అన్నావు. ఇంసేపు వాడి ఇంటిలో ఎందుకు ఉన్నవు. ఓచెలీ నీవు చేస్తాన్న పనులన్నీ నే ను చూస్తూన్నాను. అనుచూ.. మూడవ చరణ మందు నాయకుని తెస్తానని వెళ్ళి వానితో ఎవరైనా సంగ మిస్తారటే? అనుచూ నాయకి అనుట వలన నాయకికి అప్రియములు, అనిష్టములును అయిన పనులు సఖి చేసి నందున 'జుగుప్సా' స్తాయీ భావము ఏర్పడి 'బీభత్సరసము' ఉత్పన్నమైనది.

అద్భుతరసము :

ఇది 'విస్మయ'మనెడి స్థాయిభావము నుండి జనించును. దివ్యజన దర్శనం, ఆప్సిత మ నోరథము సిద్ధించుట, సభా-విమాన-మాయా-ఇంద్రజాలాదులను సందర్శించుట మొదలగు వాని వలన 'అద్భుత రసము' ఉత్పన్న మగును.

క్షేత్రయ్య పదము.266.

పల్లవి : మోస బోదునా వానికి నేడు-మోస బోదునా?
మోసబోదునా నేటి మువ్వ గోపాలుడు
ఆసలాడి న న్నలయించ జూచెనే !

చరణం: కోరిక మీరవాని వేడుక కొంకక-గోరువంక
దెమ్మన్న నేగి
కూరిమి నా చెలి గోరువంక తెచ్చి
సారెకు చెక్కిలి చూపెను నాడు నే బాలగాన

చరణం: పలుమారు నా చేతి యుంగరాని కొక్క
బలుకెంపు వేడినదే బోయి
అలదాని పలుకెంపు అతివ తెచ్చినని
పిలిచి తన యోవి జూపెను నాడు చిన్నదాన!

చరణం: విరి బోణి! ఆసతో సరిపెనలు వెలది యెపుడె
దెచ్చెర నని
సరసుడౌ మువ్వగోపాలుడు సమరతి యేలి
యిదె
సరిపెనలని నవ్వె,నేకొదమ గాన

పై పదములో పల్లవి నందు నాయకుడు మోసము చేసినచో మోసపోదునా అని నాయికి 'వీరత్వము' చూపు చున్నది. మొదటి చరణము నందు ఏంతో ఇష్టముతో నాయకుని గోరు వంక చూపమంటే వేరే నాయికి వద్దకు వెళ్ళి అది బుగ్గపైపెట్టిన గాటును చూపితె నేను విస్మయముతో చూచితినే అప్పుడు నేను చిన్నదానను కనుక. రెండవ చరణ మందు ఒక సారి నేను నా చేతి ఉంగరానికి కెంపు ఇవ్వమనగా ఆ అ తివని దెచ్చి దాని మోవిచూపితే నెను ఆశ్చర్య పోయానే, అనాడు నేను నిన్నదానిని కనుక.

నాయకి చిన్న తనము నందు నాయకుడు చేసిన పనులకు విస్మచెందుట వలన ఇచ్చట అద్భుత రస ము ఉత్పన్నమైనది. చివరి చరణ మందు ఇప్పుడు నాయ కుడు నన్న మోసగించలేడు, ఇప్పుడు నేను బాల ను కాదు, 'కొదమ' ను గనుక అని 'వీరత్వము' చూపుచున్నది.

సహజముగా 'అద్భుత రసము' నకు 'వీరరసము' శత్రు రసము అయినప్పటికి కవి ఇచ్చట పోష క రసము చేసి వ్రాయుట వలన కవి యొక్క గోప్ప తనము కని పించుచున్నది.

శాంతరసము :

ఇది శమమనెడి స్థాయిభావము నుండి జనించును. మోక్షము నందు ఆసక్తిని కలిగించును. తత్వజ్ఞానము. వైరాగ్యము, అశయశుద్ధి, మొదలగు విభావముల వలన జనించును.

న యత్ర దు:ఖం న సుఖం న ద్వేషో నాపి మత్సర:।
సమ: సర్వేషు భూతేషు స శాంత: ప్రధితో రస:॥
భావావికారా రత్యాద్యా: శాంతస్తు ప్రకృతిర్మత:।
వికార: ప్రకృతేర్జాత: పున స్తత్రై వ లీయతే॥
స్వం స్వం నిమిత్తమాసాద్య శాంతాద్భావ: ప్రవర్తతే।
పున ర్నిమిత్తాపాయే చ శాంత ఏవోపలీయతే॥

ఎందు దు:ఖముకాని. సుఖముకాని, మాత్సర్యముకాని లేదో ఎందు సర్వభూతముల యందును స మత్వము కలదో అయ్యది 'శాంతరసము'. రత్యాది భావములనెడి వికారములకు శాంతము ప్రకృతి (ఉత్పత్తి స్థానము). దాని నుండి జనించిన వికారములు (భావములు) మరలా అందే లీనమగును. ఆయా నిమిత్తము ల వలన రత్యాది భావములు శాంతము నుండి జనించి, ఆ నిమిత్తములు నశించగనే తిరిగి శాంతము నం దే లీనమగును ఇట్లు లక్షణాన్వితములైన నవరసములను తెలిసికొన వలయును.

నాయికి నాయకుడు వేరే నాయికి వద్దకు వెళ్ళి వచ్చిన నాయకునితో
చల్లనాయ నా మనసు చల్లనాయె నేడు

పలుచని గంధము మేన పడతెవ్వతె నలుదెనోయి?
చలువ పన్నీటి వా సన లేడదోయి?
వలచి యున్న దాని వలనె కలసి చెన్న దెవతోయి?
పలుమారు సామి మువ్వగోపాల నీ వ్రగలు దెలిసనోయి?

సమస్థితిలో నున్న మనస్సు నందు కలిగిన వివిధ కోరికలు (అష్ట రసములు) వెలువడి అవి తీరిన వెంటనే మరలా సమస్థితిని పొందుచున్నది. ఈ విధమగు ప్రక్రియయే శాంతరసము.

ముగింపు :

క్షేత్రయ్య పదములలో శృంగార రసమునకు విరోధ రసములను కూడా అనగా కరుణ, భీభత్స, రౌద్ర, వీర, భయానక రసములను కూడా పోషక రసములుగా వర్ణన చేసినాడు. శృంగారసములో కరుణ, భీభత్స, రౌద్ర. భయానక, వీర రసములను కూడా తన పదములలో నిరూపించినాడు. ఇదియే క్షేత్రయ్య పదములలో గల గొప్పతనము.

ఆధార గ్రంధములు :

1. నాట్యశాస్త్రము తెలుగు అనువాదం శ్రీ పోణంగి శ్రీరామ అప్పారావు
2. క్షేత్రయ్య పదడులు - శ్రీ విస్సా అప్పారావు
3. తెలుగు తెలుగు నిఘంటువు. తెలుగు అకాడమి.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ఆదివాసీల జీవనం – కళలు – క్షేత్రపర్యటన పరిశీలన

– నాగజ్యోతి సూరేపల్లి, పరిశోధక విద్యార్థి, తెలుగు విశ్వవిద్యాలయం, వరంగల్.

విద్యా, విద్యాలయాల్లో నేర్చుకుంటూ, ఇక్కడ ఏ ఇల్లు, ఏ వస్తువు మొదలైనవి పరిశీలించిన విజ్ఞానం దాగి ఉంటుంది. మనకు చదవడం తెలిస్తే ప్రతి మనిషి, ఇల్లు, వస్తువులు పుస్తకమే" మనకు ఎప్పటికి మదిలో మెదులు తూనే ఉంటుంది. ఇక్కడ మనం గమనిస్తే వాటిలో ఇమిడిన కళలు, సృజనాత్మకత ప్రవర్తనా వస్తువు తీరు రకరకాలుగా ఉంటుంది. మనం చూసి అర్థం చేసుకునే తీరు ఒక కళగానే గుర్తించవచ్చు, ఈ ప్రాంతం ఒక అద్భుత ప్రపంచగంగా భావిస్తారు. ఇక్కడ ప్రజలు, ప్రకృతి, ఆకు పచ్చ వర్ణంతో కలిసిన రంగురంగుల చీరకట్టుకున్నట్లుగా ఎటు చూసినా హరిత వర్ణం పులువుకున్న అడవులు, పంటపొలాలు, స్వేచ్ఛవాతావరణం, గ్రామం చుట్టూ కొండలు వాటిని ఆనుకొని వాగు వంకలు గోదావరి, శబరి, సీలేరు నదులు ప్రవాహక ప్రాంతం, దట్టమైన అడవులతో కూడుకొని ఉన్న ప్రదేశం చత్తీస్‌ఘడ్, ఒరిస్సాను ఆనుకొని ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చిడుమూర్ గ్రామం, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ రాష్ట్రం). ఇక్కడ బొక్కిలి నాగేశ్వర్ ఆరుగట్టు కోయ కుటుంబం పలకేరిపుకే, ప్రకృతికి అందమైన నమస్కారం చెపుతాము. అడవి సహజ ప్రకృతి జీవన విధానం కళలు గొప్ప పరిశోధన కేంద్రాలుగా మనం చూడవచ్చు.

పరిశోధన లక్ష్యం :

భారతమూల వాసీ జాతి ఆదివాసీలు, వీరిలో వివిధ తెగలు ఉన్నాయి. అందులోని ఒక్క భాగం ఖమ్మం జిల్లా లోని ఆదివాసీల జీవన విధానాన్ని క్షేత్ర పర్యయటనగా తీసుకోవడం జరిగింది. వీరిలో సంస్కృతిని, సాంప్ర దాయాలు, కళలు, తీసుకోవడం, దానికి గల ముఖ్య ఉద్దేశం, ఇప్పటి వరకు కొంత జరిగినప్పటికి ఇంకా జరగ వలసినది ఉంది. వీటిలోని వాటికి కళలు ఇమిడి ఉంది. కళలల్లో చిత్రకళలు, శిల్ప, వాస్తు మరియు ఇతర వైద్యం, భాష ఇతర సాహిత్యం, నాట్యం, సంగీతం ఇతర వస్తువు వాటిపై జరిగింది. అయినా కళలు, వస్తువును క్లుప్తంగా చూడవల్సి ఉంది. అదివాసీలు భారత భూ భాగంలో మిళితమై ఉన్నారు. వారిలో జీవన విధానం, కళలు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అందులో వివిధ రకాల ముగ్గులు, ఇంటి నిర్మాణం, బుర్రకాయలు (అనప), డాల్ కర్ర చిత్రాలు, అల్లికలు, వేట, వివిధ వృత్తులు, పండగలు, అలంకరణలు, ఇతర ఆచారాలు జీవనం ఒక్కదానితో మరొకటి అల్లుకొని ఉండే వ్యవహా రాలు పరిశీలించవచ్చును.

నానాటికి అంతరించిపోతున్న ఆదివాసీ తెగల సంప్రదాయాల కళలు, చిత్రకళలు మళ్ళీ బ్రతికించు కోవడంలో పరిశోధన కృషి మరొక తరంకు పరిశోధన రూపంలో చూడాడానికి వీలుగా అలాగే ప్రపంచీకరణ నేపథ్యంలో మానవుడు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పోకడలు పోతున్న ప్రస్తుత పరిస్థితులలో ఇంకా వీరి ఉ నికి ప్రపంచానికి తెలియాల్సిన పరిశోధనలు ఇంకా మిగిలే ఉంటుంది.

జీవన విధానం :

బుడ్డగోచి పెట్టుకొని, విల్లంబులు చేతబూని, భుజానికి బుర్రకాయతో (అనపకాయ) అడవిలో వేటాడుతూ సంచ రించే ఆదివాసీల జీవన విధానం చూసే వారు తమ జీవితకాలం ప్రకృతిపైనే ఆధారపడతారు. వీరు ఇతర సమాజానికి దూరంగా ప్రకృతి దగ్గరగా జీవన విధానాన్ని కొనసాగించడానికి ఎక్కువ మక్కువ, కారణలు భాష, సంస్కృతి, సంప్రదాయాలు, కళలు ఇతరలతో సరిపోవు అని భావించవచ్చును. అడవి సంపద ఆధారంతో బ్రతుకు తారు. ఉదా : అడవిలో ఇప్పపూలు, బంక, ఇంకా ఇతర వాటితో సంతలో (అంగడి) అమ్మడం దాన్ని అమ్మితే

వచ్చిన చిల్లరతోనే పూటగడుపుతారు. ఇది ఆదివాసీల మొదటి వ్యాపార మార్గంగా కనపడుతుంది. దీంతో పాటు సేకరించిన ఇప్పపూలతో సారాయి కాచి పెళ్ళిళ్ళను, పండగలను, ఇతర కార్యక్రమాలకు మర్యాద సూచికంగా దీనిని వినియోగిస్తుంటారు. ఇంటికి వచ్చిన అతిథులకు తాగించడం వీరి సంప్రదాయాలకు చిహ్నం ఇప్ప కాయలకు సేకరించి వాటితో వంట నూనెలు తయారు చేసుకొని వంటకు ఉపయోగిస్తారు. ఎక్కువగా వీరు సహజసిద్ధమైన అంటే ప్రకృతి అందించిన కాయకూరలు, పండ్లుతింటారు. దీనికి తోడు తన పంట పొలాల్లో సహజ సిద్ధమైన సేంద్రీయ ఎరువులను వినియోగిస్తూ జీవనం కొనసాగిస్తారు.

ఎక్కువగా వేసుకునే పంటలు, జొన్న, వరి, మొక్క జొన్న, పెసర కందులు, నువ్వులు, వంటి అరుతడి పంటలపైనే ఆధారపడి జీవిస్తారు. పండినపంటతో కొంత మేరకు మాత్రమే సంతలో అమ్మి వచ్చిన దాంతో పూట గడవడానికి అత్యవసరమైన సరుకులు ఉప్పు, పసుపు, కిరోసిన్ ఇతర వంట సామాగ్రి కొనుగోలు చేస్తారు. వీరి జీవనంలో బుర్రకాయలోని నీటిని తోడుగా, కుక్కను తీసుకొని వేటకు పోతారు మరియు పాలు, కల్లు త్రాగడానికి ఉపయోగిస్తారు. అలాగే పండ్లు, కాయ కూరలు, బియ్యం వివిధ వస్తువులు దాచుకోవడానికి ముఖ్యమైన వస్తువుగా ఉపయోగిస్తారు.

ఆదివాసీల కళలు (నాట్యం, సంగీతం) :

వీరి జీవన ప్రయాణంలో ఎన్నో కళలు మనం చూడ వచ్చును. ఇలాంటివి నాట్యం, సంగీతం, కళాశాలగా మనం ప్రతిగ్రామంలో ఆచారలల్లో చూడవచ్చును. ఇక్కడ కళలు గ్రామాలలో కళలలో ముఖ్యమైన వాటిలో నాట్యం, సంగీతం ఉంటాయి. దీనిని రేలా పాట, రేలా నాట్యం అంటారు. దీనిని ప్రథమంగా పెళ్ళిళ్ళ సమయంలో ఆనం దమునకు ఈ రేలా పాటతో నాట్యమును ఆడుతారు. ఇందులో ఆడ, మగ, చిన్న పెద్దా భేదం లేకుండా అందరూ సమానం లయబద్ధంగా వీరి నాట్యాన్ని చూస్తే అడవిలో నెమలికి నాట్యం నేర్పినట్టు, సంగీతం కోయిలకే రాగం నేర్పినట్లు వీరి కాళ్ళు, డోల్ శబ్ధం సంగీతం సహజంగా సరిగమలు వచ్చినట్టు అనిపిస్తుంది. మనిషికి, పక్షులు, జంతువులు, ప్రకృతిని సమానంగా చూస్తారు. రేలా అనగా (రేలా చెట్టు) అతి ముఖ్యమైన ఆదిరాగంతో పాటలు పాడుకుంటూ, ఆడుకుంటారు. పాటకు తగిన విధంగా నాట్యంను అనుకరిస్తారు. అదే విధముగా చేతలు పట్టుకొని అల్లిన విధముగా కాళ్ళు కదుపుకుంటూ లయబద్ధంగా, నమూనాగా నాట్యమును చేస్తారు. కొందరు మగవారు పెళ్ళిళ్ళు, సరదా కొరకు డోలు తయారు చేసుకుంటారు. వీటితో పాటు తలలకు కిరీ టములుగా అడవి దున్నలకొమ్ములను సేకరించి నెమలీకలతో కిరీటములగా అల్లుకుంటారు.

అల్లికలు మరియు చేతివృత్తులు :

అడవిలో దొరికే కలపను వాటి యొక్క నారాను వెదురును ఇతర వాటికి ఉపయోగించి జీవనం విని యోగం కొరకు అవసరములుగా మలుచుకుంటారు. వీటితో అవసరమైనవి చేటలు, బుట్టలు, తడకలు, ఉయ్యాలలు, బుర్రకాయలు, గుమ్మి (గాది), వేటకు అవసరమగు బుట్టలు అంటే చేపలు పట్టుకొనుటకు చాలా రకములుగా తయారు చేసుకుంటారు. అలాగే కాయ కూరలు, దాన్యమును వివిధ గింజలను నిల్వకు (గాదెలు), బుర్రకాయలు వాడుతాను. నీటికొరకు బుర్ర కాయలు, చేతివృత్తిగా జీవిస్తారు. వేట ఒక కళగా భావిస్తారు. ఓర్పు, నేర్పులతో సహజంగా సాగిస్తారు. ఇతర అవసరంలో వేటకు వేళతారు. ముఖ్యంగా మే, జూన్ మాసంలో భూమి పండగ సమయంలో వేళతారు. అలాగే కల్లుగీయడం, ఆదివాసీ గ్రామాల్లో ఎక్కడా చూసినా తాటి చెట్లు బాగా కనిపస్తాయి. ఇవి తరతరాలుగా వస్తున్న వంశపారం పరంగా దానిని ఒక ఆస్థిగా గుర్తిస్తారు మరియు అడవిలో దొరికేవి బంక కూడా సేకరిస్తారు.

ఆదివాసీ గ్రామాలల్లో చాలా సందర్భంలో ముగ్గు ఇమిడి ఉంటుంది. వారు కట్టుకునే ఇల్లు ఎక్కువ మట్టి

గోడలు కనుక వాటిని ముగ్గులతో అలంకరించుకుంటారు. ఏదైనా శుభకార్యములకు ఇంటి మట్టితో అలికి గోడకు బియ్యపు పిండితో ముగ్గులు వేసుకుంటారు. వివిధ డిజైనులు నమునాలు, ప్రకృతి సహజముగా ఊహించు కొని సృష్టించుకుంటారు. ఆ డిజైన్‌లు జీవన వృత్తికి వారి చేసే నాట్యాలకు, ప్రకృతికి, జీవనం ముడిపడి ఉన్నదిగా అనిపిస్తుంది. వారి ఆలోచనా విధానం కూడా ఇందులో వారు చేసే డిజైన్‌లు (అలంకరణ, నమున ముగ్గులు) కనిపిస్తుంది. గొడలకు వేసే ముగ్గు చిల్లు ముగ్గ అంటారు. బియ్య పిండి చీమలకు ఆహారంగా వారు ప్రకృతిలో భాగంగా భావిస్తారు.. ఆ ముగ్గ మూడు నిలువు 1 సెం.మీ. ఎత్తుగా మధ్యలోది నిలుపుగా ప్రక్కన రెండు కొద్దిగా ఎడమవైపు నిలుపుగా వంగినట్లుగా, కుడివైపుకి నిలుపుగా వంగినట్లుగా వాటిపైన ఏలు ముద్రలుగా అద్దుతారు. ఇవి ఒక్క అలంకరణం నమున మాదిరిగా ఉంటుంది. అది చెట్టులాగా, నిలువు బొట్టులాగా చూడవచ్చును.

బుర్రకాయ (అనప):

ఇంటి చుట్టు ప్రహరిగా బుర్రకాయల తీగలు అలుకొని తడకలకు చూడవచ్చు అవి అవసరం కొరకు కాయకూరలుగా మరియు బుర్రకాయను నీటికి, పాలు, కల్లుకు మరియు ఇతర వస్తువులకు దాచుకొవడానికి వినియోగిస్తారు. ఇక్కడి సారవంతైన నేలకు పెద్దవిగా తయారు అవుతాయి. పెద్ద, చిన్న ఆకారాల బుర్రకాయలు వీరి అవసరాలకు తగ్గట్టు వాటిని వాడుకుంటారు.

తయారు చేయు విధానం :

పెద్ద ఆకారంగల (2-4 కేజీల) బుర్రకాయలను తెచ్చి పైన కొద్ది భాగంని కోసి అందులోని లోపల గుజ్జును కట్టెతో లేదా గట్టెతో పూర్తిగా తీసి దాని మీద ముల్లుతో మధ్యలో అలంకారంగా రేఖలు నిలుపు, వొగిగీతలు వీటికి పైన క్రింద అడ్డంగా గీతలు గీస్తారు. వాటి క్రింద స్థలం వారి చుట్టు ఉండే పక్షులు, జంతువులు, వేటకు, ప్రకృతిలో చెట్టు, ఆకులు మరియు వారి జీవనం ఆధారమైన ఏదైనా వాటిని గీతలతో బొమ్మలుగీస్తారు. కింద భాగంలో కూడా రేఖలు ఉంటాయి.తరువాత బుర్రకాయ లోపలితో నీటితో పూర్తిగా నింపి పైన ఆకును నీరు బయటకు పోకుండా పూర్తిగా పైభాగం నింపుతారు. అది నీరు ఆవిరి లాగే ఉంటుంది. నిప్ప పొయ్యి మంటకు కొద్ది దూరంలో వెచ్చగా వేడిగా 25% ఉష్ణోగ్రతలో (టెంపరేచర్) దగ్గరలో మంట తగిలే విధంగా బుర్రకాయను చుట్టు తిప్పుతు కాపుతారు. అలాగే కొద్ది సమయం తర్వాత దానిని మీద గీసి బొమ్మలు బుర్రకాయ పూర్తిగా (టెర్రకోట) పద్ధతి కొన్ని రోజులు బయట ఎండకు పెడుతారు. అది సరిగా 20 నుండి 40 రోజుల మధ్యలో పూర్తి వెండిన రంగుగా బుర్ర గట్టిగా మారుతూ దానికి పట్టుకునేందుకు తాడును చివరి భాగంలో కడుతారు. ఇలా టెర్రకొట తయారీ విధానం బుర్రయాలను పెద్దవి, చిన్నవి వివిధ అవసరాలకు నిత్యం వాడుకుంటారు.

పండుగలు :

భూమి పండుగ, కొత్తల పండుగ, వెలుపు, కొలుపు గ్రామ దేవత మొదలైనది, కాయకూరలు ప్రకృతితో ఇమిడిన పండుగలు జరుపుకుంటారు. పండుగలు జరగడానికి ఘనంగా జరిపేందుకు గ్రామంలోని పెద్దలంతా కలిపి చర్చించుకుంటారు. పండుగలకు అయ్యే ఖర్చులను దృష్టిలో ఉంచుకొని ఒక్కొక్క ఇంటి వంతున లేదా కుటుంబ సభ్యుల వంతున అయ్యే ఖర్చును భరిస్తారు.

పెద్ద పండుగలోను డాల్ కర్ర పండుగలోని చిత్రి కళ (బొమ్మలు) వారి మూల వాసుల జీవిత కథలు తరతరాలుగా చెప్పుకుంటారు.

ముగింపు :

క్షేత్ర పర్యటనలో అనుభవాలతో పాటు వారి జీవన విధానాన్ని ఇందులో చర్చిండం జరిగింది. అలాగే క్రమ క్రమంగా మరుగును పడిపోతున్న ఆదివాసీల కళలను కొంత వరకు వివరించాను. ప్రపంచీకరణ వల్ల వారి జీవన విధానంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయి. తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ఉదా : తాటి

చెట్టు గెలలకు ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ కల్లుగీచుకోవడానికి ఉపయోగిస్తారు. ఆదివాసిల జీవనం సంస్కృతిని, కళలను ఇంకా పూర్తి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంటుంది. అందులోను ఇలవేల్పుల పండుగ (డాల్‌కర్ర) పటం కథలు చిత్రలిపిపై క్లుప్తంగా ఆధారంతో పరిశోధనలు జరగవలసింది. దీనిపైనా పూర్తి పరిశోధన చేయావలసి ఉంది.

ఈ నేపథ్యంలో ఆదివాసీలను కూడా ఇతర ప్రజల్లాగానే భావించాలని, ఇక్కడి జనం వేడుకుంటున్నారు. కనీస అవసరాలు వీరికి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఆధారపడి ఉంది. వీరికి గ్రామ పరిపాలన విధానంతో జీవిస్తారు.

ఆదివాసీలు ఇప్పడిప్పుడే సంక్షేమ, ఆహార పథకాలు అరకొర అందుబాటులోకి వస్తున సమయంలో ప్రభుత్వం ఇక్కడి సంపదను కొల్లుగొట్టుకుపోతుంది. దీనికి తోడు నక్సలైట్ల సమస్యను సాకుగా చూపి తరతరాలుగా అడవి తల్లిని నమ్ముకున్న ఆదివాసీలను మైధాన ప్రాంతాలకు తరలిస్తూ వారిని ఉనికిని కోల్పోయేలా చేస్తుంది. "ఆపరేషన్ సల్యాజుడు" పేరుతో ఇక్కడ గిరిపుత్రుల జీవన విధానం ధ్వంసానికి గురి అవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టుల స్థావరాలను అడవుల నుంచి వేరు చేసేందుకు వ్యూహాలకు అనుసరిస్తాయి. ఇదే ప్రణాళికతో ఆదివాసిలా జీవితలలోను, సంస్కృతి, సాంప్రదాయాలు, కళలు చెల్లా చెదురు చేయడానికి ఎత్తు గడ్డలుగా వీరి భావన.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

బంజారాల సంస్కృతిలో – 'హచారా పచారా' ప్రత్యేకత

– భూక్యా రాజారాం, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్.

ప్రపంచంలోనే ప్రత్యేకమైన సంస్కృతి సంప్రదాయాలు కలిగిన వ్యవస్థ బంజారాలది. వీరు ప్రకృతి ఆరాదకులు. భారతదేశంలో ఉన్న దాదాపు 600 గిరిజన తెగలలో వీరు ఒకరు. 2011 జనాభా లెక్కల ప్రకారం వీరు 8.2 శాతం ఉన్నారు. వీరు కొండ, అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఒక గిరిజన తెగ. ప్రపంచం అంతటా వ్యాపించి ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 47 పేర్లతో వీరు పిలువబడుతున్నారు.

భారతదేశంలో ఈ లంబాడీలు దేశ జనాభాలో 10 శాతం వరకు ఉండవచ్చని ఒక అభిప్రాయం. భారతదేశంలోని ఉత్తరాది రాష్ట్రాల తరువాత దక్షిణాది రాష్ట్రాల్లో వీరి జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు వరుసగా తెలంగాణ, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్.

బంజారాల సంస్కృతి చాలా ప్రత్యేకమైనది. ఊరికి దూరంగా కొండా కోనలు, అడవిలో ఒక తండా లేదా గూడెంగా ఏర్పడి నివసిస్తూ ఉంటారు. వీరు ప్రత్యేకమైన ఆచార సంప్రదాయాలను, పద్ధతులను పాటిస్తూ కట్టు దిట్టమైన తండా వ్యవస్థను కలిగి ఉంటారు. వీరు పాటించే ప్రతి ఆచారం ప్రకృతితో ముడిపడి ఉంటుంది.

ఏ ఇద్దరు కలిసిన "రాం రాం" అని పలకరించుకుంటారు. ఇంటికి వచ్చిన అతిథిని "రాం రాం సాజ్యా ఛగా" అని పలకరించుకునే మంచి సంప్రదాయం వీరిది. మొదటి పలుకరింపుతోనే 'రాం రాం' అని శ్రీరామున్ని తలుచుకోవడం వీరిలో చెప్పుకోతగ్గ ప్రత్యేకాంశం.

వీరు చేసే ప్రతి క్రతువు, పుట్టుక దగ్గర నుండి చనిపోయే వరకు సాగే ప్రతి ఘట్టం, ప్రతి సందర్భాన్ని బట్టి చేసే ఉపదేశం, దైవ ప్రార్థన, సూత్రాలు, చలోక్తులతో సాగుతుంది. వీటినే బంజారా భాషలో 'హచారా పచారా' అని అంటారు.

బంజారా భాష, సంస్కృతిలో పాటించే ఈ "హచారా పచారా" ప్రవచనాలు, పద్ధతులు ఎన్ని ఉన్నాయి, అవి ఏయే సందర్భాలలో పాటించ బడుతున్నాయి, పాటించే విధానం వాటి ప్రత్యేకతను తెలియ పరుచడమే ఈ వ్యాస ప్రధాన ఉద్దేశం.

బంజారాల సంప్రదాయంలో పాటించే ఆచారాలు, సూత్రాలు చాలానే ఉన్నాయి. ప్రస్తుత ప్రపంచీకరణ ప్రభావంతో చాలా వరకు ఇవి మరుగున పడిపోయాయి. నేను సేకరించిన వాటిలో ప్రధానమైనవి.

బంజారాల 'హచారా పచారా' రకాలు :

వివాహ తంతు సందర్భంలో పాటించేవి :

1. బెల్లం తిన్నప్పుడు (పప్పన్నం లేదా నిశ్చితార్థం)
   - ♦ మొదటగా పలకరించే విధానం.
   - ♦ బెల్లం తినే కార్యక్రమంలో.
   - ♦ వదాయి తంతు.
2. వరుడు వధువు ఇంటికి వెళ్ళినప్పుడు.
   - ♦ తండా పెద్ద మనిషికి హొకా ఇవ్వడం.
   - ♦ తండా పెద్దమనిషికి సుపారి ఇవ్వడం.
   - ♦ ఫోటా తంతు.
   - ♦ గోట్ తంతు.
   - ♦ బేడో భాందేరో పచార్.
   - ♦ పతారి భాందేరో పచార్.
   - ♦ టేళో పచారేరో.
   - ♦ ఇతర సందర్భాలలో.

బంజారా సంప్రదాయంలో వివాహ తంతు అత్యంత విశిష్టతను సంతరించుకుని ఉంటుంది. వీరి వివాహ కార్యక్రమంలో అనేక రకాలైన పద్ధతులు పాటించ

బడతాయి. ప్రతి సందర్భంలో చేసే ప్రవచనాలు, హచారా పచారాలను కొన్నింటిని గురించి ఇప్పుడు తెలుసు కుందాం.

వివాహ సందర్భంలో పాటించేవి :

వివాహ తంతు మొదటగా బెల్లం తినే కార్యక్రమంతో మొదలవుతుంది. ఈ బెల్లం తినడం అనే కార్యక్రమం అబ్బాయి తరపు తల్లిదండ్రులు అమ్మాయి వాళ్ళ ఇంటికి వెళ్లి అమ్మాయిని చూస్తారు. తర్వాత అమ్మాయి తరుపు తల్లి తండ్రులు అబ్బాయి వాళ్ళ ఇంటికి వెళ్ళి అబ్బాయిని చూసిన తర్వాత బెల్లం తినే కార్యక్రమానికి ఒక రోజుని నిర్ణయించుకుంటారు. (బంజారాల సంప్రదాయంలో అమ్మాయిని చూడడానికి వెళ్ళి నప్పుడు కానీ, బెల్లం తినడానికి వెళ్ళి నప్పుడు కానీ అబ్బాయినీ వెంట తీసుకుని వెళ్ళారు).

ఈ బెల్లం తినే కార్యక్రమం అమ్మాయి వాళ్ళ ఇంటి దగ్గరే నిర్వహిస్తారు. ఇంటికి వచ్చిన తరువాత వధువు కొత్త బంధువులందరికీ తేనీరు ఇచ్చి ఆ ఇంటి పెద్దమనిషి లేదా ఆ తండా పెద్ద మనిషి వాళ్ళందరినీ యోగ క్షేమాలు అడిగే సందర్భంలో ఒక ప్రవచనం చెప్తారు. దీనినే "సాజ్యా పూచేరో వచార్" అని అంటారు.

బెల్లం తినడానికి ఇంటికి వచ్చిన అథిదులను పలుకరిస్తూ చేసే ప్రవచనం.

"జళ్ బక్సీన్ కంబళకా పూల్
చాందన్ భాయ్ అగ్గాజ్
జన్ బాయిన్ హర్దాసిత్లా
జన్ కి మోటీయాంక్ కాసిమ
కొస్కాద్ పుంచే పరస్ పరప్ తీ
మన్ చంగాతో కాకోటీమా గంగా".

"గంగా జమేణ చొక్కాచ్వాళ్
రామ్ లక్ష్మణ్ బ్యాటే చంపాడ్వాళ్
హన్మాన్ గాదే తరత్ కీయో
సితా మాతారి క్వాళహతేనా".

"రామ్ బన్నా నామ్ నహీ
ధర్తీ బన్నా కామ్ నహీ
ఊద్ బన్నా పరమ్మన్నై
గోద్ బన్నా గంగానై
సగ్గా బన్నా తిరత్ నై
సగారే సగా భాయిన్ సగా
ఆపణ్ సాజ్యా ఛగా !"

"మన్ చంగాతో కాకోటీమా గంగా" అంటే మనసు మంచిదైతే చేతిలో ఉన్న చిన్న పాత్రలోని నీరే పవిత్రమైన గంగాజలం అవుతుంది. అంటూ వారిని ఉద్దేశిస్తూ మొదలవుతుంది పై ప్రవచనం.

"రామ్ బన్నా కామ్ నహీ" అంటే 'శ్రీ రాముడు' ఎప్పుడూ మనతోనే ఉంటారని, వారి ఆశీస్సులతోనే మనం ఏ కార్యం చేసినా అంతా సవ్యంగా సాగుతోందని అంతా మంచే జరుగుతుందనే నమ్మకాన్ని తెలుపుతారు.

వీరి ఆరాధ్య దైవం శ్రీరాముడు. శ్రీరాముడు లేనిది మనం లేమని 'ధర్తీ బన్నా కామ్ నహీ' ధర్తీ అంటే భూమి. భూమి లేనిదే ఏ పని లేదని, 'ఊద్ బన్నా పరమ్మన్నై' ఊదు లోనే పరమాత్మ ఉంటుంది. ఊదు(సాంబ్రాణి) పొగ పెట్టనిదే ఏ కార్యం సాగదని తెలుపుతారు.

'గోద్ బన్నా గంగానై' అంటే లోతైన కుంట, చెరువు. ఇలాంటివి లేకపోతే వర్షపు నీరు నిలువ ఉండదని అలా నీళ్ళు నిల్వ లేకపోతే ఏ పంటలు పండవని తెలిపే వాక్యమది.

'సగ్గా బన్నా తిరత్ నై' సగ్గా అంటే మానవ సమూహం యొక్క గుంపు. దేవతల దగ్గర కొన్ని రోజుల పాటు సాగే తిర్నాళ్ళు. అందరూ వెళితేనే అది తిర్నాళ్ళవుతుంది. ఎవరూ వెళ్ళలేనిదే తిర్నాళ్ళు లేదని అటువంటి ఎన్నో మంచి మాటలతో వారిని పలకరిస్తూ 'సగారే సగా భాయిన్ సగా ఆపణ్ సాజ్యా ఛగా !' అంటూ ఇంటికి వచ్చిన బంధువులారా అటువైపునుంచి అందరూ బాగున్నారా అని పలకరిస్తూ పై ప్రవచనం చెప్పే సందర్భంలోనిది.

ఇలా ఇంటికి వచ్చిన వారందరినీ కుశల ప్రశ్నలడిగి అతిథి మర్యాదలు చేసిన తరువాత ఇచ్చిపుచ్చుకునే విషయాలు మాట్లాడుకుని బెల్లం తినే కార్యక్రమం మొదలుపెడతారు.

బెల్లం తినేటప్పుడు అబ్బాయి తరుపు పెద్దమనిషి ఆ సందర్భాన్ని ఉద్దేశించి చేసే ఉపదేశం లేదా హచారా పచారా ఇది.

బెల్లం తినే సందర్భంలో చేసే హచారా పచారా :

"సామ్మోర్ భాయిన్ నగే..
పంచ్ పంచాయత్ రాజాభోజేరి సభా
పచారే లాక్ అన్ పచారే సవ్వాలాక్
ఉంచకాటా నిచే దుద్ డా
ఏమాఛ కస్తూరి
కోలత మెకటామార
తోలుత జగ్ పూరీజ్ పూరి"

"ఓర్ నాయక్
గడేపరేరో కాంకరా
మస్తక్ పరేరో డాల్
అసోజ్ మళోచ సగోతో హిరామాయిరోలాల్"

"దూదేమ ఛ జామణ్
పోతిమ ఛ భామణ్
అసోజ్ మళోచ సగోతో ధోయేన్ ఫిటోరంగ్"

"కూయోకనారా కేవ్డా
అమ్మర్ చాయిక వేల్
రామ్ రకాడ మేల్
అంగ ఘూలే ఖాణ్
లారా ఘూలే గోళ్
సే మీటోజ్ మీటో
ఆంగేర్ జలమ్ కూణ్ దీటో
థళి దీనే కోచ్ళోదీనే
బేటి దినే వార్
వల్టి సల్టి ఆంతరే గుంతాయే
భోళ్క డ్వాళ్ తార్ ఖ్వాళ్ ఘూలుచూర నాయక్
ఏవాతేర్ సరమ్ తార్ ఛ"

బెల్లం తినే సందర్భంలో అబ్బాయికి, అమ్మాయికి ఇచ్చిపుచ్చుకునే అనేకమైన విషయాలు మాట్లాడుకున్న తరువాత ఆ కార్యక్రమంలో ఉన్న వారందరికీ బెల్లాన్ని పంచుతారు. ఆ సందర్భాన్ని ఉద్దేశిస్తూ అనేక విశాలమైన అర్థాలను క్రోడీకరిస్తూ అబ్బాయితరుపు నుంచి ఒక పెద్ద మనిషి లేసి పై ప్రవచనాన్ని చెపుతారు.

ఈ ప్రవచనంలో తెలుపబడ్డ ప్రధానమైన అంశాలు. ఇక్కడకు వచ్చినా అన్నదమ్ములు మరియు వియ్యం కులవారు వినండి. ఈ విషయం లక్షల మందికి ప్రత్యక్షంగా, లక్షపావు మందికి పరోక్షంగా చెప్పబడు తున్నట్లుగా భావించబడుతుంది. మనకు కుదిరిన ఈ సంబంధం, చాలా గొప్పదని, వియ్యంకులవారు ఎంతో స్వచ్ఛమైన వ్యక్తిత్వం కలవారని, వారు దొరకడం మన అదృష్టం అని, ఆ దేవుడు మనకు అన్ని రకాలుగా చల్లగా చూస్తాడని, పాలలో వేసే తోడు లాగా మనం కలిసి పోవాలని, చెబుతూ రెండువైపులా నుంచి గోత్రాలు వరసలు బాగా కలిశాయిని ప్రస్తుతం అంతా బాగుందని రేపటి భవిష్యత్తును ఎవరు చూడగలరని, ఈ తియ్యటి బెల్లం లాగా కలకాలం తియ్యగా కలిసిమెలిసి ఉండాలని తెలుపుతారు.

అబ్బాయి తరుపు పెద్దమనిషి చెప్పిన ప్రవచనాన్ని మళ్ళీ పూర్తిగా అమ్మాయి తరుపు పెద్దమనిషి చెబుతారు. మనం అనుకున్న ప్రకారం అన్ని రకాలైన వస్తువులు సామాన్లు ఇచ్చాం. మా అమ్మాయిని ఇస్తున్నాం. దీనితో మన సంబంధాలు చాలా దగ్గరగా అల్లుకుపోయాయి. ఏమీ తెలిసి తెలియని అమాయకమైన మా అమ్మాయిని మీకు ఇస్తున్నాము. అన్ని రకాలుగా మంచిగా చూసుకో వలసిన బాధ్యత మీది అని తెలుపుతారు.

వదాయి తంతు :

బెల్లం తినే కార్యక్రమం పూర్తయిన తర్వాత వివాహ కార్యక్రమం మొదలవుతుంది. ఈ వివాహ కార్యక్రమం

మొదలయ్యే క్రమంలో మొదటగా వరుడు 'గోసాయి బాబా'ను కొలుస్తూ చేసే క్రతువును "వదాయి తంతు" అని అంటారు.

ఈ "వదాయి" అనే కార్యాన్ని బంజారాలలో కొందరు మాత్రమే పాటించే ఆచారం ఇది. పెళ్ళికొడుకు వివాహానికి ఇంటి నుంచి బయలుదేరే ముందు అబ్బాయి ఇంటి దగ్గర "గోసాయి బాబా" అనే దేవుని కొలుస్తూ ఈ వాదాయిని చేస్తారు. ఈ సందర్భంలో పెండ్లి కొడుకుకి కుడిచేతి పైన నూదిని నిప్పులో కాల్చి 7 సార్లు ఈ క్రింది ప్రవచనాన్ని పాడుతారు. ఆ తర్వాత కాల్చిన నూదితో వరుడి కుడి చేతిపైన రెండు సార్లు వాతలు పెడతారు. ఆ సందర్భంలోని ప్రవచనం ఇది.

"వదాయి పచారేర్" గోసాయి బాబాను పూజించే ప్రవచనం:

"క్వాళీ ఆవా, క్వాళీ జావా,
క్వాళీ మాయీ జోగ్ సమావ.
ద్వాళో ఘోడో హంసలో,
పాతళియా సదార్.
మాయిజ్ పూజా మాయిజ్ పాతి,
మాయిజ్ బ్యాటి పూజణ్ హోర్,
నే వద్ రి ఝుణ్ కార్.
తల్లీ అత్రా డాయేరో,
మూంగే ఆత్ర కవాస్.
సాంస్ కర్ సోద్ కర్,
గోసాయి బాబా! సదా సదార్!

దీనిని ఏడుసార్లు పాడిన తరువాత పెండ్లి కోడుకు కుడిచేతి పైన రెండు సార్లు వాతలు పెడతారు.

వివాహానికి అబ్బాయి అమ్మాయి వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు వివిధ సందర్భాలలో పాటించే ప్రవచనాలు:

వరుడు వివాహానికి తయారయ్యి "వదాయి" కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని వివాహానికై బయలు దేరుతాడు. అమ్మాయి వాళ్ళ ఊరిలో లేదా తండాలో ప్రవేశించడంతో అసలైన తంతు మొదలవుతుంది.

ప్రతీ తండా అనేక రకాలైన కట్టుబాట్లను పాటిస్తూ తండా పెద్ద మనిషి దిశానిర్దేశంలో ఉంటుంది. తండా పెద్దమనిషి మాటను తండాలోని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిందే. వేరే తండా నుంచి లేదా వేరే ఊరి నుంచి ఎవరైనా వస్తే ఆ పెద్దమనిషి ఆదేశానుసారం నడుచుకోవాల్సి ఉంటుంది.

వివాహం చేసుకోవడానికి వచ్చిన వరుడు మాత్రం మొదటగా తండా పెద్దమనిషిని గౌరవిస్తూ 'హొక్కా, సుపారీ' ఇచ్చి ఆశీర్వాదం తీసుకుంటాడు.

ఆ సందర్భంలో అబ్బాయి తరపు పెద్దమనిషి చెప్పే ఉపదేశం లేదా ప్రవచనంలో "మేము వివాహం చేసుకోవడానికి మీ తండాకు వచ్చాము మాకు అన్ని రకాలైన మంచిచెడులను చూసుకొని వివాహ తంతు అంతా సవ్యంగా జరపాలని" ఆ తండా పెద్దమనిషిని వేడుకుంటారు.

"హుక్కా"నే బంజారా భాషలో "హొక్కా" అని అంటారు. ఈ హొక్కా తండానాయక్ కు ఇచ్చే సందర్భంలో చేప్పే హచారా పచారా.

"హేటతళ్
ఊపర్ జళ్
జళేపర గమ్
గమేపర థమ్
ధమేపర చప్లి
చప్లీమే లాల్
లాలేమా కస్తూరి
జాతే బ్యాటేత్ పూరి"
"హొక్క కనహొక్లీ
భావేటీన్ తాయేచీన్
తెలెంగార్ చుట్టా
సోనెకా చుట్టా
రూపేకా ముండా
లోర్ నాయక్ హొక్కా"

ఈ హొక్కా అనేది సాధారణంగా అందరికీ తెలిసినదే దానిని ఒక వచనంలో చాలా చక్కగా బంజారా భాషలో వర్ణించి చెప్పే ప్రవచనం ఇది.

హుక్కాకి కింద పాత్రలో నీళ్లు, పై పాత్ర లో నిప్పు. నిప్పు పైన పీల్చే ఫ్లేవర్. నిప్పు కణికల పైన పొగాకు పెట్టి తయారు చేసిన అందమైన చుట్టగా తెలుపుతూ ఉంది. దాన్ని బంగారముతో, వెండితో పోల్చి చెబుతూ ఇంత ఘనమైన ఈ హుక్కాను స్వీకరించండి అని తెలిపే సందర్భంలోనిది ఈ ప్రవచనం.

తండా పెద్దమనిషి కి "సపారి" ఇచ్చే సందర్భంలో చేప్పే ప్రవచనం

"పానకమేయ మాన్ బడో
సపారికా నాతి పుత్లి
కనులో వాతేసంగ్
తన్ బచన్ కా
హూయో చార్ టక్కీయా
చడే బత్తీసా రంగ్
కాతో కమ్మో కడియా కడియా
చున్నో కమ్మో చర్కో.. చర్కో
లూంగ్ కమ్మి పర్కి.. పర్కి
పాన్ కి సఫ్టీన జూటే రంగే
హమారే పాస్"
"ధోబి ధోయో
కపడా ధోయోన్ ఫీటోరంగ్
రంగన్ మంగ్
మత్ ధోరే దర్వోఓర్
మాజ్లా లీయా
హాత్యా హళోళో
పాణి మాయిరి మాచ్లిన
లీయా హతోడాల్
కచ్ కచ్చి సపారిన
పక్కోపాన్‌జి
అంగ బ్యాటే డాళ్ సన్
ఓ బ్యాటే ఆనేతీ
హమ్ హుబే మానేతి
లోర్ నాయక్ రంగ్ మానేతి"

ఆ తండా పెద్దమనిషికి మొదటగా హొక్కా ఇచ్చిన తర్వాత సపారీ (తమలపాకులతో చేసినది)ని ఇస్తూ అబ్బాయి తరపు పెద్దమనిషి ఆ 'సపారి' గురించి చెప్తూ పై విధంగా బంజారా భాషలో వర్ణిస్తారు.

ఘోటా తంతు :

ఘోటా అంటే పానకం. బంజారా వివాహ ఆచారంలో ఈ ఘోటా కార్యక్రమానికి ఏంతో ప్రాముఖ్యం ఉంటుంది. ఈ ఘోటా తంతు వదువు వాళ్ళ ఇంట్లో జరుగుతుంది. ఘోటా చేసే ముందు రోజు రాత్రి ఐదు కుండలలో బెల్లం, గసాలలు కలిపిన పానకంలో రూపాయి బిళ్ళా వేసి కలిపి ఉంచుతారు. దానిని మరుసటి రోజు కూరగాయలతో బంతి భోజనం పెట్టి తలా ఇంతా పోస్తారు. దీనినే "ఘోటా" తంతు అంటారు.

ఘోటా కార్యక్రమంలో చెప్పే హచారా పచారా :

"షారేర్ సక్కర్
గంగారో నిర్
గోళేచ గోటా
డాయేతి ఆయోచ లోట
లోర్ నాయక్ ఘోటా"

ఘోటాను అందరు తీసుకోండి అని చెప్తూ దాని యొక్క ప్రత్యేకతను తెలుపుతారు. పట్నం నుంచి తెచ్చిన చక్కెర, గంగానది నీరుతో చేసినది. ఎడమ వరుస నుంచి వస్తున్న ఈ గోటాను పెద్దమనుషులు, అందరు తీసుకోండి అని చెప్పి ప్రవచనం ఇది.

గోట్ తంతు :

బంజార వివాహ సంప్రదాయంలో చేసే మరో కార్య క్రమం గోట్. ఈ గోట్ కార్యక్రమం వరుడు అమ్మాయి వాళ్ళ ఇంటికి వచ్చిన తరువాత నాలుగైదు మేకలను కోసి ఆ తండా వాసులందరికి ఇంటికో పోగు చొప్పున

ఇచ్చి, దానితో పాటు కల్లును పోస్తారు. ఈ సంధర్భంలో వరుడికి కట్నాలు వేస్తారు. దీనినే "గోట్ తంతు" అని అంటారు.

ఈ గోట్ సంధర్భంలో చెప్పే ప్రవచనం :

"దినేచ గోట్
బాందేచ పోట్
హలాయేచ హౌట్
ఉటోర నాన్ మోట్"

ఈ గోట్ తంతులో ఇంటికో భాగంగా సేరు కల్లు, పోగు మాంసం పంచిన తర్వాత అక్కడ ఉన్న వాళ్లందరి చేతిలో సోలోయి(బంజారాల ప్రత్యేక వంటకం) ఇస్తారు. ఆ సందర్భంలో చెప్పే ప్రవచనం ఇది.

బేడో బాందేరో వచార్ :

ఫోటా, గోట్ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత వివాహానికి వచ్చిన వారి కోసం వంట కార్యక్రమాలు మొదలవుతుంది. ఈ వంట కార్యక్రమానికి కొందరు ఆడపిల్లలు బావి దగ్గర నుండి నీళ్ళను బిందెలపై బిందెలు(బేడో)ను మోస్తు తీసుకొస్తారు.

ఈ సందర్భంలో వదిన మరదలు లేదా బావ మరదలు సరదాగా ఆట పట్టిస్తూ ఈ బేడోలలో నీళ్లు తీసుకెళ్తున్న వారిని గురించి వివరణ లేదా వచార్ చెప్పాలి లేకపోతే వాటిని తీసుకు వెళ్ళడానికి వీలు లేదని ఆపేస్తారు. అప్పుడు దానికి వివరణగా ఒక ప్రవచనం చెప్తారు. దీనినే "బేడో భాందేరో వచార్" అంటారు.

"సాంమ్ఝోర్ భాయిన్ సగే
అచణ్ భాందు
పచణ్ భాందు
భాందు చారి దేష్
ఛ్వారి గ్వాణ్ణిర్ వెడల్ భాందు
జ్యాయిస్ కుణ్ సో దేష్
ఆషాడోర్ ఏరియాన్
హౌళిరో గేరియి
ఛోడో హమార్ బేడియా".
పతారి భాందేరో

"పతారీ అంటే ఇస్తరాకు" అందరూ బంతిలో వరుసగా కూర్చున్న తర్వాత ఇస్తరాకులో అన్నం వడ్డిస్తారు. బంతిలో కూర్చున్న వారిలో ఎవరో ఒకరు చమత్కారంగా ఈ తినే ఇస్తరాకు వివరణ లేదా వచార్ చెప్పండి లేకపోతే ఎవరూ తినకూడదు అని చెప్పేస్తారు. ఈ సందర్భంలో ఈ "పతారి భాందేరో వచార్" ఎవరో ఒకరు చెప్పి ఒప్పించిన తర్వాత ఆ విందును స్వీకరించడానికి అందరికీ అనుమతి లభిస్తుంది.

పతారి భాందేర్ వచార్ :

"సామ్ఝోర్ భాయిన్ సంగా
వడ్ కాటు వడియాళీ కాటు
వడేసేక గేదా కాటు
మూణా మొడు ఖూణా
వచ్చ మోడు మోరి
మోరిక్ మేలు లాల్ మంజూరీ
బగల మేలు ఝూరి
సాటే బల్దారో ఖాడులాదు
సాసు సాళి సమ్నక్ ఆయి
ఛేడావాళి ఛేడో పంచూరి థాళి"

అన్నం తినకుండా కట్టిన కట్టుకు విడుపుగా ఈ "పతారి బందేర్ వచార్" ను చెపుతారు.

టేళో పచారేరో :

టేళో అంటే వివాహ సందర్భంలో లేదా పండుగ సందర్భంలో నిర్వహించే విందు కార్యక్రమం. "టేళే రో పచార్" అంటే అన్నం తినడానికి కూర్చున్న తరువాత పటించే శాంతి మంత్రం లాంటిది. ఈ టేళో పచారేరో ప్రవచనం చెప్పిన తర్వాత అందరూ అన్నం తినడం మొదలు పెడతారు.

టేళో పచారేరో వచార్ :

"సామ్ఝోర్ భాయిన్ సగా

పంచ్ పంచీయా పంజాల్
రాజా భోజేరో సభా
కడ్ కడియార్ ఘూట్
టోకణ్ చడే ఉతరే
ఎక్కేపర సాట్
మళావోజ్ ఊటో
కొడ్చోజ్ పాడో వాట్
పేరా ఊటే ఆట్
ఏక్ కొర్చి పూంచిక నపూంచి
జవాన్ కర్లోర భాయిన్ నగే"

అన్న తమ్ముల్లారా మరియు వియ్యంకుల్లారా అందరు వినండి. ఈ విందు వందలమంది కోసం తయారు చేయ బడింది. ఈ వంటకంలో ఒక్కో ఊరు నుంచి ఒక్కో వస్తువు తీసుకువచ్చి చాలా ఘాటుగా మంచి పాకంగా చేసిన వంటకం ఇది. అందరికీ వడ్డించ బడుతుంది. ఒక గరిటె అందిన అందకపోయినా నిండైన మనసుతో పూర్తి చేసుకోండి. అని చెప్పే సందర్భంలోనిది ప్రవచనం.

బంజారా సంస్కృతిలో ఈ హచారా పచారా ఎలా కొనసాగుతూ వస్తుంది :

ఈ హచారా పచారా అనేది వీరి సంప్రదాయంలో అనాదిగా కొనసాగుతూ వస్తుంది. వీటి యొక్క పుట్టు పూర్వోత్తరాల గురించి కనుక ఒకసారి ఆలోచిస్తే ఇవి సందర్భానుసారంగా వీరి యొక్క ఆచారాలకు తగ్గట్టుగా సహజంగానే రూపొందినవి అని తెలుస్తుంది. "ముఖే ముఖే సరస్వతి" అన్నట్టు ఈ హచారా పచారా ఆ నోటా ఈ నోటా ప్రజల నోళ్ళలో మాత్రమే అంతటా నానుతూ వస్తున్నవి. అయితే వీరి సంప్రదాయం ఎక్కువగా ఒకే విధంగా కనిపిస్తున్నప్పటికీ వీటిని పాటించే విధానంలో మాత్రం ప్రాంతం, ప్రాంతానికి కొన్ని తేడాలు కని పిస్తుంటాయి.

బ్రాహ్మణ వ్యవస్థలో ఏవిధంగా మంత్రాలు చదవనిదే ఏ కార్యమైన ముందుకు సాగదో వీరి వ్యవస్థలో కూడా ఈ "హచారా పచారా" వచనాలు లేనిదే ఏ కార్యం జరగదు అనేది వాస్తవం.

ఈ బంజారాల వ్యవస్థలో ఏ శుభ కార్యానికైనా బయటి వ్యక్తులు, బ్రాహ్మణుల అనుమతి ఉండదు. ఏ కార్యమైన వీరే నిర్వహించుకుంటారు. వీరిలో పెద్దమనిషి లేదా అన్ని తెలిసిన అనుభవం కలిగిన వ్యక్తి పూజారిగా, కార్య నిర్వాహకుడుగా ఉంటాడు. అందుకే ఈ "హచారా పచారా"లకు అంత ప్రాధాన్యత ఉంది అని చెప్పవచ్చు.

ఈ హచారా పచారాలు బంజారా సంప్రదాయంలో ఎంతో ప్రత్యేక, వైవిధ్యాన్ని సంతరించుకుంది. ఇవి లేనిదే వీరి ఏ కార్యం కూడా ముందుకు సాగదు. ఇందులో ప్రతిదీ సహజంగా సందర్భానుసారంగా ప్రకృతి సిద్ధంగా ఏర్పడినవే కాబట్టి ఇందులో ప్రకృతి వర్ణన తప్పక ఉంటుంది.

ముగింపు :

బంజారా సంప్రదాయంలో సహజంగా సందర్భాను సారంగా ఏర్పడిన ఈ హచారా పచారాలు వీరి సంస్కృతి పుట్టుకతోనే పుట్టి అనేక రకాలుగా మార్పులు చెందుతూ కొనసాగుతూ వస్తున్న పాత కాలంలో వీటి యొక్క పట్టింపులు ఎక్కువగా ఉండేవి. ఒకరిపై ఒకరు చలోక్తులు విసురుకుంటూ ఎంతో జనరంజకంగా, సంప్రదాయ బద్ధంగా ప్రత్యేకంగా పాటించ బడుతూ ఉండేవి. ప్రస్తుత కాలంలో వీటి ఆచరణ పట్టింపులు ఎక్కుడా కనిపించడం లేదు. ఈ ఆధునిక పోకడలో పాటించే పద్ధతుల్లో చాలా వరకూ మార్పులు వచ్చాయి.

ప్రతి కార్యక్రమంలోనూ, ప్రతి సందర్భంలోనూ ఎంతో ఆసక్తికరంగా సంప్రదాయబద్ధంగా కనులవిందుగా ఉండే వీరి ఆచారాలు, పద్ధతులు నేడు అనేకమైన మార్పులకు లోనైంది. వీరి సంప్రదాయంలో నిర్వహించే ఒక్క వివాహ తంతు ఆరు నెలల వరకు నడిచేది. నేడు ఒక్కరోజులో ఇది పూర్తవుతుంది. ఆధునిక పోకడలో వీరి భాష, కట్టు, బొట్టు, ఆచారాలు, సంప్రదాయాలు అన్నీ

నేడు దాదాపుగా కనుమరుగై పోతున్నాయి. వీరి వస్త్రధారణ, అలంకరణ ఎంతో అందంగా ఉంటుంది. స్త్రీల దుస్తులను వీరే స్వయంగా అద్దాలతో చాలా అందంగా కుట్టుకుని వేసుకుంటారు. నేడు బంజారా స్త్రీల వస్త్రాలంకరణ చీర కట్టుతో మాయమైంది. ప్రతి కార్యంలో వీరే కార్యోన్ముఖులుగా, పూజారులుగా వ్యవహరించే పద్ధతి నుంచి నేడు బ్రాహ్మణుల ప్రమేయం లేనిది ఏకార్యం ముందుకు సాగడం లేదు. ప్రధానంగా బ్రాహ్మణ వ్యవస్థ వీరి వ్యవస్థలో ప్రవేశించడంతో ఇవి దాదాపు కనుమరుగై పోతున్నట్లుగా మనం గమనించవచ్చు.

ఏదేమైనా బంజారా సంప్రదాయంలో ఈ "హచారా పచారా" ప్రతి కార్యాన్ని, ప్రతి సందర్భాన్ని ఎంతో ఆసక్తి కరంగా రక్తికట్టించడంలో ఎనలేని పాత్ర నిర్వహిస్తా యనడంలో ఎటువంటి సందేహం లేదు.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

జానపద విజ్ఞానం – నాగరికుల్లో మారుతున్న ఆహార పద్ధతులు

– డా॥ వి. గోపాల్, అసిస్టెంట్ డైరెక్టర్, ప్రచురణల కేంద్రం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

మన జన సంస్కృతికి ప్రతిబింబం జానపదం. అటు వంటి జానపదం ఈవాళ కనుమరుగయ్యే స్థితిలో ఉంది. పల్లెలు ఒకప్పుడు పచ్చదనంతో కళకళలాడేవి. ఇప్పుడు పల్లెలన్నీ పట్నాల వైపు చూస్తున్నాయి. కొత్తరంగులను వేసుకుంటు కొత్త రుచులను ఆశ్వాదిస్తూ కొత్తగా మారిపోతున్నాయి. అనలు రంగుపోయి కుత్రిమమే కనిపిస్తుంది. ఇదంతా ప్రపంచీకరణ యుగ ప్రభావం కావచ్చు. ఈ యుగంలో ఎన్నో మార్పులు, మరెన్నో నూతన ఆవిష్కరణలు నిత్యం వస్తూనే ఉన్నాయి.

పండుగ :

ఆర్.ఎన్.బాగ్స్ పండుగని నిర్వచిస్తూ ''సాంఘిక సంక్షేమం కోసం విశేష సందర్భాల్లో జానపద విశేషాలు, సంప్రదాయాల కలబోతగా ఆచరించే సంక్లిష్టమైన అంశమే పండుగ'' అన్నాడు.

పర్వం శబ్దం నుంచి 'పబ్బం' 'పండుగ' అనే రూపాలు సిద్ధించాయి. పండుగలు ఒక నిర్దిష్ట కాలానికి సంబంధించిన ఆచరణలుగా చెప్పవచ్చు. పర్వం అంటే కాల విభజన, పర్వకాలంలోని ఆచరణే పండగ. ప్రతి సంవత్సరం విశేష సందర్భాల్లో జన సంక్షేమం కోసం ఏర్పడ్డ ఆచరణ, సంప్రదాయమే పండగ. పర్వం తద్భవరూపం పబ్బం అనీ, పబ్బానికీ పండుగకీ వ్యత్యాసం కన్పిస్తుందన్న అభిప్రాయం ఉంది.

అందులో తెలుగు రాష్ట్రాల్లో గొప్పగా జరుపుకునే పండగ సంక్రాంతి. ఈ పండుగ రోజున ప్రతి సంఘటన, పద్ధతి జానపదులు ఏర్పరిచారంటే మకర సంక్రాంతినే 'తిల్ సంక్రాంతి' అని కూడా పిలుస్తారు. తిల్ అంటే నవ్వులు, నవ్వులకు అంతటి ప్రాముఖ్యత ఉంది. దక్షిణాది, ఉత్తరాది అని తేడా లేకుండా దేశ వ్యాప్తంగా బెల్లం, నువ్వులు కలిపి చేసిన 'తిల్ గుల్' లడ్డూలని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు. నువ్వుల్లో గుండెకు మేలుచేసే పోలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమెగాన్ అధికంగా ఉంటాయి. పీచు, ఇనుము, కాల్షియమ్ అధికంగా ఉండే కొవ్వులు చలికాలంలో శరీరం వేడిని పెంచడానికి సహకరిస్తాయి. శాఖాహారులకు కావాల్సిన ప్రోటీన్లు కూడా అందుతాయి. చిన్న వయసులో జట్టు తెల్లబడే సమస్య నుంచి నువ్వులు నూనె ఉపశమనం కలిగిస్తుంది. జుట్టు పొడువుగా ఎదగడానికి కూడా నువ్వులు ఉపకరిస్తాయి. చర్మం, దంతాల ఆరోగ్యానికీ ఇవి పెట్టింది పేరు. నువ్వులకి ఎంత పేరంటే ''దానమిస్తే దోషాలు పోతాయంటారు. అదే పంటవేస్తే క్షేత్రం బాగుంటుందని చెబుతారు''. ఆ నువ్వులే వంటల్లో వాడితే కొత్త రుచులు రువ్వుతాయి. జిహ్వకు రుచిస్తాయి. రెండింటికి వేడినిస్తాయి. జఠరాగ్నిని ఉత్తేజం చేస్తాయి. కీళ్ళకు సత్తువనిస్తాయి. అందుకే మన పెద్దోళ్ళు నువ్వుల పొడిని వంటల్లో తప్పనిసరి చేశారు. కాయగూరల్లో, మాంసాహారాల్లో, తియ్యటి చక్కీల్లో ఇలా ఎందెందు వెతికినా అందందే కనిపించేలా అనుగ్రహించారు.

రేగుపండ్లు, చెరుకు ముక్కలు, నువ్వుల లడ్లు, ఇవన్నీ ఉంటేనే సంక్రాంతి పండుగ, మరి అవి ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తాయంటే.

రేగుపండ్లు :

ఇవి నిద్రలేమిని దూరం చేస్తాయి. ఈ పండ్లలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం. వంద గ్రాముల పండ్లలో 69 మిల్లీగ్రాముల విటమిన్ 'సి' లభిస్తుంది. అది వ్యర్థాలను తొలగిస్తుంది. రోగ నిరోధకశక్తిని పెంచుతుంది.

చెరుకు :

ఇందులో ప్లవనాయిడ్లు, యాంటీ అలర్జీ, యాంటీ

వైరల్, యంటీ క్యాన్సర్ కారకాలు అధికం. బాగా అలసి పోయినప్పుడు గ్లాసు చెరుకురసం తాగితే తక్షిణ శక్తి అందుతుంది. చెరకుమూత్రపిండాలకు మేలు చేస్తుంది. డీహైడ్రేషన్‌దూరం అవుతుంది. పిల్లలు చెరకు ముక్కలు నములుతుంటే దంతాలు శభ్రపరచడమే కాదు పల్లు గట్టిపడతాయి కూడా.

నువ్వులు :

వీటిని తరచూ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. వీటిలో ఇనుము, క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. ఎదిగే ఆడపిల్లలకు నువ్వులతో చేసిన పదార్థాలు తినిపించడం వల్లరక్తహీనత బాధించదు. సంక్రాంతి పండుగను నేటి నాగరీకులు చాలా సాంప్ర దాయబద్ధంగా గ్రామాల్లో జరుపుకోవడం విశేషం.

పసుపు :

ఐదు వేల సంవత్సరాల క్రితం మన ఆయుర్వేద, గృహవైద్యాల్లో వాడుకలో ఉన్న పసుపు గురించీ అందు లోని కుర్‌క్యుమిన్ అనే రసాయనం గురించీ కొత్త సంగతులెన్నో చెప్పచొస్తున్నారు పాశ్చాత్య నిపుణులు. కేవలం మూడు నెలల పాటు క్రమం తప్పకుండా రోజుకు సుమారు 750 మి.గ్రా చొప్పున కుర్‌క్యుమిన్ ఇవ్వడంవల్ల అల్జీమర్ రోగుల్లో జ్ఞాపకశక్తి పెరిగిందట. రోజుకు 100 మి.గ్రా తీసుకున్నా మంచి ఫలితం కనిపించిందట. అందుకే వేగంగా విస్తరిస్తున్న మతిమరుపు జబ్బుకి పసుపుని మించిన మందులేదు అంటున్నారు సదరు నిపుణులు.

చికాకు, ఆందోళన, నిరాశలతో బాధపడేవాళ్ళకు ఆరు వారాల పాటు కుర్‌క్యుమిషన్‌ను ట్యాబ్లెట్ల రూపంలో ఇవ్వడం వల్ల మెదడు చురుగ్గా మారిందనేది మరో పరి శోధన. మూత్ర సంబంధ సమస్యలున్న వారికి క్యాప్యూల్స్‌ను మూడు నెలలు వాడి చూస్తే అవన్నీ తగ్గు ముఖం పడ్డాయట. దీన్ని ఒమేగా-3-ఫ్యాటీ ఆమ్లాలతో కలిపి తీసుకోవడం వల్ల మధుమేహం నియంత్రణలో ఉందట. మోకాళ్ళ నొప్పులకీ, కాళ్ళ నొప్పులకీ ఇది బ్రూఫిన్‌లానే పని చేస్తుందని కొన్ని అధ్యాయనాల్లో తేలింది. బైపాస్ సర్జరీ తర్వాత నాలుగైదు రోజుల పాటు కుర్‌క్యుమిన్‌ను ఇవ్వడం వల్ల ఇతరత్రా సమస్యలేవీ తలెత్తలేదట.

టాక్సిన్లని బయటకు పంపడం ద్వారా పసుపు కాలేయ పనితీరుని మెరుగుపరుస్తుందని, వృద్ధాప్యాన్ని అడ్డు కుంటుందనీ, శృంగార ప్రేరితమనీ కూడా చెబుతున్నారు. క్యాన్సర్ కణాల పెరుగుదలనూ ఇది అడ్డుకుంటుంది. ముఖ్యంగా క్లోమ, ప్రొస్టేట్, చర్మ క్యాన్సర్లను నివా రిస్తుందట. మంటను తగ్గిస్తుంది. హృద్రోగాలనీ నియంత్రి స్తుంది. అర్థరయిటీస్‌తో పోరాడుతుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఆహారానికి రంగుని రుచినీ ఇవ్వడంతో పాటు జీర్ణశక్తికీ తోడ్పడుతుంది. ఇంకా కీళ్ళనొప్పులు, పొట్టనొప్పి, డమేరియా, తేన్పులు, ఆకలి లేకపోవడం, కామెర్లు, బ్రాంకైటీస్, తలనొప్పి, చర్మ సంబంధ సమస్యలు, జలుబు, జ్వరాలూ, ఇలా ఒకటేమిటి, సకల వ్యాధులకూ కుర్‌క్యుమిన్ మందులా పనిచేస్తుందని అధ్యయనాలు పరిశీలనలూ వెల్లువెత్తుడంతో ప్రపంచ వ్యాప్తంగా పసుపు వాడకం పెరిగింది. దాంతో క్యాప్యూల్స్ రూపంలోనే కాకుండా ఆహార పదార్థాల రూపంలోనూ దీన్ని ఎక్కువగా తీసుకుంటున్నారు.

ఈ పసుపు వాడకం ఈనాటిదికాదు మన పూర్వీకులు. జానపదులు ఏనాడో వాడకంలో ఉంది. ఈ పసుపు హిందువులకి పరమ పవిత్రమైనది.పూజల్లో ముందుగా పసుపుతో చేసిన విఘ్నేశ్వరుడిని చేసి కొలుస్తారు. పూజలూ వ్రతాలూ చేసేటప్పుడు దేవీ పటానికీ, కళశానికీ పసుపు బొట్టు పెట్టడం తెలిసిందే. పసుపు కొట్టడంతోనే పెళ్లి పనులు మొదలవుతాయి. పెళ్ళికి ముందు ఇంటికి పసుపు పూయడం మంగళప్రదమైన వేడుక. పెళ్లి పిలుపుల కార్డుకి పసుపు పూశాకే అది శుభలేఖ. పెళ్లకి ఒకప్పుడు పసుపుపారాళే మెహందీ. పసుపు కలుపుతేనే బియ్యం తలంబ్రాలవుతాయి, అక్షింతలుగా మారుతాయి. పెళ్లిలోని తాళీ పసుపు తాడే. బంగారు సూత్రాలు లేకున్నా పసుపు

కొమ్ము ఉంటే చాలు పెళ్ళయిపోతుంది. అందుకే పసుపు అన్న మాటే మనకు ఎంతో శుభకరం.

భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లోనూ అంతగా మమేకమైన పసుపు ముఖానికీ పాదాలకూ రాసుకోవడం ప్రాచీన కాలం నుంచీ వస్తుంది. అందులో అందంతో పాటు ఆరోగ్యమూ దాగుంది. పసుపు పూసిన ముఖం పచ్చగా మెరుస్తుంది. మొటిమలకి అది మంచిమందు. పాదాలకి రాస్తే ఇన్ఫెక్షన్లని రానివ్వదు. గాయాలూ త్వరగా మానతాయి.

మన ఆహారంలోనూ పసుపు వాడకం ఎక్కువే.ఏ కూర చేయాలన్నా తాలింపులో చిటికెడు పసుపు వేయాల్సిందే. ఇక పులిహోర, మజ్జిగ పులుసు సంగతి సరేసరి. జలుబు చేసినా, జ్వరం వచ్చినా గోరువెచ్చని పాలల్లో పసుపు పడాల్సిందే. అందుకే పసుపు అద్భుత సౌందర్య లేపనం, అంతకు మించిన ఆరోగ్య కషాయం.

ఇదిలాగ ఉండగా పాశ్చత్య కంపెనీలు ప్రస్తుతం సూపర్, ఫుడ్, మిరకిల్ స్పైస్ అంటూ ఆహారాన్ని పసుపుమయం చేస్తున్నాయి. గోల్డెన్ మిల్క్ పేరుతో పాలే కాదు కాఫీ, టీ, స్మూత్, ఐస్‌క్రీమ్, బన్, బ్రెడ్, కుకీస్, చాకలెట్స్, నెయ్యి, తేనె ఇలా అన్నిటినీ పసుపు కలిపి తయారు చేస్తున్నారు. ఇంట్లో చేసుకునేవి సరేసరి. అన్నం, కూరల్లో మనలా ఓ చిటికెడు కాదు, స్పూన్లకొద్దీ పసుపు వేసుకుని తినేస్తున్నారు, తాగేస్తున్నారు. మొత్తం మీద పసుపు ఓ క్రేజీ ఫుడ్‌గా మారిందిక్కడ. దాంతో ప్రపంచ వ్యాప్తంగా 80 శాతందేశాల్లో పసుపుని శాగు చేయడం మొదలుపెట్టారు. అయితే ఉత్పత్తిలోనూ, వాడుకలోనూ ఇప్పటికీ ప్రథమస్థానం మన దేశానిదే. దీని స్వస్థలం దక్షిణ భారతదేశానిదే అయినప్పటికీ అందరికన్నా కశ్మీరీ ముస్లింలు పసుపుని ఆహారం, ఆరోగ్యం కోసం ఎక్కువగా వాడడం విశేషం. అయితే ఫాస్ట్‌ఫుడ్స్ పుణ్యమా అని మన దేశంలో పసుపు వాడకం తగ్గడం వల్లనే మధుమేహం బాగా పెరిగిందని భారతీయ శాస్త్రవేత్త 'గార్గ్' పరిశీలనలో తేలింది. ఇన్ని లాభాలున్నందున వల్ల పసుపు తినడంటూ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

'గంజి' నాగరికులు వాడే పదం 'సూప్' :

అమ్మమ్మ కాలం నాటి 'గంజినీళ్ళే' నేటి 'సూపునీళ్ళు' ఒకప్పుడు తినడానికి ఏమిలేని పేదవాళ్లు కాసిన నూనల్లో నీళ్లు పోసి గంజిలా కాచుకుని తాగి కడుపు నింపుకునే వారు. సరిగ్గా ఈ కారణంతోనే అది కాస్తా మళ్లీ సూపు రూపంలో టేబుల్ మీదకొచ్చింది. ఒకప్పుడు జలుబు చేసినా, జ్వరమొచ్చి అరగనట్లు అనిపించినా అమ్మమ్మలు మిరియాలు దట్టించిన రసం తాగమనేవారు. ఒక రకంగా అదీ సూపే, అటుచేదు నోటికి రుచిగానూ ఉంటుంది. ఇటు ఆ మిరియాల ఘాటు పొట్టనీ బాగు చేస్తుంది. చలికాలంలో గుమ్మడి, సొరకాయ, టమోట, మునగ వంటి కూరగాయలతో చేసే చారు తాగడం దక్షిణాది రాష్ట్రాల్లో వాడుకలో ఉంది. ఇందులో కొబ్బరిపాలు, పప్పులు, ఇతర కూరగాయల ముక్కలు, మిరియాలు, లవంగాలు, చెక్క వంటి మసాలా దినుసులనూ కలుపుతుంటారు. మటన్ ముక్కల్నీ, ఎముకల్నీ కొత్తిమీర, పుదీనా వంటి ఔషధ మొక్కల్ని కలిపి బాగా మరిగించి చేసే మటన్ పాయా లేదా షోర్బా వాడకం మొగల్స్ కాలం నుంచీ వాడుకలో ఉంది. ఎముక వ్యాధులూ, గాయాలూ, రక్తహీనత మొదలైన వ్యాధులతో బాధపడే వారికి కొన్ని నెలల పాటు దీన్ని ఇస్తుంటారు. దీన్ని తయారీ ప్రాంతాన్ని బట్టి మారుతుంది. ఉలవల్ని ఉడికించిన నీళ్లలో చింత పండు వేసుకొని చిక్కగా కాచే ఉలవచారు కూడా ఓ సూపే. కొంకిణీ తీరంలో పచ్చిమామిడికాయ రసం, కర్ణాటక వారు చేసుకునే కోకమ్ రసం ఇలా ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన ద్రవహారాన్ని జీర్ణశక్తి కోసం తీసుకోవడం వాడుకలో ఉంది. వీటిల్లో కొన్నింటిని నేరుగా తాగితే, మరి కొన్నింటిని అన్నంలో కలుపుకుని తింటుంటారు. స్థూలంగా ఇవన్నీ సూప్స్ కిందకే వస్తాయి.

సూప్‌లో నీటి శాతం ఎక్కువగా ఉండడంతో పోష కాలన్నీ ఒంటికి పట్టి చర్మం తాజాగా ఉంటుంది.

భోజనానికి ముందు దీనినితీసుకోవడం వల్ల అందులోని సుగంధ ద్రవ్యాలు జీర్ణవ్యవస్థని మేల్కొలిపి చక్కగా పనిచేసేలా చేస్తాయి. కూరగాయలు, మటన్, చికెన్, చిక్కుళ్లు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, చిరుధాన్యాలు, మొక్కజొన్న ఇలా భిన్న పదార్థాలను ఉడికించి సూప్ చేస్తుంటారు. అందులో వాడే వాటిని బట్టి వాటిల్లో అన్ని రకాల ఖనిజాలు, విటమిన్లూ, ప్రొటీన్లు, పీచు లభ్యమవుతాయి. ఇవి జీర్ణశక్తిని పెంచి మలబద్ధకం లేకుండా చేస్తాయి. ముఖ్యంగా కూరగాయల్ని ఉడికించి చేసే సూపు ఆరోగ్యానికి ఎంతో మంచిది. అంటే 'సూప్' మనం ఎరగనిదీ రుచి చూడనిదీ ఏమికాదు. క్రీ.పూ.20వ శతాబ్దం నుంచీ వాడుకలో ఉన్నదే. నేడు అది అనేక రుచుల్ని సంతరించుకుని రెడీమెడ్ ప్యాకెట్లలోనూ, హోటళ్లలోనూ దొరుకుతుంది.

సేంద్రీయ వ్యవసాయం :

సేంద్రీయ వ్యవసాయం ఒక ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతి. ఇది త్వరితగతిన వ్యవసాయ పద్ధతులను మార్చడానికి 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైంది. వివిధ సేంద్రీయ వ్యవసాయ సంస్థలచే అభివృద్ధి చెందుతోంది. కంపోస్టు ఎరువు, ఆకుపచ్చ ఎరువు, పంట భ్రమణంమరియు సహచర నాటడం వంటి పద్ధతులపై స్థలాల ప్రాముఖ్యత వంటి సేంద్రీయ మూలం యొక్క ఎరువుల మీద ఆధారపడుతుంది. ఇందులో సింథటిక్ ఎరువులు, పురుగులమందులు వినియోగించరు. ఈ వ్యవసాయంలో ఆరోగ్యం, ఆహార భద్రత, స్వయం సమృద్ధి, స్వయంప్రతిపత్తి లాంటి ప్రయోజనాలుంటాయి. ఇందులో 1990 నుండి సేంద్రీయ ఆహారం మరియు ఇతర ఉత్పత్తుల మార్కెట్ వేగంగా పెరిగి 2012లో ప్రపంచవ్యాప్తంగా 63 బిలియన్లకు చేరుకుంది.

గత కొంతకాలంగా సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు, పండ్లసాగు, పెసలు, మినుములు, సెనగలు, కునుములు, తైదలు వంటివన్నీ ఎప్పటినుంచో పండిస్తున్నదే. వాటితో పాటు రాగులు, సజ్జలు, జొన్నలు, సామలు, పరిగెలు, ఊదల్లాంటి చిరుధాన్యాలు పండించడమే తమ లక్ష్యం అంటూ రైతుల్లో ఆసక్తి పెరుగుతుంది. వినియోగదారులు మక్కువ చూపుతుండటంతో అనేక మంది ఇదేబాట పడుతున్నారు. విస్తరిస్తున్న సేద్యం నేపథ్యంగా దళారులకు దూరం జరుగుతూ సొంతంగానే మార్కెట్ అవకాశాలు సృష్టించుకుంటున్నారు.

జడ్బీఎన్ఎఫ్‌పై ప్రచారం :

ప్రభుత్వం పెట్టుబడి లేని ప్రకృతి సేద్య విధానం (జడ్బీఎన్ఎఫ్)పై విస్తృత ప్రచారంతో పాటు శిక్షణ ఇస్తుంది. 2016-17 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 704 గ్రామాల్లో 40,656 మంది రైతులతో సాగు ప్రారంభించగా 2017-18 నాటికి 972 గ్రామాల్లో 1.63 లక్షల మందికి విస్తరించినట్లు స్పష్టం చేసింది. 2018-19 ఆఖరుకు 5.23లక్షల మంది రైతులు ఈ విధానంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది.

సేంద్రీయ ఉత్పత్తుల కొనుగోలుకు ఆర్గానిక్ దుకాణాలతో పాటు పట్టణ వినియోగదారులు ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే పురుగు మందులు వాడి పండించే పంటలతో పోలిస్తే ఈ విధానంలో దిగుబడులు తక్కువగానే వస్తున్నాయి. నష్టాలు వచ్చినా భరించగలమనే పెద్ద రైతులు, విద్యావంతులే ఇటువైపు ఆసక్తి చూపుతున్నారు. సామాజిక మాధ్యమాల సాయంతో తెగుళ్ల నాయంత్రణకు ఎలాంటి మందులు వాడాలని తీరును తెలుసుకొని అగ్ని, నామాస్త్రం, వేప, నువ్వుల నూనెలనే పిచికారీ చేసి ఈ పంటలను పండిస్తున్నారు.

ప్రకాశం జిల్లా రైతులు కూరగాయలతో పాటు బొప్పాయి, వరి, కంది, శనగ, మినుములు సొంతగానే విక్రయిస్తున్నారు. పప్పు గుళ్లు చేయించి అమ్మడం వల్ల అదనపు ధర లభిస్తుందని, అలాగే బెంగళూరు, హైదరాబాదు ప్రాంతాల వారు వాటిని ఎక్కువగా తీసుకెళ్తున్నారని తెలిపారు. అయితే ఆర్గానిక్ దుకాణాల నుంచి డిమాండున్నా తమ వద్దకేవచ్చే వినియోగదారులకే

ప్రాధాన్యంఇస్తున్నామంటున్నారు. ఈ విధానంలో విత్తనాలు, కూలీల ఖర్చు మినహాయిస్తే పెద్దగా పెట్టుబడి అవసరం లేదన్నారు. పురుగు మందులు వాడకపోవడం వల్ల కూరగాయ పంటల్లో దిగుబడులు తక్కువగానే ఉన్నాయని వీరు పేర్కొంటున్నారు.

పలురకాల ఎరువులు, రసాయనాలతో పండిస్తున్న పంటలవల్ల అనేక ఆనారోగ్యాల బారిన పడుతున్నాం. అందుకే సేంద్రీయ పద్ధతిలో పండిస్తున్న ఈ చిరు ధాన్యాలను పంపిణీ చేసి, ఆరోగ్యాన్ని కాపాడాలనేదే మా ప్రయత్నం. ఈ పని ఎప్పుడో చేయాల్సింది కాని ఇప్పుడిప్పుడే వీటికి ఆదరణ పెరుగుతుంది. మా వంతుగా మేం కూడా అవగాహన అందించేందుకు ప్రయత్నిస్తున్నాం అని చెబుతోంది ''భారత చిరుధాన్యాల చెల్లెండ్ల కమిటీ'' సభ్యులు. దీన్ని తెలంగాణ సంగారెడ్డి జిల్లా జహిరాబాద్‌లో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) ఏర్పాటు చేసింది. పోషకాలు మెండుగా ఉండే చిరుధాన్యాల పంటల సాగును ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 2012లో ఈ కమిటీ ప్రారంభమైంది. మొదట్లో ఇది ఆ గ్రామాలకు మాత్రమే పరిమితం. 32 గ్రామాల్లో పన్నెండు వందల మంది సభ్యులుమాత్రమే ఉండేవారు. ఇప్పుడు ఈ మహిళల సంఖ్య పెరిగింది. చిరుధాన్యాల సాగుతో పాటు వాటి ప్రాముఖ్యాన్ని వీళ్లు మిగితా రాష్ట్రాల్లోని రైతులకు వివరిస్తున్నారు. ఇప్పటికీ పలు రాష్ట్రాల్లో ఈ పంటల సాగు, వాటి ఉపయోగాలపై సమావేశాలు, సదస్సులు నిర్వహించారు, నిర్వహిస్తున్నారు. అలా ఈ కమిటీ చెల్లెండ్ల సంఖ్య ప్రస్తుతం ఆరు వేలకు చేరింది. జాతీయ స్థాయి గుర్తింపు కూడా తెచ్చుకున్నారు.

వీరు సేంద్రీయ పద్ధతిలో చిరుధాన్యాలను పండించడమే కాకుండా అందుకు అవసరమైన ఎరువులు కూడా వీళ్లే తయారు చేసుకుంటారు. ఇలా పండించిన పంటల్ని స్థానికంనే కాకుండా హైదరాబాద్‌లోనూ విక్రయిస్తారు. వీరు వీటితో ఎలాంటి పదార్థాలు చేసుకోవచ్చో వివరిస్తూ కేక్‌లు, బిస్కెట్లు, అటుకుల్లాంటి వాటిని తయారు చేసి మరీ అమ్ముతున్నారు. చిరుధాన్యాల్ని పండించడం సులువు, పెట్టుబడిచాలా తక్కువ, ఒకవేళ ఏదైనా సమస్య ఎదురై పంటరాకపోయినా నష్టం చాలా తక్కువ, శ్రమ తక్కువ, లాభాలు ఎక్కువ. ఇతర జీవరాశులకు మేత దొరికి పరోక్షంగా పర్యావరణానికి కూడా మేలు చేసిన వాళ్లమవుతాం. అందుకే రైతులకే కాదు, ఇతర మహిళలు, స్వయంసహాయక బృందాల్ని కూడా ఇటువైపు రమ్మంటూ ప్రోత్సహిస్తూ కాలేజీలకు, స్కూళ్ళకు వెళ్లి చిరుధాన్యాలు తినడం వల్ల కలిగే లాభాల్ని వివరిస్తున్నారీ సంఘ సభ్యులు.

లాన్సెట్ మెడికల్ జర్నల్ నివేదిక :

మనిషి జీవన శైలితో పాటే ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. మాంసాహారాన్ని విపరీతంగా వినియోగిస్తున్నాం. శృతిమించిన శుద్ధి చేసిన ఆహారం, నూనెలు, వేపుళ్లను విరివిగా వాడుతున్నాం. గింజలు, పండ్లు, కూరగాయలు, దినుసులతో కూడిన సమతుల ఆహారానికి దూరమయ్యాం. దీనివల్ల శరీరానికి అవసరమైన పోషకాల్ని అందించలేకపోతున్నాం. మాంసం అతి వినియోగం వల్ల మన శరీరంతో పాటే ప్రపంచ పర్యావరణానికి చేటు తెస్తున్నాం. దీనివల్ల భూగోళానికి పెను ముప్పు తప్పదని, మనిషి ఆహారపు అలవాట్లను తక్షణం మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందని ''లాన్సెట్ మెడికల్ జర్నల్'' ప్రమాద ఘటికలు వినిపించింది. 2050 నాటికి ప్రపంచ జనాభా వెయ్యి కోట్లకు చేరుకుంటుందని, వారందరికి తిండిపెట్టాలన్నా, వాతావరణ మార్పుల్ని అరికట్టాలన్నా మానవాళి తక్షణం స్పందించాల్సిన అవసరం ఉందంటుంది. మనిషి ఆహారపు అలవాట్లను మార్చుకుని తనకుతాను హాని చేసుకుంటున్నాడు. ప్రపంచానికీ ముప్పు తెస్తున్నాడు. కొత్త తరహా ఆహారపు అలవాట్లతో మనిషి ఎలాంటి అనర్థాలకు కొనితెచ్చుకుంటుందీ ''లాన్సెట్ మెడికల్ జర్నల్'' కళ్లకు కట్టింది. ఈ అనవసర ప్రమాదాల నుంచి తప్పించుకోవాలంటే ఇప్పడున్న ఆహారపు అలవాట్లను సంపూర్ణంగా మార్చుకోవాలని విస్పష్ట హెచ్చరిక

చేసింది. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లకు సంబంధించి లాన్సెట్ తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. "ఈట్-లాన్సెట్" కమీషన్ అందించిన వివరాలతో ఈ నివేదికను వెలువరించింది. 16 దేశాలకు చెందిన 37మంది శాస్త్ర సాంకేతిక నిపుణులతో మూడేళ్ళపాటు పనిచేసి ఆ సంస్థ ఈ నివేదిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న ఆహారపు అలవాట్లు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, వాతావరణ మార్పులకు (క్లైయిమెట్ ఛేంజ్) అవే ప్రధాన కారణమని గుర్తుచేసింది. ఈ అలవాట్లే ప్రపంచ మానవాళిని, నాగరికతను ప్రమాదంలోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. మాంసం, పాల పదార్థాలు (డెయిరీ) వినియోగాన్ని గణనీయంగా తగ్గించి, శాఖాహార వినియోగాన్ని బాగా పెంచుకోవాని నివేదిక స్పష్టం చేసింది. భూమండలంపై ఉన్న సహజ వనరుల సమతౌల్యాన్ని కాపాడుకోలేకపోతే జనాభాకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం సాధ్యంకాదని హెచ్చరించింది.

వీటన్నింటిని చూస్తేంటే పట్టణ, గ్రామీణుల్లో ఈ మధ్యనే సేంద్రియ ఉత్పత్తులు, సేంద్రీయ వ్యవసాయంపై కొంత మట్టుకు అవగాహన కలుగుతుంది. దీన్ని ఇంకా కొంత ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం 2018 "పద్మ శ్రీ అవార్డు"ను రైతునేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు "యడ్లపల్లి వెంకటేశ్వరరావు"కు దక్కడం తెలుగు రాష్ట్రాల రైతాంగానికి శుభసూచికం. వీరు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారోత్పత్తుల దిగుబడికి ఆయన చేస్తున్న నిరంతర కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది.

నేడు పెరుగుతున్న నగరీకరణ, పట్టణీకరణ వ్యామోహం, వాతావరణ కాలుష్యాలు, మితిమీరిన రసాయనాలు వాడడకం, వర్షాభావ పరిస్థితులు, పల్లె జీవనం పట్ల పెరుగుతున్న ఆధునిక మానవ జీవితాన్ని అతలాకుతలం చేస్తుంది. దీనికితోడు ప్రపంచీకరణ ప్రభావం కూడా మానవ జీవనంపై పెను ప్రభావాన్ని చూపుతుంది. ఈ నేపథ్యంలో జానపద సంస్కృతి, ఆహారం, సేంద్రీయ వ్యవసాయం మీద విస్తృతంగా పరిశోధనలు జరిగి రేపటి తరానికి అందించాల్సిన అవసరం ఉందని ఆశిస్తున్నాను.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

మరణానంతర జీవితం నవల – దోపిడీ స్వభావం

– డా॥. పి. విశ్వప్రసాదు, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కరీంనగర్.

పుట్టుక చావుల మధ్య జీవితాన్ని వర్ణించేది నవల. వ్యక్తిగత కుటుంబ సామాజిక అంశాలను రచయిత ఒక ప్రత్యేకమైన ప్రయోజనాన్ని పొందేందుకు నవలగా రూపొందిస్తాడు. నిజాయితీ గల రచయిత తాను సమ కాలీన ప్రపంచంలో చూస్తున్న ప్రతి సూక్ష్మ అంశాన్ని తాను ఏ ప్రయోజనాన్ని ఆశించి నవలలో చూపెట్టాలి అను కుంటాడో, దాన్ని ఎలాంటి సంకోచం మొహమాటం లేకుండా చూపుతాడు. వాస్తవిక జీవితం ప్రధానంగా ఉన్న నవలలో జీవితంలోని అన్ని రకాల కోణాలు ఆవిష్కృతమవుతాయి. దీన్ని పాఠకుడు సరిగ్గా అందు కునేందుకు నవలను జాగ్రత్తగా మొదలు పెట్టి అంతే జాగ్రత్తగా ముగిస్తాడు. నవల్లో కనిపించే ఏ సన్నివేశానికి పాఠకుడు విముక్తుడు కాకుండా దాని అనివార్యతను తను తప్పనిసరిగా గుర్తించేందుకు చిత్రీకరణ కోసం అయా సన్నివేశాలను చాలా లోతుగా అధ్యయనం చేసి మరీ బిగిస్తాడు. సమకాలీన సమాజానికి ప్రతినిధిగా ఉన్న వ్యక్తి తన జీవిత అనుభవాన్ని నవల ఇచ్చే అనుభవంతో తూకం వేసుకుంటే తప్ప నవల నాకేం చెప్పింది? అనేది అర్థం చేసుకోలేడు. నవల రాసేందుకు రచయితకు ఎంత నిజాయితీ అవసరమో చదివి అర్థం చేసుకునేందుకు పాఠకునికి అంతే అవసరం.

ఈ అవగాహనతో మరణానంతర జీవితం అనే నవలను పరిశీలిస్తే ఈ నవలలో ఒక పాత్ర "పెందలకడ లేచిన పక్షికి ఆహారం దొరుకుతుంది." "వేట నాదే - మాంసమూ నాదే" అన్న వాక్యాల నడుమ విశ్లేషించు కోవచ్చు. జీవితంలోని ప్రతి క్షణం వ్యాపారం ఐపోయాక లాభ నష్టాలను బేరీజు వేసుకునే సంబంధాలు ఉండడం సహజం. ఎలాగైనా బ్రతికేయగలను అనుకొనేవారు కేవలం బ్రతికేందుకు ఆలోచిస్తారు కానీ జీవించడం గూర్చి కాదు. లేని అవసరాన్ని కల్పించి, లేని భయాన్ని సృష్టించి, తను తప్ప వారికి వేరే మార్గం లేదని చుట్టూ వలలు పన్ని, ఎదుటివారి అనహాయ క్షణాల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని వారిని భ్రమింప చేస్తారు. తనకు ఎదురవు తున్న సమస్యలను పరిష్కరించే ఆలోచనలు లేక, అవకాశం లేక తప్పనిసరి పరిస్థితిలో తెలిసో తెలియకో ఎదుటి వారిపై ఆధారపడే దురదృష్టవంతుల కొరకు పెందలకడ లేచి ఆహారం కోసం బయలుదేరే వారి గురించే ఈ నవల.

అనుభవాల అధ్యయనమే వ్యక్తిత్వం కాబట్టి, ఈ నవలలో ప్రతి పాత్ర ప్రత్యేకమైన వ్యక్తిత్వంతో ఉన్నట్లు కనిపిస్తుంది. నవల ప్రారంభం నుంచి చివరి వరకు ఏ పాత్ర కూడా తమ నిజమైన జీవితం నుండి అంగుళం కూడా జరిగినట్లు కనిపించదు. ఏమాత్రం పరివర్తనం లేని పాత్రలు తమ స్వీయ ఆలోచనలపై కచ్చితమైన అభి ప్రాయాలు ఉన్నట్లు కనిపిస్తుంది.

స్వప్న, సురేందర్ రెడ్డిలు భార్యాభర్తలు. వీరు కాక సుమారు 18 ప్రధాన పాత్రలు ఇందులో కనిపిస్తాయి. ఈ పద్దెనిమిది పాత్రలను రచయిత వెంటబడి వెంటబడి చిత్రించినట్లు కనిపిస్తుంది. వంచన దృష్టితో, కుట్ర కుతంత్రాలతో ఆలోచించడం, ఎదుటి వ్యక్తి రక్త సంబంధీకుడైనా, ఎవరైనా ఎలాంటి సందర్భంలోనూ సానుభూతి ప్రకటించకపోవడం, ప్రతి నిమిషాన్ని, సంద ర్భాన్ని, అవసరాన్ని కేవలం డబ్బుతో మాత్రమే లెక్కగట్టడం, అధికారంతో బెదిరించడం, నమ్మకాలతో భయపెట్టడం, అసహాయతను క్యాష్ చేసుకోవడం ఇందులో ప్రధానంగా కనిపిస్తాయి. ఆలోచనల్లో, మాటల్లో, చేతల్లో, ఎక్కడా స్వచ్ఛత కనిపించదు. వ్యక్తుల చేతుల్లో పాడైపోయిన వ్యవస్థలు, అలాగే వ్యవస్థలు పాడు చేసిన వ్యక్తులు, పోలీసులు, డాక్టర్లు, లాయర్లు, పురోహితులు వీరే కాక

కాష్టంలో బొగ్గులు ఏరుకునే అతి సామాన్యుల వరకూ అందరూ పెండలకదే లేచినట్లు కనబడతారు. దోచుకోగలిగిన వాళ్ళందరూ, దోచుకోగలిగిన ప్రతిసారీ, ప్రతి చోటా, దోచుకోవడానికి అనుకూలంగా ఉన్న వాళ్లందర్నీ దోచుకుంటారు. ఇది ఇందులోని సూత్రం.

ఇందులో రచయిత పాత్రల పరిచయంలో ఎలాంటి సంకోచం మొహమాటాన్ని చూపడు. ఆ పాత్ర ఎలా ఉందో, ఏం చేస్తుందో, ఏం ఆలోచిస్తున్నదో కూడా ముందే చెప్తాడు. పాత్ర పరిచయంతోనే ముందే ఆ పాత్రపై సరైన అవగాహన కుదుర్చుకునేటట్లు చేస్తాడు. పొరపాటున పాఠకుడు ఆ పాత్రను సానుభూతితో చూస్తున్నాడేమో అనే అనుమానం వస్తే, దానికి తగినట్లుగా ఆ పాత్ర ఎక్కడన్నా ప్రవర్తిస్తే, సరాసరి తానే ప్రవేశించి ఆలోచనను సరిచేస్తాడు. అటు ఇటు పూర్తిగా కంట్రోల్ చేస్తాడు.. ప్రతి పాత్ర స్వభావాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటారు. అన్నీ పాత్రలు వేట నాదే మాంసము నాదే అని ఆలోచిస్తాయి. ఆ వేట మాంసం స్వప్న సురేందర్ రెడ్డి.

ఈ నవలలో సంభాషణలు అత్యంత సహజంగా నడుస్తుంటాయి. ఎదుటి వారి ఆలోచనల్ని అంచనా వేసే క్రమంలో వికట హాస్యం, విషాద హాస్యం పాఠకుల్ని కదలనీయకుండా చేస్తుంది. స్వప్న తన ప్రమేయంతో జరుగుతున్న ప్రతి సంఘటనను లోతుగా పరీక్షించే విషాద హాస్యాన్ని ప్రకటిస్తుంది. అదే క్రమంలో మిగతా పాత్రలన్నీ దీనికి విరుద్ధంగా ఒకరినొకరు మోసం చేసుకునే సందర్భంలో ఎదుటి వారిపై వికట హాస్యం ప్రదర్శిస్తారు. ఇది అత్యంత జుగుప్స తెప్పిస్తుంది.

నవల ప్రారంభంలోనే రెడ్డికి యాక్సిడెంట్ అవుతుంది. అతడు మరణిస్తాడు. అక్కడి నుంచి కథ మలుపు తీసుకుంటుంది. ప్రైవేట్ ఆస్పత్రికి తర్వాత గాంధీ హాస్పిటల్ కి వెళ్తుంది. పోలీస్ స్టేషన్, మార్చురీ నుండి బయటపడ్డ సురేందర్ రెడ్డి శవం లాయర్ చేతుల్లో పడుతుంది. ఆక్సిడెంట్ కాబట్టి నష్టపరిహారం కోసం కోర్టు చుట్టూ తిరుగుతుంది. చివరికి గోడ మీద ఫోటో అవుతుంది. ఇది కథ. ఇందులో ముందుగా చెప్పుకున్న పెండలకడ లేచిన పక్షులు గుంపులు గుంపులుగా భార్య అయిన స్వప్న పైన పడతాయి. సింగిల్ వుమెన్ గా వాటన్నిటినీ తరిమి, వ్యక్తిత్వమే జీవితానికి గీటురాయి అని నిరూపించిన చూపించేది ఈ నవల.

స్వప్న సురేందర్ రెడ్డి లు చిన్నప్పటినుంచి క్లాస్ మేట్స్. కొన్ని పరిస్థితుల కారణంగా అదృష్టం కొద్దీ స్వప్న వాళ్ళ నాన్న శ్రీమంతుడు అవుతాడు. సురేందర్ రెడ్డి వాళ్ళు ఉన్నది కూడా పోగొట్టుకుంటారు. ఈ ఘటన వారిపై ఏమాత్రం ప్రభావం చూపదు. కానీ స్వప్న వాళ్ళ కుటుంబానికి ఇది నచ్చదు. స్వప్న మొండితనంతో సురేందర్ రెడ్డిని పెళ్లి చేసుకొని ఇంటికి దూరమవుతుంది.

మధ్యలోనే చదువు ఆగిపోయినా సురేందర్ రెడ్డికి స్వప్నతో వివాహం కలలోని దేవతతో జరిగినట్లు అనిపిస్తుంది. ఆ కల కరిగి పోకుండా ఉండేందుకు స్వప్నను అపురూపంగా ప్రేమగా చూసుకుంటాడు. సురేందర్ రెడ్డి జీవితంలో కూడా తన కష్టాలను ఎవ్వరితోనూ పంచుకోడు, అందుకే వాచ్‌మెన్‌గా ఉద్యోగం చేస్తూ ప్రైవేటుగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష రాసి పెద్ద ఉద్యోగం సంపాదించే క్రమాన్ని కనీసం భార్యతోనైనా పంచుకోడు. యాక్సిడెంట్ అయి సురేందర్ రెడ్డి చనిపోతాడు. మార్చురీ ముందు తన భర్త శవాన్ని తన కంటే ముందే తమకని పోటీ పడుతున్న లాయర్లను చూసేసరికి లోకం పూర్తిగా అర్థమవుతుంది స్వప్నకు. అక్కడి నుండి ఆమె భర్త ప్రేమ ద్వారా కాకుండా తన కళ్ల ద్వారా లోకాన్ని చూస్తుంది. ఒకవేళ చనిపోయింది తన భర్త అయితే లాయర్ల నుండి ఎలా విడిపించుకోవాలని ఆమెకు అర్థం కాదు. అలా అర్థం కానీ ఒక పజిల్ ని క్రియేట్ చేసి పనిలోకి దిగుతారు పెండలకడే లేచేవారు. వీళ్ళపని సౌందర్యం ఎక్కడుంది అంటే ఎదుటి వారు తామే పరిస్థితుల్లో ఉన్నామో అర్థం చేసుకోక మునుపే అలా అడ్వాంటేజ్ తీసుకుంటారు.

సురేందర్ రెడ్డి మంగళవారం చనిపోయాడు కాబట్టి బ్రాహ్మణులు రంగప్రవేశం చేస్తారు. ఇది స్వప్నకు నచ్చదు. బతికున్నంత వరకు రాత్రింబగళ్ళు తనవారి కోసం కష్ట పడిన వారు చనిపోయాక మాత్రం ఎందుకు సాధిస్తారు. పైగా తాను లేడు కాబట్టి ఏదో విధంగా తన వాళ్లకు సహాయపడాలని అనుకుంటాడు. చనిపోకుండా బతికించుకునే వాళ్ళు ఆ మనిషి శరీరాన్ని ఆత్మను బ్రాహ్మణులకు ఇచ్చి డబ్బులు ఇచ్చి తరిమేయ్యాలని అనుకోవడం, ఖూనీ చేయించాలనుకోవడమే కదా, డబ్బు తీసుకుని ఆత్మను చంపేందుకే బ్రాహ్మణులు తయారై ఉన్నారు అని తార్కికంగా ఆలోచిస్తుంది. ఈ సందర్భంలో తనకు సహాయం చేసేందుకు వచ్చిన వారందరికీ ఏదో లాభం లేకుండా ఎలా ఉంటుందనే ఆలోచిస్తుంది. రేపు తను ఏదైనా ప్రమాదంలో పడితే పిల్లల పరిస్థితి ఏంటి అని ఒంటరి మహిళకు సహజంగా కలిగే దిగులు ఆవరిస్తుంది. అయినా మనుషులు మానవత్వంతో ఉంటే భయపడ్డం అర్థం లేదు అని ఎదుటివారి గురించి మంచిగానే ఆలోచిస్తుంది.

స్మశానంలో అస్తికలు తీసే రోజు భయంకరంగా పంతులు మంత్రాలు చదువుతూ ఉంటారు ఎలాగైనా రెడ్డి ఆత్మను పరలోకాలకు పంపించే ఎంతవరకు ఆగేలా కనిపించడం లేదు. ఇదంతా చూస్తున్న స్వప్నకు అసలు తన భర్త చనిపోలేదని తిరిగి వస్తాడని ఒకసారి ఊహించుకొని మనిషి బూడిద అవుతాడు కానీ ప్రేమ బుగై పోదు. ఈ పంతులు మంత్రాలు చదివినా ప్రేమను మాత్రం చంపలేడు అనుకుంటుంది. మృతుడి కోరికల్ని తీర్చి పైకి పంపించి సాధ్యమైనంత ఎక్కువ మొత్తంలో డబ్బులు లాగుదామనే పంతుళ్ల చర్యలను గమనించి మృతుడికి జీవితానికి మించిన కోరికే ఉంటుంది, అది తీర్చడం ఎవరివల్లా కాదు. క్రమంగా అతని ఆత్మ గాల్లో తిరుగుతూ ఉంటుంది. తిరగనివ్వండి. నా వుచ్ఛ్వాస నిశ్వాసాల్లో ఉంటారు, అంతకంటే కావల్సిందేముంది అనుకుంటుంది ఈ ఆలోచన పాఠకులకు సరికొత్తగా కనిపిస్తుంది. ఆత్మను విముక్తి చేయకుంటే గాల్లో దయ్యమై తిరుగుతుందనే ఒక తిరుగులేని భయాన్ని, అనుమానాన్ని బాధితుల్లో సృష్టించి మళ్లీ దాన్ని పరలోకంలోకి పంపే ఏర్పాటు చేయడం ఇదంతా తార్కికంగా నిలబడనట్లు కనిపిస్తుంది స్వప్నకు. పైగా తన ఉచ్ఛ్వాస నిశ్వాసల్లో భర్త జీవిస్తాడని చెప్పడంలో ఉదాత్తత కనిపిస్తుంది. సురేందర్ రెడ్డి స్నేహితుడు తనకు సురేందర్ రెడ్డి లక్ష రూపాయలు ఇవ్వాల్సి ఉంది అనగా స్నేహితునితో స్వప్న 'మనుషులు మిగలరు, మాట మిగులుతుంది, మంచి నిలుస్తుంది ఆ మంచి నీకు కావలసినంత ఉంది, నిన్ను ఆ భగవంతుడే కాపాడుతాడు' అంటుంది. ఇంతమంది తనను వెంటాడుతున్నా, ధైర్యంగా నిలుస్తుంది స్వప్న. ప్రవాహంలో కొట్టుకుపోతున్న వాళ్ళు పాములనైనా ఆధారం చేసుకుని బయటపడాలి అనుకుంటారు అంటుంది.

కర్మకాండలు పూర్తయ్యాక అటు పుట్టింటి వాళ్ళు ఇటు అత్తమామలు స్వప్నను నిరాదరణ చేస్తారు. సురేందర్ రెడ్డి యాక్సిడెంటు ద్వారా రావాల్సిన డబ్బు కోర్టు లిటిగేషన్లో ఉండగా, అన్నా వదినలు అత్తమామలు స్వప్నను భర్తను మింగిన పిశాచితో పోల్చుతారు. ఒంటరి అవుతుంది స్వప్న. లాయర్లు డబ్బు కోసం ఇబ్బంది పెట్టగా సొంత కాళ్లపై నిలబడి ఎంబ్రాయిడరీ పనిలో మునిగిపోతుంది. మెల్లగా వ్యాపారాన్ని పెంచుకుంటుంది. ఏ పరిస్థితుల్లోనైనా తన వ్యక్తిత్వాన్ని హీనపరిచే పని చేసేందుకు ఒప్పుకోదు. ఆ మాటకొస్తే ఎప్పుడు ఎవరి విషయంలోనూ దారులు మూసుకుపోవు అన్ని దారులు తెరిచే ఉంటాయి. ఏ దారిలో వెళ్లాలి అన్నదే సమస్య. అదే ఆ వ్యక్తి వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. వ్యక్తిత్వం నిలుపుకోకుండా బ్రతకడం కంటే చావడం మేలు అనిపించింది అని తన భర్త నుంచి తన పిల్లలకు వారసత్వంగా లభించినది వ్యక్తిత్వమే అని భావించి దాన్ని చంపుకుంటే భర్తను చంపుకున్నట్టే. ఆ పని బతికుండగా చేయనని తీర్మానించుకుంటుంది.

సురేందర్ రెడ్డి కేసు ద్వారా వచ్చే డబ్బుపై హాయిగా ఉండవచ్చని లోకం అనుకుంటుంటే, మేం మేముగా బ్రతకాలి, మా ప్రపంచం ఆయన చుట్టూ మాత్రమే ఉందనుకుంటే మేం బ్రతికినంత కాలం ఆయన పోయిన బాధ మోస్తూనే ఉండాలి. అందుకనే మా కాళ్ళ మీద మేం నిలబడాలి అనుకుంటున్నాం అంటుంది. ఏ మొండి తనంతో అయితే సురేందర్ రెడ్డిని పెళ్లి చేసుకుందో అదే మొండితనంతో జీవితాన్ని గెలిచింది స్వప్న.

రచయిత తన పాత్రలకు పేర్లు పెట్టడంలో కూడా జాగ్రత్త తీసుకున్నాడు. తేలిగ్గా మర్చిపోయే పేర్లుకాక వారి ఇంటి పేర్లతో సహా జ్ఞాపకం ఉండేటట్లు చూసుకున్నాడు. కొన్ని వారి ప్రవర్తనకు సంబంధించి నిక్ నేమ్స్ లా ఉండడం గమనించవచ్చు. టక్కర్ చంద్రశేఖర్, ఎనిశెట్టి జగదీశ్వర్. వీరిద్దరూ లాయర్లు ఇద్దరు సురేందర్ రెడ్డి యాక్సిడెంట్ కేసును నడిపిస్తారు. టక్కర్ అంటే పూర్తిగా యాక్సిడెంట్ కేసుల్లో ఉండే మతలబులు యాక్సిడెంటు చేసినవాడు, చచ్చినవాడు, చూసినవాడు. వీరి పూర్తి వివరాల ఆధారంగా తనకు ఎటువైపు లాభంగా ఉంటే అటు కేసును తిప్పి ఘటనా ఘటన సమర్థుడు. ఎనిశెట్టి జగదీశ్వర్ కూడా ఇదే పని మీద ప్రాక్టీసు చేస్తూ ఉంటాడు, ఇద్దరు మిత్రులు అయినప్పటికీ వృత్తి వైరుధ్యం ఇద్దర్ని వేరు చేస్తుంది, ప్రస్తుతం ఈ కేసు ద్వారా వచ్చే పరిహారం కోసం టక్కర్ స్వప్న వైపు నిలువగా, జగదీశ్వర్ స్వప్న వాళ్ళ అత్తమామల వైపు నిలుస్తాడు. అడ్వకేట్స్ ప్రాక్టీస్ కావాలంటే అంటే రెండు చేతుల డబ్బు సంపాదించడమే అని భావిస్తాడు. లాయర్ సంపాదించే డబ్బు వేశ్యలా వయసులో ఉన్నప్పుడు కుదరదు ముసలితనం వస్తే తప్ప నాలుగు డబ్బులు వెనకేసు కోలేడు అనుకుంటాడు. దీనికి లాయర్ వెంకటేశ్వరరావు చక్కని ఉదాహరణ. వీరిద్దరి కేసును తవ్వి, యాక్సిడెంట్ చేసిన నర్సింహులు గుర్తుపట్టలేదు. అసలైన ప్రత్యక్ష సాక్ష్యం లేనందున కేసును బలహీన పరుస్తాడు. కాంతా రావు దగ్గర 10 లక్షలు ఒక్కరోజులో సంపాదిస్తాడు. వీళ్ళు 3,4 ఏళ్లుగా సాధించలేనిది. పైగా నేనే అసలైన టక్కర్ అని వికట హాస్యము ప్రదర్శిస్తాడు వెంకటేశ్వరరావు.

బాధని చూసి దుక్క కారణంగా కాక ఆదాయంగా మార్చుకోగలడు అని రచయిత టక్కర్‌ని పరిచయం చేస్తాడు. ఎనిశెట్టి జగదీశ్వర్ స్వప్న దుఃఖాన్ని చూసి తన పార్టీని స్పీడ్ చేస్తాడు. శవంపై మీకు అధికారం ఉంటేనే రేపు పరిహారం మీకు వచ్చే అవకాశం ఉంది అంటూ రెచ్చగొడుతూ టక్కర్ వైపు చూస్తూ, కొండచిలువలా దేన్నైనా మింగేసి ఋషిలా ముఖం పెట్టుకుని తిరుగుతాడు అంటాడు. సురేందర్ రెడ్డి శవం ప్రైవేటు ఆసుపత్రి నుంచి, గాంధీ హాస్పిటల్ నుంచి, అడ్వకేట్ల చేతుల ద్వారా బ్రాహ్మణుల దిగ్బంధనంలోకి వెళ్తుంది, అక్కడ్నుంచి శవదహనం అస్థికలు గంగలో కలవడం ఇది ఒక పెద్ద కథ. దీని రచయిత అత్యంత సమర్థతతో దుక్కంతో వర్ణిస్తాడు. మూఢవిశ్వాసాలను ఏమాత్రం ఎదిరించే లేని, కదిలించే లేని, ప్రశ్నించలేని, వ్యవస్థపై జవాబు లేని ప్రశ్నలు వేసాడు. ఈ ప్రహసనంలో స్వప్న విషాద హాస్యం పాఠకులను కుదురు కోనీయదు.

తాము చేస్తున్న పనులకు అడ్డుపడినా ప్రశ్నించినా అందులోని సత్యాన్ని ప్రశ్నించినా బ్రాహ్మణుల బెదిరింపులు, శాపాలు, వారి వేషం, హుంకరింపు, పరలోకాలు ఇవన్నీ వ్యవస్థలోని అజ్ఞానాన్ని మరింతగా తేటపరుస్తాయి. గాంధీ ఆసుపత్రి మార్చురీలో నుండి మొదలవుతుంది ఈ హడావుడి. సూర్యదేవర శివానందమూర్తి వంటినిండా బూడిద రాసుకొని పూర్తిగా కాలకుండా మిగిలిపోయిన శవంలా ఉన్నాడు అని రచయిత ఇతన్ని పరిచయం చేస్తాడు. సురేందర్ రెడ్డి చనిపోయిన రోజు మంగళవారం అని అరిష్టమని అందరినీ భయ పెట్టింది ఇతడే. శాంతి చేయించాలని లేకుంటే మారు కోరుకుంటుందనీ పంతులు అడ్రస్ ఇస్తాడు. ఈ దెబ్బతో చచ్చినవాడి కోసం ఏడవాలో, బతికున్నందుకు భయపడి చావాలో తేల్చుకోలేక గింజుకు ఛస్తారు, అనుకుంటూ ఒకవేళ శాంతి జరిగితే తనకు రాబోయే సంభావన ఊహించుకుంటూ వికటంగా నవ్వుతాడు.

తెల్లారగానే పంతులు సోమయాజులు వస్తాడు. శివానందమూర్తి దైవాంశ అని అనుకుంటే సోమయాజులు సాక్షాత్తు తాను దేవుడిగా భావిస్తూ భగవంతునిగా ప్రత్యక్షమవుతాడు. అక్కడి వాతావరణాన్ని కొద్ది క్షణాల్లోనే తన అదుపులోకి తెచ్చుకుంటాడు. నీతులు చెప్పి, ధర్మబోధ చేసి, చెమట కంపు కొట్టకుండా డబ్బు వసూలు చేసుకుంటాడు. కొందరు వాళ్లకు ఏదో రహస్యం తెలుసు అని అంతా నమ్ముతారు. సోమయాజులు ఆ కోవకు చెందుతారు అంటాడు రచయిత. కరణీకం రద్దు అయినాక, వైదికం చేతకాక, శాస్త్రం పట్టు పడక బ్రాహ్మణీకం చెలాయించడానికి గుళ్లలో కుదరకపోయినా స్మశానంలో సెటిలైపోవచ్చు అనుకొని నిశ్చయించుకొని తెలివితేటలను కర్మకాండల పంతులుగా సెటిలైపోయాడు సోమయాజులు. ఆ దబాయింపుని చూసి ఆ ధోరణి చూస్తే, ఇలాంటి పంతులు ఉంటే దేశంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం రాదు పోలీసింగ్ అంతా చేతికి మట్టి అంటకుండా వాళ్లే చేయాలనిపిస్తుందని రచయిత వివరిస్తాడు.

అదృష్టం కలిసి వచ్చినా రాకపోయినా అదృష్టం కోసం మనం వెతుక్కుంటూ వెళ్ళవలసిన పనిలేదు ఎక్కడున్నా తెలివైనవాడు అదృష్టాన్ని కల్పించుకోవాలి బ్రాహ్మణుడికి ఎవడు పుట్టినా, చచ్చినా పూజలు, వ్రతాలు, భయాలు, నమ్మకాలు ఏవేవో చెప్పి సంపాదించవచ్చు అని సోమయాజులు ఆంతర్యాన్ని రచయిత తేటతెల్లం చేస్తాడు. మీసం మెలేసి మగాన్ని చూసి ఎవరు భయపడరు కానీ, పిలక జాడించే బ్రాహ్మణుని చూసి జడుసుకుని అంటూ రచయిత పంతులు బలాన్ని బయటపెడతాడు. చివర్లో కోర్టులో కూడా యాక్సిడెంటు ఈ విషయమై చెత్త పద్మ సాక్ష్యం చెల్లకుండా పంతులు శిష్యుడు సాక్ష్యమే చెల్లుతుంది. శాస్త్రాలు పురాణాలు ఏకరువు పెట్టడం అచ్చం ప్రత్యక్ష సాక్ష్యం కంటే గొప్పగా శిష్యుడి సాక్ష్యం గెలిచి, నరసింహులు మీద కేసు తప్పి, యాక్సిడెంట్ చేసిన కారు ఓనరు మీదికి మళ్ళుతుంది. యాక్సిడెంట్ చేసిన కాంతారావు ఇన్సూరెన్స్ కంపెనీలు కలిసి రెండు పార్టీలకు నష్టపరిహారం చెల్లిస్తారు. సీనియర్ లాయర్ వెంకటేశ్వర రావు ముందుగానే పెద్ద మొత్తంలో జాగ్రత్త పడగా ఇన్సూరెన్స్ డబ్బులు లాయర్లు, పార్టీలు పంచుకుంటాయి. కేసు సుఖాంతమవుతుంది. దీనికంతకు కారణం శిష్యుడి సాక్ష్యం. దీన్నే రచయిత సాక్ష్యం పంతులు బలంగా చెప్పాడా, లేదా అన్నది విషయం కాదు. సాక్ష్యం చెప్పింది పంతులు కనుక దానికి విశ్వసనీయత వచ్చింది అని తీర్పు చెప్పడం సముచితం.

పేదలు ఆకలితో మాడి, అదే వాళ్ళ కడుపులో అల్సర్ అయి ఆ అల్సర్ తోనే వాళ్ళు చస్తారని నమ్మే డాక్టర్లు ఉంటారు. ఆ ప్రైవేటు ఆసుపత్రిలో సురేందర్ రెడ్డి శవాన్ని మార్చురీకి కాక ఆపరేషన్ థియేటర్ కి తీసుకు వెళ్లడంలో శవం దోపిడీ మొదలవుతుంది. శవంలోని పనికివచ్చే భాగాలన్నీ తీసుకొని చెత్తంతా కుట్టేసి బయటకు పంపే క్రమంలో కాంతారావు దగ్గర్నుంచి డబ్బు లాగేస్తారు. అమాయకుడైన అల్లుడితో డాక్టర్ ఓనర్ మామ 'ప్రైవేట్ హాస్పిటల్ లో వచ్చిన వారికి ట్రీట్మెంట్ చేస్తారు, గవర్నమెంట్ ఆసుపత్రిలో బతికున్న వారికి మందులు ఇవ్వకుండా చంపుతారు' ఇలా ఉపదేశం చేస్తాడు.

కేసు అటు ఇటు తిరిగి చివరికి ఫోరెన్సిక్ రిపోర్ట్ దగ్గరికి వస్తుంది. జరిగింది యాక్సిడెంట్ కాదని మర్డర్ అని చెప్పేందుకు లేదా చచ్చింది మనిషి కాదు బక్కావు అని చెప్పేందుకు రెండువైపులా సిద్ధం చేసుకుంటారు ప్రొఫెసర్ రవిచందర్. లాయర్లు, ప్రొడ్యూసర్ నానా తంటాలు పడి ఒప్పించి కోర్టులో యాక్సిడెంట్ అని చెప్పించి చేయి తడుపుతారు. ఈ సందర్భంలో తను మరి అతిగా ప్రవర్తిస్తే ప్రమాదమని ఎదుటివారు పోలీసులు ప్రొడ్యూసర్ కార్పొరేట్ హాస్పిటల్ అని గమనించి కొంచెం పట్టు సడలిస్తూ రవిచందర్ 'దొంగలు, దగుల్బాజీలు ఎప్పుడు తెగేదాకా లాగరాదు, అలా లాగితే వచ్చేది ఎక్కడ పోతుందో అన్న భయం ఉంటుంది వాళ్ళకి, పైగా అలా

చేస్తే అవతలి పక్షం వారు తమ మీద కక్ష కట్టి ఏ అవినీతి నిరోధక శాఖ వాళ్లతో పట్టిస్తామంటారు' అని ప్రొఫెసర్ మనస్తత్వాన్ని చక్కగా వివరిస్తాడు రచయిత.

వీరే కాక ఎస్ఐ, కానిస్టేబుల్, చెత్త పద్మ, మార్చురీలో తోటీలు, స్వప్న తల్లిదండ్రులు అత్తమామలు, అన్నా వదినలు, చాకలి మంగలి, స్మశానంలో బొగ్గులు ఏరుకునే వారు, వంటవాళ్ళు, పేపర్ ఏజెంట్, లెక్చరర్ శంకర్, ఇలా సురేందర్ శవంతో సంబంధం ఉన్న, కొత్త సంబంధం పెట్టుకున్న వాళ్లందరూ తమ వ్యక్తిత్వాలకు ఏమాత్రం ముసుగులు వేయకుండా ప్రవర్తించారు. సురేందర్ రెడ్డి యాక్సిడెంట్ కు ముందు మాట్లాడిన టీ కొట్టు యజమాని తిరుపతి ఒక్కడే నిష్కల్మషంగా కనిపిస్తాడు అది ఒక్క క్షణం కనిపిస్తాడు నవలలో. 15 ఏండ్ల తరువాత పిల్లలకి పెండ్లిండ్లు చేసి కొత్త ఇంటికి మారిన సందర్భంలో గోడకున్న భర్త ఫోటోను కొత్త కోడలు పేపర్ వాడికి వేస్తుంటే అడ్డగించదు. గోడ మీద జ్ఞాపకాలు గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోయాయని ఇన్నేండ్లు భర్త జ్ఞాపకాలతో, ప్రేమతో పిల్లలని సరిగ్గానే పెంచి ప్రయోజకుల్ని చేశానన్న నమ్మకంతో ఉంటుంది. తనను లోకం అంతా కలిసి కష్టాలకి, బాధలకు గురి చేసినా భర్త తనకిచ్చిన పిల్లలని గొప్ప వ్యక్తిత్వంతో పెంచినాననుకునే స్వప్న ఎందరికో దీప దారి అంటాడు రచయిత నందిగం కృష్ణారావు..

ఆధార గ్రంథం :

1. మరణానంతర జీవితం (నవల) - నందిగం కృష్ణారావు.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలుగులో 'నానీ'ల రచయితలు

– డా॥. కె. కమత, సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, బద్రుకా వాణిజ్య మరియు కళల కళాశాల, కాచిగూడ.

నానీ కవిత్వం క్లుప్తమైనది. దీనికి నాలుగు పాదాలు ఒక విషయం చాలు. కాని అద్భుతమైన భావ వ్యక్తీకరణ వుంటుంది. ఆధునిక తెలుగు సాహిత్యంలో నానీకంటే ముందు ఎన్నో వచన ప్రక్రియలు వచ్చాయి. నానీ అలాగే సూక్ష్మంలో మోక్షంలా చిట్టి పొట్టి పాదాలతో కవిత్వ ప్రక్రియలు కూడా వచ్చాయి. కానీ ఏ ప్రక్రియ కూడా 'నానీ'లా నిలదొక్కుకొని నిలిచింది లేదు. ఇది అంత సులభంగా నిలబడింది కాదు. ఎన్నో విమర్శలను, ఆటు పోట్లను నిందలను భరించిన తర్వాతే ''కడిగిన ముత్యం''లా స్థిరపడింది నానీ.

ఏ కవి అయినా తన భావాలను, అనుభవాలను, ఊహలను, ఉద్వేగాలను, కవిత్వంలో తనదైన శైలిలో వ్యక్తీకరిస్తాడు. అలాంటి కవిత్వం ప్రతిసారీ దీర్ఘకవిత్వమే కానక్కర్లేదు. కొన్నిసార్లు నాలుగు ముక్కల్లోనే భావ వ్యక్తీకరణ ముగియవచ్చు. అలాంటి కవిత్వంను చెప్పడానికి వచన కవిత్వంలో ఒక ప్రత్యేకమైన ప్రక్రియ అవసరం. అలాంటి ప్రక్రియయే నానీ.

నాలుగు పొట్టి పదాలతో నడక ప్రారంభించిన నానీలో 19-25 అక్షరాలు వుండాలనే నియమం వుంది. కానీ ఏ పాదంలో ఎన్ని అక్షరాలు వుండాలి అనే నియమం మాత్రం లేదు. చివరి పాదంలో ఒక విధమైన విరుపు / చరుపు/ పంచ్ లాంటిది కూడా నానీ లక్షణాలుగా చెప్పవచ్చు. నానీలను తొలిసారిగా సృష్టించిన వ్యక్తి డా. ఎన్. గోపిగారు. వీరు 1997లో ''వార్త'' దిన పత్రికలో ధారవాహికంగా వెలవరించారు. 1998లో పుస్తకంగా ప్రచురించారు. ఏ ముహూర్తంలో గోపిగారు నానీలను ప్రారంభించారో కానీ, ఈ నానీ అనే ప్రక్రియ వచన కవిత్వంలో పెద్దస్థానాన్నే అలంకరించింది. నానీలతో కవులైన వారు తర్వాత కాలంలో మంచి వచన కవులుగా కూడా పేరొందారు. కేవలం కొత్తగా వచ్చిన కవులనే కాదు, మహామహులైన కవులను, రచయితలను కడా ఇది ఆకర్షించింది. అందుకే వారు సైతం ''నానీలను'' రాసి తమ ముచ్చట తీర్చుకున్నారు.

కథ నవలా రచయిత్రులుగా ప్రసిద్ధి చెందిన వారు సైతం కనీసం కవిత్వం వైపు కన్నెత్తి చూడలేదు. ప్రతిభ వుండి ప్రయత్నించని రచయిత్రులు వున్నారు. కానీ నానీ గొప్పదనం సాహిత్యం వైపు ఆలోచన లేని మహిళను కూడా ఇది ఆకర్శించింది. ఇంతేకాదు నానీతో కవిత్వ ఓనమాలు దిద్దుకున్న కవయిత్రులు తర్వాతి కాలంలో వచన కవిత్వం రాసి మంచి కవయిత్రులుగా పేరు సంపాదించుకున్నారు. తొలిసారి నానీలను రాసిన కవయిత్రి యశశ్రీ రంగనాయకిగారు. వీరు 2002లో ''సూరీడు చెంపు'' పేరిట పుస్తకంగా వెలువరించారు. వీరి తర్వాత దాశరథి, గుంటూరు శేషేంద్ర శర్మ గార్లతో ప్రశంసలు పొందిన రచయిత్రి చిల్లర భవానీదేవి. 2004లో ''భవానీ నానీ'' పేరిట పుస్తకంగా వెలువరించారు.

భవానిదేవిగారే ''హైదరాబాద్ నానీలు'' పేరిట మరో నానీ సంపుటిని వెలువరించారు.

నానీలో సామాన్యుడికి సైతం అర్థం అయ్యే వ్యంగ్యం, చమక్కు, భాష, భావం, వస్తువు, ధ్వని లాంటివి వుంటాయి. ఇలాంటి నానీలనే రాసిన మరో కవయిత్రి అనిశెట్టి రజిత. వీరు 2005లో ''గోరంత దీపాలు'' అనే వాటిని వెలువరించారు. తిరిగి 2007లో మరో సంపుటి వెలువరించారు. 2005లో వై. కృష్ణకుమారిగారు ''అక్షర స్వరాలు'', యం. విజయశ్రీగారు ''ప్రాణం ప్రణవం'' (2006) వంటి నానీ సంపుటిలను వెలువరించారు. గోపిగారు అన్నట్లు నాలుగు పాదాలో ఏ జీవిత సారాంశం పట్టదు. అయినా చూడండి ఎన్. అరుణగారు ''గుప్పెడు

గింజు" (2006) అంటూ జీవితంపై ఎంతో చక్కని నానీలు రాసారు.

"జీవితం / నాకెంతో ఇచ్చింది / లాగేసుకుంది కూడా / ఎక్కువే"
"మా నాన్న / చెరుకు పండించేవాడు / అందుకే / అనుబంధాలలో అంత తీపి"

ఇవేకాదు స్త్రీ జీవితాలను దృష్టిలో పెట్టుకుని డా. పెళ్ళకూరు జయప్రదగారు రాసిన "అరించే అక్షరం" నానీను చూడండి.

"భర్త మంచితనం / ఖరీదెంత / కట్టుకున్న భార్య / సహనమంత"
"గోరింటాకు / ఆడపిల్ల అరచేతిలో పండాలి / కళ్లలో / కాదు"
మరో కవయిత్రి షహనాజ్ ఫాతిమా రాసిన నానీ
"కాలం శిశిరమై / కుబుసం విడిచింది
వసంతం కుసుమమై / యౌవనం తెచ్చింది"

అంటూ కాలంతో ప్రకృతితో గల సంబంధంను "మౌనశబ్దాలు"గా మనకు చెబుతారు.

"వచన కవిత్వంలో కొంత ఆవేశం, భావజాల, పదా విన్యాసం, అలంకారికత ఉంటాయి. కానీ నానీలో మాత్రం ధ్వని, తాత్వికత, చమత్కారంతో చాలా సామాన్యంగా వుండే విశేష కవిత్వం, మరోవిధంగా చెప్పాంటే అర్థాంతరన్యాస అలంకారం లాంటిదే. అందుకు అక్షర బిందువు (కె.వి.కుమారి) నెమలీకు (సుజాత), గుకరాళ్లు, (సంబారీ లక్ష్మీరాజ్యం) వంటి వారు తమ భావాలను, అనుభూతులను నానీలో వెలవరించారు. కోవూరి పుష్పాదేవి గారు "పుష్పరాగాలు" (2006)గా జీవిత సత్యాలను వెల్లడించే ప్రయత్నం చేసారు.

"రోగం వస్తే / వచ్చింది కానీ / ఆత్మీయులు ఎందరికో / తెలిసింది"

పుష్పాదేవిగారే 2008లో "పూరేకు" పేరిట మరో నానీ సంపుటిని వెలువరించారు. మరో కవయిత్రి రేగుపాటి విజయలక్ష్మిగారి నానీలో వ్యంగ్యం, హాస్యం, అంతర్లీన భావం వుంటుంది. వీరి నానీల్లో

"గాలి వీస్తే / దీపం ఆరుతుంది / గాలి దొరక్కపోతే / గుండె ఆగిపోతుంది"
"పుస్తకం / మనో నేత్రాన్ని తెరుస్తుంది / మరి టీ.వి. / ఉన్న నేత్రంను క్షీణింప చేస్తుంది".

ఇలా చక్కని "మొగలి పూలు" లాంటి వ్యంగ్య నానీను రాసారు విజయలక్ష్మిగారు. మరోకవయిత్రి పోగు విజయశ్రీ గారి నానీలో ఆక్రోశం, ఆవేదన కనబడుతుంది.

"హలో దెబ్బకి / ఉత్తరం చచ్చింది / ఆత్మీయ / నువ్వెక్కడున్నావ్
మా ఊరు / జనారణ్యం / పుసలే లేవు / వాటి తాతున్నాయి"

అనడంలోనే అచ్చమైన కవిత్వం ఉంది. వీరి నానీలు కరుకుగా వున్నా నానీ సంపుటి పేరు మాత్రం "పూ గుత్తు" (2007) సున్నితంగానే వుంది. ఇక "ఢిల్లీ నానీలు" పేరిట మాధవీల, సంపత్ కుమార్‌లు జంట నానీలు రాసారు. 2008లో "మట్టి మల్లా" పేరుతో పలకరించిన కవయిత్రి అడవా సుజాతగారు.

"జాతీయదాయంలో / అవనిదేది / ఆడదాని / అరవ చాకిరి"

అంటూ చక్కని వాస్తవికతగా నానీలు రాసారు. వీరేకాదు అక్షర ప్రమిదు పసుమర్తి లలిత (2011) నానీలు శ్రీమతి దేవేంద్ర (2012), స్వర్ణముఖి నవ్వడు (వి. శశికళ) గార్ల సైతం మంచి నానీలు మనకు అందించినారు.

యింకా ప్రముఖంగా చెప్పుకోవాల్సిన మరో కవయిత్రి బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆచార్య సూర్య ధనుంజయగారు, వీరు లంబాడీ జీవిత గాథను వ్యథను తీసుకుని బంజార నానీలుగా మలిచారు.

"అహా లంబాడీ వనిత / వయ్యారం / ఇది శ్రమంలోంచి పుట్టిన / మయూరం"
"ఆ తండాలో / కొండగాలి లేదు / బంజారహిల్స్‌లో / బంజారాలు లేనట్లు"

అంటూ బంజార జీవితాను వివరించారు. యాడి అనగా అమ్మ అని అర్థం. దీనిపై సూర్యాగారు రాసిన నానీ చూడండి.

మమ్మీ అనే మాట / కుమ్ముకొస్తుంది
ఐనా యాడి అనేది / వాడి పోతుందా''

ఇలాంటి నానీను పరిశీలిస్తే నానీ యొక్క శక్తి, భావ తీవ్రత మనకు అర్థం అవుతుంది. ఇలాంటి నానీలను వ్యాఖ్యానిస్తే మనకు కావాల్సినంత జీవన సారం పొందవచ్చు. నానీలను ఇతర భాషల్లోకి కూడా అనువదించబడ్డాయి. దీనిని సుసాధ్యం చేసినవారు బి. విజయలక్ష్మీగారు గోపిగారు.

నానీలో ఎలాంటి మిస్టరీ లేదు. భావావేశం వున్న ఎవరైన రాయగలిగే అద్భుతమైన కవితా ప్రక్రియ యిది. అందుకే అందరి మన్ననలు పొందింది. నానీను అధ్యయనం చేస్తూ ఎన్నో రిఫెరెన్స్ బుక్స్ వచ్చాయి. ''నానీలు - సంవీక్షణం'' పేరిట 2006లో డా. ఎస్. రఘుగారి సంపాదకత్వంలో వ్యాససంపుటి వచ్చింది. మరునటి ఏడాదే వీరి సంపాదకత్వంలో ''నానీ దశాబ్ది'' పేరిట మరోపుస్తకం, ''నానీ కవుల డైరెక్టరీ'' పేరుతో దాస్యం సేనాధిపతిగారు కూడా ఒక పుస్తకంను వెలువరించారు. వీటన్నింటిని పరిశీలిస్తే ఇంకా నానీ రయితలు మనకు కనిపిస్తారు.

ఇంకా ప్రత్యేకంగా చెప్పాలంటే సి. భవానీదేవిగారు 2007లో ''కవయిత్రు నానీలు'' పేరిట ఒక సమీక్ష పుస్తకంను తెచ్చారు. ఇందులో సైతం కవయిత్రులు నానీపై చక్కని విశ్లేషణ వుంది. దాదాపు 250 నానీ సంపుటాలు వచ్చాయంటే ఒక చిన్న ప్రక్రియ ఉజ్వలంగా మారి వామనుడు త్రివి క్రముడైన రీతిగా వెలుగొందింది. వస్తుపరంగా రూప పరంగా అద్భుతమైన భావ వ్యక్తీకరణ, వ్యంగ్యం, హాస్యం, కలగలిసిన నానీ ప్రక్రియలో ఎంతోమంది రచయితలు రచనలు చేసారు. ఇంకా మరెంతోమంది రాయాలనీ ఆశిస్తూ...

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'

స్వాతంత్రోద్యమ స్ఫూర్తి – స్వరాజ్యభావనా దీప్తి

– డా॥. పి. విజయకుమార్, సహాయ ఆచార్యులు, తెలుగు, ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అనంతపురం.

స్వతంత్ర్య భారతికి 75 వసంతాలు నిండనున్నాయి. భారత ప్రభుత్వం, స్వతంత్రభారతి అమృతోత్సవ వేడుకలు ప్రారంభించింది. ఆనాటి చారిత్రక సందర్భాన్ని చిరస్మరణీయం చేస్తూ 91 సంవత్సరాల తరువాత నాటి దండి సత్యాగ్రహస్ఫూర్తికి నివాళిగా 2021 మార్చి 12న అమృతోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టడం జాతి చేతన మహాక్రతువుకి శ్రీకారంగా భావించాలి. ఆనాటి స్వాతంత్రోద్యమ స్ఫూర్తి - స్వరాజ్య భావనాదీప్తి ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో ఎన్నో దేశాల విముక్తి పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది. భావిభారతపౌరుల్లో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి రగుల్కొల్పడమే లక్ష్యంగా అమృతోత్సవ వేడుకలు శుభారంభం పలికాయి. యువత ఎలా పుట్టాం అన్నది కాదు, ఎందుకు పుట్టామన్నది ఆలోచించాలి. త్యాగధనుల అసిధారా వ్రతంలో పునీతమైన గతం నేటితరానికి స్ఫూర్తిమంత్రం కావాలి. స్వాతంత్ర్యసమర, అమరయోధుల స్ఫూర్తి ఈ వేడుకలద్వారా పునరుజ్జీవింపచేయాలి. ఈ అమృతోత్సవం ఎన్నో ఎన్నెన్నో మహోద్విగ్న క్షణాల్ని భరతజాతి కళ్ళకు కట్టనుంది. దేశం నాకేమిచ్చింది అనే ఆలోచన స్ఫూర్తిగా విస్మరించి దేశ భవితవ్యం కోసం నేను సైతం సమిధగా మారాలనే భావన అందరిలో రావాలి. దేశస్వాతంత్ర్యం కోసం మరణించే మహదవకాశం మనకు లేకపోయినా దేశం కోసం బతకాలి అన్న మన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీజీ అయిదేళ్ళనాడే పిలుపునిచ్చారు. నవభారత నిర్మాణంలో అందరం భాగస్వాములం కావాలి. సాధారణ జనాగ్రహానికి ధర్మాన్ని జోడించి, ప్రాణవాయువుగా సత్యాన్ని చేర్చి, పెనుకోపాన్ని సత్యాగ్రహంగాను, ధర్మాగ్రహంగాను మలచి; సత్ఫలితాలు సాధించిన కారణజన్ముడు విశ్వసామరస్య విజ్ఞాన సంధాత గాంధీజీ వారసత్వం మనం పుచ్చుకోవాలి.

సామాన్యులలో అతిసామాన్యుడు, రాజనీతిజ్ఞులలో ఋషిపుంగవుడు, జనసంద్రాన్ని కదిలించిన జాతిపిత, ఈ శతాబ్దపు స్ఫూర్తి ప్రదాత, కాలాతీత విఖ్యాత, దారిచూపిన దీపధారి మన గాంధీజీ. కాలాన్ని కదం తొక్కించిన సత్యశోధకుడు, మందబలాన్ని ఆత్మబలంతో ఎదిరించిన స్వాతంత్ర్యయోధుడు, దండియాత్రనే దండయాత్రగా ముందుకు నడిపిన నాయకుడు. చరఖా యంత్రం చూపించి స్వదేశీ సూత్రం చెప్పిన తాత్వికుడు, చిటికెడు ఉప్పుతో విప్లవం తెచ్చిన ఘటికుడు, కడుసామాన్యుడు సైతం కాకలు తీరిన బ్రిటీషర్లకి ఎదురొడ్డి నిలిచేలా చేసిన ధీరుడు మన బాపూజీ. సిద్ధాంత నిబద్ధతకి మార్గదర్శిగా చరితపై చెరగని సంతకం చేసిన దీర్ఘదర్శి మన గాంధీజీ. గాంధీజీని జార్జిబెర్నార్డుషా హిమాలయాలతో సరిపోల్చారు. మహామేధావి ఐన్ స్టీన్ కైతే ప్రపంచ రాజకీయవేత్తల్లో ఏకైక వివేకవంతుడిగా కనబడ్డాడు. మార్టిన్ లూదర్‌కింగ్‌కి ఆయన క్రీస్తు. బరాక్ ఒబామాకి నిజమైన హీరో. మొత్తంగా అందరికీ మహాత్ముడు మన గాంధీ. ఒక తల్లి కడుపున జన్మించి మూడు యాభైలు గడిచినా ఇప్పటికే దేశంలోనే కాదు ప్రపంచమంతటా ప్రభావం చూపుతున్నాడంటే ఆయన నిస్సందేహంగా అసాధారణ మానవుడు మన గాంధీజీ. నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్న ఐదుగురు నేతలు మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ (అమెరికా), నెల్సన్ మండేలా (దక్షిణాఫ్రికా), అడాల్ఫ్ పెరెజ్‌ఎస్క్వివెల్ (అర్జెంటీనా), దలైలామా(టిబెట్), అంగ్‌సాన్ సూకీ (మయన్మార్) తమమీద గాంధీ ప్రభావం ఉందని

పేర్కొన్నారంటే ఎంతటి మహనీయుడో స్పష్టమవుతుంది. జాన్‌రస్కిన్ (బ్రిటన్), లియోటాల్‌స్టాయ్ (రష్యా), ఎడ్వర్డ్ కార్పెంటర్ (బ్రిటన్) రచనల వల్ల ప్రభావితులై వాళ్ళను గురుతుల్యులుగా గాంధీజీ భావించారు. నా జీవితమే నా సందేశం అనగలిగిన గాంధీమార్గం; సర్వకాల సార్వజనీన వ్యక్తిత్వ వికాస జీవనపథంగా భావించాలి.

కాలయంత్రంలో గాంధీజీని ఉంచి మానవేతి హాసంలో ఏ దశకు పంపించినా సతతహరితం, సకలజన సమ్మతం అయిన ఆయన మార్గదర్శకాలు, అడుగుజాడల అవసరం కనిపిస్తూనే ఉంటాయని గతంలో జరిగిన 27 దేశాల యువజన సమ్మేళనంలో గౌరవ రాష్ట్రపతి రామ నాథ్ కోవింద్ గారు అన్నమాట అక్షరసత్యం. తన జీవితాన్నే సత్యం, అహింసల ప్రయోగశాలగా మలచిన రుషి, దేశ స్వాతంత్రోద్యమ సర్వసైన్యాధ్యక్షునిగా జనఅక్షౌహిణులను కదం తొక్కించడంలో రాటు దేలిన రాజర్షి మన జాతిపిత గాంధీజీ. ఐక్యరాజ్యసమితి గాంధీ జయంతిని 'అంత ర్జాతీయ అహింసా దినంగా' పాటించనున్నట్లు ఐక్య రాజ్యసమితి చేసిన ప్రకటన మహాత్ముడి ఆదర్శాలకు మరణం లేదనే చెప్పాలి. 'ఈ ప్రపంచం నుంచి నువ్వు ఏ మార్పును ఆశిస్తున్నావో అది నీతోనే మొదలవ్వనివ్వు' అంటారు గాంధి. గాంధీ అనే వ్యక్తి రక్తమాంసాలతో ఈనేల మీద నడిచాడంటే భవిష్యత్ తరాల వారు నమ్మరేమో" అని ఐన్‌స్టీన్ పేర్కొన్నారంటే గాంధీజీని నడిచిన, నడి పిస్తున్న, నడిపించే దైవంగా భావించాలి. ఒక నాయకుడు తన పటిమతో జనాన్ని నడిపిస్తాడు. ఒక మేధావి తన ఆలోచనలతో జనాన్ని కదిలిస్తాడు. నాయకుడిగా మొదలై, యోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా, ఒక తాత్వికుడిగా, ఒక ప్రవక్తలా జన సంద్రాన్ని కదిలించిన హక్కుల ఉద్యమ చుక్కాని మన గాంధీజీ.

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మాగాంధీ పాత్ర ఎనలేనిది. శాంతి, అహింస, సహాయ నిరాకరణ అనే ఆయుధాలతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రా జ్యాన్ని గడగడలాడించారు. హింస మనుషులను ఉద్రేకులను చేస్తుందని, తక్షణం ఫలితాలను రాబట్ట వచ్చని అంటారు కొందరు. అయినా సరే ఆ మార్గం అను సరణీయంకాదని, ముఖ్యంగా స్వాతంత్ర్యం అనే మహోన్నత లక్ష్యసాధనకు అది సరైనదారి కాదని మహాత్ముడు నమ్మాడు. అందుకే శాంతియుతంగానే తెల్ల వారిని దేశం నుంచి తరిమివేయాలని ఊరూరా తిరిగారు. తన వ్యక్తిత్వం, నాయకత్వ పటిమతో ఎందరెందరినో ప్రభావితం చేశారు. భిన్నమనస్తత్వాలు కలిగిన వారిని ఏకతాటి మీద నడిపించడం కష్టం. అనేక వైరుధ్యాలతో నిండిన భారతీయ సమాజంలో మరీ కష్టం. అలాంటి దానిని సైతం బాపూజీ సుసాధ్యం చేశారు.

చంపారన్ ఉద్యమం :

గాంధీజీ 1915లో దక్షిణాఫ్రికా నుంచి భారత్ తిరి గొచ్చాక బ్రిటీషర్లపై పోరాటాన్ని ప్రారంభించారు. బీహార్ లోని చంపారన్ ప్రాంతంలో బ్రిటీష్ పాలకులు రైతులకు బలవంతంగా నీలిమందు సాగుచేయిస్తుండేవారు. దీన్ని రైతులు తక్కువ ధరకే విక్రయిస్తుండేవారు. కరువు పరిస్థితులు, పన్నుల భారం కారణంగా రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఈ సమస్యపై దృష్టిసారించిన గాంధీ 1917 ఏప్రిల్‌లో చంపారన్ చేరుకున్నారు. అహింసా యుత మార్గంలో పోరాటాన్ని ప్రారంభించారు. దీంతో బ్రిటీష్ వాళ్ళు వెనక్కి తగ్గారు. ఆ సమయంలో రైతులు గాంధీని మహాత్ముడిగా సంబోధించారు.

ఖేడా సత్యాగ్రహం :

గుజరాత్‌లోని ఖేడా జిల్లాలో 1918లో వరదలొచ్చాయి. పంటదిగుబడి నాలుగో వంతుకు పడిపోయింది. ఆ సమయంలో పన్నురాయితీకి బ్రిటీష్ ప్రభుత్వం నిరా కరించడంతో శిస్తులు చెల్లించరాదంటూ రైతులకు గాంధీజీ పిలుపునిచ్చారు. శిస్తు కట్టకపోతే భూములు లాగేసుకుంటామని ఆస్తులను స్వాధీనం చేసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. కొంతమంది ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. కానీ రైతులు గాంధీ బాటలోనే నడిచారు. దీంతో ఐదునెలల తర్వాత

ప్రభుత్వం దిగివచ్చింది. ఆ ఏడాది, మరుసటి ఏడాది శిస్తు మాఫీ చేయడంతో పాటు స్వాధీనం చేసుకున్న భూములను రైతులకు అప్పగించింది.

సహాయ నిరాకరణోద్యమం :

1919 ఏప్రిల్ 13న జలియన్‌వాలాబాగ్ ఉదంతం చోటుచేసుకుంది. బ్రిటిష్ సైనికుల కాల్పుల్లో దాదాపు వెయ్యిమంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి నిరసనగా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని చేపట్టారు. స్వదేశీ వస్తువులే వాడాలని, విద్యాసంస్థలను, న్యాయస్థానాలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా చేయాలన్నారు. బ్రిటిషర్లు ఇచ్చిన బిరుదులను త్యజించాలని సూచించారు. సహాయ నిరాకరణోద్యమం విజయవంతమైంది.

క్విట్ ఇండియా ఉద్యమం :

1942 ఆగష్టు 8న గాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారు. బ్రిటిష్ పాలనకు ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. డూ ఆర్ డై అంటారు ప్రజానీకానికి అయన పిలుపునిచ్చారు. గాంధీ ప్రసంగం జాతీయ నాయకుల్లో స్ఫూర్తినింపింది. దేశమంతటా ఎక్కడికక్కడ ఆందోళనలు ఊపందుకున్నాయి. లక్షమందికి పైగా అరెస్టు చేశారు. బ్రిటిష్ పాలకులు తాము ఇంకెంతో కాలం భారత్‌ను పాలించడం కుదరదనే అభిప్రాయానికి వచ్చేశారు. రెండు ప్రపంచయుద్ధం ముగింపు దిశలు ఉందనగా భారత్‌కు స్వాతంత్ర్యం ఇస్తామనే సంకేతాలిస్తూ అరెస్ట్ చేసిన లక్షమందిని విడుదల చేశారు.

గాంధీజీ కథను చరిత్రీకరించిన తెనుగులెంక (సేవకుడు) తుమ్మల 'విశ్వమానవ కల్యాణ విధి విధాత'గా మహాత్ముణ్ణి అభివర్ణించారు.

"ఎవనిపుట్టువు మహాకవి గేయవిఖ్యాతి
సంధించె హైందవ సంఘమునకు
నెవని రూపంబులో రవణించె నద్వితీ
యంబు సనాతనం బార్షతేజ
మెవని సేవాత్యాగ సవనంబు భారత
మాతృదాస్యము దూల్చు మంత్రమయ్యె
నెవని ధర్మంబు సర్వవసుంధరా ప్రజా
సంతానమునకు మేల్బంతియయ్యె
విశ్వమానవ కల్యాణ విధివిధాత
యీతడే యంచు జయపెట్టె నెవని జగతి
యట్టి గుణకంధి గాంధి మహాత్ము చరిత
నా తలంపున మెఱసె బుణ్యంబు విరిసె"

మహాత్ముని చరిత్రం మదిలో మెదిలితేనే ఆయన పెన్నిధింగనిన యర్ధివలెం బులకాంకితుం డయ్యారట తుమ్మల సీతారామమూర్తి. పోతన మహాకవి బాణీలో 'గాంధీకథ' చెప్తానని పేర్కొన్నారు.

'పలికెడిది గాంధి కథయట,
పలికించెడివారు తెనుగు బ్రజలట, దీనిం
బలికిన నూఱట యౌనట
పలికెద నికనొండు మఱచి బాపు చరిత్రన్'

గాంధీజీ నాయకత్వం కింద సాగిన స్వాతంత్రోద్యమ లక్షణాలకు కవితారూపమిచ్చిన "అమరజ్యోతి" కావ్యంలో తుమ్మల ఈ విధంగా ప్రశంసించారు.

తే. ఇతడహింసారణ వ్రతుడితడ భేద్య
సత్యకవచుండు భువనైక శాంతిదూత
యుగ యుగమ్ములు కల్పముల్ ముగియుగాక
తరుణియై మింట మెఱయు నీతని పతాక

తే. మనుజుడవు గావు, నీవు కోమటివి గావు
బడలిపోయిన భారతీయుడవుగావు
కావు గాంధీవి, లోకలోకములనెల్ల
జూపు నిరవధి కామరజ్యోతివోయి!

'సందేశ సప్తశతి' కావ్యంలో 'కర్మయోగి'ని తుమ్మల విధంగా అభివర్ణించారు.

గుడుల కేగలేదు, గుహలకు బోలేదు
ప్రజల నడుమఁగడపె బ్రదుకు నెల్ల
ఒడలు దేశసేవ, కెడద రాముని సేవ
కప్పగించి ముక్తినందె గాంధి

నవయుగ చక్రవర్తి జాషువా 'బాపూజీ' ఖండకావ్యం రచించారు.

భరత వర్షంబీను వజ్రాల ధనరాశి
తూకంబునకు పెచ్చు దూగువాడు
మూడుమూర్తుల దయాభూతి ప్రత్యంగాన
తాండవించెడు పవిత్ర స్వరూపి
పదివేల యేండ్ల లోపల ధరాదేవత
కనియెఱుంగని జగన్మునివరుండు
అనుగుదమ్ములు కోరుకొను స్వరాజ్యార్థమై
పస్తుండి శుష్కించు పండుముసలి
గోచిపాత గట్టుకొని జాతి మానంబు
నిలిపినట్టి ఖదరు నేతగాడు
విశ్వసామరస్య విజ్ఞాన సంధాత
కామిత ప్రదాత గాంధితాత!"

అని జాషువా బాపూజీని అభివర్ణించారు.

అడుగు వెట్టిన చాలు అవనీంద్ర రత్న రం
జిత కిరీటములు హారతు లొసంగు!
బయలుదేరిన చాలు జయజయధ్వనులతో
గ్రామాలుగ్రామాలు కదలివచ్చు!
కొంగుబట్టిన చాలు కోటాను కోట్ల హ
స్తములు బంగారు వర్షములు గురియు!
పెదవి యొకింత విప్పిన చాలు లక్షలు
కొలది తలల్ వచ్చి కొలువు తీర్చు!
నవ్వినంజాలు పతిత మానవ సమాజ
మానసమ్ములు దేదీప్య మానములగు!
పట్టుపట్టిన చాలు సమ్రాట్టులైన
తలలువంతురు మా గాంధితాత ముందు"

అని జంధ్యాల పాపయ్యశాస్త్రి గాంధీ తాతను శ్లాఘించారు.

"కత్తులు లేవు, శూలమును, గాండివమున్ మొదలే
హుళక్కి నో
రెత్తి ప్రచండ వాక్పటిమ నేనియు జాటడు, వైరిమీద
దం
డెత్తగ సేనలేదు. బలహీనము కాయము, కోపతాపముల్
బొత్తిగనున్న, యట్టి వరమూర్తి, మహాబలశాలి
గాంధి జే
యెత్తి నమస్కరించి, స్మరియించుదమెవ్వ
స్వరాజ్యసిద్ధికై"

అంటూ దామరాజు పుండరీకాక్షుడు బలశాలి గాంధీగా స్తుతించారు.

మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీగా దక్షిణాఫ్రికా వెళ్లిన గాంధీజీ... ఉద్యమకారుడిగా తిరిగివచ్చిన నాటి నుంచి వేసిన అడుగులు చరిత్ర గతినే మార్చేశాయి. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కొలుకొలేని దెబ్బతీశాయి. చివరకి వారు నిష్క్రమించక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. 'చంపారణ్' లో రైతుల కోసం మొదలుపెట్టిన తొలి ఉద్యమం అనంతరకాలంలో ఎన్నో కీలక ఘట్టాలకు స్ఫూర్తినిచ్చింది. దేశానికి మహాత్ముణ్ణి అందించింది. బ్రిటీష్ పాలకులకు ఊపిరాడనీయకుండా చేసిన ఉద్యమాల పరంపర 1948 జనవరి 30న తూటాలకు గాంధీజీ నేలకొరిగే వరకూ సాగుతూనే ఉంది. స్వాతంత్రోద్యమ స్ఫూర్తి - స్వరాజ్యభావనా దీప్తి, ఈనాటి యువతరానికి స్ఫూర్తిమంత్రం కావాలి.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

వివిధ సాహిత్య ప్రక్రియల్లో బ్లాగులు – వైవిధ్యం

– జి. స్వామి, పరిశోధక విద్యార్థి, ఓరియంటల్ విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

కథ, కథానిక, పద్యం, గద్యం, వచన కవిత, వ్యాసాలు, సంపాదకీయాలు, సమీక్షలు, అనువాదం వంటి సాహితీ ప్రక్రియలతో సమానంగా తెలుగు భాషను పాఠకులకు చేరువ చేయడంలో బ్లాగుల పాత్ర గణనీయమైంది. ఈ ప్రక్రియల్లో ఉన్న బ్లాగుల్లో శబ్ద సౌందర్యము, అర్థ సౌందర్యము, భాషా సౌందర్యం ఈ మూడు త్రివేణి సంగమమై పాఠకులకు హితబోధ చేస్తున్నాయి. 2004 తర్వాత వచ్చిన అన్ని బ్లాగుల్లో వస్తు వైవిధ్యం కనిపిస్తుంది. ప్రక ృతిని మనసును, మనిషిని కేంద్ర బిందువుగా తీసుకుని బ్లాగుల్లో ఎన్నో వైవిధ్యమైన సాహిత్యం వచ్చింది వాటివికాసాన్ని తెలుసుకుందాం.

తెలుగు బ్లాగుల వికాసం :

బ్లాగు అనే పదం 'వెబ్ లాగ్' అనే రెండు పదాల సంక్షిప్త రూపం. బ్లాగులు సర్వ సాధారణంగా ఏదేని ఒక విషయం గురించి పలువురి వ్యాఖ్యాలను కోరుతూ పెట్టే సందేశ చిట్టాలను ఒకచోట చూపే వెబ్ సైటు. ఇందులో విలోమక్రమం పాటింప బడుతుంది. అంటే చివరగా పెట్టిన సందేశ చిట్టా లేక పోస్ట్ ముందుగా కనిపిస్తుంది. 2009 వరకు ఈ బ్లాగులు వ్యక్తిగత సందేశాలను, వ్యాఖ్యలకు స్థావరాలుగా ఉండేవి. బ్లాగును నిర్వహించే బ్లాగర్ తన అభిప్రాయాలను పోస్టుల రూపంలో బ్లాగులో ప్రకటించేవాడు. దానిని ఆసక్తికలవారు చదివేవారు. నచ్చితే అనుకూలంగాను, నచ్చకపోతే నిరసిస్తూ వ్యాఖ్య పెట్టేవారు. ఇలా బ్లాగులోని అంశం బ్లాగరుకు వ్యక్తిగతంగా నచ్చిన అంశమే అయి ఉండేది. అయితే 2009 నుండి బ్లాగరు తమ వ్యక్తిగత అభిప్రాయాలనే కాకుండా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, సాహిత్య చర్చలకు అవకాశం కల్పించడంలో బ్లాగులు వ్యక్తిగత అంశాలతో పాటే సామాజికాంశాలను చర్చించే వెబ్ సైట్లుగా మారిపోయాయి.

ఈ విధంగా బ్లాగులను వాటి స్వరూపాన్ని బట్టి టెక్ట్ బ్లాగులు, ఆర్ట్ బ్లాగులు, ఫోటో బ్లాగులు, వ్లోగులు, ఎంపి 3 బ్లాగులు, పాడ్ కాస్ట్‌లు, మైక్రోబ్లాగులు అని వర్గీకరించవచ్చు. వీటిలో టెక్ స్ట్ బ్లాగుల్లో కేవలం టెక్ స్ట్ మాత్రమే ఉంటుంది. అంటే ఫోటోలు, వీడియోలు వంటి వాటికి ఇందులో చోటుండదు. ఆర్ట్ బ్లాగులు ఏదో ఒక కళా రూపానికి సంబంధించిన విషయాలను మాత్రమే ప్రకటిస్తుంటాయి. ఫోటో బ్లాగులు సందేశాలుంటాయి. ఇక పాడ్ కాస్ట్ బ్లాగుల్లో ఆడియోలు మాధ్యమం. మైక్రోబ్లాగింగ్‌లో అక్షర సంఖ్యా నియమం ఉన్న చిట్టి సందేశాలు మాత్రమే ఉంటాయి. ట్విటర్ నేడు చాలా వ్యాప్తిలో ఉన్న మైక్రోబ్లాగింగ్ సైట్. ఇలా బ్లాగులు అనేక రకాలు. 2011 ఫిభ్రవరి గణాంకాల మేరకు 156 మిలియన్ల (15 కోట్ల 60 లక్షల) పబ్లిక్ బ్లాగులు ఇంటర్నెట్‌లో ఉన్నాయి.

2004 వ సంవత్సరానికి ముందు బ్లాగులోకంలో దాదాపుగా తెలుగు కనిపించటమే అదరుదు. అప్పటికే యాహూ. కామ్. వారి జియోసిటీస్ అనే వెబ్ సైట్ బ్లాగులను తెలుగు చర్చలను నిర్వహంస్తూ ఉండేది. కొంతకాలం పాటు ఆ వెబ్ సైట్లో చాలా మంది తెలుగు కవులు, రచయితలు, పాఠకులు తమ భావాల్ని పంచుకునేవారు. కొంతకాలానికి ఆ వెబ్ సైట్ మూత పడటం వల్ల అందులో ఉన్న తెలుగు బ్లాగులు తెలుగు సమాచారం అంతా మరుగునపడింది. ఆ తర్వత రెడిఫ్ బ్లాగుల్లో మరలా తెలుగు బ్లాగులు దర్శనమిచ్చాయి. అయితె అప్పటికీ బ్లాగుల్ని తెలుగులో ఎలా రాయాలో అర్థంకాక, తెలియక ఆ ప్రయత్నం చేసి ఉండలేదు అనిపిస్తుంది. 2004 ముందు తెలుగు వారందరూ బ్లాగులు రాస్తున్నప్పటికీ వారందరూ ఆంగ్లభాషలోనే వాటిని రాస్తూ నిర్వహిస్తున్నారు. అయితే సాఫ్ట్ వేర్

ఇంజనీర్లు వారికి సాంకేతిక పరిజ్ఞానం ఉన్నందువల్ల బ్లాగుల్లో తెలుగు రాయడానికి ఎంతో ఉత్సాహంతో ఆసక్తిని, సాంకేతికంగా కొంత కష్టాన్ని, ఇంకా ఎక్కువగా చెప్పాలంటే మాత్ర భాషలో బ్లాగు రాయడానికి ఎంతో ఉత్సాహాన్ని ఆసక్తిని, సాంకేతికంగా కొంత కష్టాన్ని, ఇంకా ఎక్కువగా చెప్పాలంటే మాత్ర భాష మీద తమ మమకారాన్ని, ప్రేమను ప్రదర్శించారు.

తొలితరం తొలుగు (యూనికోడ్) బ్లాగర్లు :

తొలితరం తెలుగు బ్లాగర్లు అయిన చావా కిరణ్, అక్షయ్ రేగులగెడ్డ, స్రీలలో ఇందూ దశక తమ బ్లాగుల్లో మొదటిసారి తెలుగును రాసి యురేకా అని అరచినంత పనిచేశారు. దాంతో తెలుగు రాయాలనుకున్న బ్లాగర్లు, పాఠకులు కూడా ఎవరెస్ట్ ను అవలీలగా ఎక్కినట్టు తెలుగు బ్లాగుల శిఖరాన్ని ఎక్కటం మొదలుపెట్టి ఆ ప్రయాణాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు.

దాంతో 2004 నుంచి పుంఖానుపుంఖాలుగా తెలుగు బ్లాగులు పుట్టు కొచ్చాయి. తొలి బ్లాగుల్లో దాదాపు సృజనాత్మక రచనల కంటే అప్పటికే ప్రాచుర్యంలో ఉన్న మత సాహిత్యం ఎక్కువ కనిపిస్తుంది. తొలితెలుగు బ్లాగర్ అని భావిస్తున్న చావా కిరణ్ 10కి పైగా బ్లాగులను నిర్వ హించాడు. 'కృష్ణదాస కవిరాజు' పేరుతో రాసిన మొదట బ్లాగులో కృష్ణభక్తకి సంబంధించిన రచనలు కనిపిస్తాయి.

వచన కవితలు :

సాహిత్యానికి సరైన స్థానాన్ని అందిస్తున్న పత్రికల్లో 'పొద్దు' (అంతర్జాల తెలుగు పత్రిక) పత్రిక ఒకటి. మార్చి 29 2012న విడుదల చేసింది. ఇందులో స్వాతి శ్రీ పాద కె.లుగీంద్ర, జాన్ హైడ్, కనుమూరి సరికి, స్వామి నాయుడు వీటితో పాటు అష్టావధానములో పాల్గొన్న వారి కవితలు ఉన్నాయి. ఇటువంటి కవితలు వ్యాసాలు, అవధానాలు పత్రికకు వన్నె తెచ్చాయి.

ఎదురు చూస్తూ :

పొరలు పొరలుగా ఊరుతున్న రణగొణ ధ్వని
తెరలపై
అప్పుడే చిత్తడిగా మెరిసిన కన్నీళ్ళ నీటి చెలమ
ఒడ్డున
తల తుడుచుకుంటున్నసూరీడి వెలుగు వాగులో
గలగలలను వింటూ
నిద్ర కళ్ళతో చలి పొగలు వదులుతూ
కాలం నరనరానా ఒక్కోచుక్కగా ఇంకుతున్న
సౌందర్య విశతలో
వసంతం అటు ఒరిగి ఇటు ఊగి
సయ్యాటల్లో రూపాలు మార్చుకుంటూ

భారతదేశం వ్యవసాయకమైన దేశం. పల్లెటూర్లు దేశానికి పట్టుకొమ్మలు. రైతన్న దేశానికి వెన్నముక లాంటివాడు. అతడు కష్టించి పని చేసినవాడు దేశం సన్యశ్యామల మవుతుంది. అంతేకాకుండా అనునిత్యం వ్యవసాయం మనకు ఉనికికీ మనుగడకు ఆధారంగా నిలుస్తూ పోషిస్తూ ఉంది.

వ్యవసాయం అనే శబ్ధం సంస్కృత వ్యవసాయ శబ్దానికి తత్సమరూపం. ఇది సమస్త పదం కాదు. తెలుగులో సేద్యము అను ఒక స్థూలార్థాన్ని ప్రతిపాదించినదే కాక అంతకంటే భిన్నమైన విశాలార్ధంలో వాడబడిన సాంకేతిక పదం వ్యవసాయం. దీనికి ఉద్యోగం, ప్రయత్నం, జీవనోపాయము, నిశ్చయము, కృషి సేద్యం అనేవి పర్యాయ పదాలు.

అనువాద కవితలు :

లఘు కవితా రూపాలు ప్రాచీకకాలంలోనూ ఉన్నాయి. ఆధునిక కాలంలోనూ ఉన్నాయి. ప్రాచీక లఘు కవితా రూపాలకు ఆధునిక లఘు కవితా రూపాలకు స్వరూపా స్వభావాలలో తేడాలున్నాయి. ప్రాచీన లఘు కవితా రూపాలు ఛందోబద్ధం. ఆధునిక లఘు కవితా రూపాలు ఈ నాటి వ్యవస్థ మీద తిరగుబాటు చేసినవి కావు. ఆధునిక లఘు కవితా రూపాలు వర్తమాన వ్యవస్తలోని దుర్మార్గాల్ని ఎత్తిచూపి తిరుగుబాటు ప్రభోదించే దిశలో దూపుకుపోతున్నాయి. మరొక్క తేడా ముఖ్యమైనది

ప్రాచీన లఘు కవితారూపం సైజు కు సంబంధించినది. ఆధునిక లఘు కవితారూపం సైజు తో పాటు అంతకు మించి విశిష్ట సంక్షిప్త రచనా నైపుణ్యం ప్రధానంగా కొనసాగుతుంది.

సంక్షిప్తత, గుప్తత, వ్యంజకత అనే మూడు లక్షణాల వలన కవిత్వం ఉత్తమస్థాయికి చెందుతుంది. ఇది మిని కవితకే కాదు ప్రబంధానికైనా, కావ్యానికైనా, దీర్ఘ కవితకైనా, వచనకవితకైనా, వర్తిస్తుంది. అంతేకాదు నాటకం, నాటిక, ఏకాంకిక, లాంటి ఏ సాహిత్య ప్రక్రియ నైనా వర్తిస్తుంది. కావ్యం కాని నాటకం కాని ఎంత వరకు ఉండాలో అంతవరకే ఉండాలి. ఈ భాగాలు ఈ వర్ణనలు అవసరం లేదు అనిపించ కూడదు.

లఘు కవితను గురించి మాట్లాడుకొనేటప్పుడు సంక్షప్తత ఇంకా గొప్ప పాత్ర పోషించాలి. అలా గొప్పపాత్ర పోషించటం వల్లనే ఉత్తమ లఘు కవిత వచన కవిత కంటే ఉన్నతమైన రచనా శిల్పం కలిగి ఉంటుంది. ఈ రహస్యం తెలియకుండా చాలా మంది కవలు తక్కువ పాదాలలో రాసి వన్నీ లఘు కవితలనే అనుకుంటున్నారు. ఇది సరికాదు. ఒక కవితను రాసిన తరువాత భావం చెడిపోకుండా దీనిని ఇంకా ఎంత వరకు తగ్గించవచ్చు. ఏపాదాలు తొలగించాలి. ఏ పదాలు తొలగించాలి, ఏపదాలు మార్చాలి ఏపాదంలో ఎన్ని పదాలు ఉండాలి. శీర్షికను ఉంచదలిస్తే శీర్షికను ఏ విధంగా సంక్షిప్తతలో భాగంగా నిర్వహించాలి... వగైరా అంశాలన్నీ లఘు కవితలు రాస్తున్న కవులు గమనించాలి.

దీర్ఘ కవితా రూపం కన్న లఘు కవితా రూపం రచించటం తేలిక అని భావించటం పొరపాటు. లఘు కవితా రచనలో కవులందరూ సాధించలేరు. గొప్పగా పద్య కావ్యాలూ దీర్ఘ వచన కవితా కావ్యాలు రాసినవారు అందరూ ఆధునిక లఘు కవితా రూపాలు బాగా రాయ గలుగుతారని చెప్పలేము.

ఇలా ప్రతి పదం జాగ్రత్తగా ఆచి తూచి ప్రయోగించడం అనేది లఘు కవితా రూపాలకు అవసరం. తెలుగులో వస్తున్న లఘు కవితా రూపాలలో ఆధునిక కాలంలో మొదట "మిని కవితలు" పేరుతో వచ్చిన లఘు కవితా రూపంలో ఈ సంక్షిపత్త బాగా కనిపిస్తుంది. మిని కవితలు రాసే కవులు అక్షరాల మీద కాని పదాల మీద కాని, పాదాల మీద కాని ద ృష్టి పెట్టాల్సిన పనిలేదు. ఎన్ని తక్కువ పదాలలో ఎన్ని తక్కువ పాదాలలో ఎంత సంక్షిప్తంగా చెప్పాలో అనే విశిష్ట శిల్ప ద ృష్టి మినీ కవితలుర రాసే కవులకు మంచి శిల్పంతో బలంగా చెప్పబడుతోంది.

నాగరికుడు
వాడిక్కొంచం తేనీరు కావాలి
వాడు నాగరికుడు
వాడిక్కొంచం తేనీరు కావాలి
కూర్చున్న కుర్చీని
పెద్దమోతతో వెనక్కి తోసి లేస్తాడు
బాత్రూమ్ తలుపును

తెలుగు సాహిత్యంలో ఏ కొత్త ధోరణి అయినా మొదట కవిత్వ రూపంలోనే వ్యక్తమవుతుంది. నేడు వస్తున్న తెలుగు బ్లాగులు అన్నీ వస్తు శిల్పంతో కనిపిస్తుంది. రచయితలు తమ ప్రజ్ఞా పాటవాలను బ్లాగులు ప్రక్రియ ద్వారా విశ్వవ్యాప్తం చేస్తున్నారు. ఇటువంటి ప్రయత్నం ద్వారా తెలుగు సాహిత్య రూపాల మూలాలు అందరికీ అందుతున్నాయి.

వ్యాసాలు :

భారతదేశంలో శక్తి ఆరాధన రూపొందిన విధానం "భారతదేశమున ఉదయించిన మతములు- శైవము, శాక్తేయము, వైష్ణవము, గాణాపత్యము, సౌరము మొదలైన అన్నింటిలోనూ ఇంద్రాది దేవతలున్నారు. వారిపైన త్రిమూర్తులు-సత్వ రజస్తమో గుణ ప్రతీకలైన విష్ణువు, బ్రహ్మ, హరుడు. ఈ త్రిమూర్తులకు మూలమైన తత్వము విషయముననే అభిప్రాయ భేదములు. ఆ మూల చైతన్యమును శైవులు సదాశివుడని, వైష్ణవులు మహా

విష్ణువని, శాక్తేయులు శక్తియని, సౌరులు సూర్యుడనీ, గాణాపత్యులు గణపతియని పిలిచారు."

బహుదేవతారాధన ఉన్న హిందూమతంలో శక్తి ఆరాధనకు ప్రాచీన కాలంనుంచే ప్రాచుర్యం ఉంది. ఆ శక్తినికూడా బహురూపాల్లో ఆరాధిస్తారు. ఏయే శక్తి రూపాలు ఎలా ఏర్పడ్డాయో తెలుసుకోవటం ఒక పెద్ద అధ్యయనం అవుతుంది. సాహిత్యాధ్యయన సందర్భంలో, ఏకవీర నవలానాయికకు రచయిత ఆ పేరునే ఎందుకు ఎంచుకున్నారని ఆలోచిస్తున్న ఈ సందర్భంలో అవసర మైనంత తెలుసుకొనే ప్రయత్నం ఇక్కడ జరుగుతోంది.

"వేదకాలం నుండి శక్త్యుపాసన ఉన్నదని ప్రాజ్ఞులైన పండితుల అభిప్రాయం. ఋగ్వేదంలో ఇంద్ర, అగ్ని, వరుణాది దేవతలకు ప్రాధాన్యం కనిపిస్తుంది. శతరుద్రీయ, నారాయణీయాలలో శివ విష్ణు విశిష్టత గోచరిస్తుంది. ఇలా ఉండగా కావ్యకంఠ వాసిష్ఠ గణపతిముని ఋగ్వేదం నుండి కాళీ, తారా, ఛిన్నమస్తాది దేవతా మంత్రాలను ఉద్ధరించి చూపి దశమహా విద్యా సూత్రావళి అనే పేరుతో వాటికి వ్యాఖ్యానం రచించారు. అథర్వణవేదంలో అభిచారిక ప్రక్రియల సందర్భంగా అసురీ దుర్గ, ప్రత్యంగిర వంటి తీవ్రదేవతల ప్రస్తావన కనిపిస్తుంది. అథర్వణ ప్రత్యంగిరా ఋక్కులను ఆత్మ రక్షణకు, శత్రుశిక్షణకు ఉపయోగించటం ప్రాచీన కాలం నుండీ ఉంది."

శీర్షికా వ్యాసాలు :

విద్వాన్ విశ్వం :

తెలుగునాట విద్వాన్ విశ్వం గారిది ప్రత్యేక స్థానం. వీరి జీవితంలో ఉద్యమం, సాహిత్యం, జర్నలిజం ముప్పేటగా కలిసిపోయాయి. ప్రాకృతం, సంస్కృతం, ఆంగ్ల భాషలను ఆకళింపు చేసుకున్న పాండిత్యం ఆయన సొంతం. వామపక్ష ఆలోచనలనూ, భారతీయ లోచనాన్నీ కలిపి చూసిన సమన్వయవాది విశ్వం.

ఛాందసమెరుగని సంప్రదాయవాది,
ఆవేశంలేని ఆధునికవాది,
మనసున్న మానవతావాది విశ్వం.

విద్వాన్ విశ్వం అనగానే చాలామందికి మాణిక్యవీణ కాలమ్ గుర్తుకువస్తుంది. అలాగే ఎంతో మందికి పెన్నేటి పాట, ఒకనాడు కావ్యాలు స్ఫురించవచ్చు. ఇంకొందరికి బాణుభట్టు కాదంబరి, కాళిదాసు మేఘసందేశం అనువాదాలు స్ఫురణకు రావచ్చు. అయినా, ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక సంపాదకుడిగానే ఆయన సుప్రసిద్ధులు. విద్వాన్ విశ్వం మొదట సంస్కృత ప్రాకృతాలను లోతుగా అధ్యయనం చేసి తర్వాత ఉపాధ్యాయుడుగా స్థిరపడకుండా, రాజకీయ ప్రవేశం చేసి అటు తర్వాత పాత్రికేయుడుగా సంపాదకుడుగా మన్నన పొందారు.

సంపాదకీయాలు :

పత్రికొక్కటున్న పదివేల సైన్యము
పత్రికొక్కటున్న మిత్రకోటి
ప్రజకు రక్షలేదు పత్రిక లేకున్న
వాస్తవమ్ము నార్ల వారి మాట

అని నార్ల వేంటేశ్వర రావు గారు సంపాదకీయు గురించి వర్ణించినారు. ఏ వార్తా పత్రికకైనా సంపాదకీయం ప్రధానమైనది. సంపాదకీయ రచనే పత్రికకు గుండె కాయలాంటిది. మనకు తెలుగులో సంపాదకీయాలు రచించిన మొట్టమొదటి సంపాదకుడు ముట్నూరి కృష్ణారావు. ఈయన కృష్ణా పత్రికు సంపాదకులుగా అనేక కాలాల పాటు పనిచేశారు. సంపాదకీయాన్ని ఎడిటోరియల్ వ్యాసం అని అంటారు. తెలుగులో అనేక మంది సంపాదకీయులుగా చాలా కాలాల పాటు పనిచేశారు. అందులో ప్రధానంగా ఎ.బి.కె. ప్రసాద్ గారు తన సంపాదకీయాలకు సాహిత్యకీయాలు మరియు నిబద్ధాక్షరి అనే పేరుతో సంపాదకీయాలు రాశారు. పొత్తూరి వెంకటేశ్వర రావు గారు తన సంపాదకీయ సంకలనానికి వ్యాస ప్రభ అనే పేరుతో తెలుగు సాహిత్యానికి పరిచయం చేశారు.

కథా ప్రక్రియ :

గద్య సాహిత్య ప్రక్రియల్లో కథ విశిష్టమైనది.

ఆబాలగోపాలన్నీ అలరింపజేసే ప్రక్రియ కథ. భారతీయ భాషల్లోని కథల్లో తెలుగు కథ ప్రత్యేక స్థానం ఉంది. ఆధునిక తెలుగు కవిత్వంలో వచ్చిన ధోరణులన్నీ కథల్లో కూడా పొడసూపాయి. స్త్రీవాద, దళిత వాద, ముస్లింవాద ధోరణులు తెలుగు కథను పరిపుష్టం చేస్తున్నాయి. అబ్బూరి చాయాదేవి 12 కథల్ని దండమూడి మహీధర్ శశిముదిరాజ్, విజయ రాఘవరెడ్డి, ఆచార్య శేషారత్నం, శాంతసుందరి అనువదించగా ఈ సంకలనానికి శాంతసుందరి సంపాదకత్వం వహించారు.

చోరకళ :

మనకున్న అరవైనాలుగు కళల్లో చోరకళ ఒకటి. మిగతా కళల్లో నాట్యం, శిల్పం, చిత్రలేఖనం తదితరమైనవి ఇంద్రియాలకు, తద్వారా మనసుకు ఆహ్లాదం చేకూరుస్తాయి కాబట్టి వాటిని కళలు అన్నందుకు మనకే తంటా లేదు. చౌర్యం అనగానే ఇదేమి కళ అనే ప్రశ్న రావాలి. పైగా చౌర్యం అనగానే చోరుని గురించి కాక, నష్టపోయిన వాని గురించిన ఆలోచనలు ముప్పిరిగొనడం కద్దు.

"మీ ఇంట్లో దొంగతనం జరిగిందా? నీ పర్సు కొట్టేశారా? అయ్యో.. ఎప్పుడు, ఎలా జరిగింది? -సానుభూతి! అంతే కానీ, ఆహా, ఆ దొంగ ఎవడో గానీ ఎంత సమర్థంగా కొట్టేశాడు? ఎంత బాగా పని నిర్వహించాడు? ఇలాంటి ప్రశ్నలు రావు. వచ్చినట్లైతే వాడు జీనియస్సు, పిచ్చివాడు లేదా మహా జ్ఞాని, తాత్వికుడు అయి ఉండాలి." కానీ, ప్రతి విషయానికి మినహాయింపు ఉంటుంది, ఉండాలి. అదొక ప్రపంచ నియమం.

సమీక్షలు :

ఒక విషయాన్ని పూర్తిగా విశ్లేషించి, వివరించడమే సమీక్ష అనబడుతుంది. అది ఒక ప్రచురణకు సంబంధించినది కావచ్చు. ఉత్పత్తి - సేవలు, ఆటలు, పుస్తకాలు, సంగీతం, నాటకాలు, సినిమాలు కావచ్చు. గృహోపకరణ వస్తువులు వాణిజ్య వకాశాలు, డబ్బు చెలామణి కావచ్చు, సమకాలనిన సంఘటనలు, ధోరణులు, రాజకీయాలకు సంబంధించినది కూడా కావచ్చు. ఆయా వాటికి సంబంధించిన కూలంకష వివరణ, విశ్లేషణలను సమీక్షగా చెప్పుకోవచ్చు. ఉత్పత్తిదారుడు తన వస్తువు మన్నన ఉపయోగిత విలువ గురించి ఇచ్చే వివరాలను ఆ వస్తు సమీక్షగా చెప్పుకోవచ్చు. ఒక ఏడాది కాలంలో సంభవించిన రాజకీయ పరిణామాలను, క్రీడలను, సినిమాలను ఇతర సామాజిక, సాంస్కృతిక అంశాల అవలోకనమే సమీక్షగా చెప్పుకోవచ్చు. గతాన్ని నిర్దేశించుకుని, భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఈ సమీక్షలు ఉపయోగపడతాయి.

పుస్తక సమీక్ష సాహిత్య విమర్శలో ఒక భాగం. ఇందులో ఆ పుస్తకంలోని విషయం, శైలి, ప్రత్యేకతల గురించి వివరించబడుతుంది. ఇది ఎక్కువగా పత్రికలలో చోటు చేసుకుంటుంది. ఇప్పుడిప్పుడే ఆన్ లైన్లో కూడా విస్తరిస్తున్నది. ఇవి చిన్న పేరాగ్రాఫ్‌గా వుండవచ్చు. ఒక వ్యాసంగా కూడా పరిణమించవచ్చు. సమీక్షకుడి వ్యక్తిగత అభిరుచుల మేరకు జరిగిన పుస్తక విశ్లేషణయే సమీక్షగా పరిగణింప బడుతుంది. సాహిత్య పత్రికలలో సమీక్షకులు ఆ పుస్తకాలను సమగ్రంగా అధ్యయనం చేయడమే కాకుండా ఆయా రచనలపై తమ అభిప్రాయాలు ఆలోచనలను కూడా పాఠకులతో పంచుకుంటారు. కొన్ని సందర్భాలలో పుస్తక సమీక్షలు ఇతివృత్త సారాంశానికే పరిమితమవుతాయి.

సమీక్షకులు ఎదుర్కునే ఇబ్బందులు :

తెలుగులో పెద్ద పత్రికలు, సాహిత్యాన్ని ఉద్ధరిస్తున్నామని చాటుకునే పత్రికలు కూడా సమీక్షకులకు డబ్బులు ఇవ్వడానికి గింజుకుని ఛస్తాయి. డబ్బులిచ్చే వ్యవహారమే వుంటే ఆ పత్రికల్లో పనిచేసేవారే ఎగబడి పుస్తకాలను తీసుకుంటారు. లేదా వారి అనుయాయులు, ఆశ్రితులను ముందుకు తెస్తారు. డబ్బులివ్వని పత్రికలకు, చిన్న పత్రికలకు సమీక్షలు చేసేవారు దొరకరు. కొన్ని పత్రికలకు సమీక్షలు చేసేవారు దొరకరు. కొన్ని పత్రికలలో సంపాదకుల కంటే సెక్షన్ ఇన్చార్జీల పెత్తనం ఎక్కువగా ఉ

ంటుంది. వారి అజ్ఞానం, మూర?త్వాన్నంతా సమీక్షలకు నెత్తిన రుద్దడానికి ప్రయత్నిస్తారు. ఈ పారుపడలేక సమీక్షకుల నెత్తిన రుద్దడానికి ప్రయత్నిస్తారు. ఈ పారు పడలేక సమీక్షకులు స్వచ్ఛందంగా తప్పుకుంటారు.

ఈ రోజుల్లో విజ్ఞానసాంకేతికరంగాలు పూర్తిగా భిన్న మైన పద్ధతిలో నడుస్తాయి. ప్రతిదానికీ ధనం సమ కూర్చడం, వాటిద్వారా తయారైన వస్తువుల విక్రయంవల్ల కలిగే లాభాలూ అన్నిటినీ సక్రమంగా, ప్రణాళికాబద్ధంగా చేపడతారు. శాస్త్రవేత్తలమధ్య సమాచారం ఇచ్చి పుచ్చుకునేందుకు తరుచుగా ప్రపంచమంతటా సమావేశాలూ, వారి పరిశోధనల గురించిన వివరాలను ప్రచురించి, పంపిణీ చేసేందుకు ఎన్నో పత్రికలూ ఉం టాయి. ఇంటర్నెట్ వచ్చాక ఈ సమాచారవినిమయం మరింత విస్తృతంగా, ఎక్కువగా జరుగుతోంది. ఇదంతా జరుగుతున్నప్పతికీ పదునైన బుద్ధిగలవారు పరస్పరం జరుపుకునే పిచ్చాపాటిలో ఎన్నో కొత్త ఊహలు మెరుపుల్లా మెరుస్తాయనే విషయంలో మటుకు సందేహంలేదు. ఇవి ఎన్నో సందర్భాల్లో ఉన్నతమైన ప్రగతికి దారితీశాయి.44 ప్రజలకు శాస్త్ర విజ్ఞానాన్ని కలిగిస్తూ లోకానికి హితాన్ని కలిగించడమే పై రచనా ఉద్దేశ్యం. ఏ సాహిత్య ప్రక్రియ అయినా సమకాలిన జీవన, సాంకేతిక రంగాలను పాఠకులకు తెలియ చేసినప్పుడే ఆ సాహిత్యం చిరకాలం మనగలుగు తుంది. శాస్త్రవిజ్ఞానాన్ని తెలుగు బ్లాగుల ద్వారా అధ్యయనం చేశాను.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

సినిమా గీతాలు – సాంస్కృతికే పరిశీలన

– రాజబాబు చెందుకుర్తి, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, ఆర్ట్స్ కళాశాల (అ), ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం..

కవిత్వానికి ఎన్నడూలేని శ్రోతలను, రస వినిమయ శక్తిని కలిగించిన మిశ్రకళారూపం సినిమా గీతం. కథాకథనాలతో మమేకమై, జీవిత స్పర్శలతో రసజ్ఞులను అలరించిన ఒకనాటి సినిమా గీతం - నేడు కేవలం కాలక్షేప కళా ప్రక్రియగా పరిణమించిందని, శ్రావ్యశీలత కంటే దృశ్య ప్రాబల్యానికే వశమైందని, వాద్యధ్వనుల హోరులో పదాలు వినిపించడం లేదని, వినిపించినా పరభాషా గీతాలను తలపింపజేస్తున్నాయని, అశ్లీల, అన్వయ రాహిత్యాలతో అయోమయంగా తయారయ్యిందని పలువురు అభిప్రాయ పడటం జరుగుతుంది.

పాట - ఆవిర్భావం :

ఉర్విపై ఉదయించిన మానవుని ఊహలకు రెక్క లొచ్చిన క్షణంలోనే ఉద్భవించింది పాట. ప్రాక్తన మానవుడు సుఖదుఃఖాది అనుభూతులను పొందినపుడు తదనుగుణంగా చేసిన ఆలాపనలు, ఆక్రందనలే పాటకు తొలి బీజాలని పరిశోధకుల నిర్ధారణ. ప్రపంచంలో ఏ భాషలోనైనా మొట్టమొదట పుట్టింది పాటే. పాట ఆటవికం, జానపదం దశల నుండి నాగరికదశకు చేరు కుంది.

ఈనాటి నాగరిక మానవుడూ, వేదకాలం నాటి వైదిక మానవుడూ - అంతకు ముందు ఆటవిక మానవుడే. కాబట్టి పాట కూడా ఆటవిక దశ నుంచి జానపద దశ కొచ్చింది. అడవుల్లోంచి జాన పదాల్లోకి వచ్చింది. జాన పదాల్లోంచి పట్టణాల్లో కొచ్చింది. పట్టణాల్లోంచి నగరాల్లో కొచ్చింది. అంటే ఆటవిక దశ నుంచి నాగరిక దశ వరకు సాగిన లయ ప్రస్థానంలో చిందుతో పాటు, ఆటతో పాటు పుట్టింది పాట. కావుననే మౌఖిక సాహిత్యంలో ప్రధాన మైంది పాట అన్న విషయాన్ని పండితులందరూ అంగీకరిం చారు. ఎందుకొరకు పాట ఏర్పడింది అన్న అంశానికొస్తే "మానవ చిత్త ప్రవృత్తి ప్రకటనకు మరియు భౌతిక శ్రమను, మానసిక ఆవేదనను మరపించి, ఆహ్లాదాన్ని కలిగించడం కోసమై ఏర్పడిన కళారూపమే పాట. సమస్త సాహిత్య ప్రక్రియల్లో పాట చాల పదునైన ఆయుదం. మనిషిని సొంతం చేసుకోగల లక్షణం ఒక్క పాటకు తప్ప మరే ఇతర సాహిత్య ప్రక్రియల్లో పాట చాల పదునైన ఆయుదం. మనిషిని సొంతం చేసుకోగల లక్షణం ఒక్క పాటకు తప్ప మరే ఇతర సాహిత్య ప్రక్రియలకు లేదు" అన్న ప్రజా గాయకుడు గద్దర్ పలుకులు సమాధానంగా చెప్పవచ్చు.

శాస్త్రీయ సంగీతం - సినీ సంగీతం :

వాస్తవానికి శాస్త్రీయంగాని సంగీతమే లేదు. అయితే కర్ణాటక సంగీతం ఉందంటే అది అందరికీ సులభంగా అర్థం కాదు. అందులో స్వరాలు, వాటిని పాడే నియ మాలు క్లిష్టంగా ఉంటాయి. అవే స్వరాలున్నా సునాయాసంగా పాడే నియమాలు కొన్ని సంగీతంలో ఉ న్నాయి. అట్టి నియమాలతో కూడినదే సినిమా సంగీతం. నలుగురి నోళ్ళలో నానేటట్లు పాడడమే సినిమా సంగీతం పరమావధి, శాస్త్రీయ, లలిత సంగీతాల కంటే భిన్న మైందిగా కొన్ని స్వరాలు ఉంటాయి. ఆయా స్వరాల సమ్మే ళనం శ్రావ్యత ప్రాధాన్యముగా కూర్చబడినవి గావున ఒకసారి సినిమా పాట వింటే, ఆ పాటను ఎవరైనా అలాగే పాడడం చాలా వరకు సాధ్యమవుతుంది. శాస్త్రీయ సంగీతం పాడడానికి ప్రత్యేకమైన కొన్ని నియమాలు, నిబంధనలను తు.చు. తప్పక పాటించాలి. ఫలానా రాగం పాడుతుంటే - ఆ స్వరస్థాయి ఇత్యాదులన్నిటినీ తప్పించ కుండా పాడవలసి ఉంటుంది. అందులో ఏది లోపించినా ఫలితం సున్న, సినిమా సంగీతానికి అలాంటి నిబంధనలు ఉండవు. సామాన్య ప్రేక్షకుని జీవితంలో పాటకి ఉన్న

స్థాయిని బట్టి రూపొందినది కావున చప్పున నోటికందు తుంది. శాస్త్రియ సంగీతం విశేష ప్రజాధారణకు నోచు కోవడం లేదు. ఇక సంగీతమంటే అసలు తెలియని వాళ్ళకు శాస్త్రియ సంగీతం కొరకరాని కొయ్యలాగ స్ఫూరిస్తుంది. భాషా, భావాలరీత్యా కొన్ని సందర్భాలలో సినిమా గీతాలు చవకబారుతనానికి లోనైనా సులువుగా పాడుకోడానికి వీలుగా ఉంటాయి. గావున వాటిపట్ల జనం విశేషాదరణ చూపుతున్నారు.

ఇక లలిత సంగీతముందంటే - భావగీతాలకు లలితంగా బాణీలు కూర్చడం వ్యాపారాత్మక పోటీ - దృశ్య ప్రాధాన్యత వంటి మౌలికాంశాలతో దీనికి ప్రమేయం లేదు. లలిత గీతాల పట్ల రేడియో చేస్తున్న ప్రోత్సాహం ప్రశంసించదగినదే. కానీ కేవలం శ్రావ్యానికే పరిమితమైన లలితగీతాలకు బాణీలు కూర్చడంలో సంగీత దర్శకులు నిర్వహించే కృషి సినిమా సంగీత దర్శకులు చేసే కృషితో పోల్చితే చాలా స్వల్పం. అందుచేత లలిత సంగీతాలు అధిక జనాదరణకు నోచుకోవడం లేదు.

సినిమా గీతం - సాహిత్య ప్రక్రియ :

"హితేన సహితం సాహిత్యం" అన్న లాక్షణి కోక్తి ప్రకారం మంచిని బోధించేది, లోక హితాన్ని కాంక్షించేది మేలిమి భావాలతో కూడిన రచనను సాహిత్యంగా గౌరవించవచ్చు. పై లక్షణాలను ఆకలింపు చేసుకుని మానవ మనుగడ లోని అనేక మజిలీల్లో పెనవేసుకునే మమతాను బంధాలకు భాష్యం చెప్పి, మనోవికాసాన్ని కల్గించడంతో పాటు, సామాజిక శ్రేయస్సుకు శక్తిమేర ఉపయుక్తం అయింది సినిమా గీతం. కావున సినీగీతాలలోని రచనలకు సాహిత్య గౌరవం లభించింది. వివిధ స్థాయిల్లో పలు సాంస్కృతిక సంస్థలు, 'ఉత్తమ గీతం' అనే పేరుతో ఆయా గీతాలను రచించిన సినిమా గేయ రచయితలకు అవార్డులు బహుకరించడమే ఇందుకు నిదర్శనం.

కళ - కళ కోసమా? లేక ప్రజల కోసమా? అన్న ప్రశ్నకు - ప్రజోపకారమే కళ యొక్క పరమ ప్రయోజనమన్నారు. చాలా మంది పండితులు. అదే నిజమయితే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజాభాషలో సృజింపబడి - ఆనందంతో పాటు ఎంతో కొంత ఉపదేశాన్ని అందిస్తున్న సినిమా గీతాలను కళ ప్రయోజనాన్ని నెరవేర్చుతున్న సాహిత్య ప్రక్రియగా నిర్ధారించడం సముచితమే.

సినిమా గీతాల్లో సాహిత్యమా? అని ఆగ్రహించేవారున్నారు. అలాగే సినీ గీతాల్లో సాహిత్యం నేతిబీరకాయలో నేయి లాంటిది. అని హేళన చేసేవారున్నారు. నేడు అధిక శాతం విడుదలవుతున్న - వినిపిస్తున్న సినీ గీతాల దృష్ట్యా పై వ్యాఖ్యానాలు సమంజసమే అని కొంతమంది కనిపించినా ఈ అపవాదు మొత్తం సినిమా గీతాలన్నింటిపై ఆపాదించడం సబబు కాదు. ఉత్తమశ్రేణి సంగీత సాహిత్యాలు మేలు కలయికతో పరిమళించి - రసికరాజ తగువారము కామా? అని పండితుల ప్రసంసలందినదే సినిమా గీతమే. జీవితమే సఫలమూ - రాగసుధా భరితము, చల్లని వెన్నెలలో - చక్కని కన్నె సమీపంలో అనే లలితభావాల వెల్లువతో సహృదయుల మన్ననలందినది సినిమా గీతమే. జయమ్ము నిశ్చయమ్మురా - భయమ్ము లేదురా - జంకు గొంకు లేక ముందు సాగిపొమ్మురా" అని కర్తవ్యపదేశాన్నిందించిన చైతన్య తరంగిణీ సినిమా బాణీయే. కాబట్టి ఆమని పాడమే హాయిగా అని లాలించినా..... ఆకు చాటు పిందె తడిసె అని కల్పించినా సినిమా గీతానికే చెల్లింది. అయితే చాలా మంది సినిమా గీతాలలో సాహిత్యము ఇతర అంశాల గురించి చెబుతూ "గతమంతా ఆహ్లాదము ఇప్పుడంతా అశ్లీలము అంటున్నారు. నిజమే కాని యుగధర్మాన్ని అనుసరించి సినిమా గేయ సాహిత్యంలో ఒకెనాటి సున్నితత్వం - ధ్వని మర్యాద - అలంకార ఔచిత్యం వంటి సాహితీ సాంప్రదాయాలు కనుమరుగై వాటి స్థానంలో పచ్చి మొరటు మాటలు - అశ్లీలార్థాన్ని స్ఫురింపచేసే శ్లేషలు, జుగుప్సాకరమైన రతికూజితాల్ని ధ్వనింపజేసే మూలుగులు. నిటూర్పులు విస్తృతమైనాయి. దీనినెవరు కాదనలేరు. అయితే ఇన్ని అవకతవక పద విన్యాసాలలో కూడినప్పటికి జనాదరణకు మాత్రం

సినీగీతం దూరం కాలేదనే వాస్తవాన్ని కూడా అంగీకరించాలి. అందుకు కారణం వాటిలోని భాషా సరళతే.

నూతన పద ప్రయోగాలు చేసి ప్రణయోన్నతికి నిదర్శన ప్రాయమైన ఆరాధనాతత్వాన్ని యుగళగీతాలలో ఏ రీతిగా పొదిగి చూపవచ్చునో నిరూపించారు సినారె.

"నన్ను దోచుకుందువటే
వన్నెల దొరసానీ
కన్నులలో దాచుకొందు
నిన్నేనా స్వామి
తరియింతును నీ చల్లని
చరణమ్ముల నీడలోన
పూలదండవోలె - కర్పూరకళికవోలె
ఎంతటి నెరజాణవొ నా
అంతరంగమందు నీవు
కలకాలము వీడని సంకెలలు వేసినావు
నా మదియే మందిరమై
నీవై ఒక దేవతవై
వెలసినావు నాలో - నే - కలసిపోదు నీలో
ఏనాటిదో మన బంధం
ఎరుగరాని అనుబంధం
ఎన్ని యుగాలైనా ఇది యిరిగిపోని గంధం.

ఈ యుగళగీతకు సి.నా.రె తొలి సినిమా గీతం కావడం ఇక్కడ చెప్పుకోదగ్గ విశేషం. ఈ గతంలో ఉదాత్త భావ స్పర్శతో ప్రయోగించబడిన 'దోచుకోవడం', 'దాచుకోవడం', వంటి పదాలు అనంతర దశలో ఏర్పడిన అనివార్య పరిస్థితుల రీత్య విశృంఖలమైన అశ్లీల శృంగారాన్ని ధ్వనింపజేసేందుకు ఉపయోగించబడటం జరిగింది. కానీ ఈ దశలో చిత్రనిర్మాణ వ్యవస్థలో ఉచితానుచిత పరిజ్ఞాన నేపథ్యం నిలిచి ఉండటం వల్ల పైనుదహరించిన ప్రణయగీతాలు వెలువడడానికి అవకాశం ఏర్పడింది.

"విరించినై విరచించితిని ఈ కవనం
విపంచినై వినిపించితిని ఈ గీతం

అని గర్వంగా వెండితెరకు పరిచయమయ్యారు సీతారామశాస్త్రి. ఉత్తమాభిరుచి కలిగిన నిర్మాణ దర్శకులు కల్పించిన అవకాశం మేరకు బావుకత్వ ప్రాధాన్యత కల్గిన కవితా శిల్పంతో సినీగీతాన్ని సింగారించి సాహితీ ప్రయులెల్లరినీ అలరింపజేస్తున్నారు.

"ఆది బిక్షువు వాడినేది కోరేది
బూడిదిచ్చే వాడినేది అడిగేది" - సిరివెన్నెల

"ఔరా అమ్మక చెల్లా
ఆలకించి నమ్మడమెల్ల" - ఆపద్బాందవుడు

"తరలిరాద తనే వసంతం
తన దరికి రాని వనాలకోసం" - రుద్రవీణ

"శివపూజకు చివురించిన
సిరిసరి మువ్వ" - స్వర్ణ కమలం

ఇక్కడ ఒక విషయం మాత్రం చెప్పి తీరాలి. 'శంకరా నాదశరీరాపరా', ఆనతి నీయరా హరా' వంటి గీతాల ద్వారా కవికి ఆత్మతృప్తి కలిగినా అట్టి గీతాలు రచించేందుకు అవకాశాలు తక్కువ. బాక్సాఫీసు వసూళ్ళ సూత్రం మేరకు మాస్ అప్పీలున్న గీతాలను ఆశించే నిర్మాతలే అధికం కాబట్టి వారేది కోరితే అట్టి రచనను అందించడమే వృత్తిగా చేసుకున్న సినీకవులు కమర్షియల్ సాంగ్స్‌ను ఎక్కువగా రచించవలసి వస్తుంది. పైగా సాహిత్య విలువలతో కూడిన గీతాల కంటే - 'బోటనీ పాఠముంది - మ్యాటనీ ఆటవుంది' వంటి సరదా పాటలకే జనాల్లో ఎక్కువ ఆదరణ ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యం - కళాత్మకమైన ఉత్తమ గీతాల ద్వారా కేవలం పేరు మాత్రమే దక్కుతుంది. మాస్ గీతాల అల్లికలోను వారి వారి వ్యక్తిగత బాణీని బట్టి సాహిత్య స్థాయి రూపొందడం జరుగుతుంది.

"ఏందిబే ఎట్టాగ ఉంది ఒళ్ళు
ఎక్కడో గుచ్చావు చేపముల్లు"
ఓసిని ఇంకాస్త ముందుకెళ్ళు
చట్టిలో సరుకేదో నింపుకెళ్ళు" - ఘరానా మొగుడు

"అంజనీ పుత్రుడా వీరాధి వీరుడా
వీరుడా ధీరుడా
నీమీద నాకు యహూ - ముఠామేస్త్రి
"చలో నా చక్కెర కేళీ
చేరుకో రాత్రి తినాలి" - అల్లరి అల్లుడు

ఇత్యాది గీతాలలో ప్రయుక్తమైన చక్కరకేళీ, చాపములు చట్టి వంటి పదాలు సెక్స్ మసాల ఘాటును గుభాళింపజేయడానికి నిర్దేశింపబడినవే. ఇట్టి గీతాలకు అమితమైన ప్రజాధరణ లభించడంతో అంత్యప్రాసల పేరుతో కొన్ని పదాలను పేర్చి అశ్లీలార్థాన్ని ధ్వనింపజేసే విధానం కూడా 90వ దశకం ప్రథమార్ధంలో స్పష్టంగా కన్పిస్తుంది.

ఈ సందర్భంగా సినిమా నిర్మాతలకు మనవి చేయవలసిన ముఖ్యాంశం. కేవలం దనార్జనే లక్ష్యమౌతే సినిమా రంగాన్ని మించి అధిక లాభాలను అందించే వ్యాపారాలెన్నో ఉన్నాయి. వాటిని చేపట్టి అత్యధిక ధనాన్ని వారు సంపాదించుకోవచ్చు. ధనార్జన లక్ష్యంతో పాటు సామాజిక పరమైన బాధ్యత, ఉత్తమ కళాభిరుచి కల్గినవారు మాత్రమే చిత్రనిర్మాణం చేపడితే ఎన్నో ఉత్తమ వృత్తాలు, ఉత్తమ దృశ్య కావ్యాలుగా రూపొందించడానికి అవకాశం లభిస్తుంది. యువతలోని బలహీనతలను సొమ్ము చేసుకునే ప్రయత్నం చేయకుండా, సినిమా అనే శక్తివంతమైన ఆయుధాన్ని సాంఘిక ప్రయోజనానికి సన్మార్గంలో వినియోగించిన అన్నపూర్ణ సంస్థ అధినేత దుక్కిపాటి మధుసూదనరావు ప్రకటించిన అభిప్రాయం ఈ సదర్భంగా స్మరణనీయం. "చిత్రనిర్మాణాలకు డబ్బు సంపాదన అవసరమే, ఎవరైనా డబ్బు కోసమే సినిమాలు తీస్తారు. సినిమా ద్వారా ప్రేక్షకుడి 'ఈగో' దెబ్బతినేంతగా నీతులు చెప్పకూడదు. మనం తీసే సినిమాలు చూసే ప్రేక్షకుల్లో మన పిల్లలు కూడా ఉంటున్న వాస్తవాన్ని మనం విస్మరిస్తే అంతకు మించిన ఆత్మద్రోహం మరొకటి ఉండదు. శ్రావ్య పరంగాను, దృశ్యపరంగాను సర్వకాలిక విలువలను విజ్ఞానపరంగాను, వినోదపరంగాను సినిమా మనకు అందిస్తుంది.

ఆధారగ్రంథాలు :

1) ఎంకిపాటలు - నండూరి సుబ్బారావు
2) సినిమా గీతాలు - సాంస్కృతిక పరిశీలన - బి.కులశేఖర్
3) ఆధునికాంధ్ర ప్రయోగములు - సంప్రదాయములు - సినారె

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

రామాయణ, భారతాల్లో పాత్రలు – వ్యక్తిత్వ వికాసం

– కె. వసంతరాజు, తెలుగు భాషోపధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిగ్వాల్, సంగారెడ్డి జిల్లా.

మానవులకు వచ్చే అన్నిరకాల కష్టాలకు పాపమే కారణము. పాపము తొలగినచో జీవితమంతా సుఖ మయంగానే ఉంటుంది. కావున పాపం తొలగాలి. అట్టి పాపాన్ని తొలగించుటలో రామకథ అగ్రగణ్యము. వాల్మీకి కాలం నుండి నేటి వరకును అనేక మంది మహాకవులు వివిధ ప్రక్రియలలో రామాయణాల రచనలు చేస్తున్నారు. ఓ మహాకవి, అందరు రామాయణాలే రాస్తారేమిటి? అని ఎవరైన ఆక్షేపిస్తారేమోనని, తనే సమాధానం చెప్పు కున్నాడు. తన గ్రంథంలో అందరిలాగే తాను రామాయణ కథారచనకు పూనుకోవడం తన తప్పుకాదని అది రాముని గుణగణాల తప్పని, రాముని లాంటి ఉత్తమ ఉదాత్త నాయకుడు ఇతరుడెవ్వడు లేడని అందుకే తాను గూడ రామాయణ కథనే వ్రాయవలసి వచ్చిందని అంటాడు.

శ్రీరాముడు:

శ్రీరాముడు, సీతాలక్ష్మణ సమేతుడై దశరథుని దర్శిం చుటకై ఛత్రమును విడచి పాదచారియై వెళుచున్న రాముని చూచి జనులందరు దుఃఖించిరి. ఇతడు ఐశ్వర్యమును రూచి చూచిననవాడు. కోరికలు కలవారి కోరికలను తీర్చగలవాడు. ధర్మమునందున్న శ్రద్ధచే తండ్రి మాటను అసత్యము చేయకూడదని కోరుచున్నాడు. పూర్వము సీతను చూడవలెనన్న ఆకాశములో సంచ రింపగలిగిన వారు కూడా చూడలేకపోయేవారు. అట్టి సీతను ఈనాడు రాజవీధులలో నున్న జనులందరును చూచుచున్నారు. రాజు (దశరథు)నకు ఏదో భూతము ఆవేశించి ఈ విధముగా మాట్లాడుతున్నాడు. ఏ రాజైనను గుణములేని పుత్రుని వెళ్ళగొట్టుటకు కూడా ఇష్టపడరు.

ఉత్తముడైన రాముడు, క్రూరత్వము లేకుండుట, జాలి, విద్య, మంచి శీలము, ఇంద్రియముల నిగ్రహము అను ఆరు గుణములతో ప్రకాశించుచున్న రామునికి జరుగుచున్న అన్యాయమును చూచి ప్రజలందరును గ్రీష్మఋతువు నందు నీరు ఎండి బావుటచే జల జంతువుల వలె గొప్పబాధను అనుభవించిరి. ప్రజ లందరూ తమ పొలములను, ఇండ్లను, ధనమును, సమస్తమును వదలి రామునితో కలిసి వనములకు వెళ్ల వలెనని "నిశ్చయించుకునిరి. తాములేని అయోధ్యా నగరము పాడు బడిపోవుననియు, ఇదియే అరణ్య మగుననియు, తాము రామునితో కలిసి పోవు అరణ్య ములే అయోధ్యనగరిమగుననియు, వనము అయిన అయోధ్యలో కైకేయి ఉండునని, పుత్రబాంధవాదులతో కూడిన కైకేయి క్రూర మృగములతోను, పక్షులతోను నిండిన తృణమాంస ఫలమును తిను జంతువుల దేహమును పొంది పరిపాలించుగాక. మన మందరము రామునితో కలిసి వనములో సుఖముగా నివసించెదమని జనులందరూ అనేక విధములుగా పలుకుచున్న మాటలను వినిన పిమ్మట కూడ అతని మనస్సునకు ఎటువంటి వికారము కలుగలేదు. ధర్మాత్ముడును, మద గజగమనము వంటి గమనము కలవాడైన రాముడు దూరము నుండి కైలాస శిఖరమువలె కనబడుచున్న తండ్రి గృహమును సమీపించి దీనవదుడై ఉన్న సుమంత్రుని చూచెను. అచటనున్న వారంతా దుఃఖితులై

చూచి కూడా దుఃఖింపక చిరునవ్వుతో తండ్రివద్దకు వెళ్ళెను. అయితే పిల్లల విషయములో పులి కోపము నుండి లేచి వచ్చినట్లుగా కోపగృహము నుండి కైకేయి, దశరథునకు దర్శనమిచ్చినట్లుగా పేర్కొనుట సనాతన సాంఘికాచారాములను వివరించుట, విశ్వనాథ వారి లోకజ్ఞతను తెలియజేయుచున్నది.

రాముడు, మహారాజా ! నేను అరణ్యములో నివ సించెదను. నా నిమిత్తమై నీవు నీ మాటను అసత్యము

చేయవద్దు. నేను పదునాలుగు సంవత్సరాలు వనవాసము చేసిన అనంతరము తిరిగి వచ్చి తమ పాదములకు మరల నమస్కరించెదను. సత్యపాశముచే బంధింపబడిన రాజును కైకేయి రహస్యముగా రాముని త్వరగా పంపి వేయుమని ప్రేరేపింపగా, దుఃఖితుడైన రాజు ఐహికాభి వృద్ధి కొరకును, తిరిగి వచ్చుటకు వెళ్ళుము. నీ మార్గము మంగళకరమగునని, దుఃఖ శూన్యమై ఎటువైపు నుండ భయములేనిదై ఉండునని ఆశీర్వదించెను. ఈ ఒక్క రాత్రి తనతోను కౌసల్యతోను గడువు కోరగా దానిని వినయముతో తిరస్కరించి రాజ్యమును భరతునకు ఇమ్ము, నీవు కైకకు ఇచ్చిన వరమును పూర్తిగా నెరవేర్చి సత్యసంధుడవు అగుము. మహారాజా ఇంక క్షణము కూడా ఇక్కడ ఉండజాలను. నా నిర్ణయమునకు తిరుగు లేదు. మేము వనము వెళ్ళి ప్రశాంతమైన లేళ్లతో నిండినదీ అనేక విధములగు పక్షుల ధ్వనులతో కూడిన దైన వనములో సుఖముగా విహరించెదమని చెప్పెను. దుఃఖమును అణచి పెట్టు జనులందరికిని నీవు ధైర్యము చెప్పవలెనని పలువిధములుగా నచ్చ చెప్పి రాముడు సీతాలక్ష్మణ సమేతుడై వనములకు బయలుదేరెను.

తల్లియైన కౌసల్యకు ప్రదక్షిణ చేసి నమస్కరించి, అమ్మా నీవు దుఃఖింపకుము. తండ్రిగారిని చూచుకొ చుండుము చూచుచుండగనే పదునాలుగు సం॥ల వనవాసము పూర్తిచేసుకుని తిరిగి వచ్చెదను. అని తన నిశ్చితాభిప్రాయమును తెలియజేసి సుమిత్ర మిగిలిన మూడు వందల యాభై మంది తల్లులకు నమస్క రించెను. సీతారామ లక్ష్మణులు దీనుడైన రాజునకు నమస్కరించెను. సుమిత్రలక్ష్మణుని కౌగిలించుకుని తల వాసన చూచి నీవు వనములకు వెళ్ళుటకు అనుమతించు చున్నానని, రాముని వెన్నంటే ఉండుము. రాముని తండ్రిగాను, సీతను నేను (సుమిత్ర)గా, అడవి యే అయోధ్యగా భావింపుమని చెప్పెను. అంతట వినయ వంతుడైన సుమంత్రుడు సీతా రామలక్ష్మణులను రథము పై కూర్చుండబెట్టుకుని రాముని అనుమతితో రథమున వనములవైపుకు నడిపించెను.

ఒక రకంగా వాలి తనవారి గురించి రామునికి చెప్పడంలో శరణాన్ని ప్రతిపాదించి రామునితో భాషిం చాడు. మరొక కోణంలో తనవారికి రామశక్తిని నర్మగర్భంగా తెలియజేస్తూ, బుద్ధిని పెడదారి పట్టవద్దనే సందేశాన్ని ఇమిడ్చి ఒక వేళ ప్రలోభానికి లోనై తప్పిదాన్ని చేస్తే తనగతే వారికి పడుతుందని హెచ్చరించాడు. ఈ భావ నమన్వయాన్ని విశ్వనాథ చక్కగా ఉపయోగించు కున్నారు. రామ తత్వాన్ని ఒక విధంగా లోక విదితము చేయడమే వారి ప్రధాన ఉద్దేశ్యము. అయితే దాని పరిపూర్ణతకు వాలిని ఊతంగా తీసుకున్నారు అని స్పష్ట మవుతుంది. వాలి హృదయము శ్రీరామునికి అవగతము అయినది, ఊరడించడం ప్రారంభించినాడు. ఇపుడు స్వామి హృదయంలో క్రోధము లేదు. వాలి సుగ్రీవులను సమానంగానే భావించాడు. అదే విషయాన్ని అతనికి తెలియజేశాడు. శ్రీరాముడు వాలిని ఊరడించడం ద్వారా మభ్య పెట్టలేదు. శాశ్వతమైన ధర్మ సూత్రాలను ప్రతిపాదించి భయరహితమైన అభయాన్ని అతని జాతికి, అతని చివరి క్షణాలలో అనునయ రూపకంగా ఒక వరముగా ప్రసాదించాడు. ఇక్కడ విశ్వనాథ రామునిలో ఔదార్య గుణాన్ని బలంగా ప్రవేశ పెట్టుట ద్వారా అటు వంశ ప్రతిష్టకు, ఇటు అవతార తత్వానికి సమానత్వాన్ని అందించి రామ పాత్రను పూర్ణనాయక పాత్రగా నిగ్గు తేల్చారు.

రామపాత్ర ప్రాణి ధర్మం పాటించింది. ధర్మ రహిత మైన అర్ధకామాలు విశృంఖల స్వేచ్ఛ సంచరిస్తే వచ్చే పరిణామాలకు వాలి బాధ్యతను గుర్తు చేసి జ్ఞానోదయం చేయడంలో రామపాత్ర హుందాగా వ్యవహరించింది. చెట్టుచాటు నుండి చంపడం న్యాయమా అన్న వాలి ప్రశ్నకు "దండింప తగిన వానితో రాజు ఎదురుగా నిలబడి యుద్ధం చేయాలనే ధర్మం లేదు" అన్న ధర్మ సూత్రాన్ని బహిర్గతం చేస్తాడు రాముడు! మృత్యువే

లేకుంటే అహంకార పూరితులైన వారికి పట్టపగ్గాలుం టాయా'' అని అనడంలో రామ పాత్ర కావాలంటే బాహ్యంగా వాలికి ఈ ధర్మబోధచేసినట్లని పించినా ఇది సుగ్రీవుడికి కూడా ఇచ్చిన నర్మగర్భమైన సందేశంగా కూడా చెప్పుకోవచ్చు.

రాముడు సాధుగుణ స్వభావుడు సరస, సామ, దాన, బేధ, దండోపాయ చతురుడు మిత్రధర్మమును ఎరిగిన వాడు, మిత్ర అధర్మమును సహింపనివాడు, నతీ వియోగమున తల్లడిల్లువానిగను సృష్టిచేసి రామ పాత్ర సాధారణము నుండి అసాధారణతకు ఎదిగినట్లుగా పాత్రను విశ్వనాథ ఎరుక చేసినారు. మిత్రుని సుఖమును తలచి రాముడు ఒక పరిధిలో తానును సంతోషించి నాడు. అంతలోనే సహజ మానవ స్వభావమును ప్రకటితము చేయుచు, సుగ్రీవుని యెడ వైర భావములను ప్రదర్శితము చేసినాడు. ఇటుల ఒక పాత్రను దంద్వ భావముల ఒకే విధముగా తెలియజేయుట యందు విశ్వనాథ ఔన్నత్యమును, ఔచిత్యంను పాటించినారు. ఈశ్వర అనీశ్వర తత్వములను విశ్లేషించి వివరించుట అనునది విశ్వనాథ వారి గొప్ప ప్రయోగముగా భావింప వచ్చును. రాముడు సుగ్రీవుని స్నేహమును అగ్నిసాక్షిగా చేసుకొనుట చేత ఒక యెడ పవిత్రత మరొక విధముగా నిప్పుతో చెలగాటమాడరాదన్న విజ్ఞత ప్రదర్శించి తన అవతార మూర్తి మత్వమునకు పెంపు గూర్చినారు. ఈ విధముగా విశ్వనాథ కల్పవృక్ష రాముడు లోకవ్యవ హరములను తనవిగా చేసుకుని అలౌకికానందమునకు పెన్నిధిగా ఆత్మీయ మూర్తిగా ప్రకాశించినాడు. గడచిన కాలము, జరిగిన ఘటనలు విధిలీల అనిపింప జేసి రాముని సామాన్యునిగాను, కష్టముల కోర్చి ఔదార్యమును నిల్పి సర్వధర్మముల ఆటపట్టు అయి ఉన్న రాముడు సుగ్రీవుని జాడ కానక ఆతనిని, అతని బుద్ధిని వక్రమని తలంచుట యుక్తమేనను విశ్వనాథ వారి భావన మూలమున కు ప్రాణము పోయుచు, నతీవతి బంధమును, మిత్ర ధర్మమును యుగయుగములకు అందించవలెనను విశ్వనాథ వారి తపన కిష్కింధ కాండము నందు రాముని ప్రతి కదలికలోను ద్యోతకమవుతుంది. హితునికి సోదరుని ద్వారా మంచి మాటను, మాట మరచిన యెడల ముంచుకువచ్చు ఆపదను తెలియ జేయుట ద్వారా రాముని సమయ పాలనము మిత్రుని యెడ తరుగని గౌరవము ప్రకటితములై లోకాను సరణమునకు రాముడొక్కడే ఆదర్శ ధర్మమని ప్రతి పాదించుచు విశ్వనాథ ఒక సందేశమును లోకమునకు అందించి కాగల లోక కళ్యాణ కార్యమునకు రాముని సంసిద్ధుని చేసి వెలుగు చీకటుల సమ్మిళితమే జీవితమని రామపాత్రకు సరిపోల్చి సత్యమును ఈ సన్నివేశమునందు సజీవత్వము చేసి నిలిపినారు.

లక్ష్మణుడు :

రాముడు రాత్రులందు శయనించి ఉన్నప్పుడు భార్యా (సీత) స్మరణము చేత దుఖించు చున్న రాముని లక్ష్మణుడు ఓదార్చుచు ఓ ! వీరుడా ! నీవు దుఃఖించవద్దు. నీవు లోకములో చేయవలసిన కర్తవ్యములను చేయుచు, వాటి ఫలము సిద్ధించుటకై దేవతలను కూడ పూజించు చుందువు. మరియు నీవు (రాముడు) ఆస్తికుడవు, ధర్మస్వభావము కలవాడవు, కనుక నీవు దుఃఖమును విడచి పెట్టుము. అపుడే నీవు రావణుని సంహరించగలవు అని పలికెను. లక్ష్మణుడు పలికిన హితకరమైన శు భకరమైన, మాటలను వినిన రాముడు ఓ! లక్ష్మణా! ప్రేమ, స్నేహముగల హితము కోరు, సత్యమైన పరా క్రమము కలపురుషుడు ఏ మాటలను చెప్పవలెనో ఆ మాటలను చెప్పినావు. నేను ఈ శోకమును విడచి, అడ్డు లేని నాతేజస్సును వృద్ధి పొందించుకుంటాను. శరత్కా లము కొరకై నిరీక్షిస్తాను. అనగానే లక్ష్మణుడు సంతోషముతో ఓ! రాజా! నీవు చెప్పినట్లుగానే సుగ్రీవుడు అచిర కాలములో, నీకిష్టమైన పనినంతను చేయును. కనుక శత్రువులను సంహరించుట యందు సమరుడవైన నీకు కోపమును అణచుకుని శరత్కాలము కొరకు వేచి యుండుము అని పలికెను.

కర్మ వివోచనుడైన నుగ్రీవునితో కూడి ఉన్న రాముడు, కర్మ కతీతమైన ఈశ్వర తత్వమును కలిగి ఉన్నప్పటికి మానవాతారుడగుట చేత కర్మాధీనుడే అన్న విషయాన్ని తెలియజేస్తూ విశ్వనాథ శ్రీరాముని హితైషిగా ప్రవేశపెట్టి మిత్రుని రాజ్యాభిషిక్తుని చేయడానికి సమకడతాడు. కిష్కింధ పరముగా వచ్చిన ఉత్సవ ఆహ్వానాన్ని పితృవాక్య పరిపాలనా ధర్మముతో ముడివేసి తిరస్కరించిన రామునిలో సౌమ్యతను తెలియజేసి సత్యవాక్య పరిపాలనాదక్షునిగా నిలిపి విశ్వనాథ రాముని ద్వారా లోకానికి గొప్ప ధర్మ సందేశాన్ని అందించాడు. వనవాస కాలమునందు, పంచవటి యందు, చిత్ర కూటము నందు తోడై, నీడై ప్రాణాధికమై, గౌరవమునకు పెంపుగూర్చునదై అలరించిన సీతాపతి కిష్కింధ గుహావాసమునందు లేకపోవుట నొల్లజాలకతలచి తలచి దుఃఖించుచు, తనువు, మనస్సు లగ్నము చేసిన రామునిలో నిజమైన పతిని దర్శింప జేశారు.

సీత:రామాయణం సర్వశాస్త్ర కళావైదుష్యానికీ, రస పుష్టికి ఆలవాలమైనది. కీర్తిదాయకమైనది. ఇది భార తీయులకే గాక విశ్వమానవాళికి సైతం శిరోధార్యమైనది. కర్తవ్యాకర్తవ్యా ప్రబోధకమైనది. అందరికి ఆహ్లాదాన్ని అందించేది. భారతీయ కౌటుంబిక వ్యవస్థకు అద్దం పట్టేది. ''కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమే ఆరుహ్య కవితాశాఖం వందే వాల్మీకి కోకిలమ్'' వాల్మీకి మహర్షి, రామాయణ గాథను తన ప్రతిభా సంపదతో, అద్భుతమైన శైలితో, స్వరాంగసుందరంగా తీర్చిదిద్దాడు. సీతారాములను ఆరాధ్య దైవాలుగా, లోకానికి ఎత్తి చూపాడు. అనాదిగా వేదకాలం నుండి రామాయణ కాలం వరకు స్త్రీ పురుష సంబంధం పవిత్రమైంది. పరస్పర సామ్యమైంది.

రామాయణ కాలంలో స్త్రీలకు అమితమైన గౌరవం లభించింది. ముఖ్యంగా సీతమ్మకు దైవత్వాన్ని కూర్చారు. ప్రాచీన వైదిక సంస్కృతిలో స్త్రీకి గల స్థానం అద్వితీయ మైంది. అదే విధంగా భారతీయ సాహిత్యంలో సీత స్థానం ఉదాత్తమైంది. రాముని వంటి పురుషుడు, సీత వంటి భార్య, లక్ష్మణుని వంటి తమ్ముడు, హనుమంతుని వంటి స్వామి భక్తి సేవా పరాయణుడు జగత్తులోనే లేరు అనే విధంగా ఆ పాత్రలు చిత్రించబడ్డాయి. భారతజాతి ఉన్నంత కాలం రామాయణ గాథ ఉన్నత ఆదర్శవంతంగా అలరారుతుంది. రామాలయం లేని ఊరు భారతదేశంలో లేదంటే అది అతిశయోక్తికాదు. రామాయణాలన్నింటిలో సీత పాత్ర ఎంతో ఉదాత్తమైనది. వాల్మీకి రామాయణంలో స్త్రీత్వం అన్నమాటకు ప్రతిరూపం సీత. ఆమె ఆత్మాభి మానాన్ని చంపుకొని, ధర్మానికి కట్టుబడి, అవమానాలను భరిస్తూ, జీవయాత్ర సాగిస్తుంది.

జనక మహారాజు శివుని విల్లును విరచిన బలశాలికి ఆమెనిచ్చి వివాహం చేస్తానని ప్రకటించాడు. విశ్వామిత్ర మహర్షి రామలక్ష్మణులను వెంట పెట్టుకొని మిథిలా నగరానికి తీసుకువెళ్ళాడు. ధనుర్బాణాన్ని సంధించి విల్లును విరిచి రాముడు సీత పాణిగ్రహణం చేస్తాడు. ''ఇయం సీతా, మమసుతా, సహధర్మ చరీతవ ప్రతిచ్ఛచైనాం భద్రంతే పాణిం గృహ్ణీష్వపాణినా'' ? అని జనకుడు సీతను రాముడికిచ్చి పెళ్లి జరిపిస్తాడు.

'రామ' శబ్దం' పుం' లింగమయితే 'రామా' శబ్దం స్త్రీ లింగమవుతుంది. సీతాదేవిని గురించి చెప్పవలసి వచ్చినపుడు వాల్మీకి 'రామా' శబ్దాన్ని చాలా తరచుగా వాడడం గమనించదగ్గ విషయం. అందువల్ల రామా యణం సీతారాముల సమన్వయ గమనం, జంట పయనం, అది ఆదర్శప్రాయమయిన ఆయనం. ఆమె సౌశీల్యం, సౌందరం విశిష్టమైనవి. కైక వరాలు కోరడం వల్ల శ్రీరాముడు అడవులకు వెళ్ళవలసి వచ్చింది. ఆ సమయంలో కూడా పతిని అనుసరించిన మహాసాధ్వి సీత. ఏనాడూ ఏదీ కోరని సీతాదేవి అడవిలో ఉన్నప్పుడు ముచ్చటపడి కోరిన కోరికను తీర్చాలని శ్రీరాముడు బయలుదేరాడు. ఆ సంఘటనలో మారీచుడు మరణిస్తూ ''హా సీతా ! హా లక్ష్మణా!'' అని అరవడంతో తన భర్తకేమి ఆపద వాటిల్లినదో అని భయపడిన సీత లక్ష్మణుని వెళ్ళి

చూసి రమ్మంది. రాక్షస మాయలు తెలిసిన లక్ష్మణుడు ఒంటరిగా సీతను విడిచి వెళ్ళడానికి సందేహించాడు. అది గమనించిన జానకి కోపంతో లక్ష్మణుని అనరాని మాటలంటుంది. విపరీతమైన మాటలతో తూలనాడింది. విధిలేక లక్ష్మణుడు బయలుదేరాడు. ఆ సమయంలో రావణుడు కపట సన్యాసి వేషంలో వచ్చి సీతను అప హరించుకొని పోయాడు. సీత అశోకవనంలో రాక్షసుల మధ్య అనేక కష్టాలు అనుభవిస్తుంది. "రామా", "రామా" అన్న ఆ మాటను జపిస్తూ కాలయాపన చేస్తుంది. అపుడు రావణుడు వచ్చి సీతను పరిపరి విధాలుగా "నా రాణివి కమ్మ"ని బ్రతిమిలాడుతాడు. సీత ఆవేశంతో "తృణ మంతరతః కృత్వా ప్రత్యువాచశుచిస్మితా నివర్తయ మనో మత్తః స్వజనే క్రియ తాం మనః" అని అంటుంది. అంటే ఎలాగైనా నిన్ను గడ్డి కరిపిస్తాను అని గడ్డి పోచకంటే హీనంగా రావణుని చూస్తుంది. "సూర్యుని కంటే ఎట్లు వెలుగు వెయ్యి రెట్లు కాదో అట్లే నీవు రామునితో సమానుడవు కాజాలవు. యోగ్యునికి వేదవిద్య ఎట్లో అట్లే నేను రామునికి తగిన దానను. నీవు లంకలో చిరకాలం క్షేమంగా ఉండాలంటే నీవు రామున్ని శరణువేడుకో. నిన్ను తప్పక రక్షిస్తాడు. నన్ను రామునికి అప్పగించినట్లయితే నీకు శుభం కలుగుతుంది. లేదా వినాశనం తప్పదు. నీకు మరణమే శరణ్యం" అని రావణునితో పలికిన సీత ఈ సర్గలో మహాసాధ్విగా కనిపిస్తుంది.

రావణ సంహారం తరువాత విభీషణుడు సీతను రాముడి వద్దకు తీసుకొస్తాడు. ఆ సమయంలో శ్రీరాముడు సీతను శీలాన్ని నిరూపించుకోమంటాడు. ఆ మాటలు విన్న సీత తన చెవులను తానే నమ్మలేకపోతుంది. అవమానభారంతో క్రుంగిపోతూ, తన నిర్దోషిత్వాన్ని నిరూ పించుకోవడం కోసం అగ్ని ప్రవేశం చేస్తుంది. ఇక్కడ ఒక విషయం గమనించాలి. ఈ సంఘటనలో శ్రీరాముడు సీతతో "ఇంతకాలం రావణుడి వద్ద ఉండి వచ్చావు కాబట్టి నీ శీలం ప్రశ్నార్థకం. నీవు నాకు తగవు. ఎలాగంటే కంటి రోగికి దీపం వలే" అని అన్నాడు. ఈ విషయంలో రాముడికి సీత పట్ల సందేహం లేదు. ఐతే ఆమె సుచరిత, సుశీల అని ప్రపంచానికి బుజువుకావాలి. అందుకోసం అందరి ముందు మౌనం వహించాడు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించడం రాజు విధి కాబట్టి ఏదైనా మచ్చపడినపుడు దాని నుండి బయటపడి తీరాలి. వ్యక్తి గతాన్ని త్యాగం చేయగలిగి వుండాలి. రాముడు ఎంతటి సద్గుణాలు కల్గినవాడో, శిక్షలు విధించడంలో కూడా అంతే ధర్మా గ్రహం కలిగినవాడు. రాజయిన వాడికి క్షమా, క్రోధం ఈ రెండూ ఉండి తీరాలి. అందుకే శ్రీరాముడు సీతను ఎత్తుకు వెళ్లిన రావణుని సంహరిస్తాడు. అప్పటి సంప్ర దాయాల ప్రకారం భార్య లేనిదే యాగం చేయడానికి వీలులేదు. ఆ సందర్భంలో రాముడు మరొక వివాహం చేసుకొన్నాడని సీతకు అనుమానం కలుగుతుంది. ఆ అనుమానంతో వాల్మీకి మహర్షిని అడుగుతుంది. అందుకు వాల్మీకి "అలా జరిగిననాడు రాముని జీవితమే వృధా" అని అంటాడు. సీతను మానసికంగా అయోధ్యకు పంపుతాడు. అక్కడున్న బంగారుబొమ్మ అయిన సీతను చూసి ఆమె మనసు కుదుటపడి సంతోషిస్తుంది. ఇలా చాలా చోట్ల సీత మనోవ్యధకు గురి అవుతుంది. చేసేదేమీ లేనప్పుడు అన్నింటిని భరించడమే కర్తవ్యంగా పాటిస్తుంది. నోరు విప్పి మాట్లాడదు. సీత భర్తను అనుసరించాలనే ధర్మాన్ని ఒక్కటే పాటిస్తుంది. వాల్మీకి రామాయణంలో సీత పాత్ర ఔన్నత్యంతో తీర్చిదిద్దబడింది.

హనుమంతుడు :

రామాయణ ముక్తిమాలలో మణిపూస హను మంతుడు. రాముని కన్నా రామనామానికి ఎక్కువ శక్తి ఉందని చాటిన భక్తాగ్రేసరుడు. దాసభక్తికి ప్రతీకయైన హనుమంతునికి ఈ దేశంలో రామునికన్నా ఎక్కువ ఆలయాలు ఉండడం విశేషం. ఇందుకు కారణం కేవలం రామభక్తి మాత్రమే కాదు, హనుమ చరిత్ర నుంచి మానవులు నేర్చుకోవలసిన అనేక పాఠాలుండడమే అని చెప్పవచ్చు. నేడు మేనేజిమెంట్ పేరిట నేర్చుకుంటున్న అనేక నిర్వహణశాస్త్ర పాఠాలు హనుమ చరిత్రలో

కనిపిస్తున్నాయి. భక్తుడే భగవంతుడైన ఘటనలు చాలా అరుదు భగవంతునితోపాటు భక్తుని కూడా ఆరాధించడం అనే ధోరణి హనుమ ఆరాధనలో కనపించినంతగా మరోచోట కనిపించదు. నిర్మలమైన భక్తి అన్నింటికంటే మిన్న అనీ చాటిన ఆదర్శప్రాయమైన వినయమే దీనికి కారణం. హనుమ చరిత్ర నుంచి అనేక పాఠాలను మనం నేర్చుకోవచ్చు. కార్యసాధకుడు ఏ కార్యాన్నైనా ఎలా నిర్వహించాలి... ఇతరులతో ఎలా సంభాషించాలి.. కార్య నిర్వహణకు ఎలా ఉపక్రమించాలి... కార్యసాధన ఎలా చేసుకోవాలి వంటి అనేక అంశాలను హనుమ చరిత్ర మనకు బోధిస్తుంది. ఇవి సార్వకాలికమైన, సార్వజనీనమైన సూత్రాలు. ఋష్యమూక పర్వతం వద్ద రామలక్ష్మణులు ఆయుధధారులై రావడం

చూసి సుగ్రీవుడు భయపడతాడు. వాలి పక్షాన వారు తనను వధించడానికి వచ్చారని, భావిస్తాడు. మిత్రుని భయాన్ని దూరం చేయడానికి బ్రాహ్మణవేషంలో హనుమ వారిని చేరుతాడు. సుస్పష్టమైన, సంస్కారలమైన వచనాలతో వారితో సంభాషిస్తాడు. వారి రాకడ వల్ల సుగ్రీవునికి మేలు జరుగుతుందని గ్రహించి, రామ సుగ్రీవుల మైత్రికి పునాది వీస్తాడు. నిర్వహణశాస్త్రం కూడా ఇదే .నేర్పుతుంది. ఏ వనరులు కార్యనిర్వహణకు ఉపయుక్తమౌతాయో గ్రహించాలి. ఆ వనరుల నిర్వహణతో కార్యసాధన చేసుకోవాలి. సుస్పష్టమైన ఒప్పందాన్ని కుదుర్చుకుని, కార్యసాధనలో ఆ వనరులని సద్వినియోగం చేసుకోవాలి. ఈ పాఠానికి సజీవమైన తార్కాణం హనుమ. సమయపాలన నిర్వహణ శాస్త్రంలోని మరో పాఠం సరైన సమయంలో సరైన సలహాలను యాజమాన్యానికి ఇవ్వడం. సీతాన్వేషణ, లంకాగమనం, లంకా యాత్ర ఇవన్నీ రామునికి సంబంధించిన పనులు. ఈ పనులతో వానరులకు, కిష్కింధ రాజ్యానికి ఎలాంటి సంబంధమూ లేదు , అయినా హనుమ ఈ పనులకు సుగ్రీవుని ఒప్పించాడు. ఈ ఒప్పంద కారణంగానే రాజ్యాన్ని కోల్పోయిన సుగ్రీవుడు కిష్కింధకు మళ్లీ రాజు కాగలిగాడు. దీని వెనుక ఉన్నది హనుమ మంత్రాంగమే. సుగ్రీవుని సాయం లేకున్నా రామలక్ష్మణులు తమదైన పద్ధతిలో సీతాన్వేషణం చేసుకుని, రావణుని వధించేవారే. కాని హనుమ రామసుగ్రీవులను ఏకం చేసి సీతాన్వేషణంలోని క్లిష్టతను దూరం చేశాడు. వాలి సుగ్రీవుల మధ్య ఉన్న వైరాన్ని రామునికి తెలియజేసి, సుగ్రీవునితో చేతులు కలిపేలా చేశాడు. ఫలితంగా సుగ్రీవునికి రాజ్యం దక్కే మార్గం సుగమమైంది. రామలక్ష్మణుల సీతాన్వేషణ కార్యం సుగమమైంది. ఆ చక్కని ప్రణాళికతో తాను ముందుండి కార్యసాధన మార్గాన్ని సుగమం చెరు మంచి నిర్వహణశాస నిపుణుని లక్షణం.

కార్యనిర్వాహకుడు నేర్చుకోవాల్సిన లక్షణమైన కార్యాన్ని తాను నిర్వహించి జట్టులోని ఇతర సభ్యులకు మార్గాన్ని సరళంచేయడం. సముద్ర లంఘనం చేయాల్సినప్పుడు

జంబవంతాది సీనియర్లు అంగదాది యువక సభ్యుల జట్టులో ఉన్నా, వారి పరిమితుల్ని దృష్టిలో పెట్టుకుని లంకను చేరే బృహత్కార్యాన్ని తన తలకెత్తుకున్నాడు. సీతాన్వేషణకు పూనుకున్నప్పుడే హనుమాకు రాముడు ముద్రికను ఇచ్చాడు. సరైన మేనజర్‌కు ఉండవలసిన లక్షణాలు. యాజమాన్యం

తన కార్యకుశలతపై నమ్మకం కలిగేలా చేసుకోవడం. హనుమ రామునకి ఈ నమ్మకాన్ని కలిగించగలిగాడు. అలాగే అశోకవనిలో రాక్షసీ పరివేషితమైన సీత ప్రతి ఒక్కరిని అనుమానించే స్థితిలో ఉంది. ఆమెను చేరిన హనుమ చక్కనైన సమయస్ఫూర్తిని, వాక్చాతుర్యాన్ని ప్రదర్శించి ఆమె నమ్మకాన్ని చూరగొన్నాడు. అప్పటివరకు హనుమ ఎవరో తెలియని సీతసైతం హనుమని నమ్మడం హనుమలోని కార్యనిర్వహణ కౌశల్యానికి మచ్చుతునకలు.

ఏ పని అయినా ప్రారంభించేముందు దాని నిర్వహణలో ఎదురయ్యే సమస్యల్ని నైపుణ్యంగా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని బోధిస్తుంది. హనుమ సముద్రలంఘనం చేస్తున్నప్పుడు మధ్యలో దేవతలు

పెట్టిన పరీక్షలకు గురైనాడు. మైనాకుడు మార్గమధ్యంలో విశ్రాంతిని తీసుకొమని అడ్డుగా నిలిచాడు. విశ్రాంతికన్నా తాను నిర్వహించబోయే కార్యం ముఖ్యమని మైనాకుడిని మర్యాదపూర్వకంగా చెప్పి హనుమత అతన ఆశీస్సులకు పాత్రుడైనాడు. సముద్రంపై ఎగురుతున్నదేదైన సురస నోటిలోకి వచ్చి తీరుతుందని బ్రహ్మ వరమిచ్చాడు. అలాంటి సురస తాను అడ్డుకున్నప్పుడు హనుమ పెద్దగా తెరిచిన ఆమె నోటిలో చిన్న ఆహారంతో ప్రవేశించి, బయటపడి తప్పించుకున్నాడు. తద్వారా బ్రహ్మవరం నిలిచింది. హనుమ లంకవైపు సాగిపోయాడు హనుమ ఈ సమయస్ఫూర్తి చూపలేకపోతే బ్రహ్మవరం వల్ల సురస హనుమను నిలువరించేది ఫలితంగా రామకార్యం విఫలమయ్యేది. హనుమ తనకు ఎదురైన సమస్యను అందులోని బ్రహ్మవరాన్ని ఆవరంలోని పరిమితిని క్షణాల్లో ఆకళింపు చేసుకుని, సమయస్ఫూర్తిని ప్రదర్శించాడు..! ఫలితంగా కార్యజయం జరుగుతుందనేది ఆశీస్సును సురసనుంచి అందుకున్నాడు. అలాగే ఛాయాగ్రాహిణి యైన సింహాణినిని, లంకా రక్షణ తత్పరమైన లంకిణిని హనుమ తన భుజబలంతో ఎదుర్కొని లంకాప్రవేశం చేశాడు. మైనాకుని విషయంలో వాక్చాతుర్యాన్ని, వినయాన్ని సురస విషయంలో సమయస్ఫూర్తిని ప్రదర్శించిన హనుమ సింహిణీ, లంకినిల విషయాల్లో భూజబలాన్ని ప్రదర్శించాడు. అన్ని వనరులు, అన్ని శక్తులు అన్నిచోట్లా పనిచేయవు. అవసరాన్ని బట్టి వనరులు నిర్వహణ చేసుకోవాలి అన్న నిర్వహణ పాఠానికి హనుమ సముద్రలంఘన ఘట్టం ఉదాహరణగా నిలుస్తుంది.

మహాభారతంలోని కథలు వ్యక్తిత్వ వికాసానికి పాఠ్య గ్రంథాలవంటివి. కథలే కాదు మహాభారతంలోని పాత్రలు కూడా వ్యక్తిత్వ వైవిధ్యాల్ని ప్రదర్శించేవే. ఒక్కొక్క పాత్ర ఒక్కొక్క మానసిక స్వభావానికి ప్రతీక. జీవితంలోని విశిష్ట సంఘటనలకి నిదర్శనలు. కొన్ని పాత్రల్ని పరిశీలిద్దాం.

ధర్మరాజు :

మానవ జీవితమున సుఖమునకు దుఃఖమునకు, పరిస్థితులకు ప్రవృతులకు స్వార్థమునకు పరార్థమునకు పూలవంతెన నిర్మించునది - ఆవేశమునకు ఆలోచనకు మాటకు ఆలోచనకు, మాటకు చేతకు చక్కని సమన్వయమును సాధించునది - బహువిధము, బహుమార్గ దృష్టము అయిన ధర్మమునకు, బహుముఖము, పరిణామ శీలము అయిన మానవ స్వభావమునకు సంఘర్షణను నివారించి సామరస్యమును సమకూర్చునది - పతనము లేకుండ మానవత్వమును ఉన్నతోన్నత స్థితికి నడిపించు నది - సమత. సమస్త ధర్మములకు, సమస్త కర్మలకు వెనుక ఈ సమత ఉండవలెను. లేకున్న అవి విపరీతములై విషమ ఫలితములనిచ్చు ప్రమాదమున్నది. సామాన్య వ్యక్తుల విషయమెట్లున్నను, అధికార పీఠ మధిష్ఠించి, ధర్మపాలన సాగింపవలసిన ప్రభువున కీ సమత చాల అవసరము. లేనిచో అతడు ప్రజాను రాగమును పొందలేడు. ధర్మతత్త్వమును దర్శింపలేడు. ధర్మమునకు చిహ్నము త్రాసు. అది సమతకు ప్రతి బింబము. అందుచేతనే దమముతో సమానమైన ధర్మము లేదని, అన్ని దర్మములలో దమము ప్రశస్తమని మహా భారతము ప్రవచించినది

"ఏక ఏవ దమే దోషో ద్వితీయో నోప పద్యతే
యదేనం దమసంయుక్త మశక్తం మన్యతే జనః"

దర్పమున్నవ్యక్తి శక్తి, దమమున్న వ్యక్తి శక్తి క్రమముగ దినపూర్వ పరభాగజనిత చాయల వంటివి. కాని ఈ సత్యమును సమాజము అలస్యముగ గాని గుర్తింపలేదు. అంతవరకు కొంత అపోహ తప్పదు. మహాభారతమున ధర్మజుడు సమతాగుణశోభితుడు. ధార్మికుడు, పాలనా దక్షుడు, యశస్సంపన్నుడు. చరితార్థుడు. అతని సమత మొదటినుండి వ్యక్తుల ప్రక ృతులను, పరిస్థితులను చక్కగా తూకము వేసినది. ప్రతి విషయమును సమ్య దృష్టితో పరిశీలించినది. మాటలో, చేతలో నిగ్రహము చూపినది. పెద్దల అభిమానమును, ప్రజల అనురాగమును సంపాదించినది. చివరకు విజయమును సాధించినది.

ధర్మజుడు అవకాశ వినియోగపరాయణు డన్న భ్రమ కలుగుట కిట అవకాశము లేకపోలేదు. కాని అది భ్రమ మాత్రమే అతడు కోరగూడని దానిని కోరలేదు. కోరగూడని విధముగా కోరలేదు. పొందగూడని పద్ధతిలో పొందలేదు. పెరగకూడని మార్గంలో పెరగలేదు. జీవితములో ఉన్నంతకాలం ఎదుగ నెంచుట మానవన్వభావ సహజము. ఎదుటివారి తలలకోసి తానెత్తుగ అగుపడుట తప్పుగాని తగిన అర్హత లార్జించుకొని వ్యక్తిత్వము పెంచు కొని, సక్రమార్గమున ఎదుగుట, ఉత్తముడని, ఉన్నతు డని పేరు పొందుట తప్పుగారు. లోకమున దుర్మా ర్గమునకు సన్మార్గమునకు ఉన్న భేదమే ఇది. పాండవుల ఉన్నతిని చూసి అసూయపడి వారిని ద్వేషించి, చాటు మాటుగ చంపాలని ప్రయత్నించి రాజ్యపదవి నందు కొనదలచిన వ్యక్తి దుర్యోధనుడు, కౌరవుల అసూయ క్రోధముల ఓర్పుతో సహించి, దూరదృష్టితో బల నైపుణ్యములలో వారు కల్పించిన ప్రమాదముల నన్నింటిని తప్పించుకొని సమతను గోల్పోవకుండా సాధ్యమైనంతవరకు హింసకు తొలగి, అర్హతలను, వ్యక్తిత్వమును శ్రమించి పెంచుకొని, అందరి అభి మానమును, గౌరవమును పొంది యౌవరాజ్య పదవి నందుకొని ఎదిగిన వ్యక్తి ధర్మరాజు.

ధర్మరాజు శ్రీకృష్ణుని సాయముతో తమ్ముల కృషితో ఎంతో కష్టపడి ఆరించుకొన్న రాజ్యసంపద నంతను ఒక్కపెట్టున జూదములో ఒడ్డి ఓడిపోయినాడు. అతని వ్యసనపరత అంతతో ఆగలేదు. తమ్ములను, తన్ను, కడకు కట్టుకొన్న భార్యను ఒడి ఓడిపోవువరకు దారి తీసినది. అడవులలో అనేక కష్టములనుభవించుచున్నను బృహదశ్వమహర్షి నుండి అక్షహృదయము నడిగి తెలిసి కొనువరకు వెళ్ళినది. అజ్ఞాతవాసమున విరటుని పాచిక వ్రేటు తిన్నది. 'చిట్టచివరకు శ్రీకృష్ణుని ఈసడింపు నకు గూడ గురియైనది.

సమత కేవల మొక గుణవిశేషము మాత్రమే గాదు. అది మానవుని మనోనిగ్రహము కట్టిన మీగడ గనుక - ప్రాజ్ఞత, దూరదృష్టి మాటనేర్పు, కార్యసాధన, స్థిరకీర్తి వంటి ప్రాపంచిక విజయ హేతువుల కది బలవర్ధ కౌషధము. ఆవేశము, అపకీర్తి మొదలగు వానికి విరు గుడు మందు. సమతాగుణశోభితుడైన ధర్మజుడు అరణ్య వాసముననే గాక అజ్ఞాతవాసమున, సంధి సందర్భముననే గాక సమర నిర్వహణమున ప్రదర్శించిన ప్రాజ్ఞత, దూరదృష్టి, మాటనేర్పు సాధించిన ఘన విజయము, స్థిరకీర్తి అనన్యసాధ్యములు. ధర్మజుని వ్యసనపరతవంటి బలహీనత గూడ అందరి సానుభూతిని పొందగలిగినది. మొదట కొన్ని కష్టము లనుభవించినను అతడు స్థిరకీర్తితో రాజ్యలక్ష్మి నందుకొన్నాడు. జీవితములో పతనము లేకుండ మహాప్రస్థానము సాగించినాడు. స్వర్గారోహణ గావించినాడు. సమవర్తియైన యముని వంటి వానిచేతనే అనఘా సరి నీకు దివమునందు గలరే అని అనిపించు కొన్నాడు. ధర్మజుని ఇంతకీర్తికి, కృతార్థతకు కారణ మతని సమత, సమత అతని లౌకిక ప్రజ్ఞల పటిష్ఠము చేసినది. ప్రకాశింప చేసినది. అపకీర్తి 'పంక మంటకుండ కాపాడినది. లౌకిక విషయములలో వ్యవహరించినను వానికి కట్టువడకుండ ధర్మజుని రక్షించినది. మానవు డధిరోహింపవలసిన ఉన్నత పదమును విస్మరింప కుండ చేసినది.మానవ వ్యక్తిత్వ పక్వతయే సమత. అది ప్రతి మానవుడు సాధన చేసి పొందవలసిన మానసికస్థితి.

భీమసేనుడు :

మానవజీవితమున మిక్కిలి ప్రధానమైనది బలముగా ఆహారసంపాదనకు, ఆత్మరక్షణకు, శత్రుశిక్షణకు బలము ముఖ్యము. స్థూలముగ బలము ద్వివిధము - బలము, బుద్ధిబలము. విజ్ఞానము, నాగరికత పెరుగకముందు మానవుడెక్కువగ దేహబలము మీదనే ఆధారపడినాడు. అటు సమాజమున, ఇటు సమరమున సాంకేతిక నైపుణ్యము, యంత్రములు ప్రబలిన తరువాత దేహ బలమునకు ప్రాధాన్యము తగ్గినది.

భారతమందలి భీముడు దేహబలమునకు ప్రతి రూపము. అట్లని అతనికి బుద్ధిబలము లేదనుట గాదు.

ఇతనిలో ప్రాధాన్యము వహించినది. దేహబల మనుటయే. పుట్టిన పదవరోజు తల్లి చేతినుండి జారిపడిన భీముని తాకిడికి కొండబండలు పిండియైనవి. మానవ స్వభావము చిత్రమైనది. కొందరిని చూచినపుడు ఎందు చేతనో నిర్వ్యాజముగ ప్రేమాభిమానము లేర్పడును. మరికొందరిని చూచినపుడు అకారణముగ ఈర్ష్యా క్రోధములు రేకెత్తును. జన్మాంతర సంబంధములను గూర్చి మానవుని ఆలోచనకు పురికొల్పు అంశములు గూడ ఇట్టివే. కౌరవులకు, విశేషించి దుర్యోధనునికి ఎందుచేతనో భీమునిమీద ఆజన్మద్వేషము. దీనికితోడు బాల్యక్రీడలలో భీముడు కౌరవుల బాధించినాడు. ప్రత్యక్షముగ శత్రువు నెదుర్కొనలేనపుడు వంచన నాశ్రయించుట మానవ స్వభావ సహజము. కౌరవులు-నిద్రించు భీముని కాలుసేతులు గట్టి గంగ మడుగున వేయుట, పాములచే కరపించుట, విషాన్నము పెట్టుట ఇట్టిదే. భీముడు ప్రమాదముల తప్పించుకొని బలపడు కొలది కౌరవుల కతనిమీద అనూయాక్రోధములు మెండైనవి. భయమధికమైనది. భీముడు గూడ వారిపై క్రోధము పెంచుకొన్నాడు. వారిని తన గర్భశత్రువులుగ గణించినాడు. చివర కందరిని హతమార్చినాడు. కాని భీముడొకింత తగ్గి వినయవిధేయతలతో, వివేకముతో సుదూరము సమాధానములు చెప్పుకొన్న సందర్భము లేకపోలేదు. పుత్రశోకపరితప్తయై ఆగ్రహావేశ ముతో గాంధారి తన కొడుకుల మృతిని గూర్చి భీమునెదుట ప్రస్తావించినది.

అతని దేహబలము అద్భుత విజయముల సాధించి నది. కాని భీముని స్వభావములో సమత లేదు. అందు చేతనే అతిమాత్ర భోజనము, ఆగ్రహావేశము, బాహుబల గర్వము అతని స్వభావములో బలహీనతలుగా రూపొందినవి. మహాప్రస్థానమున పతన కారణము లైనవి. ఒక్క భీమునికేగాదు; లోకమున దృఢకాయులందరికి ఈ లోపములు చాలవరకు సహజములే.

అర్జునుడు :

మానవుడు కర్మజీవి. పుట్టినది మొదలు గిట్టు వరకు అతడేదో ఒక కర్మ చేయక తప్పదు. ప్రాచీనకాలమున, జన్మించిన వర్ణమును బట్టి ప్రధానముగా కర్మ నిర్ణయింప బడుచుండెడిది. కాలక్రమమున వర్ణవ్యవస్థ నడలి పోయినది. ఈ దశలో వ్యక్తుల అభిరుచులను బట్టి వివిధ కర్మలు స్వీకరించుట జరిగినది. జీవితములో విజయ సాధనకు కర్మకౌశలము అవసరము. అందుచేత ప్రతి మానవుడు తానుచేయు కర్మలో కౌశలము గడింపక తప్పదు. కౌశలము మించి కర్మయే కళ. కళాస్థాయి నందుకొన్న కర్మ సమాజము నాకర్షింపగలదు.

అర్జునుడు క్షత్రియుడు. వర్ణముచేతనేగాక అభిరుచిని బట్టి గూడ అతడు విలువిద్య నభ్యసించినాడు. ఆనాటి రాజలోకమున విశేష ప్రాధాన్యము వహించిన విద్య విలు విద్య. ఈ విలువిద్య యుద్ధభూమిలో బుద్ధిబలమున కొక స్థానమును కల్పించినది. తాను దూరముగ నిలిచి లక్ష్యమును భేదించు అవకాశమును వ్యక్తి కిచ్చినది. అట్టి విద్యలో అర్జును డపారకౌశలము నార్జించినాడు. కాగా అర్జునుని అస్త్రవిద్యాభ్యాసమున ద్రుపదుని పట్టి కట్టి తెచ్చుట ఒక ప్రముఖ ఘట్టము. అంతవరకు అర్జునుడు సాధించిన అస్త్రవిద్యాకౌశలమునకు యుద్ధభూమిలో ప్రయుక్తమగు అవకాశమే లభించలేదు. ఇప్పుడట్టి అవకాశము లభించినది. పైగా ప్రత్యర్థి పరాక్రమ సంపన్నుడైన ద్రుపద సార్వభౌముడు. ద్రుపదుని గెలిచి పట్టితెచ్చి ద్రోణునిముందు పడవేయుటతో అర్జునుని గురుభక్తియేగాక అస్త్రవిద్యాశక్తి గూడ అపారప్రశంస నందుకొన్నది. ఆనందపారవశ్యమును పొందిన ఆచార్య హృదయము అర్జునునకు బ్రహ్మాస్త్రము బోధించినది. దీనితో ద్రోణార్జునుల సంబంధము సామాన్య గురుశిష్య సంబంధస్థాయి నధిగమించినది. పితృపుత్రస్థాయి నందు కొన్నది. ఆచార్యు డశ్వత్థామకు గూడ బ్రహ్మాస్త్రమును నరిగ బోధించలేదు. అదియు మనఃపూర్వకముగ బోధించలేదు. బ్రహ్మాస్త్ర సంపాదనతో ఆచార్యునికడి

అర్జునుని అస్త్రవిద్యాభ్యాసము ముగిసినట్లే. ఇది మొదలు అర్జునుని అస్త్రవిద్యాకౌశలము అసాధారణ విజయము సాధించినది. అపారకీర్తి నందుకొన్నది. అనేక లాభముల గడించినది.

ధనము, విద్య, వంశము సామాన్యముగ మానవునికి మదమును గూర్చు నట్టివే విద్యామదము-ధన మదమునకు, అభిజాత్యమదమునకు ఏ విధముగను తీసిపోదు. అభిజాత్య-ఐశ్వర్య విషయము లటుండ, అర్జునున కింతటి అస్త్రవిద్యాకౌశల మున్నను, దివ్యాస్త్ర సంపద యున్నను, అత్యధికకీర్తి యున్నను అతని స్వభావమున మదము చోటుచేసికొనలేదు. గురువు పట్లగాని, అన్నలపట్ల గాని, పెద్దలపట్లగాని అవిధేయముగ అతడు ప్రవర్తింపలేదు. ధర్మము నెన్నడు తృణీకరింపలేదు వ్యక్తి సౌశీల్యమున కొక గొప్ప తార్కాణము. కాగా అదృష్టము కలిసివచ్చినపుడే ఎంతటి శక్తిసామర్థ్యములైన శోభించగలవు. ఫలవంతములు కాగలవు. అదృష్టము తొలగినపుడు అవి ఆశ్చర్యకరముగ పరాభవమును పొంద గలవు. శ్రీకృష్ణ నిర్యాణానంతరము అటవికుల చేతిలో అర్జునుడు పరాభవము నొందుట ఇట్టిదే. ఒక ప్రక్క శ్రీకృష్ణ నిర్యాణమునకు, మరొక ప్రక్క తన భంగపాటునకు పరితపించు పార్థునికి వ్యానమహర్షి శ్రీకృష్ణావతార తత్త్వమును, కాలమాహాత్మ్యను చెప్పి ఓదార్పవలసి వచ్చినది.

మానవుని శక్తిసామర్థ్యములకున్న ఒక బలహీనతను గూడ భారతము ప్రదర్శించి నది. శక్తిసామర్థ్యములకు స్వాతిశయముపైపు మొగ్గు స్వభావమున్నది. అంత మనోనిగ్రహము, ధర్మాభిరతి గలిగియున్న అర్జునుని శక్తి సామర్థ్యములే స్వాతిశయముపైపు మొగ్గినవి. అతని పతనమునకు ఆ స్వాతిశయమే కారణమైనది. అర్జునుడు కర్మకౌశలము, సౌశీల్యము కలిసిన కర్మయోగి. మానవ జీవితము నకు అపరిహార్యమైన కర్మపరత, కౌశలమును గడించి సన్మార్గమున ప్రవర్తిల్లినపుడు ఎంతటి స్థిర విజయమును సాధింపగలదో, ఎంతటి చిరకీర్తి నార్జింప గలదో మహాభారతము సవ్యసాచిలో చూపినది.

నకుల సహదేవులు :

సమర్థులు సత్పురుషులు అయిన అన్నల ననుసరించి సద్గతిని పొందిన తమ్ములు నకులసహదేవులు. ధర్మజ భీమార్జునులకు వీరు సవతి తమ్ములైనను ఆగరులవలె మెలగినారు. వారును వీరిని సోదరులవలె చూచుకొన్నారు. కురుకుమారు లందరిలో నకులుడు అందగాడుగ ప్రసిద్ధి నొందినాడు. సమాన సుందర గంభీరశుభాకృతి - అని అతని సౌందర్యమును ద్రౌపది ప్రశంసించినది. అందము మానవునికి గర్వహేతువే. అందుచేత 'సౌందర్య గర్వమే మహాప్రస్థానమున నకులుని పతన హేతు వైనదని ధర్మజుడు తెలిపినాడు. 'అందము, విషయ మట్లుండ నకులుడు అర్ధాఢ్యుడని, ప్రకట బుద్ధినెంతయు సంయమవంతుడని'. విదురుడు పలికినాడు.

సహదేవుని విశిష్టత భూరిబుద్ధి విస్ఫారతగా, వాగ్వి శారదతగా ద్రౌపది పేర్కొన్నది. ఈ భూరిబుద్ధి విస్ఫారతనే ప్రాజ్ఞత యనవచ్చును. ప్రాజ్ఞత గూడ మానవునికి గర్వకారణమే. ఈ గర్వమే మహాప్రస్థానమున సహదేవుని పతన హేతువైనట్లు ధర్మజుడు పలికినాడు.

శ్రీకృష్ణుడు రాయబార మేగునపుడు గూడ సహదేవుని ప్రాజ్ఞత, మాట ఘాటు లెస్సగ ప్రకటమైనవి. రాయ బారమేగు కృష్ణుడు పాండవుల అభిప్రాయము లడిగి నపుడు నకులుడు మాత్రము అన్నగారల ననుసరించి సౌమ్యముగ తన అభిప్రాయమును దెలిపి నాడు. సవతికొడుకైనను సహదేవుడు కుంతి హృదయమును చూరగొన్నాడు. అందరికంటే ఎక్కువ ఆత్మీయుడైనాడు. ఆశ్రమవాసమున సహదేవుడు అన్నలను గడచి త్వరత్వరగ వెళ్ళి కుంతి పాదములపై బడి కంట తడి పెట్టుట, ఆమె గూడ కంటనీరు నిండ అతనినెత్తి కౌగిట చేర్చుకొనుట, మహాభారతమున పాఠకుని హృదయము నాకర్షించు అంశములు. అంతకాలము తరువాత అమ్మను చూడగనే

సహదేవుడంత చిన్నవాడైనాడు. భీష్ముడు కవలను సమరథులుగా చెప్పినాడు. కౌరసభలో నకులుడు శకునిని చంపుదునని ప్రతిజ్ఞ చేసినాడు. ప్రతిజ్ఞ ప్రకార మా కుటిలుని కడతేర్చినాడు. మొత్తమ మీద అన్ని విషయములలో అన్నల ననుసరించి నకుల సహదేవులు తమ తమ పాత్రల చక్కగ నిర్వహించినారు. చివరకు సద్గతి పొందినారు. జీవితములో సమర్థులు సజ్జనులునైన అన్నలుండుట వీరి అదృష్టము.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

కాలుతున్నపూలతోట – ఎయిడ్స్ వ్యాధి అవగాహన

– యం. కృష్ణారెడ్డి, పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

ప్రకృతి చాలా అందమైనది. ఆ అందమైన ప్రకృతిలో మనిషి జీవనం మరింత అందమైంది. మనిషి ప్రకృతితో మమేకం అయి, జీవనం గడుపుతుంటాడు. ప్రకృతికి హాని, చెడుపు చేసే పనులు మనుషులే ఎక్కువగా చేస్తారు. ప్రకృతి మనిషిని తన ఒడిలో పెట్టుకుని తల్లిలా చూచుకుంటుంది. మనిషి విజ్ఞానాన్ని సముపార్జించుతూ విజ్ఞాన వినిమయంతో ఆనందంగా జీవిస్తున్నాననుకుంటూ సంతోషంగా బ్రతికేస్తున్నాడు. ఆ విజ్ఞాన సముపార్జన, వినిమయాలతో మనిషి అభివృద్ధి చెందాననుకుంటూ, ఉన్నతమైన నాగరితతో జీవిస్తున్నట్లుగా భావించుకుంటున్నాడు. నాగరికతతో పెరుగుతున్నాననుకుంటూ నైతికతకు విలువ ఇవ్వడంలేదు పాటించడం లేదు. నైతిక విలువలు లోపించి విచ్చలవిడి లైంగికానందాలతో తెచ్చుకుంటున్నది ఎయిడ్స్‌వ్యాధి. ఎయిడ్స్ వ్యాధి వ్యాపించడానికి ప్రధాన కారణం వావి వరసలు లేని లైంగిక ఆనందాలు అని తెలిసినా మనిషి లైంగిక సుఖాలను పొందడం కోసం నిరోధ్ లాంటి కనిపెట్టి సుఖిస్తున్నారు. కానీ నైతిక పరమైనా బాధ్యత వహిస్తూ విచ్చలవిడి లైంగిక సుఖాలను మాత్రం మానుకోవడం లేదు. ఎంత అభివృద్ధి విజ్ఞాన పరంగా సాధించిన, వ్యక్తిగతమైన వ్యక్తిత్వాన్ని శీలాన్ని చంపుకుని సుఖాల బాటలోనే పయనిస్తున్నారు. వేటి వేటి గురించో ఆలోచించే మనిషి తన గురించి తాను ఆలోచించు కోవడం మరిచిపోయాడు అనుకుంటాం కానీ, అది వాస్తవం కాదేమో. 'పక్కన మనిషిలోని దోషాలను వెతికేవాడే మనిషి ఏమో'. మనిషి మనిషిగా ఎప్పుడూ అభివృద్ధి చెందుతాడో...

మనిషి జీవనాన్ని మనుషులను కుదిపివేసినా ప్రసిద్ధమైనా కొన్ని వ్యాధులలో ఎయిడ్స్ ఒకటి. కాలుతున్న పూల తోట రచయిత సలీం ఈ వ్యాధి గురించి అవగాహన కలిగిస్తూ, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది. నివారణోపాయాలు వాటితో పాటు ఎయిడ్స్ బాధితులు ఎలా జీవిస్తున్నారు. వారి జీవన విధానంలో మార్పులు చేసుకోవడం వలన తమ జీవిత కాలాన్ని ఎలా పెంచుకోవచ్చు అన్న విషయాలను గురించి వివరించారు. ఎయిడ్స్ అనగానే నైతికమైన విలువ కోల్పోయినందువలన ఈ వ్యాధి సంభవించినది తన చుట్టూ మనుషుల మధ్య అవమానంగా బావించి ఆత్మహత్య చేసుకోవడం వలన జీవితం అంతటితో ముగిసిపోతుంది. కానీ ధైర్యంగా పోరాడుతూ ఉంటే జీవనపోరులో గెలువవచ్చని, పదిమంది సహాయం చేసి వారిని కూడా తమ వలె జీవితంలో గెలిపించవచ్చని. ఎయిడ్స్ వ్యాధి కేవలం ప్రాణాంతకమైన వ్యాధి కాదని తెలియజేసారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వైద్యులు చుట్టుపక్కల వున్న మనుషులు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో వ్యవహరించే తీరును తెలియపరిచారు. ఎయిడ్స్ వ్యాధి వస్తే చనిపోకుండా, నరియైన జీవనం గడిపితే... మంచి ఆహారం, వ్యాయామం, యోగ, ధ్యానం, వైద్యలాంటివి సక్రమంగా సరియైన విధంగా చేయడం వలన తమ జీవిత కాలాన్ని చాలా కాలం పొడిగించుకోవచ్చని నాగమణి పాత్రద్వారా తెలియజేసాడు.

మాదవి వృత్తిరిత్యా లెక్చరర్ అయినప్పటికి తనకి ఎయిడ్స్ వ్యాధి ఉండటానికి కారణం తన భర్త. తన భర్త ద్వారా ఎయిడ్స్ వ్యాధి తనకువచ్చిన తరువాత ఎయిడ్స్ వ్యాధితో భర్త మరణించాడు. భర్త మరణించినప్పటికి, తనకు ఎయిడ్స్ వ్యాధి వుందని తెలిసినప్పటికి తన అధైర్యపడలేదు. ఎయిడ్స్ వ్యాధి రావడం అవమానంగా బందించలేదు. మాదవి తనకున్న ఆర్థిక వనరులతో పాజిటివ్ పీపుల్స్ కేర్ అని ఒక హోమ్‌ను ఆశ్రమాలను ఏర్పాటు చేసింది అందులో తన లాంటి ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను, HIV పాజిటివ్ ఉన్నవారిని

మాదవి తను ఏర్పాటు చేసిన ఆశ్రమంలో ఆశ్రయం కల్పిస్తున్నది. ఆ ఆశ్రమంలో తను వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారాన్ని సమకూర్చుతు సమయానికి మందులు వేసు కుంటూ, పరిసరాల పరిశుభ్రత, మంచి వాతావరణంలో ఉండటం. రోజూ ఉదయాన్నే నిద్రలేవడం, యోగా చేయడం, ధ్యానం చేయడం లాంటివి చేస్తూ, చేపిస్తూ, వారికందరికి తగిన విధంగా కౌన్సిలింగ్ ఇస్తూ వారి నందరిని సాధారణ మనుషుల వలె జీవించుతున్నట్లు మార్చివేసింది. కూలిపని చేసుకుంటూ భర్తద్వారా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తురాలైన చదువురాని ఒక స్త్రీని ఎయిడ్స్ వ్యాధి - కౌన్సలర్‌గా మాదవి తయారు చేసింది. మాదవి తను ధైర్యంగావుంటూ తను బ్రతికి పదిమందిని బ్రతికించింది.

ఎయిడ్స్ వ్యాధి వ్యాపించడానికి గల కారణాలు అరక్షిత / రక్షణలేని లైంగిక సుఖాలు, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు ఎక్కించిన సిరంజిని మరొకరికి ఉపయోగిం చడం వలన, గర్భవతి అయిన తల్లికి ఎయిడ్స్ ఉంటే తద్వారా ఆ శిశువుకు మరియు ఎయిడ్స్‌వ్యాధి ఉన్న వ్యక్తుల యొక్క రక్తాన్ని ఎక్కించుకున్న వారికి ఎయిడ్స్ వస్తుంది. అయితే నాలుగు కారణాలలో ప్రధానమైనది బాగా ప్రబలమైనది అరక్షిత లైంగిక చర్య వలన, తల్లి నుండి శిశువుకు కాక మిగిలిన రెండు కారణాల వలన వ్యాధి వచ్చినా కూడా దానిని లైంగిక కారణంగానే వచ్చిం దని సమాజం గుర్తింపునిస్తుంది. అటువంటి గుర్తింపును భరించలేక ఆత్మహత్య చేసుకున్న వారెందరో... తల్లి దండ్రులు చేసిన పాపపు పనుల వలన గర్భస్థ శిశువులు కూడా ఆ శిక్షలు అనుభవిస్తూ ఎక్కువకాలం జీవించలేక అతిపిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారు.

సుధీర, కుమార్‌లు ఇద్దరు ఇంటర్మీడియట్‌లో ప్రేమించుకుని, కుమార్‌కు పదేళ్ళ పిల్లలున్న సమయంలో ఇద్దరు కలుసుకుని లైంగిక సుఖాలనుభవించారు. సుధీర ఎయిడ్స్ వ్యాధి వలన అవమాన భారంతో బ్రతకడం ఇష్టం లేక ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. సుధీర చిన్న వయసులో తన తండ్రి చనిపోవడం వలన. తల్లి సహోద్యోగితో సహజీవనం చేసేది. సుధీర పుష్పావతి అయిన తరువాత తల్లి లేని సమయంలో తనను అతడు బలాత్కారం చేశాడు. తల్లి అతడు తనను అలాచేసాడని చెప్పినా నమ్మలేదు అతడు చాలా మంచివాడు అంటూ అతనికి మద్దతూ మాట్లాడింది. ఆనాటి నుంచి శరీర సుసౌష్టవం వలన పుట్టే ప్రేమ కాక స్వచ్ఛమైన మనిషిని మనిషిగా ప్రేమించే ప్రేమకోసం పరితపించేది. కనిపించిన ప్రతిమగవాడిని తప్పుగానే బావించేది తను అందగత్తె అవడం వలన తరగతిలో అందరూ ప్రేమలేఖలు రాసే వారు వీరిలో కుమార్ ఒకడు. రెండు శరీరాలు ప్రేమగా కలుసుకునే సమయంలో నిరోధ్ లాంటివి వాడటం అసహ్యంగానూ వ్యక్తిత్వం, ప్రేమ వీటన్నింటిలోపంగా బావించి నిరోధ్ వాడకుండానే తను ఇష్టపడిన మగవాళ్లందరితోనూ సుఖించింది. దాని ద్వారా ఎయిడ్స్ వ్యాధి సంభవించండి సమాజానికి భయపడుతూ చాటుమాటుగా జీవించడం ఇష్టంలేక తను ప్రేమించిన మగవాళ్ళందరికి జాబులు రాసి ఫలానా రోజు ఆత్మహత్య చేసుకుంటున్నాను అని ధైర్యంగా చనిపోయింది.

సుధీర అందరికీ రాసినట్లె కుమార్‌కు జాబురాసింది. కాని తను వెల్లలేదు. దానికన్నా ముందుగానే సుధీర తనకు ఎయిడ్స్ వుందని నువ్వుకూడా పరీక్షలు చేయించుకోమని ప్రత్యక్షంగా చెప్పింది. ఆనాటి నుండి అతనికి నిరంతరం సంఘర్షణ. పరీక్షలు కోసం తెలిసిన వైద్యుల వద్దకు వెల్లడం ఇష్టంలేదు. అలాగే పెద్దపెద్ద ఆ రోగ్య కేంద్రాల వద్దకు వెళ్ళడం ఇష్టం లేదు. చిన్న డయాగ్నోస్టిక్ సెంటర్‌కు వెళ్ళి టెస్ట్ చేయించుకున్నాడు. వారు ఎ×ఎ పాజిటివ్ అని చెప్పారు. ఇంట్లో పది సంవత్సరాల పిల్లలున్నారు. కుమార్ సుధీరను కలిసిన తరువాత తన భార్య మాదురిని కలిశాడు తన ద్వారా తన భార్యకు ఎయిడ్స్ వచ్చి వుంటుంది ఒక వేళ అదేగనుక జరిగితే పిల్లలిద్దరూ అనాధలౌవుతారు. లేదా ఆత్మహత్య చేసుకున్నా తనకు ఎయిడ్స్ వున్నదని కుటుంబంతో పాటు సమాజానికి తెలుస్తుంది. కుమార్ చనిపోయిన ఆ అవమానభారాన్ని

కుటుంబం మోయడం కుమార్‌కు ఇష్టంలేదు. ఇంట్లో భార్య పక్కన పడుకోవడం లేదు. భార్యకు అనుమానం వచ్చేది అలా మూడు సంవత్సరాల కాలం సతమత మవుతూ బ్రతికి విసిగిపోయి చివరకు రోడ్డు ప్రమాదంలో చనిపోవాలని నిర్ణయించుకుని స్కూటర్ మీద వెల్తూ ఎదురుగా వస్తున్న లారీని గుద్దాడు. అంతే మూడురోజుల తరువాత మెలుకువవచ్చింది. తన పక్కన తన భార్య మాదురి ప్రేమగా పలకరిస్తున్నది. అప్పటికి అనుమాన భారంతో రక్త పరీక్షలు చేసివుంటారు ఇప్పటికే తనకు ఎయిడ్స్ అని అందరికి తెలిసిపోయి వుంటుందను కుంటూ ఆలోచనల పరంపరలు... వాటిమధ్యలో భార్యను బయటికి పంపించి డాక్టరుతో ఎకాంతంగా మాట్లాడి తనకు ఎయిడ్స్ లేదని తెలుసుకుని సంబరపడిపోయాడు. కుమార్ లాంటి వాళ్ళు సమాజంలో ఎందరో. చిన్న చిన్న పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు చేయించుకుని తమకు ఎయిడ్స్ వుందని ఆత్మహత్యలు చేసుకున్నారు. 'వెస్ట్‌ర్న్ బ్లాక్' టెస్ట్ అన్న పరీక్ష మాత్రమే ఎయిడ్స్ వ్యాధిని ఖచ్చితంగా నిర్ధారించగలదు. అనుమానం ఉన్న వారెవరైనా ఈ 'వెస్టర్న్ బ్లాక్ టెస్ట్'ను చేయించుకోవాలి.

నాగమణి కాలుతున్నపూలతోట నవలలోని మరో ప్రముఖమైన పాత్ర నాగమణి కూలిపని చేసుకునేవ్యక్తి. ఆమె భర్త లారీ క్లీనరు. లారీక్లీనరు కావడం కొన్ని రోజులపాటు ఇంటికి రాకుండా వుంటూ చెడుతిరుగుల్లు తిరిగి ఎయిడ్స్ వ్యాధి తెచ్చుకున్నాడు ఆ వ్యాధి తన భర్త నాగమణికి, నాగమణి ద్వారా కొడుకుకు వచ్చింది. ఎయిడ్స్ వ్యాధి అని తెలియక జ్వరం ఎక్కువగా ఉ ండటం వలన నాగమణి భర్తను తీసుకుని ప్రభుత్వాసు పత్రికెల్లింది. అక్కడి సిబ్బంది నాగమణిభర్త కోటయ్యకు ఎయిడ్స్ అని చెప్పారు. డాక్టరు నాగమణి ధైర్యం చెప్పి పంపించాడు. మిగిలిన సిబ్బందిలో ఒకరు నూది వెయ్యమంటే వెయ్యలేదు కావలంటే నా డ్యూటికి ఈ రోజు సెలవు పెట్టుకుంటాను కాని నేను వైద్యం చేయనని అక్కడినుంచి వెళ్లిపోయింది. బయట రోడ్డు మీద ఆటోవాళ్ళు కోటయ్యను తను ఎక్కించుకోవటానికి నిరా కరించారు. నాగమణి కోటయ్యను చాలా దూరం మోసు కెళ్ళి అక్కడి నుంచి ఆటోలో ఇంటికి వెల్లింది. మరుసటి రోజు పొద్దున్నే కోటయ్య ఇంటికి కెమరాతో ఇద్దరు వ్యక్తులువచ్చి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఇలా వుంటారని షూట్ చేశాడు. నాగమణి వుంటున్న పేటలోని వారందరు వారిని డబ్బులు ఇచ్చి తరిమి వేశారు. కోటయ్యను మోసుకుని నాగమణి వేరేపేటకు వెల్లిపోయి అక్కడ అద్దెకు ఓగుడిసెలో దిగారు. గుడిసె అద్దెకు ఇచ్చిన వారికి తెలిసిపోయింది కోటయ్యకు ఎయిడ్స్ వుందని. వీరు గుడిసె కాలి చేయమని తిట్టడం మొదలుపెట్టారు. నాగమణి గుడిసె కాలి చేద్దామని వెల్లేసరికి కోటయ్య చనిపోయి వున్నాడు. కోటయ్యను పూడ్చి పెట్టడానికి మునిసిపాలిటి వారు కూడా అంగీకరించలేదు. ముట్టు కోవడానికి కూడా ఇష్టంలేక దూరం దూరంగా నిలబడ్డారు. నాగమణి తన భర్తను ఒక గుడ్డలో చుట్టి వీపున వేసుకుని ఇంకో సంకలో పిల్లాడిని వేసుకుని స్మశానానికి వెళ్ళి తనే గుంతదీసి పూడ్చి పెట్టింది. తన ఒంటరితనానికి తనకు దుఃఖము పొంగుకువచ్చింది. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులని ఆసుపత్రి సిబ్బంది, ఇరుగుపొరుగు వారు తమను హీనాతి హీనంగా చూచారు. కెమరాతో వచ్చిన వారు షూట్ చేసి టీవిల్లో చూపించడం వలన ఆ చుట్టుప్రక్కల వారు జీవించే హక్కును పోగొట్టారు.

విజయవాడకు వెల్దామని రైల్వేస్టేషన్‌కు వచ్చిన నాగ మణిని ఓ కానిస్టేబుల్ బలాత్కారం చేశాడు. నాగమణి తనకు ఎయిడ్స్ వుందని చెప్పడంతో వాడికి కోపం ఎక్కువై నాగమణిమీద కేసుపెట్టి జైల్లోపెట్టాడు. మస్తానమ్మా అనే ఆమె అంతకుముందె నాగమణికి రైల్వేస్టేషనులో పరిచయమయింది. ఆమె అడుక్కుని జీవనం గడిపేది. మస్తానమ్మ సహకారంతో నాగమణి జైలు నుంచి విడుదలై విజయవాడకువెల్లింది.

తన జీవన విధానానికి, తనకున్న రోగమునకు నాగ మణి ఏనాడు అద్దెకు పడలేదు. జీవనపోరులో ధైర్యంగా

నిలిచి బ్రతకు సాగించుతున్నది. ఆ సమయంలో మాదవి ఆశ్రమంలో చేరింది. ఆశ్రమం తనకు ధైర్యాన్నిచ్చింది. నాగమణిని తన ఒంటరి కాదని తన చుట్టూ మనుషులు న్నారని గుర్తు చేసింది ఆ ఆశ్రమం. చదువురాని సమాజం గురించి అవగాహన లేని, ఎయిడ్స్ వ్యాధి గురించి తెలియని నాగమణిని మాదవి ఎయిడ్స్ వ్యాధికౌన్సలర్‌గా మార్చింది.

మాదవి, నాగమణి వీదులు వీదులు తిరిగి ఎయిడ్స్ గురించి తెలియజెప్పేవారు. నాగమణి ఒక వేశ్యావాటికకు వెల్లింది. ఉదయం పదిగంటల వేల స్త్రీలు నిద్ర మత్తులో జోగుతున్నారు. నాగమణి వారిని లేపి వారికి ఎయిడ్స్ వ్యాధి గురించి చెబుతున్నది. వారికి కష్టాలను విని ఆరు నెలలకొకసారి అయిన తప్పకుండా పరీక్షలు చేయించు కోమని చెప్పిది. వేశ్యావృత్తిని ఇష్టపడి అవలంబిస్తున్న వారు కొందరు. బలవంతంగానూ,ఇతరుల చేతమోస గించబడి మరికొందరూ, పొట్టకూటి ఏ పని చేయలేని వారు కొందరు ఇలా రకరకాలుగా వున్నారు. రాత్రంతా మెలుకువతో వుండటం పగలు నిద్రపోవడం వారిపని. వారిలో కొందరికి నిరోద్‌ల గురించి, ఎయిడ్స్ వ్యాధి గురించి తెలియదు. తెలిసినా నిరోద్‌లను వాడటం వాడక పోవడమన్నది మగవారి చేతిలో పని. నిరోద్ కచ్చితంగా వాడాలి అంటే బేరం పోతాది. ఈ పనులన్నీ చేస్తున్నది పొట్టకూటికోసం. ఆడలిగి ఎల్లినా, వీరు అలిగి వద్దన్నా వేశ్యా స్త్రీలకే నష్టం. బానిసలకన్నా అధ్వానమైన బ్రతుకు లవి. ఎయిడ్స్ వస్తే ఏమూడేళ్ళకో, ఏడేళ్ళకో చస్తారు కానీ ఆకలి జబ్బు పట్టుకుంటే నెల్లోపలే సచ్చి పూరుకుంటారు. 'ఎయిడ్సా - ఆకలో' అంటే ఆకలి తీర్చుకోవడం కోసం స్వచ్ఛంధంగా ఎయిడ్స్‌ను ఆహ్వానిస్తున్న, ఆ హ్వానిం చాల్సిన బ్రతుకులు అవి.

అయినప్పటికి వారెవరూ ఆత్మహత్యలు చేసుకోవడం లేదు, అదైర్యంగా ఉండటం లేదు. స్వేచ్ఛగా బతుకు తున్నారు. కావున ఏరకపు వ్యాదులైనా ముందుగా మనిషి మానసికంగా ధైర్యంగా వుండి దానిని ఎదుర్కొనే ప్రయత్నం చేయాలి. అలా ప్రయత్నం చేసినప్పుడు మనిషికి కాసింతైనా ఊరట లభిస్తుంది. ముఖ్యంగా పరీక్షలు సరియైన నాణ్యతకలిగిన ఆరోగ్య కేంద్రాలలో మాత్రమే చేయించుకొని తమకు ఆయా జబ్బులున్నాయని నిర్ధారించుకోవాలి. లేకపోతే కుమార్‌లాగా జీవితం సంఘ ర్షణాత్మకంగా సతమతమవుతూ అనార్థాలకు, అపార్థా లకు దారితీస్తుంది. గతాన్ని తలచుకుని కుమిలిపోతూ, అవమానాలను గుర్తుకు తెచ్చుకుని దహించకపోవడం, తనదైన్య స్థితికి విలపిస్తూ నిరంతరం బ్రతకడం మానవులు సాధారణంగా చేసేపని కానీ అటువంటి సమయాలలో ఉన్న పరిస్థితులనే సృజనాత్మకంగా మలచుకుని లభించిన జీవితాన్నే సంతృప్తికరంగా మలచుకునే మనస్తత్వం మనిషికి సహజంగా ఉంటుంది. ఉండాలి లేకపోతే అల వరుచుకోవాలి.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

తెలంగాణలో సాహిత్య, వార్తాపత్రికల వికాసం

– పి. సిద్ధయ్య, లెక్చరర్, శ్రీ చైతన్య జూనియర్ & డిగ్రీ కళాశాల, చేవెళ్ళ.

తెలంగాణ భూమి గోదావరి కృష్ణ మూసీ మానేరు మంజీర ప్రాణహిత వంటి అనేక నదులు ఏరులతో తడిసి సారవంతమైనది. ఇక్కడ పుట్టిన తెలంగాణ తెలుగు సాహిత్యం కూడా అపూర్వమైంది. ఈ సాహిత్యం భిన్న ప్రక్రియల్లో సాగింది. ఎన్నో కొత్త ప్రక్రియలు మౌలికమైన రచనలు ఇక్కడి సాహిత్యంలో ఆవిర్భవించాయి. ఇతర ప్రాంతాల కవులకు ఆదర్శమైనాయి. కావ్యాలు పురాణాలు ఇతిహాసాలు భక్తి కావ్యాలు ప్రబంధాలు శతకాలు యక్షగానాలు మహాపురుషుల జీవిత చరిత్రలు కీర్తనలు వచనాలు గేయాలు మొదలైన ప్రక్రియలనెన్నింటినో తెలంగాణ తెలుగు సాహిత్యంలో కవులు సృష్టించారు. అపారమైన జానపద సాహిత్య సృష్టి ఇక్కడ జరిగింది. ద్విపద అచ్చమైన తెలుగు ఛందస్సు. దాన్ని తెలంగాణ కవులు మహాకావ్య రచనకు అనువైన ఛందస్సుగా తీసుకుని గౌరవాన్ని ఇచ్చారు. ద్విపద పాడుకోవడానికి చాలా అనువైన ఛందస్సు. గోన బుద్ధారెడ్డి రామాయణాన్ని ద్విపదలో వ్రాసాడు. ఆ ద్విపదలు పామరుల్లో పాటలుగా వ్యాప్తిలో వున్నాయి. మొదటి నుంచి పాట మీద అభిమానమున్న తెలంగాణ కవులు ప్రజలూ ద్విపదను ఆదరించారు. తెలుగులో మొట్టమొదటి రామాయణం గోనా బుద్ధారెడ్డి రచించిన రంగనాథ రామాయణమే. అది తెలంగాణలోనే రచింపబడింది. పాల్కురికి సోమన మహా పురుషులైన బసవన్న , మల్లికార్జున పండితారాధ్యుల చరిత్రలను మహాకావ్యంగా వ్రాస్తూ ద్విపద ఛందస్సునే గ్రహించాడు. మహాపురుషుల భక్తుల చరిత్రలను తీసుకొని దేశీయమైన ఇతివృత్తంతో తెలుగులో అనువాదం అనుసరణ కాని స్వతంత్రమైన ఇతి వృత్తంతో పాల్కురికి సోమన మహా కావ్యాలు వ్రాయటం తెలంగాణలోనే జరిగింది. తెలంగాణలోనే మొదట కంద పద్యం కన్పించింది. ఆ కందంలోనే బద్దెన సుమతీ శతకాన్ని రచించాడు. తెలంగాణలో నన్నయకు పూర్వమే శతకం రచింపబడింది. ఒక వేళ సుమతీ శతకాన్ని కాదన్నా పాల్కురికి సోమన రచించిన వృషాధిప శతకం తెలుగులో సంపూర్ణ శతక లక్షణాలున్న మొదటి శతకమవుతుంది.

ఆంధ్ర ప్రాంతంలో పునరుజ్జీవన యుగంలో చరిత్ర, సాహిత్య చరిత్రలోకవులు కావ్యాలను గురించి ఎంతో కృషి జరిగింది, మరిచిపోయిన మరుగున పడ్డ చరిత్రను సాహిత్య చరిత్రను కవులను కావ్యాదులను పరిశోధించి వెలికి తీసారు. చర్చలు జరిపి వ్యాసాలు, గ్రంథాలు రచించారు. అటువంటి పునరుజ్జీవన కాలంలో తెలంగాణలో వచ్చిన ప్రాచీన తెలుగు సంస్కృతిని, సాహిత్యాన్ని వాళ్లు పట్టించుకోలేదు. పారస్వేచ్ఛలేని నిజాం పాలనలో నిత్యం ప్రజలకు నిజాల్ని తెలిపేందుకు దిన పత్రికల్ని ప్రచురించడం అంటే ప్రాణాలను పణంగా పెట్టడమే. ఏమాత్రం రవాణా సౌకర్యాలు లేని ఊళ్లలో సైతం చాపాఖానాలు ఆరంభించి, పత్రికల్ని ప్రకటించడం అనే సాహసం తెలంగాణాలో పత్రికాధిపతులు చూపారు. ఇక్కడి పత్రికారంగం ఉద్యమాల్లో నెత్తురోడింది. రాజరికాన్ని ఎదిరించి, అనేక శిక్షలు, నిషేధాలు ఉన్నా నిజాన్ని జనానికి అందించే పనిని సాహసోపేతంగా నిర్వహించింది.

1890లో వచ్చిన ది హైదరాబాదు రికార్డ్, దక్కన్ పంచ్, 1891లో వచ్చిన దక్కన్ టైమ్స్, దక్కన్ స్టాండర్డ్ అనే ఉర్దూ పత్రికలు హైదరాబాదు నుంచి వెలువడిన తొలితరం పత్రికలు. అయితే పాలమూరు నుంచి తొలి తెలంగాణా తెలుగు పత్రిక సేద్యచంద్రిక ప్రచురణం పొందిది. కాని దీని సంపూర్తి వివరాలు మాత్రం తెలియ రావడం లేదు. కాబట్టి 1912లో ఆత్మకూరు సంస్థానాధీశుని ఆర్థిక సహకారంతో వెలువడిన హితబోధిని మాస పత్రికనే తొలి తెలంగాణా పత్రికగా అంగీకరించడం జరుగుతున్నది. 1917లో హైదరాబాదులో ఆంధ్రమాత అనే

పత్రిక ఆరంభింపబడింది. 1921లో నీలగిరి పత్రిక, అదే సంవత్సరం వరంగల్లు జిల్లానుండి తెనుగు, 1925లో హనుమకొండ నుంచి ఆంధ్రాభ్యుదయము, 1926లో దేశబంధు, 1926లో సురవరంవారి గోలకొండ పత్రిక, 1947లో శోభ ఆరంభమైనాయి. అయితే ఇవేవీ దిన పత్రికలు కాదు. 1941-42లలో ఆరంభమైన తెలంగాణా అనేది తొలి తెలంగాణా దినపత్రిక.

తెలుగు పత్రికలకు ఒకటిన్నర శతాబ్దం పైగా ఘనమైన చరిత్ర ఉంది. ఆంగ్లేయుల రాకతో అచ్చు యంత్రం, వాటితోపాటు గ్రంథాలు, పత్రికలు ప్రారంభమైనాయి. పత్రికలు జాతీయోధ్యమంలో తమవంతు పాత్ర పోషిస్తూ వివిధ కార్యక్రమాలు, విభిన్న వర్గ ప్రయోజనాలను పరిరక్షించడానికి చేపట్టిన అనేక ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచాయి. కులసంఘాల పత్రికలు, రాజకీయ పత్రికలు, సాహిత్య పత్రికలు, వామపక్ష ఉద్యమాల పత్రికలు, స్త్రీల పత్రికలు ఇలా అన్ని రకాల పత్రికలు సమాజాన్ని ఉత్తేజపరిచాయి. ఆంధ్రోద్యమ వ్యాప్తికి ఎంచుకున్న నాలుగు సాధనాలలో వార్తా పత్రికలు కూడా ఒకటి. 'తెలంగాణాలో తెలుగువారు తమ సమస్యల పరిష్కారానికి గాను నిజాం రాష్ట్రాంధ్ర కేంద్ర జనసంఘాన్ని 1921 నవంబరులో హైదరాబాదులో స్థాపించుకున్నారు. మాడపాటి హనుమంతరావు, టేకుమల్ల రంగారావు, అక్కినేపల్లి జానకి రామారావు ఈ సంఘంలో కీలకపాత్ర పోషించేవారు. తెలుగు ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి, తమ సంఘ కార్యక్రమాలను, ఉద్యమాలను గురించి ప్రజలకు తెలియజెపుతూ వారిని భాగస్వాములను చేసే ఉద్దేశంతో ఒక పత్రికను స్థాపించాలనుకున్నారు. నల్లగొండకు చెందిన షబ్నవీస్ వెంకట రామనరసింహా రావుతో వారు ఈ విషయాన్ని ప్రస్తావించగా ఆయన తన ఊరు నల్లగొండకు సంస్కృత రూపం 'నీలగిరి' పేరుతో 1922 ఆగస్టు 24న తొలి సంచికను విడుదల చేశారు. 12 పేజీల టాబ్లాయిడ్ సైజ్ వారపత్రికలు మూడు కాలమ్స్ ఉండేవి.

ఈ వారపత్రికలో శేషాద్రి వెంకటరమణ కవుల్లో ఒకరైన దూపాటి వెంకటరామానుజాచార్యులు, కె.రాములు, గంగుల శాయిరెడ్డి, గవ్వా అమృతరెడ్డి, శేషభట్టర్, వేంకట రామానుజాచార్యులు, కంభంపాటి సత్యనారాయణ, ముదిగొండ బుచ్చయ్యలింగశాస్త్రి, కోదాటి రామకృష్ణా రావు, ముదిగొండ శంకరశాస్త్రి, ఆదిరాజు వీరభద్రరావు తదితరులు రాస్తుండేవారు. శేషభట్టర్ వెంకటరామాణాచార్యులు 'లోకజ్ఞుడు' అనే మారుపేరుతో 'భావప్రపంచం' అనే ఖండకావ్యాన్ని సీరియల్‌గా ప్రచురించారు. దీనితో బాటు హిందీ, ఉర్దూ పత్రికల నుంచి కొన్ని వార్తలను అనువదించి వేసుకునేవారు. వృత్తాంతములు, నిజాందేశ వార్తలు శీర్షికన దేశంలోని వార్తలను, సభలు, సమావేశాలు, నేరవార్తలు, వింతవార్తలు, పుక్కిట పురాణం శీర్షికలో వ్యంగ్య, హాస్య రచనలుండేవి. లక్ష్మణరాయ పరిశోధక మండలి తరపున దూపాటి వేంకట రమణాచార్యుల రచనలు ప్రతి సంచికలో ఉండేవి. బౌద్ధ స్తూపము బయటపడుట' 'దేశ చరిత్రములు', 'అహంకారము', 'ఆంధ్ర కవుల చరిత్రము', 'కాకతీయ గ్రంథమాల' తిమ్మరుసు -వ్యాఖ్యాత', 'బాలనాగమ్మ', 'తాళపత్ర గ్రంథాలు ఆయన రచనలు. పండిత చిదిరెమఠం వీర భద్రశర్మ ఆ సమయంలో కాశీలో చదువుకుంటున్నారు. ఆయన అక్కడి నుంచి 'నీలగిరి'కి రచనలు పంపుతుండేవారు. వారంగన వీరాంగరాము', సింగన భారతము', 'సుకవి నికరము', 'చలీ', 'శ్రీశ్రీ శ్రద్ధానంద నిర్యాణము' రచనలు ఆయనవే. కవి గంగుల శాయిరెడ్డి కాపుబిడ్డ ఇందులో ప్రచురితమైంది. వ్యవసాయంపై ఆముదము పంటలు', 'పైరు పంట'లు వంటివి రాశారు. పింగళి లింబాద్రిరెడ్డి, కంభంపాటి అప్పన్నశాస్త్రి, ఎల్.సాంబశివరావు, కంచినేపల్లి వేంకటేశ్వరరావు, వోగేటి నరసింహమూర్తి తదితరకవుల పద్యాలు కూడా ఇందులో ప్రచురితమైనాయి. తెలంగాణ ఆంధ్రోద్యమానికి గ్రంథాలయస్థాపన పునాదులు వేసింది. షబ్నవీస్ పత్రిక కన్నా ముందే తన బావ పులిజాల వెంకట రంగారావుతో కలిసి

నల్లగొండలో ఆంధ్ర సరస్వతీ నిలయం, అనే గ్రంథా లయాన్ని స్థాపించారు. దీనితోబాటు సంస్కారిణి' అనే గ్రంథ ప్రచురణ సంస్థను స్థాపించారు. ఆయన గ్రంథా లయోద్యమంలో పాల్గొంటూ, ఎక్కడ గ్రంథాలయం స్థాపించినా వార్షికోత్సవాలు, సభలు, సమావేశాలు నిర్వహించినా వాటికి ప్రాధాన్యత ఇస్తూ నీలిగిరి పత్రికలో ప్రచురించేవారు. నల్లగొండలో జరిగిన ఆంధ్ర మహాసభ నీలగిరి కార్యాలయ ప్రాంగణంలోనే జరిగింది. ఖర్చు తప్ప ఆదాయంలేని పత్రికా ప్రచురణ ఆర్థికంగా ఇబ్బం దులపాలు చేస్తున్నా ఆయన నిరుత్సాహపడకుండా ఆంధ్రోద్యమానికి మద్దతుని పత్రికా ప్రచురణను కొనసాగించారు. 'శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయాన్ని హస్తగతం చేసుకోవడానికి కొందరు ప్రయత్నిస్తూ, గ్రంథాలయ స్థాపకులు రాజానాయని వెంకటరంగారావు, మాడపాటి హనుమంతరావు పట్ల అమర్యాదగా ప్రవర్తించడంపై ఆదిరాజు వీరభద్రరావు నీలగిరి ద్వారా నిరసన వ్యక్తం చేస్తూ వారి దుశ్చర్యలను ఎండగట్టారు. అనాటి సాహిత్యంపై చర్చలు, విమర్శలకు నీలగిరి వేదికగా ఉండేది. నీలగిరి పత్రిక మూడో పేజీలో సంపాదకీయాలుండేవి. ఇది చిన్నగా ఉన్నా ఇందులో రెండు మూడు అంశాల పై రాసేవారు. అంతర్జాతీయ అంశాల మొదలు స్థానిక అంశాలుండేవి. పత్రికలో చిన్న చిన్న ప్రకటనలుండేవి. అప్పటికే వస్తున్న పత్రికలు ప్రకటనలు ఉండేవి. నీలగిరి గ్రంథాలయం శీర్షికన పుస్తక, పత్రికల సమీక్షలుండేవి." రాజకీయం, సాహిత్యానికి రెంటింటికీ తగిన ప్రాధాన్యత నిచ్చేది. నీలగిరి తెలంగాణ జిల్లాలలోనే కాక సర్కారు జిల్లాల్లోనూ ప్రచారంలో ఉం డేది. పత్రికను సుమారు ఐదు సంవత్సరాలపాటు కష్టపడి నడిపారు.

పత్రికలు జీవనదులు. సాహిత్య పత్రికలు వాగులు, వంకలు, సెలయేర్ల వంటివి. పత్రికల సాహిత్యం ప్రజల జీవితంపై చెరగని ముద్ర వేయగలదని అనేకంటే సామా జిక జీవనంలోని సంక్లిష్ట చీకటి కోణాలను అర్థం చేసుకోవడానికీ విశ్లేషించుకోవడానికీ సుసంపన్నం చేసు కోవడానికీ మునుముందుకు నడవడానికీ నడిపించడానికి సహాయ పడతాయని అనుకోవడమే మంచిది. సాహి త్యానికి పెద్ద పత్రికలు గొప్ప సేవ చేస్తున్నాయనే మాట వాస్తవమే కానీ వాటి ప్రధాన లక్ష్యం వ్యాపారమే కదా ! వ్యాపారంవల్ల పెద్ద పత్రికలు యెలాగైనా బతకగలవు కానీ చిన్న చిన్న సాహిత్య పత్రికలు బతికే పరిస్థితులు వర్తమానంలో లేవు. వాటిని రక్షించే నాథులు కూడా లేరు. అనాథలకు శరణాలయాలు అక్కడక్కడా ఉన్నాయి కానీ ఈ పత్రికలకు మాత్రం గంజినీళ్ళుపోసే శ్రేయోభిలాషులు లేరంటే ఆశ్చర్య పోవలసింది యేమీ లేదు.

సాహిత్య పత్రికల ఆత్మకథ 1842లో 'వర్తమాన తరంగిణి'తో మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి నేటి నిజం' దినపత్రికదాక కొన్ని వందల సాహిత్య పత్రికలు పుట్టుట గిట్టుట కొరకే అన్నట్లు బతికిన సాహిత్య పత్రికల కంటే గిట్టిన సాహిత్య పత్రికలే ఎక్కువ. ప్రస్తుతం వేళ్ళ మీద లెక్క పెట్టేన్ని సాహిత్య పత్రికలున్నప్పటికీ సాహిత్యానికి అవి చేస్తున్న సేవ అమూల్యమైంది. ఈ అమూల్యాన్ని కాలరాస్తే మనం తెలుగువాళ్ళం యెలా అవుతాం ! కవిత, కథ, నవల, విమర్శ, సమీక్ష వంటి అనేక సృజనాత్మక ప్రక్రియలు విస్తరిస్తున్నాయంటే అందుకు పత్రికలే ప్రధాన కారణం. ప్రధానంగా దినపత్రికలు రాజకీయ, ఆర్థిక, సామాజిక అవినీతిని ఆశ్రిత పక్షపాతాన్నీ పాలకుల మోసాన్నీ, రైతుల, కార్మి కుల, శ్రామికుల దయనీయతనీ ప్రతిపక్షాల వాదవివా దాలనీ ఇలా యెన్నో సమస్యలను ప్రజల ముందుంచి వాళ్ళను చైతన్య పరుస్తాయి. వార్తలు, సాహిత్య వార్తలతోపాటు ప్రత్యేక శీర్షికలు. వివిధ రంగాలకు తోడ్పడే ఫీచర్స్, కాలమ్నో ముస్తాబై ఉదయం కాగానే మన ఇంటి తలుపులు తట్టి మనల్ని మేల్కొలిపే ఆలోచనలకు సహాయపడుతూ ఉంటాయి. సాహిత్య పేజీలు, ఆది వారం అనుబంధాలు అందించే సాహిత్యం మాత్రం సృజనాత్మక దృక్పథంతోనూ- తాత్విక భూమికతో నిండి

ఉంటుంది. ఒక ధ్రువతార పాత్రను సాహిత్య పత్రికలు పోషిస్తాయంటే అతిశయోక్తి ఏమీ లేదు.

విశాలాంధ్ర, ప్రజాశక్తి వంటి వామపక్ష దినపత్రికల సాహిత్య సేవ మరువలేనిది. ఆంధ్రజ్యోతి, వార్త, ఆంధ్ర భూమి, ఆంధ్రప్రభ, ఈనాడు, ఉదయం వంటి దినపత్రికలు కమర్షియల్ డెయిలీస్ అయినా సాహిత్యం విషయంలో వాటిని క్రియేటీవ్ జనరల్స్ గానే భావించాలి. ఈనాడు దినపత్రిక ప్రారంభంలో 'కొత్తపాళి' శీర్షికతో దాదాపు ఏళ్ళ యేడాది పాటు కవిత్వాన్ని అక్కున చేర్చుకున్నా ఆ తరవాత కవిత్వాన్ని బద్ధ శత్రువును చూసి నట్టే చూసి పత్రికలోంచి గెంటేసింది. ఉదయం దినపత్రిక సాహిత్యానికి కొత్తమార్గాలు వేయడానికి శ్రీకారం చుట్టి అదృశ్యమై పోయింది. మిగతా పత్రికలకు యెన్నెన్ని సమస్యలు ఎదురైనప్పటికీ వాటిని అధిగమిస్తూ సాహిత్య పేజీలను, ఆదివారం అనుబంధాలను ప్రచురిస్తున్నాయి.

పత్రికా సాహిత్యంలో వచన కవిత్వానిదే అగ్రస్థానం. సమాజంలో యే చిన్న సమస్య తలెత్తినా మొదట స్పందించేవాడు కవే. కవిత్వం బాధకు పర్యాయ పదం కనుక ఆ సమస్యను కవి ఫోకస్ చేయాలనుకుంటాడు. ఒక్కరోజు కాలయాపన లేకుండా అది జనవాక్యంలో వచ్చినా ఇష్టపడతాడు. ప్రతియేట వస్తున్న కవితా సంకలనాలను, సంపుటాలను పరిశీలిస్తే అత్యధికమైన కవితలు దినపత్రికలలో అచ్చవుతున్నవే కనిపిస్తాయి. ప్రతియేట వస్తున్న వార్షిక కవితా సంకలనాలలో యెన్నికవుతున్న కవితలలో తొంభై శాతం కవితలు దిన పత్రికలలో వస్తున్నవే ఉంటున్నాయి. చిన్న చిన్న సాహిత్య పత్రికలలో వందల సంఖ్యలో అచ్చవుతున్నాయి. అవి యువకవులను బాగా పోషిస్తున్నాయి. కవితా శిల్పం తక్కువగా ఉన్నప్పటికీ వస్తు ప్రాధాన్యతను బట్టి ప్రచురిస్తున్నాయి. దిన పత్రికల్లోని కవితల వస్తురూపాలు పదునుగా శక్తివంతంగా ఫోర్సుగా ఉన్న అత్యుత్తమ కవితలు అచ్చవుతున్నాయి బులిటెన్స్, సాహిత్య పత్రికల్లో కూడా దిన పత్రికలకవితల కంటే శక్తివంతమైన కవితలు వస్తున్నాయి. అభ్యుదయ, విప్లవ, స్త్రీవాద, దళితవాద, మైనారిటీ వాద, ప్రాంతీయ వాద కవిత్వాలకు పత్రికలు నీరాజనాలు పట్టాయి. ఉదయం, ఆంధ్రజ్యోతి పత్రికలు స్త్రీవాద కవిత్వానికి పెద్దపీఠం వేశాయి. ఆంధ్రజ్యోతి పత్రికలు స్త్రీవాద కవిత్వానికి పెద్దపీఠం వేశాయి. మన స్త్రీవాద కవితలతోపాటు ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన మంచికవితల అనువాదాలను ప్రచురించి స్త్రీవాద వ్యాప్తికి దోహదం చేశాయి. స్త్రీవాద ఉద్యమం ప్రజలలో రాలేదు కానీ స్త్రీవాద సాహిత్య ఉద్యమం విస్తృతంగానే వచ్చింది. అందుకు పత్రికలు అండగా నిలిచాయి.

అలాగే దళితవాద కవిత్వం. పదునెక్కిన పాట, చిన్నవు తున్న పాట అనే రెండు సంకలనాలలోని అత్యధికమైన కవితలు పత్రికలు ప్రచురించినవే. దళితవాద కవిత్వాన్ని కొన్ని పత్రికలు ఆదరించాయి. మరికొన్ని పత్రికలు నిరాదరించాయి. ఏకలవ్య, మహాబోధి, రచ్చబండవంటి అనేక పత్రికలు పుట్టుకు వచ్చాయి. పెద్ద పత్రికల నిషేధానికి గురైన కవితలు ఈ దళిత పత్రికలలోనే అచ్చయినాయి. దళిత కవిత్వం తెచ్చిన సరళత, సూటిదనం వచన కవిత్వానికి మార్గ నిర్దేశం చేశాయి. మాల మాదిగల విభేదాలు, ఘర్షణలు, సంఘర్షణలు కవితారూపాన్ని మార్చివేశాయి.బాబ్రీమసీదు విధ్వంసం తరవాత, గుజరాత్ దమనకాండ ముగిసిన తరవాత ఆంధ్రదేశంలో మైనారిటీవాదం ఊపందుకుంది. మైనారిటీ కవులతో ఉద్యమస్ఫూర్తిని పత్రికలు కలిగించాయి. లౌకిక వాద కవులు మతోన్మాదాలను దుయ్యబట్టి మైనారిటీ ప్రజలకు అండగా నిలుస్తూ కవిత్వం రాశారు. మైనారిటీ వాదులు 'ముల్కి' వంటి బులిటన్స్ మైనారిటీ సాహిత్యానికి దోహద పడ్డాయి. ప్రత్యేక తెలంగాణ విషయం. తెలంగాణ ఉద్యమాన్ని మనసులో ఉంచుకొని ఇతోధికమైన కవితలు రాశారు. తెలంగాణ భాష సంస్కృతి విముక్తిని ఆధారం చేసుకుని చాలా కవితలు ప్రచురితమయ్యాయి. సోయి, మన తెలంగాణ, ప్రజాతంత్ర వంటి పత్రికలతోపాటు మరికొన్ని బులెటిన్స్ తెలంగాణ కవులకు అండగా

నిలిచాయి. పొక్కిలి, మత్తడి సంకలనాలలోని కవితలలో అధికశాతం దినపత్రికలలో ముందుగానే అచ్చయినవి. తెలంగాణ సాహిత్యోద్యమంవల్ల కొత్తకవుల శాతం బాగా పెరిగింది. సంకలనాలు సంపుటాలు వచ్చాయి. పత్రికా రచనలవల్ల కవిత్వం ఉద్యమానికి సంపుటాలు వచ్చాయి. పత్రికా రచనలవల్ల కవిత్వం ఉద్యమానికి వెన్నెముకలాగా పనిచేసింది.

ఒకప్పుడు గుంటూరు శేషేంద్రశర్మ నాదేశం, నా ప్రజలు అనే కావ్యంలోని అధికభాగం విశాలాంధ్ర పత్రికలో అచ్చయింది. నగ్నముని 'కొయ్యగుర్రం' అనే దర్జీకవిత ప్రజాతంత్రలో అచ్చయింది. చివరిరోజుల్లో ఆరుద్ర రాసిన సుదీర్ఘ కవితను ఇండియాటుడే అచ్చువేసింది. మరో విషయం మినీ కవిత్వాన్ని పత్రికల స్పేస్ ఫిల్లర్స్ మార్చినప్పటికీ అలిశెట్టి ప్రభాకర్ వంటి మినీ కవుల మినీ కవిత్వానికి ప్రత్యేకించి బొమ్మలువేసి ప్రచురించడంవల్ల మినీ కవులకు మరింత గౌరవం లభించింది. మొదట హైకూ కవిత నిరాదరణకు గురైనా ఇస్మాయిల్ వంటి సుప్రసిద్ధ కవులు చేపట్టడంతో ప్రజాదరణకు నోచుకుంది. కంజిర లాంటి బులిటిన్స్ హైకూలకు పెద్దపీట వేశాయి. హైకు కవిత్వాన్ని పత్రికలు ఆహ్వానిస్తున్న సమయంలోనే నానీల కవిత్వానికి 'వార్త' పత్రిక తెరలేపింది. డా.ఎన్.గోపిని నానీల కవిరాజును చేసేశారు. పెద్ద పత్రికలు నానీల కవిత్వాన్ని తగిన విధంగా ఆదరించలేదు గానీ చిన్న చిన్న సాహిత్య పత్రికలు బహుళ ప్రచారంలోకి తెచ్చాయి. పత్రిక' నానీలను భుజానవేసుకుని నడిపించడంతో యువకవులు నానీల కవులుగా రూపాంతరం చెందారు. ఇలా వచన కవిత్వం విస్తృతమైనంతగా పద్యకవిత్వం కాలేకపోయింది. ఒక విశేషమేమంటే ఆధ్యాత్మిక పత్రికలు, హిందూ భావజాలంగల పత్రికలలో పద్యకవిత్వం బాగా అచ్చవుతుంది. దైవమ్, ధ్యానమాలిక, శైవమత ప్రబోధిని, భక్తి వంటి మరికొన్ని పత్రికలలో పద్యకవిత్వం ప్రచురితమవుతోంది. పండుగల సందర్భాలలో పెద్ద పత్రికలు ప్రత్యేక అనుబంధాలను ప్రచురిస్తున్నాయి. లబ్ధ ప్రతిష్టులైన పద్యకవుల పద్యాలను ప్రచురిస్తున్నాయి. పద్య కవిత్వం అంటరానిది కాదనీ అది కూడా ప్రజాదరణకు నోచుకుంటుందనీ మనకు మనమే పద్యకవితా రూపాన్ని కాలరాయడం భావ్యం కాదన్న తలంపుతో అడపాదడవ సాహిత్య పేజీలలో పద్యాలు ప్రచురించబడుతున్నాయి. సుప్రసిద్ధ కవులు, కళాకారులు మరణించినపుడు నివాళి పేరుతో ఎలిజీ పోయిట్రినీ పత్రికలు ప్రచురిస్తూనే ఉన్నాయి. శ్రీశ్రీ నుంచి కృష్ణమూర్తి యాదవ్ కవి వరకు నివాళి కవిత్వం అచ్చవుతూనే ఉంది. పెద్ద పెద్ద పత్రికలు ఫ్రెంట్ పేజీలలోనే దేవిప్రియ చేత చెల్లె చెల్లెలు, రన్నింగ్ కామెంటరీలను రాయించి అచ్చువేశాయి. తెలుగు కవిత్వానికి పత్రికల ఆదరణ అపూర్వమైంది. వచన కవిత్వం మీద వివిధ ప్రక్రియల మీద రానన్ని విమర్శనా వ్యాసాలు కవిత్వం మీదనే వచ్చాయి.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

పాలకుల మాటలు నీటిమీద రాతలని చాటిన 'పిరదౌసి'

– డా॥. పెరుగుతల్లి బలరామ్, తెలుగు అధ్యాపకులు, టి.జె.పి.యస్ కళాశాల, గుంటూరు.

సమాచాన్ని లోతుగా పరిశీలించి, స్వీయానుభవంతో అందులో మంచి చెడుల్నే కావ్యవస్తువుగా తీసుకొని తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహనీయుడు గుర్రం జాషువా. జాషువా గొప్పతనం. కవిగా ఆయన భావనాబలం, రచనాచాతుర్యం, సామాజిక స్పృహ, సామాజిక పరిస్థితులకు ఆయన స్పందన వంటి విషయాలన్నీ తన రచనల్లో ఇబ్బడిముబ్బడిగా లభిస్తాయి. రచయిత సృజియించిన కవిత్వ గొప్పతనాన్ని నిర్ణయించగలిగేది కేవలం కాలం మాత్రమే. కాబట్టి కాలం ధాటికి తట్టుకొని నిలబడగలగాలంటే అది అసాధారణమైన కవిత్వం అయి ఉండాలి. తప్పనిసరిగా జాషువా ఖండకావ్యం పిరదౌసి అదే కోవకు చెందుతుంది. అందుకనే కాలం ధాటికి తట్టుకొని నిలబడగలిగింది. సరళమైన అభివ్యక్తితో గాఢమైన మానసికదశలను చిత్రించిన తీరుకి, ఊహల కందని ఉద్వేగాలకి అక్షరరూపమిచ్చి అనుభవైకవేద్యం చేసిన సమర్ధతకీ, ఇప్పుడే కాదు, ఏ కాలానికైనా ఈ కావ్యం సజీవంగా సాహిత్య లోకంలో నిలబడగలదు.

జాషువా కథాకావ్యాలో ప్రసిద్ధమైంది పిరదౌసి. అద్భుతమైన కవిత్వాన్ని వ్రాసి అందుకు తగిన గుర్తింపునూ ప్రతిఫలాన్నీ పొందలేకపోవటం ఈ ఇద్దరు కవుల విషయంలోనూ ఉన్న సామ్యం. అయితే పిరదౌసి కథలోని విషాదం, ఆర్ధ్రతలకి ఆకర్షితుడవడం వలన మాత్రమే జాషువా అంతటి మహాకవి ఈ కావ్యరచనకు పూనుకోలేదు. ఈ దిశలో ఆలోచిస్తూ జాషువా వ్యక్తిగత జీవితాన్ని ఓసారి పరిశీలిస్తే మరొక కారణం కనపడుతుంది. జాషువా తొలిరచనల్లో రుక్మిణీ కళ్యాణం (1919) కుశలవోపాఖ్యానం (1922) ధ్రువ విజయం, కృష్ణనాడి (1925) మొదలైనవన్నీ ఉన్నాయి. ఈ రచనల ఇతివృత్తాలు హిందువుల పురాణ గాధలు కావడం వల్ల, క్రైస్తవ కుటుంబంలో పుట్టి అన్యమతాన్ని ప్రచారం చేస్తున్నాడన్న నెపం మీద తన కులం వారి అతన్ని వెలివేశారు.

జాషువా కుమార్తె హేమలతాలవణం 'మా నాన్నగారు' పుస్తకంలో ఈ ఉదంతాన్ని వివరిస్తూ.. "అప్పటికే వివాహితుడైన నాన్నగారు తల్లిదండ్రులను, భార్యను, బిడ్డలను కూడా విడిచి ఊరికి దూరంగా ఉండవలసి వచ్చింది. పగలంతా ఊరికి దూరంగా ఉన్న పాడు పడ్డ మసీదులో మకాము చేసి రాత్రి చీకటి చాటుగా వచ్చి తల్లి పెట్టిన భోజనం తిని మరలా మసీదు చేరుకునేవారు. అటు సంఘం నుండి, ఇటు స్వగృహం నుండి తరమబడ్డ నాన్నగారికి ప్రకృత్తి ఆత్మబందువై గురువుగా, తల్లిగా, స్నేహితుడిగా తోడు నిల్చింది. జంతువులు, పిట్టలు, కొండలు, కోనలు ఆయనకు మిత్రులు. అవే ఆయనకు కవితావస్తువులు.

అంతే కాకుండా పిరదౌసి, జాషువా ఇద్దరూ నమ్ముకున్నది కవిత్వాన్నే. మనస్సాక్షికి లోబడి కవిత్వాన్ని వ్రాసుకోవడం, చివరికి ఆ కవిత్వమే చిక్కులు కొనితెస్తే వెలికాబడి సంఘానికి దూరంగా జరగడం, అందువల్ల వేదనకు గురికావడం ఇద్దరిలోనూ కనపడే సామ్యాలు తమ జీవితాల్లోని ఈ సారూప్యతే జాషువాని కదిలించింది అనుకోవడానికీ, కావ్యరచనకు పురికొల్పిందనుకోవడానికి కొంత ఆస్కారం ఉంది. మరొక విషయం జాషువా కథనంలో పిరదౌసి మరణానంతరం మాత్రమే సత్రశాల రూపంలో గుర్తింపు దొరుకుతుంది. తన పరిస్థితీ అలాంటిదేనని జాషువా భావించారనిపిస్తుంది. కాని కొంతలో కొంతైనా జాషువాకి చరమదశలోనైనా రసహృదయుల సన్మానాలు, స్వాగతపత్రాలు లభించాయి.

పిరదౌసి కథ - పాత్రచిత్రణ :

భారతీయ సంపదల్ని పదిహేడుసార్లు దోచుకుపోయి

సంతుష్టుడైన గజనీమహమ్మద్ తన వంశీయుల చరిత్రను రాయమని పిరదౌసిని కోరి అందులో ఒక్కొక్క పద్యానికి ఒక్కొక్క బంగారు నాణెం బహుకరిస్తానని వాగ్దానం చేస్తాడు. పిరదౌసి ముప్పై ఏళ్ళ పాటు శ్రమించి రాసిన అరవైవేల పద్యాల "షానామా"ని విన్న తర్వాత ఎందు వల్లనో బంగారం బదులుగా వెండి నాణాలు పంపుతాడు. అందుకు పరితపించి పిరదౌసి తనని నిందిస్తే అది పరాభవంగా భావించి పిరదౌసిని చంపి రమ్మని సైన్యాన్ని పురమాయిస్తాడు. పిరదౌసి తప్పించుకొని పారసీకానికి పారిపోయి అక్కడ శేషజీవితం గడపటం, మహమ్మద్ చివరకు పశ్చాత్తాపపడి అతనికి బంగారు నాణాలు పంపించే సరికే అతను చనిపోవటం అతని కూతురు ఆ ధనాన్ని తిరస్కరించటంలో కథ ముగుస్తుంది.

కథలో ముఖ్యపాత్రలు పిరదౌసి, మహమ్మద్‌లవైతే పిరదౌసి కూతురు కూడ చివరి ఘట్టంలో ఒక ఉన్నత వ్యక్తిగా దర్శనమిస్తుంది. పిరదౌసిలో తనని, తనలో పిరదౌసిని చూసుకున్న జాషువా పిరదౌసి వ్యథని, వేదనని, మానసిక స్థితిని, అద్భుతంగా కరుణరసార్ద్రంగా చిత్రించాడు. భగవంతుని మీద అతనికున్న విశ్వాసం, అత్యంత దయనీయమైన స్థితిలో కూడా ఉబికివచ్చే ఊహాప్రవాహం, జాషువా హృదయస్థితికి ప్రతిబింబాలు. ఐతే నిజంగా ఆశ్చర్యం కలిగించేది ఆయన మహమ్మద్‌ను చిత్రించిన విధానం పిరదౌసికి మహమ్మద్ చేసిన దుర న్యాయానికి బహుశ జాషువా కాక మరే కవైనా మహ మ్మద్‌ను దుష్టుడిగా, హృదయం లేని వాడిగా చిత్రించే వాడేమో! జాషువా మహమ్మద్ చాలా సంక్లిష్టమైన వ్యక్తి. లలితకళాపోషకుడు. దానశీలి, సాహితీలోలుడు. పిరదౌసి విషయంలో కఠినంగా ప్రవర్తించినా మసీదు గోడమీద అతను రాసిన పద్యాల్ని చదివి కన్నీరు కార్చగలిగిన సున్నిత హృదయుడు, ఆలోచించి చూస్తే ఒకవేళ కొంతవరకు రావణాసురుడి ఛాయల్లో అతన్ని తీర్చిదిద్దాడా అని పిస్తుంటుంది. జాషువాలోని అచంచలమైన గాంధేయ భావాలు, అహింసా ప్రవృత్తి, అణగదొక్కిన వారిని కూడా ప్రేమించగలిగే దయార్ద్రత కలిసి మహమ్మద్‌ను అలా చిత్రించేట్లు చేశాయని నా విశ్వాసం.

పాలకుల మాటలు నీటిమీద రాతలని చాటిన 'పిరదౌసి' :

ఒక్కొక పద్దియంబునకు నొక్కొక నెత్తురు బొట్టు మేనిలో తక్కువగా రచించితి, వృధాశ్రమయయ్యె గులీను డైన రాజిక్కరణిన్ మృషల్వలుకునే? కవితాఋణ మీయకుండు నేనిక్కమెరుంగనైతి గజనీ సులతాను మహమ్మదగ్రణీ! "పారశీక కవి 'పిరదౌసి'.. రాజును నమ్మి ఎంతో శ్రమించి మోసపోయిన తీరును అత్యద్భుత కావ్యంగా మలిచారు. ప్రతిపద్యం ఆణిముత్యమే! పిరదౌసి కూడా అదే చెబుతున్నాడు. గజనీ సుల్తాను ప్రభువు తన వంశ చరిత్రను కావ్యంగా రాయమని కోరినపుడు తనకు ఏం మాట ఇచ్చాడు? రేయింబవళ్ళు తాను ఎంతో శ్రమ కోర్చి కావ్యాన్ని పూర్తి చేశాక రాజు ఎలా మాట తప్పాడు? ఇదే పిరదౌసి కావ్యం. ఒక్కో పద్యానికి ఒక్కో రక్తపు బొట్టు ఖర్చయ్యేలా కష్టించి కావ్యరచన చేశానంటాడు కవి. తన శ్రమంతా వృథా అయింది. రాజు మాట తప్పాడు. ఒక్కో పద్యానికి ఒక్కో బంగారు నాణెమిస్తానని సభాముఖంగా ప్రకటించి, కావ్యరచన పూర్తయ్యాక మాట తప్పి వెండి నాణేలు పంపాడు. రాజులు అంటే పాలకులే అలా మాట తప్పొచ్చా? పాలకులే మాట తప్పితే ఇక ప్రజల గతి ఏంటి?

పిరదౌసి పేర్కొన్నట్టు "నిక్కమెరుంగనైతి.." అని పిదప బాధపడాల్సి వస్తుంది. నిజమే! ఇప్పుడు ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ పాలకులు ఆడినమాట తప్పినప్పుడు సామాన్య ప్రజలు ఏం చేయగలుగు తున్నారు? ఎన్ని ఎన్నికల ప్రణాళికలు గాలిమాటలై, నీటిమూటలై ప్రజానీకాన్ని వెక్కిరించడం లేదు! 'అయ్యో ఇంతటి పచ్చి అబద్ధాలకోరు అని ఊహించకపోతిమే! తెలియక ఈయన్ని ఎన్నుకుంటిమి నిజం గ్రహించమైతిమి. ఇప్పుడేం చేయాలి? అని పగచడం తప్ప మళ్ళీ అయిదేళ్ళ దాకా నగటుపోరులు చేయగలిగించి కూడా ఏమీ

ఉండదు. తప్పుచేసినా, మాట తప్పినా ప్రజాప్రతినిధుల్ని వెనక్కి పిలిచే వ్యవస్థాలేదిప్పుడు. మాటమీద నిలబడేవారి విశ్వసనీయతే ప్రామాణికంగా ప్రజలు తీర్పిచ్చినపుడే నిజమైన ప్రజాస్వామ్యానికి అర్థం.

కావ్యం రాయమని ఆనతిచ్చిన రాజు తన కవితా ఋణమీయకుండునే? అని కవి వగచాడు. వచ్చే అయిదేళ్ళు నీవు మా పాలకుడివిగా ఉండు అని మహత్తరమైన 'ఓటు'తో ప్రజాకోర్టులో తీర్పిచ్చిన ఓటరు ఋణమీయకుండా ఉండే ఆరాజు/పాలకుడు ఏమవుతాడు? నామరూపాల్లేకుండా నాశనమవుతాడు. కవి చెప్పినట్టుగా, అప్పటిదాకా ఒక గొప్ప తారగా వెలిగిన రాజు కూడా మాటపై నిలబడకుండా ప్రజాకంటకుడైతే ఏమవుతాడో కవి చక్కగా చెప్పాడు.. కవియు చనిపోయె యొకచుక్క గగనమెక్కె, రాజు మరణించె నొక తార రాలిపోయే! 'అదీ తేడా!

పిరదౌసికి బంగారు నాణాలు ఇస్తానని నిండు సభలో వాగ్దానం చేసి గజనీ వెండినాణాలు ఇచ్చిన వార్తను వేగుల ద్వారా తెలుసుకున్న పిరదౌసి కుపితుడై రాజు గురించి వ్రాసిన ప్రతీ పద్యమూ అమూల్యమైనదే. పద్యానికో బంగారు నాణమేం భాగ్యం. ప్రతీ అక్షరానికి కనకాభిషేకం చేయాలన్నంత గొప్పగా ఉంటాయవి. ఇక్కడకూడా భావకవుల లక్షణమొకటి కనపడుతుంది జాషువాలో, తురుష్కభూపతి మాట తప్పి మనసు ముక్కలు చేశాక కూడా, ఈ గోడల మీది పద్యాలతో మనకు కనబడేది వేదనే తప్ప కసికాదు. ఆ మాటకొస్తే పిరదౌసిలో పర నిందాసక్తి కంటే స్వీయనిందాభిలాషే ఎక్కువ. మహీపతిని ఎన్ని మాటలన్నా సంయమనం కోల్పోయి మాట్లాడినట్టు కనపడదు. అయితే సుస్పష్టంగా అది భయం వల్ల కాదనీ, స్వభావరీత్యా మాత్రమే అనీ కూడా తెలుస్తుంది అంత సున్నితత్వం, వేదన, స్వీయనిందా లక్షణం భావకవుల్లో మాత్రమే ఆశించగలం.

చిరముగ బానిసేని నభిషేక మొనర్చితి మల్లెపూవు ట
త్తరులొలికించి మాయజలతారున రాదుగదా పసిండి. యో
కఱకు తురుష్కభూపతి! యఖండమహీ వలయంబునందు, నా
శిరమున, బోసికొంటిని నశింపని దుఃఖపుటగ్ని ఖండముల్

అన్నపుడైనా, మసీదు గోడల మీద కనపడి రాజు ఆగ్రహాన్ని కళ్ళజూసిన ఈ క్రింది పద్యంలో నైనా, కరుకుదనం కనపడదు. ఆ కనపడకపోవడమే జాషువా ముద్ర. అదే అతని శైలి.

ముత్యముల కిక్కయైన సముద్రమునను
బెక్కుమాఱులు ముంకలు వేసినాడు
భాగ్యహీనుడ ముత్యమ్ము వడయనయితి
వనధి నను మ్రింగ నోరు విచ్చినది తుదకు.

నిజానికి ప్రకృతి వర్ణనలకు సంబంధించి చాలా మంది పాఠకులకు ఉండే ఇబ్బంది కవి దృష్టితో లోకాన్ని చూడలేకపోవడం కవి వర్ణనలను అతిశయోక్తులని నమ్మడం. ఈవైయక్తికమైన అనుభవాలని సార్వజనీనం చేసి ఒప్పింపజేసుకోవడానికి కవిలో నిజాయితీతో పాటు పాఠకులను చనువుగా తన వెంటరమ్మని పిలవగల నేర్పు కూడా ఉండాలి. ఆ ఒడుపు ఈ కవిలో ఉంది. మనసే కాదు. పరమేశ్వరుణ్ణి కూడా, 'మొగమింతసూపు మిట నెవ్వరులేరు పరాయులీశ్వరా!' అని పిలవగల చాకచక్యం ఇతని కవిత్వాన్ని సహజంగా పఠితలకు దగ్గర చేస్తుంది.

పిరదౌసి, భార్యాపిల్లలతో సొంత ఊరైన తూసీకి భయంకరమైన అడవి మార్గాల గుండా ప్రయాణిస్తున్నాడు. ఓవైపు రాజు సైన్యం ఎక్కడ తనను, తన పరివారాన్ని వెంబడించి వచ్చి చంపేస్తారో అన్న భయం, మరోవైపు ఆ కారడవిలో, ఆ నడిరాత్రివేళ ఎటువైపు నుండి ఏ క్రూరమృగం మీదపడి నెత్తురు తాగుతుందోనన్న భయం ఇట్లాంటి ఓ సందర్భంలో ఈ పథికుడికి భయం కలిగించిన ఓ సంఘటన వర్ణించాలంటే ఏ కవి అయినా ఏం వర్ణిస్తాడు? ఆ రాత్రి కారుచీకట్లోనే, ఓ సింహగర్జననో భీకర అడవిమృగాల పోరాటాన్నో, గుర్రపు డెక్కల

చప్పుడనో దారి దొంగల క్రౌర్యాన్నో..అవునా? చిత్రంగా జాషువా ఆలోచనలు అక్కడ ఆగిపోలేదు. అదే ఆశ్చర్యం! జాషువా వర్ణన ఇదీ.

గొసరి నివ్వరి ధాన్యంబు కొఱికి నమలు
నెలుక మునిపంటిసవ్వడి కులికిపడుచు
త్రోవ గమియించు నాటి పాంథుల నదేమొ
అదరి బెదరించె నొక ఎండుటాకు కూడ.

వాళ్ళ మనఃస్థితిని ఊహించి కల్పించి వర్ణించలేదు జాషువా అది అనుభవించి వ్రాశాడు. అంత పరాభవ భారంతోనూ, దైన్యంతోనూ, వల్లమాలిన భయంతోనూ ఓ తప్పనిసరి ప్రయాణం చేస్తోన్న బాటసారిని భటపెట్ట డానికి ఒక్క ఎండుటాకు చాలు. ధాన్యం కొరికే చిట్టెలుక మునిపంటి సవ్వడే చాలు. దీన్నెరిగి వ్రాయగల్గినవాడేకవి! వర్ణనల్లోని ఈ ఔచిత్యమే జాషువాని సాధారణ కవుల నుండి ఎడంగా నిలబెట్టింది. నవయుగ కవిచక్రవర్తి అని సాహిత్య ప్రేమికులు కీర్తించేలా చేసింది.

ముగింపు :

ఈ విధంగా పిరదౌసి కావ్యం ద్వారా విషాదాంతమైన ఒక కథను ఎంత బలంగా చెప్పే వీలుందో, అంత బలంగానూ చెప్పాడు జాషువా. ఈ కావ్యరచన ద్వారా అవసరమైనప్పుడు ఘాటుగా స్పందించడం కూడా మహాకవులకు సరైన లక్షణమే అనిపిస్తుంది. దాంతో పాటుగా లలితమైన వర్ణనలూ, తేనెలొలికే భాష, పట్టి కుదిపే కథనం, శబ్దకాఠిన్యమూ అన్వయక్లిష్టతా లేని అపురూపమైన కవిత్వమూ జాషువాపిరదౌసిని ఏ కాలానికైనా అజరామరంగా నిలబెడతాయి.

BHAVAVEENA
Vol. 18, Issue. 3, March 2021
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

ప్రవహించే ప్రతిఘటనే "నల్ల రక్త కణాలు"

- డా॥. ఎ. రవీంద్రబాబు

ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో దళితవాదానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. స్వీయ అస్తిత్వంతో ప్రారంభమైన దళితవాదం చైతన్యం, ప్రతిఘటనల మీదగా రాజ్యాధికారమే లక్ష్యంగా సాగింది. సాగుతుంది. ప్రపంచీకరణ మనిషిని, మానవత్వాన్ని వ్యాపారం చేసిన ప్రస్తుత పరిస్థితుల్లో దళితవాదం కొంత వెనక్కు తగ్గిందన్న మాట వినిపిస్తోంది. కానీ కొందరు కవులు మారుతున్న సామాజిక జీవన పార్శ్వాల్లోని మూలాలను తమదైన దళితకోణం నుంచి చూస్తున్నారు. వ్యక్తిగత అనుభవాలను, అనుభూతులను కవిత్వం చేస్తూ దళితవాదానికి ఊపిరి లూదుతున్నారు. అలాంటి కవే డా॥. మంథని శంకర్. అతని రెండో కవితా సంపుటే 'నల్ల రక్తకణాలు". నల్ల రంగును దళితులకు, దళిత జీవనానికి, బహుజనుల శ్రమకు, చెమటకు, ప్రేమకు.. ప్రతీక చేసి, సకల రంగుల సమాహారమే నలుపంటూ అభివర్ణించాడు శంకర్.

సూక్ష్మమైన సామాజిక పరిశీలన, చారిత్రక సాహిత్య అధ్యయనం, దళిత బహుజన తాత్విక దృష్టి, పరిశోధనాత్మక జ్ఞానం.. వీరి కవిత్వానికి భావాత్మక బీజాలు, స్వయం సంచలితాలు, గాఢతకు మూలకారకాలు. గతాన్ని వర్తమానంలోంచి దర్శించి, భవిష్యత్తుకు పునాదులు నిర్మించాలన్న కాంక్ష వీరి కవిత్వంలో బలంగా కనిపిస్తుంది. నిరాశ, నిస్పృహలకు తావులేకుండా చైతన్యవంతమై, దళితులను పోరాటంవైపు నడిపే శక్తి శంకర్‌ది. దళితులుగా పుట్టి అవమానాలు, హేళనలు అధిగమించి అత్యున్నతస్థాయికి ఎదిగి, ప్రపంచ గుర్తింపు పొందిమార్గదర్శకాలైన ప్రగతి రథసారథులను గుర్తు చేస్తూ...

"అబ్రహాం లింకన్ / నెల్సన్ మండేలా / ఒబామా / బాబా సాహెబ్ / బాబూ జగజ్జీవన్ / ప్రపంచ పూదోటకు పూచిన నల్లజాతి పువ్వులు" అని నల్ల పుష్పాల పరిమళాలే నేటి యువతకు ఆదర్శాలంటాడు. వివిధ రంగాలలో తామేంటో నిరూపించి, దేశభక్తి చాటిన దళితులే నిజమైన నల్లరక్త కణాలంటూ, వారికి కవితాభివందనం చేస్తాడు. వారి దేశభక్తిని గుర్తించని సమాజాన్ని నిందిస్తూ ప్రశ్నిస్తాడు.

"నిరుపేద కుటుంబంలో పుట్టిన / పరుగుల రాణి పి.టి. ఉష
ఎవరెస్ట్ అధిరోహించిన మాలవత్ పూర్ణ / పరుగుల
లేడి పిల్ల హిమదాసు విజయాలు
విశ్వజనీన అభినందనల దృశ్యాలు / దేశభక్తి కాదా"

అంటూ దేశభక్తిపై కొనసాగుతున్న అగ్రకుల, మతాల అధిపత్యాన్ని నిలదీస్తాడు. అధికారం చేజిక్కించుకోవడమే దళిత బహుజనుల అంతిమ లక్ష్యం. అధికారంపై అగ్రకులాలు ఉన్నంత వరకు వీరికి సంపూర్ణ స్వేచ్ఛ లభించదు. అందుకోసం అందర్నీ సమాయత్తం చేయాలన్నదే దళిత కవిత్వ అంతిమ లక్ష్యం. ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్ళే క్రమంలో శంకర్ కవిత్వం మరో ముందడుగు వేయించిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

'రేపే నీ హస్తినను చుట్టుముట్టుతం / శేషులమై
మోయం ఇక ఈ భూభారం
దింపుతం నీ అధికారం / రాబోయే నా రాజ్యం
నాగజాతి సామ్రాజ్యం"

అంటూ భారతావనిలోని వెనకబడిన జాతుల సమైక్యతను కాంక్షిస్తాడు. ప్రతి పోరాటానికి తాత్విక, సామాజిక నేపథ్యం ఉండాలి. దళిత రాజ్యాధికార ఉద్యమానికి అంబేడ్కర్ సిద్ధాంతమే పునాది అని అంబేడ్కర్ నిజమైన నల్లసూర్యుడని, హక్కులకోసం పోరాడటానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తిని కవిత్వంతో చాటుతాడు కవి. చేతికర్ర అనేది పెత్తనానికి, పెత్తందారీ తనానికి ప్రతీక దానిని లాక్కోవడమే ప్రస్తుతం దళితుల కార్యాచరణకు నినాదమంటాడు.

''బాబా సాహెబ్ బాటల / బతికే హక్కుకోసం కొట్లాడదాం
చేతికర్ర మనది మనం గుంజుకుందాం''

తెలుగులో దళిత ఉద్యమానికి ఇక్కడ జరిగిన అనేక సంఘటనలు ఊపిరులూదాయి. చుండూరు, పదిరి కుప్పం, కారంచేడు లాంటి చోట్ల దళితులపై జరిగిన హత్యలు, దాడులు ప్రత్యేకంగా ఉద్యమాన్ని, ఉద్యమ సాహిత్యాన్ని పదునెక్కించాయి. ఎందరో కవులు, రచయితలు, కళాకారులు వాటిని నిరసిస్తూ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. కవిత్వం నల్లరంగు పులుముకొని ఎరుపెక్కింది. కొత్త ప్రతీకలు, ఉపమానాలు, నిరసనల గళాలతో కలాలు ఉప్పెనలై తిరగబడ్డాయి. సాహిత్య చరిత్రను దళితుల కోణం నుంచి తిరగరాసే ప్రయత్నాలూ జరిగాయి. చుండూరులో దళితుల ఊచకోతకు కారణమైన వాళ్లకు శిక్ష పడకపోవడాన్ని గుర్తు చేస్తూ, ఈ కవి మరో పోరాటానికి దళిత సమాధులే సాక్ష్యాలుగా సిద్ధమవ్వాలని పిలుపునిస్తున్నారు.

''నడవండి కోర్టుకు / శిక్షలు పడేదాకా
న్యాయం గావాలని / మృతసమాధుల సాక్ష్యంగా
పోరాటం సాగిద్దాం''

ఇంతేకాదు సమాజంలో దళితుల ఆత్మాభిమానానికి దెబ్బతగిలినప్పుడల్లా ఇతని హృదయం స్పందిస్తుంది. అక్షరాలను చైతన్య బీజాక్షరాలుగా శంకర్ కలం వెదజల్లుతుంది. హైదరాబాద్‌లోని పంజాగుట్ట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహాన్ని కూలగొట్టినప్పుడు...

''అహింస ధర్మమే బౌద్ధధర్మం / దేశానికి మూలవాసి ధర్మం
భారతరత్న చూపుడువేలు''

ఈ దేశానికీ నిజమైన దిక్సూచి అని తరతరాల బహుజన వారసత్వ ధర్మానికి అంబేడ్కర్ చూపుడువేలు ప్రతీకని చెప్తాడు. అలాంటి వేలు నేలపాలైనందుకు దుఃఖిస్తాడు. దళిత చైతన్యాన్ని చెప్పి భవిష్యత్తుపై ఆశను కల్పిస్తాడు కూడా...

ఎస్సీలకు ఇల్లు అద్దెకివ్వమన్న బోర్డు చూసి... ఇంకా ఈ అత్యాధునిక సమాజంలో కులం వేళ్లు ఎంత లోతుకు పాతుకుని ఉన్నాయో తెలుసుకొని కవిగా బాధను వెళ్లగక్కాడు. నగరాల్లో కులం మారిన తీరును గర్హిస్తూ..

ఇతరదేశం బోతే / కులం చూసికాదు
మనిషి మొఖం చేసి పనిజూసి / ఇంటి అద్దె ఒప్పందం కుదుర్చుకోవచ్చు
వాళ్లు మనదేశంలోని కథ జూస్తే / ఎన్నారైలమనే వాళ్లంతా
ఆరుబయట సంసారాలు జెయ్యాలే..

అని ఇతర దేశాలకు ఎగబడి వలసలు పోతున్న అగ్రవర్ణాలకు చురక అంటిస్తాడు. మనదేశంలో కులం పోయిందంటున్న వాళ్లకు ఈ సాక్ష్యాన్ని చూపి కళ్లు తెరిపిస్తాడు. దళితులపై జరుగుతున్న దాడులకు, అమానవీయ సంఘటనలకు న్యాయం జరిగేలా తీసుకొచ్చిన అట్రాసిటీ చట్టం నేటికీ వాటికి అడ్డుకట్ట వేయలేకుండా ఉంది. కొన్ని కేసులైతే న్యాయస్థానం వరకు వెళ్లకుండా పంచాయితీల్లోని పరిష్కారమయి దళితులకు అన్యాయం జరుగుతుంది. అలా నీరుగారిపోతున్న అట్రాసిటీ చట్టాన్ని

''కేసనే సరికి ఊళ్లో పంచాయితీ / ఇంత పైం గట్టించి తప్పనొప్పజేసి
కోర్టుల పెద్దగద్దలన్నీ / కేసులు తప్పియ్యవట్టె
కేసులు నీళ్ళమీద దెబ్బలాయే''

అని గ్రామాల్లో జరుగుతున్న అన్యాయ దృశ్యాలను నీళ్లమీద దెబ్బలతో పోల్చి అద్భుతంగా చెప్పారు.

అగ్రవర్ణాల అష్టాదశ పురాణాలే గొప్పవిగా, అందులలో సంగతులే ప్రామాణికాలుగా, ఆచరించదగినవిగా చెలామణి అవుతున్న సమాజంలో కుల పురాణాలు స్వీయ అస్తిత్వ పునాదుల నుండి పుట్టాయి. సబాల్టన్ హిస్టరీకి, సమాంతర సామాజిక జీవన సంస్కృతికి కావాల్సిన పరిశోధనాత్మక అంశాలు వీటిలో ఉన్నాయి. కవిగా శంకర్‌కు వీటి వెనుకున్న నేపథ్యం తెలుసు అందుకే మాదిగ కుల

పురాణంలో తమ డి.ఎన్.ఎ.ను చూసుకున్నాడు. తమ వృత్తికి సంబంధించిన పురాణ కథలోనే అపురూపమైన ప్రేమ దాగి ఉందన్నాడు. అష్టాదశ పురాణాలలో, రామాయణ, మహాభారతాల్లో అణచివేతకు గురై, హత్యలు చేయబడ్డ తమ వారందరు తిరుగుబాటు బావుటా ఎగరేస్తారని కల్పనాత్మక వాస్తవికతలోంచి మాట్లాడతాడు.

"రేణుక ఎల్లమ్మ ఉరికి వచ్చి / నా పచ్చితోలు నానబెట్టిన లందు తొట్టిలో
తనను దాచుకున్నదో / ప్రేమతో నా నల్లని హృదయంలో
నిన్ను నేను అలా దాచుకుంటూ"

అన్నాడు. అంతేకాదు, ద్రవిడ శక్తి ముందు ఎవరూ నిలబడలేరని సవాల్ విసిరి, అగ్రవర్ణ ఆర్యులను తరిమేస్తారని చెప్తాడు.

"జాంబవుని డి.ఎన్.ఏ. కణాల కదలిక మొదలౌతుంది
అది ద్రవీభవించిన / వారసత్వ బీజాలు మొలుస్తాయి
అనుప చిగురుకు / ఉక్కుపూలు పూచి
దేశం నుండి తరిమే పౌరాణిక శక్తులుగా మారుతాయి
జరాసంధుడు సింహబలుడు / హిరణ్యకశ్యపుడు లేచి
మిమ్మల్ని
ఈ దేశం నుండి / వెళ్లిపోయేదాకా తరుముతారు"

సమాజంలో నేటికీ కలఱుం పేరిట, పరువు పేరిట జరిగే పరువు హత్యలను నిరసిస్తూ, వాటికి పురాణాంశాలతో ముడిపెట్టి వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తాడు శంకర్. తెలుగు నేలను కుదిపేసిన ప్రణయ్ హత్య వెనకున్న కుల దురహంకారాన్ని ఖండిస్తూ, భార్యాభర్తల్లో భర్తను చంపేస్తే, భార్య పరిస్థితి ఎలా ఉంటుందో... వాల్మీకి రామాయణం రాయడానికి కారణం అయిన క్రౌంచపక్షుల కథని గుర్తుచేస్తూ... పురాణాలను గౌరవిస్తున్నాం అని చెప్పేవాళ్లలోని కుటిలత్వాన్ని ఎండగడతాడు.

"ప్రణయ్ హత్యకు ముడిపెట్టి / మా నిషాధ.... శ్లోకం చదవండి
ప్రణయ్‌ని హత్య చేసిన వాళ్లు / ఏం అవుతారో
వాల్మీకి వాక్యాన్ని / రేపు టీవీల్లో పేపర్లో
మీ ప్రసంగాలు వినిపించండి".

ఇలా పురాణాంశాలకు, వర్తమానాంశాలకు బంధాన్ని ముడిపెట్టి కవిత్వం రాయడం దళిత కవిత్వంలో ఎక్కువగా కనిపిస్తుంది. దీనినే మరికొంత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు ఈ సంపుటిలో శంకర్. ఆ క్రమంలో సందర్భం, నేపథ్యం, సారూప్యత, సహజత్వం, అర్ధబోధకతతో కూడిన ప్రయోగాలు ఉన్నాయి. లక్క ఇల్లు, కాలు రాయికి తాకి మనిషైందో లేదో తెలియదు గానీ, హరిహర దేవరాయల / బంధించిన పౌలస్త్యుని / సింహాసనమే, అగ్ని ప్రవేశం చేసిన / అడవికి వెళ్లగొట్టే సమాజం, మత్స్యగంధ పరిమళం, కథనరంగంలో రుద్రమదేవియై, భారతక్క భారతంలో అల్లిరాణి / మణికర్ణిక, గాయపడ్డ హంసను సిద్ధార్థుడు సంకన పెట్టుకున్నంత భద్రంగా, వీరబాహుడు / దళిత పోలీసు... ఇలాంటి ఎన్నో పురాణాంశాల ప్రస్తావన సందర్భానుసారంగా ఈ కవితల్లో కనిపిస్తాయి. కవికున్న లోతైన అధ్యయనానికి, సూక్ష్మదృష్టికి, ప్రాచీన సాహిత్యం, చరిత్రపై ఉన్న పట్టుకు ఇవి ఉదాహరణలు. ఇంకా దళిత వారసత్వానికి సంబంధించిన శ్రీకృష్ణుని మాట, మనువు రాత, మనస్మృతి వ్యతిరేకత ఉంది. కర్ణునికి, ఏకలవ్యునికి వారసులుగా దళితులు చెప్పుకోవడం కూడా...

దసరా పండుగకు రావణ దహనం చేయడం వెనకున్న ఆర్యుల కుట్ర స్వభావాన్ని అర్థం చేసుకోమని, రావణుడు ద్రావిడ రాజని, అతనిలోని భక్తిని, గొప్పతనాన్ని మహిళా ప్రాధాన్యతను తెలియజేస్తాడు. శైవుల మూలాలు తెలుసుకుంటే ఆ పనిచేయరంటాడు. ఆ చక్రవర్తికి జరుగుతున్న అవమానాన్ని ఆపమంటాడు ఓ కవితలో శంకర్..

"ఆత్మగౌరవానికి / భారతంలో ద్రావిడ రాజ్యమొక్కటే
మహిళా సాధికారత సామ్రాజ్యం / దసరాకు ద్రావిడ రాజును దహనం చేసే
ధర్మాత్ములారా పుణ్యాత్ములారా / మీరు కాల్చేది

దేవానదేవతలను గెలిచిన శివభక్తుడిని / శివభక్తులు వీరశైవులు వింటున్నారా
మీరు కాల్చేది / ద్రావిడ చక్రవర్తి పటాన్ని''

